ఆదివారం
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
11-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 11, పేజీలు : 10+6 వెల : 6.50

## నవభారత్ రూపకల్పనకు యుపి గ్రోత్ ఇంజన్: మోడీ

5లో

## 21వేలు దాటిన భూకంప మృతులు

# విద్యా సంస్కరణలకు 55వేల కోట్లు

### వైఎస్సార్ కల్యాణమస్తు, తోఫాలకు చదువు ప్రాధాన్యం

### 4536 మంది లబ్ధిదారులకు నగదు జమ

### పేదల పెళ్లిళ్లు సైతం ఇక అద్భుతం: సిఎం జగన్



శుక్రవారం వైఎస్సార్ కల్యాణమస్తు,వైఎస్సార్ తోఫా కింద లబ్ధిదారులకు చెల్లించిన మొత్తానికి భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి 10,ప్రభాతవార్తప్రతినిధి:**విద్యారంగ సంస్కరణలపై తమ ప్రభుత్వం అక్షరాలా రూ.55,079 కోట్లు వ్యయం చేసినట్లు ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.ఇందులో భాగంగానే కల్యాణ మస్తు షాదీతోపాల ద్వారా నూతన వధువులకు అందించే ప్రభుత్వ చేయూతకు 10వ తరగతిని అర్హత తప్పని సరి చేసామన్నారు. చదు వుల్లో మన ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టిన కార్యక్రమాలు విప్లవాత్మక సంస్కరణలుగా అమలవుతున్నాయన్నారు.శుక్రవారం తన తాడేపల్లి లోని తన మజిలీ కార్యాలయంలో వైఎస్సార్ కల్యాణమస్తు,వైఎస్సార్ తోఫాకార్యక్రమాలను సీఎం జగన్ ప్రారంభించారు.అక్టోబరు-డిసెంబరు 2022 త్రైమాసికంలో వివాహం చేసుకున్న వైఎస్సార్ కల్యాణ మస్తు, వైఎస్సార్ తోఫా పథకాల కింద 4,536 మంది లబ్దిదారులైన యువతులకు రూ.38.18 కోట్లు ఆర్థిక సాయాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసారు.ఈ మొత్తాలకు సంబంధించిన భారీ నకలు చెక్కును సీఎం జగన్ మంత్రి మెరుగు నాగార్జున,లబ్దిదారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానిక ఉన్న తాధి కారులు,మంత్రులతో జరిగిన సమావేశంతో నుంచి వర్చువల్ విధానం లో సీఎం జగన్ వివిధ జిల్లా కలెక్టర్లు,లబ్దిదారులతో మాట్లాడుతూ ఎస్సీ.ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులకు, భవననిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన యువతకు వైఎస్సార్ కల్యాణమస్తు,ముస్లిము మైనార్టీ కుటుంబాలకు షాదీ తోఫా కింద పెళ్ళికానుకను అందిస్తున్నా మన్నారు.ఈ వర్గాలకు చెందిన ఆడపిల్లలకు ఈ కానుక లభిస్తుంద న్నారు.గత ప్రభుత్వంతో పోల్చితే తమ ప్రభుత్వం రెట్టింపు మొత్తాలను వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ తోఫా కార్యక్రమాల కింద అం దించిందన్నారు. గత ప్రభుత్వంలో అరకొరగా సాయం అందించే వార న్నారు.అది సకాలంలో అందరికి అందని పరిస్థితి ఉండేదన్నారు. సాయం కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దైన్య పరిస్థితులున్నాయన్నారు.అర్హులైన లబ్దిదారులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికి నెలల తరబడి జాప్యంచేసి 2018 అక్టోబరు నుంచి పథకాన్ని పూర్తిగాఎత్తివేసిన దుస్థితి ఉందన్నారు.2018-19లో 17,709 లబ్ది దారులకు రూ.68.68 కోట్ల వివాహప్రోత్సాహకాలను చెల్లించకుం డా ఎగొట్టారన్నారు. తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా అవినీతి లేకుండా పారదర్శకంగా వైఎస్సార్ కల్యాణమస్తు,వైఎస్సార్ తోఫా ద్వారా సహాయం అందిస్తామన్నారు.వధూవరులు ఖచ్చితంగా 10వ తరగతి కనీస ఉత్తీర్ణతను పెట్టామన్నారు. వివాహం నాటికి

≫2



శుక్రవారం శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి దూసుకెళ్తున్న ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్

# నింగిలోకి దూసుకుపోయిన 'ఛోటాభాయ్'

### ఎస్ఎస్ఎల్వి సిరీస్‌లో తొలి విజయం

### కక్ష్యలోకి మూడు ఉపగ్రహాలు

### ఇది సరికొత్త చరిత్ర: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనా రంగంలో భారత్ మరో ముందడుగు వేసింది. ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చడానికి 6వ తరహా రాకెట్‌ను సిద్ధం చేసుకుంది. భారత్ అమ్ములపొదిలో వాణిజ్య లాభాల కోసం స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సరికొత్తగా చేరింది. శుక్రవారం ఉదయం తిరుపతిజిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)నుంచి ఎస్ఎస్ఎల్వి-డి2 పేరుతో నిర్మించిన ఛోటా భాయ్ గగనతలానికి రివ్వును దూసుకెళ్లింది. చక్కని వాతావరణం మధ్య ఏమాత్రం మబ్బులు లేని ఆకాశంలో నిటారుగా దూసుకెళ్లిన రాకెట్ చూపరులకు కన్నులపండుగే అయ్యింది. సరిగ్గా 9.18 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శాస్త్రవేత్తలు ఈ రాకెట్‌ను ప్రయోగించారు. ఆరున్నర గంటల కౌంట్‌డౌన్ విజయవంతంగా ముగిసిన తర్వాత రాకెట్ ప్రయోగాన్నిచేపట్టారు. సరిగ్గా 15 నిమిషాల 1సెకన్ల కాలంలో భూమికి 450 కిలోమీటర్ల దూరంలోని వృత్తాకార కక్ష్యలో ఈ రాకెట్ మూడు ఉపగ్రహాలను ప్రవేశపెట్టింది. ఏమాత్రం గురితప్పకుండా ఖచ్చితమైన రీతిలో ప్రయాణించి శాస్త్రవేత్తల పనితీరును ప్రపంచానికి చాటి చెప్పింది.ఎస్ఎస్ఎల్వి-డి2 ప్ర

≫2

### ఇక రీయూజబుల్ రాకెట్ల పరిశోధనలు మొదలు

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి

3లో

# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

### కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, గడ్కరీని విశాఖకు ఆహ్వానించిన మంత్రులు బుగ్గన, గుడివాడ

### రూ.1.87లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుబడుల సదస్సు



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌ను ఆహ్వానిస్తున్న రాష్ట్ర మంత్రులు బుగ్గన,గుడివాడ

విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:విశాఖ పట్టణంలో మార్చి 3,4 తేదిల్లో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సమ్మిట్‌కు రావాలని కేంద్ర మంత్రులు రాజనాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ,మన్‌సుఖ్ మాండవీయ,శర్బానంద సోనోవాల్, కిషన్‌రెడ్డిలకు రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం అందింది.రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,ఐటి మంత్రి గుడివాడ అమరానాథ్‌లు నేరుగా కేంద్రమంత్రులను కలుసుకుని ఆహ్వానాలు అందించారు.ఈ 1.87లక్షల కోట్లు పెట్టుబడుల లక్ష్యంగా ఈ సమ్మిట్ జరుగుతుందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన 13 రంగాలకు ఈ సదస్సు ఉపయుక్తంగా ఉంటుందని వారు కేంద్ర మంత్రులకు వివరించారు.దేశ,విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ఈ సమ్మిట్‌కు ఆహ్వానించినట్లు వివరించారు, రాష్ట్రాని చెందిన పలు సమస్యలను,పెండింగ్‌లో ఉన్న నిధులగురించి, విభజన హామీల అమలు,పోలవరానికి నిధులు ఇతరంశాలను రాష్ట్రమంత్రులు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఆయా కేంద్ర మంత్రులకు ఆహ్వానం ఇచ్చే సందర్భంలో రాష్ట్రమంత్రులు వారిని సత్కరించి,జ్ఞాపికలు అందజేసారు.ఈ కార్యక్రమాలకు అనుసరణగా ఢిల్లీలో మంత్రులు బుగ్గన,రాజేంద్రనాథ్ మాట్లాడుతూ గ్లోబెల్ సమ్మిట్‌కు కేంద్ర మంత్రులను ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్రంలో త్వరలో పరిపాలనా వికేంద్రీకరణ జరుగుతుందన్నారు.విశాఖ కార్యనిరా్వహక రాజధానిగా పాలన చేపడతామన్నారు.శాసన రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తామ న్నారు.శివరామకృష్ణ కమిటీ రిపోర్టును పట్టించు కోకుండా తన వారి ప్రయోజనం కోసం చంద్రబాబు తన హయంలో అమరావతిని రాజధానిని చేసారన్నారు.లోకేశ్ ఎంతగా పాద యాత్ర చేస్తే తమకు అంత మంచిదన్నారు. తమ పార్టీకి లోకేశ్ స్టార్ క్యాంపెనయిర్ అంటూ ఎద్దేవా చేసారు. ముఖ్యమంత్రి ప్రజలను నమ్ముతున్నారు. ఆయనను వారు విశ్వసిస్తున్నారన్నారు.రాష్ట్ర రాజ ధానిపై కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు ఇచ్చిన నివేదికను చదవడం సంతోషంగా ఉందన్నారు.

## అదుపు తప్పిన వేగం

### విశాఖలో ఘోర ప్రమాదం

# ముగ్గురు మృతి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖ నగరంలోని వెంకోజిపాలెం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాద సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల సమాచారం మేరకు గురువారం అర్ధరాత్రి 1.30 నుంచి 2 గంటల మధ్యలో జాతీయ రహదారిపై నుంచి మద్దిలపాలెం వైపు ముగ్గురు యువకులు ఓ బైకుపై ప్రయాణిస్తున్నారు. అత్యంత వేగంగా ప్రయాణిస్తుండగా వాహనం అదుపు తప్పడంతో పల్టీలు కొట్టి రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు. ఈ ప్రమాదంలో యువకులకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకొన్న ఎంవిపి పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలిం



మృతి చెందిన యువకులు (ఫైల్)

చారు. రోడ్డు ప్రమాదంలో మరణించింది పీతల సాయి(21), ఇప్పిలి దుర్గాప్రసాద్ (21), రొంగలి గోపి (24)లుగా పోలీసులు గుర్తించారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. రాత్రి బయటకు వెళ్లిన తమ పిల్లలు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారన్న వార్త విన్న మృతుల కుటుంబ సభ్యులు ఒక్కసారిగా

≫2

## శివరామకృష్ణ నివేదిక

# అమలు చేయాలి

### 'సుప్రీం'ను ఆశ్రయించిన సర్కార్

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని విషయంలో శివరామకృష్ణ కమిటీ నివేదిక అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై జస్టిస్ కెఎం జోసెప్,జస్టిస్ నాగరత్నలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.అనంతర విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.ఏపీలో ఏకైక అతి పెద్ద రాజధాని సరి కాదని,రాజధానిని అధికర వ్యవస్థలను వికేంద్రీకరించాలని శివరా మకృష్ణ కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. విజయవాడ- గుంటూరు, విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్ర. శ్రీకాళహస్తి-నడికుడి, రాయలసీమ ప్రాంతాల మధ్య ప్రభుత్వ వ్యవస్థలను వికేంద్రీకరించాలని సూచించింది. అసెంబ్లీ,సచివాలయం ఎక్కడ ఉంటే అక్కడ హైకోర్టు ఉండాలనిలేదు, హైకోర్టు ఒక ప్రాంతంలో, మరో ప్రాంతంలో బెంచ్ ఏర్పాటు చేయవచ్చు, ఉత్తరాంధ్ర- రాయలసీమలో ప్రభుత్వాధికార వ్యవస్థలన్ని విస్తరించాలని కమిటీ తేటతెల్లం చేసింది. వీటితో పాటు శివరామకృష్ణ కమిటీ నివేదికలో పలు అంశాల ఆధారంగా ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

## అదానీ వ్యవహారంపై నిపుణుల కమిటీ మేలు!

### చీఫ్‌జస్టిస్ నేతృత్వంలోని సుప్రీం బెంచ్ వెల్లడి

2లో

## వివేకా హత్య కేసు చంచల్‌గూడ జైలుకు ముగ్గురు నిందితులు

### సిబిఐ విచారణ మార్చి 10కి వాయిదా

**కడప క్రైం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్.వివేకా హత్య కేసు విచారణలో భాగంగా నిందితులను శుక్రవారం హైదరాబాదులోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం విచారించింది. కడప నుంచి హైదరాబాదుకు శుక్రవారం ఉదయం 4గంటలకు కేంద్ర కారాగారం నుంచి ప్రత్యేక బందోబస్తుల మధ్య సునీల్ కుమార్ యాదవ్, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డిలను జైలు అధికారులు సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. ఉమాశంకర్‌రెడ్డి వాహనం ట్రాఫిక్‌లో ఆగిపోయిన కారణంగా మిగిలిన ఇద్దరిని తొలుత కోర్టులో హాజరు పరిచారు. ఉమాశంకర్‌రెడ్డి వచ్చే వరకు కోర్టు తీర్పును వాయిదా వేసి వచ్చిన అనంతరం విచారణ ప్రారంభించిన సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం వారి ఐదుగురిని విచారించి తదుపరి విచారణను మార్చి 10కి వాయిదా వేసింది. నిందితులు శివవంకర్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, సునీల్‌యాదవ్‌లు కడపలో రిమాండ్ ఖైదీలుగా ఉండడంతో వారిని చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు. మరో ఇద్దరు నిందితులైన ఎర్రగంగిరెడ్డి, అప్రూవర్‌గా మారిన దస్తగిరి బెయిల్‌పై ఉన్న కారణంగా వారికి ఇంటికి పంపించారు. ఈ కేసులో ప్రధాన అనుబంధ ఛార్జిషీట్‌లను ఇటీవల సీబీఐ కోర్టు విచారణకు స్వీకరించింది. వివేకా హత్య కేసు సంబంధించి సీబీఐ కోర్టు

≫2

# అన్ని వర్గాలకు వేధింపులే



### రేషనలైజేషన్ పేరిట పాఠశాలలు మూత

### 'యువగళం' పాదయాత్రలో లోకేష్

శుక్రవారం కాపుకంద్రిగ గ్రామంలో దళితులతో ముఖాముఖి నిర్వహిస్తున్న నారా లోకేష్.

**చిత్తూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళం పాడారని జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం కాపుకంద్రిగలో నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్రలో భాగంగా కాపు కంద్రిగ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ యువతతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ఎస్సీ, ఎస్టీ యువతతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందిస్తే ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్ ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ యువత స్వయం ఉపాధి లేక అల్లాడే పరిస్థితి నెలకొందన్నారు. జిల్లాలో మామిడి రైతులు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తే తాము మామిడి పంటను నిల్వ చేసుకొని లాభాలు ఆర్జించడానికి అవకాశం వుంటుందని పేర్కొన్నారన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్ల ద్వారా కోల్డ్ స్టోరేజ్‌ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తే వారు స్వయం ఉపాధి పొందడానికి అవకాశం వుంటుందని అయితే ఈ ప్రభుత్వం పూర్తిగా సబ్సిడీ రుణాలు ఇవ్వడమే నిలుపుదల చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారంలోకి రాకముందు సిఎం వైఎస్ జగన్ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఆ మేరకు ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారన్నారు. అయితే రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయలేదని ధ్వజమెత్తారు. విద్య కోసం లక్షల రూపాయలు ఖర్చుచేసిన యువత ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. అత్యధిక నిరుద్యోగులకు ఉద్యోగ వయస్సు దాటిపోతున్నా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని ధ్వజమెత్తారు. గతంలో సిఎంగా వున్న చంద్రబాబునాయుడు విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరం వున్న ప్రాంతంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్ రేషనలైజేషన్ పేరిట వున్న పాఠశాలలను మూసి వేసి ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ చేయకుండా భీష్మించుకొని కూర్చొన్నారని ధ్వజమెత్తారు. తాను అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఖాళీగా వున్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిన సిఎం వైఎస్ జగన్ ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదని ఆరోపించారు. మెగా డిఎస్సీ, ప్రతి ఏడాది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ అటక ఎక్కిందన్నారు. రాష్ట్రంలో డికెటి చట్టంను కర్ణాటక తరహాలో అమలు చేయాల్సి వుందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో విశాఖ, సింహాచలం, విజయవాడ ప్రాంతాల్లో కొండ పొరంబోకు

≫2

# మంత్రి జోగి రమేష్ వల్లే మైలవరంలో సమస్యలు

### ఇక సమస్యలురావని సిఎం చెప్పారు: వసంత కృష్ణప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:**మైలవరం నియోజకవర్గంలో వైకాంగ్రెస్ పార్టీలో ఇకపై ఎలాంటి సమస్యలుండవని,ఈ విషయంలో సీఎం జగన్ స్పష్టత నిచ్చారని ఆ పార్టీకి చెందిన మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేసారు.మంత్రి జోగి రమేష్ వైఖరితో నియోజకవర్గ పార్టీలో సమస్యలు వచ్చాయన్నారు. తాను ఎవరి నియోజకవర్గంలోను జోక్యం చేసుకోనని,తన నియోజకవర్గంలో ఎవ్వరైనా జోక్యం చేసుకుంటే సహించనని తెలిపారు.తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్నవి ఒట్టికట్టు కథనాలన్నారు.తనకు రాజకీయంగా గుర్తింపునిచ్చింది దివంగత వైఎస్సార్ రాజశేఖరరెడ్డి అన్నారు. తనను మైలవరం శాసనసభ్యునిగా గెలవడానికి అవకాశం ఇవ్వడమే కాకుండా,తన పట్ల ఎంతో ప్రేమగా సీఎం జగన్ ఉంటారని తెలిపారు. శుక్రవారం ఆయన నిర్వహించిన మీడియా సమావేశంలో విబేధాలకు సంబంధించిన విషయాలు తన వరకు రాకముందే గడపగడపకు మన ప్రభుత్వం సరికాదని సీఎం జగన్ తనకు హితవు చెప్పారన్నారు.మీకు ఎవ్వరు అడ్డంకిగా ఉండరు.మీపని మీరు చేసుకుని వెళ్ళమని సీఎం జగన్ తనకు చెప్పారన్నారు.గడప,గడపకు కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు సాగిపోతామన్నారు.గతంలో ముగ్గురు మంత్రులతో పనిచేస్తే, ఎప్పుడు వారితో విభేదాలు రాలేదన్నారు.తన నియోజకవర్గంలో జోగి రమేష్ వేలు పెట్టడంతో సమస్య వచ్చిందన్నారు.మైలవరం నియోజకవర్గంలో ఇటీవల మంత్రి జోగి,అక్కడి



ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ నడుమ విబేధాలు పొడసూపాయి.ఇవి మీడియాలోను ప్రముఖంగా వచ్చాయి.ఈ క్రమంలో సీఎం జగన్ మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్‌ను పిలిపించారు.ఈ విషయాన్ని వసంత చెబుతూ తన పాటు రాజకీయాల్లో 25,30 ఏళ్ళు తాను ఉంటానని సీఎం జగన్ ఆత్మస్థయిర్యాన్నిచ్చారని తెలిపారు. నియోజకవర్గ పరిణామాలతో తాను రాజకీయాలంటే విరక్తి చెందానంటే సీఎం జగన్ ఆ స్థితి రాకూడదన్నారన్నారు.తనకు ఇకపై నియోజకవర్గంలో సమస్యలు ఉండవని చెప్పారన్నారు.ఒక వేళ ఉన్నాయన్పిస్తే సీఎం కార్యదర్శి ధనుంజయ రెడ్డికి చెప్పాలని తెలిపారన్నారు.తాను ఎట్టి పరిస్థితుల్లో పార్టీని వదిలేది,లేదన్నారు.పార్టీ తనకు రాజకీయ గుర్తింపునిచ్చిందన్నారు.టీడీపీలో చేరుతున్నాంటూ తప్పుడు కథనాల ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఈ కథనాలు హాస్యాస్పదమన్నారు.

11-02Pg2exHMNWJQE:Layout 1 2/11/23 12:23 AM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తున్న రాష్ట్ర మంత్రులు బుగ్గన,గుడివాడ

## విద్యా సంస్కరణలకు 55వేల కోట్లు

≫ వధువు 18 ఏళ్ళ, వరుడు 21 ఏళ్ళ వయస్సు కచి ్చతంగా ఉండాలన్నారు,. వైఎస్సార్ కల్యాణమస్తు,వైఎస్సార్ తోఫా ఎస్సిలకు రూ.లక్ష,ఎస్సీ వర్గానికి చెందిన కులాంతర వివాహం చేసుకుంటే 1.20లక్షలు,ఎస్టి లబ్ధిదారులకు రూ.లక్ష,ఈ వర్గాల్లో కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు అందిస్తున్నామన్నారు.బీసీకులాలకు చెందిన లబ్ధిదారులకు రూ.75వేలు,కులాంతర వివాహం చేసుకుంటే రూ.లక్ష.మైనార్టీలకు చెందినలబ్ధిదారులకు రూ.లక్ష, విభిన్న ప్రతిభావంతుల లబ్ధిదారులకు రూ.1.50 లక్షలు,భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు రూ.40వేలు అందిస్తున్నామన్నారు. పేదల ఇంట్లో పెళ్లికూడా ఆనందాల అనుభూతులను మిగిల్చే విధంగా తమ ప్రభుత్వం సాయం అందిస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటల వేస్తూ, విద్యారంగంలో జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. జగనన్న అమ్మఒడి కార్యక్రమం ద్వారా ఒకటి నుండి ఇంటర్ పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15,000లు అందిస్తున్నామన్నారు.ప్రాథమిక విద్యా స్థాయి నుంచే ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తెచ్చామన్నారు.ఈ సిలబస్‌ను సీబీఎస్ఈ సిలబస్‌తో అనుసంధానం చేసామన్నారు. ప్రతి ఏటా 8వ తరగతి విద్యార్థులు,టీచర్లకు ఉచితంగా ట్యాబ్‌లు అందించామన్నారు.దీని వలన వారిలో బైజుయిస్ సిలబస్ ద్వారా విద్యాధ్యయనం పెరిగిందన్నారు.నాడు.నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ధి చేసిన 15,715 స్కూళ్ళకుగాను,580ల పాఠశాలల్లోని 6వ తరగతి విద్యార్థులకు ప్రతి క్లాస్‌రూమ్‌లో ఉండేలా 30,213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానల్స్ 10,038 పౌండేషన్,ఫౌండేషన్ ప్లస్ స్కూళ్ళలో స్మార్ట్ టీవీలు డిజిటల్ విద్య దిశగా అడుగులు పడుతున్నాయన్నారు.3వ తరగతినుంచి పాఠ్యాంశాల వారిగా టీచర్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తామన్నారు.మన బడి నాడు,నేడు కింద 12 రకాల మౌలిక వసతుల కల్పనతో పాఠశాలలు రూపురేఖలు సమూలరీతిలో మార్పు తీసుకుని వచ్చినట్లు తెలిపారు.జగనన్న గోరుముద్ద కార్యక్రమం కింద జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో ప్రతి రోజు మెనూ మార్చి రుచికరమైన ఆరోగ్యకరమైన,మెరుగైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామన్నారు.జగనన్న విద్యా దీవెన కార్యక్రమం కింద పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే అందిస్తున్నామన్నారు.జగనన్న వసతి దీవెన కార్యక్రమం ద్వారా భోజన,వసతి ఖర్చుల కోసం ఏటా రూ.20,000వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.స్వేచ్ఛ' కార్యక్రమం కింద 7వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థినీలకు ఉచితంగా శానిటరీ నాప్కెన్‌లు అందిస్తున్నట్లు తెలిపారు.జగనన్న విద్యాకానుక కింద స్కూళ్ళు తెరచిన తొలిరోజే 9 వస్తువులతో కూడిన జగనన్న విద్యాకానుక కిట్‌ను అందజేస్తామన్నారు.పేద విద్యార్థులకు సైతం విదేశాల్లో నాణ్యమైన విద్యను అభ్యసించే వీలు కల్పిస్తూ వరల్డ్ క్యూఎస్ ర్యాంకింగ్ టైమ్స్ ర్యాంకులను అనుసరించి ఇంజినీరింగ్, మెడిసిన్ లా,జర్నలిజం మొదలైన 21 ఫ్యాకల్టీలకు సంబంధించి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.ఆయా ఫ్యాకల్టీల్లో టాప్-50 ర్యాంకులు సాధించిన కళాశాలల్లో ప్రవేశం పొందిన ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు రూ.1.25కోట్లు వరకు,ఇతర విద్యార్థులకు రూ.కోటి వరకు పూర్తి ఫీజు రీఎంబర్సుమెంట్ కల్పిస్తున్నామన్నారు.వైఎస్సార్ కల్యాణమస్తు,వైఎస్సార్ తోఫాకార్యక్రమానికి చదువుకు లింక్.పెట్టడం వెనుక ఉద్దేశం ప్రతి కుటుంబ భవిష్యత్తులో విద్యాపరంగా అభ్యున్నతిని సాధించడం అన్నారు.ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నారు.తన ఆడబిడ్డలకు అందిస్తున్న ఈ సహకారం ఎంతో సంతృప్తకరంగా ఉందన్నారు.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున మెరుగు,బీసీ,సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బి.జయలక్ష్మి,మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్‌ఖాన్,డైరెక్టర్ కిశోర్‌కుమార్,వైఎస్సార్ స్టీల్ కార్పోరేషన్ ఎండీ షన్మోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వర్చువల్ విధానంలో సువర్ణరత్న,లక్ష్మీదేవి.షేక్ సాబా కౌసర్ తదితర లబ్ధిదారులు వైఎస్సార్ కల్యాణమస్తు,వైఎస్సార్ తోఫాను అందించినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## నింగిలోకి దూసుకుపోయిన 'ఛోటా భాయ్'

≫ యోగ విజయం తర్వాత మూడుఉపగ్రహాలు సక్రమంగా పనిచేస్తు న్నాయని భూకేంద్రాలకు సమాచారం అందింది. షార్‌తోపాటు బెంగళూరు, త్రివేంద్రం,పోర్టు బ్లెయిర్ కేంద్రాలనుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని, ఉపగ్రహాల ప్రయాణాన్ని శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు. ఖచ్చితమైన రీతిలో అవి పని చేస్తు న్నట్లు ఇస్రో సగర్వంగా ప్రకటించింది.

**ఆరునెలల్లోనే అవాంతరాలు అధిగమించి..** 2022 ఆగస్టు 7న ఎస్ఎస్ఎల్‌వి-డి1 రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. అయితే ఈ రాకెట్‌లో మూడు ఘన ఇంధనదశలు విజయవంతం అయినప్పటికీ రాకెట్‌లోని శీర్షభాగంలో ఉపగ్రహాలను అమర్చిన విటిఎంలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా ఆ ప్రయోగం విఫల మైంది. అప్పట్లో మన దేశీయ ఉపగ్రహం ఇఓఎస్‌తో పాటు చిన్నారులు రూపొందించిన ఆజాదిశాట్-1 కూడా కక్ష్యకు చేరకుండా కూలిపోయాయి. అయితే సరిగ్గా ఆరునెలల వ్యవధిలో ఎస్ఎస్ఎల్‌వి-డి2 పేరుతో మరో రాకెట్‌ను ఇస్రో రూపొందించింది. అప్పటి సమస్యలు తలెత్తకుండా మొక్కవోని దీక్షతో అదే తరహా రాకెట్‌ను తయారు చేసి ఈ సారి మన ఇఓఎస్-07 ఉపగ్రహంతో పాటు విద్యార్థినులతోనే మరోసారి ఆజాది శాట్-2 ఉపగ్రహాన్ని కూడా తయారు చేసి మరింత నేర్పుగా అమెరికాకు చెందిన జానుస్-1 ఉపగ్రహాన్ని కూడా అందులో చేర్చి ముచ్చటగా మూడు ఉపగ్రహాలను గురి తప్పకుండా కక్ష్యకు చేర్చారు. పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి, ఎల్‌విఎం3 తరహా రాకెట్లు ఒకవైపు రూపొందిస్తూనే ప్రస్తుతం స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి) సిరీస్‌ను ముందుకు తెచ్చింది.

**రాకెట్ ప్రయాణం ఇలా:** శుక్రవారం ఉదయం 9.18 గంటలకు నింగికి దూసుకెళ్లిన ఎస్ఎస్ఎల్‌వి-డి2 రాకెట్ ఖచ్చితమైన మార్గంలో కక్ష్య వైపు దూసుకెళ్లింది. ఈ రాకెట్‌లోని మొదటి, మూడు దశలు ఘన ఇంధనంతో వేగంగా పనిచేశాయి. ఈ దశలు పూర్తయ్యే సరికి 674.9 సెకన్ల వ్యవధిలో 450 కిలోమీటర్ల కక్ష్యకు రాకెట్ వెళ్లింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలను గత ప్రయోగంలో ఇబ్బంది పెట్టిన విటిఎం భాగం ప్రయాణం మొదలైంది. అయితే ఈసారి ఈ విటిఎం సక్రమంగాఅందులోని మూడు ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. 483.4 సెకన్ల సమయానికి విటిఎం అంటుకోగా, 785.1 సెకన్లకు భారతీయ భూపరిశీలన ఉపగ్రహం ఇఓఎస్-07 విడిపోయింది. ఆతర్వాత 880.1 సెకనుకు అమెరికాకు చెందిన జానుస్-1 ఉపగ్రహం విడవడింది. 900.1 సెకనుకు విద్యార్థినులు రూపొందించిన ఆజాది శాట్-2 ఉపగ్రహం విడిపోవడంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో శాస్త్రవేత్తలు ఒకరినొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఈ ప్రయోగ విజయం తర్వాత ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి మాట్లాడుతూ ఎస్ ఎస్ఎల్‌వి రాకెట్లు ఇస్రో విజయాలలో సరికొత్త చరిత్రను సృష్టిస్తాయని ఆకాంక్షించారు. భవిష్యత్ ప్రయోగాల విజయాల గురించి ఆయన ధీమా వ్యక్తం చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆర్జించే అవకాశం ఇస్రో సొంతం చేసుకుందని, ఇందుకు కారకులైన ఇస్రో కుటుంబానికి అభినందనలు చెప్పారు

## విశాఖ రైల్వే జోన్‌పై స్పష్టత ఇవ్వని కేంద్రం

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం స్పష్టతను ఇవ్వడం లేదు.ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలు రాజ్యసభలో సౌత్‌కోస్ట్ రైలే ్వ జోన్(విశాఖజోన్)పై అడిగిన ప్రశ్నలకు లిఃత పూర్వకంగా సమాధానం ఇచి ్చన కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లిఃత పూర్వకంగా సమాధానం ఇస్తూ విశాఖ రైల్వేజోన్ హెడ్ క్వార్టర్స్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఇప్పటికే గుర్తించడం జరిగిందని వివరించారు.అయితే జోన్ ఎప్పుడు ఏర్పడుతుందనే విషయంప స్పష్టతను ఇవ్వలదు.జోన్ ఏర్పాటు వ్యయంపైనా కేంద్రం మంత్రి వివరించలేదు.సౌత్‌కోస్ట్ రైలే ్వ జోన్‌పై అతి తక్కువ ఖర్చు అవుతుందని.ఇందు కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో చేసిన ఖర్చు రూ.7.9లక్షలని తెలిపారు.భూసర్వే.హెడ్ క్వార్టర్ కాంప్లెక్స్ లేఅవుట్, నివాస కాలనీ సహా నిరా ్మణ కార్యక్రమాలను చేపట్టాలని రైలే ్వశాఖను కోరినట్లు కేంద్రమంత్రి తెలిపారు.సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక కుడా ఇప్పటికే సంబంధిత కమిటీ సమర్పించిందని కేంద్రమంత్రి వివరించారు.ఇంకా జోన్ శైశవ దశను దాటక పోవడంపై కేంద్రమంత్రి ఎటువంటి జవాబు ఇవ్వలేదు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/02/23

| DAY - SINGAM SERIES Dr No:173 | DAY - KUIL SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 352346 | 1st Prize Rs.100000/- 866994 |
| 2nd Prize Rs.7000/- 91912 | 2nd Prize Rs.7000/- 76859 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03813 04855 11491 28360 31337 | 07042 21377 21463 37927 39807 |
| 36565 54675 55613 72850 90427 | 43365 47942 73522 81574 93230 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2297 3052 3351 4156 5508 6002 6379 | 0323 1172 1234 1662 1966 4052 6404 |
| 6615 8504 9810 | 6535 8610 9080 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0820 3037 4671 5176 5332 5371 6457 | 0383 0736 0764 1502 2904 3641 4145 |
| 6756 8810 9915 | 6749 7217 7532 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 2085 3674 4815 6162 7811 8878 | 0022 1024 2638 4772 6177 7451 9200 |
| 0146 2174 3900 4961 6367 7998 9037 | 0318 1104 2771 4793 6192 7757 9278 |
| 0176 2316 3938 5022 6532 8127 9096 | 0329 1130 2853 4889 6229 7809 9299 |
| 0186 2431 3980 5275 6684 8189 9195 | 0364 1176 3169 4938 6247 8050 9328 |
| 0201 2514 4033 5358 6839 8345 9216 | 0418 1194 3346 4961 6315 8169 9445 |
| 0453 2547 4168 5422 6856 8394 9343 | 0519 1233 3726 5018 6377 8191 9691 |
| 0653 2745 4172 5461 6910 8425 9408 | 0599 1522 3760 5043 6441 8220 9763 |
| 0728 2760 4191 5557 6950 8483 9454 | 0619 1768 4040 5139 6508 8253 9775 |
| 0857 2814 4282 5615 7007 8550 9508 | 0671 1814 4102 5214 6512 8299 9854 |
| 0966 3012 4305 5637 7226 8611 9703 | 0733 1998 4108 5292 6604 8314 9939 |
| 1066 3280 4341 5726 7288 8677 | 0809 2031 4149 5733 6788 8366 |
| 1166 3296 4463 5757 7378 8679 | 0865 2197 4325 5757 7029 8447 |
| 1370 3551 4565 5867 7672 8728 | 0934 2239 4384 5840 7059 8460 |
| 1760 3602 4720 5929 7735 8730 | 0963 2295 4540 6013 7302 8617 |
| 1995 3624 4740 6117 7753 8771 | 1016 2531 4736 6078 7436 8946 |

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/02/23

| DAY - ROSA SERIES Dr No:173 | DAY - DEAR SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 597862 | 1st Prize Rs.100000/- 739381 |
| 2nd Prize Rs.7000/- 25422 | 2nd Prize Rs.7000/- 47556 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15355 17905 29312 37562 56307 | 04581 05619 06323 27041 29394 |
| 84260 91203 93691 98134 99346 | 30469 45998 58585 65643 88791 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0726 1036 2001 2035 2089 3411 4670 | 0152 0887 1341 1783 4482 5069 5070 |
| 6736 7477 9600 | 5265 7525 7568 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1361 2214 2597 5072 5769 5840 6985 | 5074 5336 5759 5882 6967 8482 8891 |
| 7614 7910 9156 | 9354 9779 9977 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 1436 2533 3602 5660 7372 8892 | 0072 1702 3474 4895 6750 8139 9246 |
| 0141 1522 2540 4029 5770 7559 8993 | 0385 1883 3641 4912 6825 8206 9249 |
| 0147 1548 2604 4086 6095 7637 9109 | 0480 1988 3670 5146 6946 8233 9255 |
| 0319 1556 2726 4226 6414 7867 9379 | 0508 2119 3807 5175 7043 8307 9324 |
| 0335 1695 2882 4277 6508 7917 9505 | 0572 2288 3976 5330 7091 8377 9349 |
| 0350 1890 3046 4292 6514 8001 9714 | 0627 2532 4161 5337 7175 8437 9376 |
| 0526 1894 3055 4673 6649 8016 9791 | 0707 2533 4240 5420 7275 8504 9444 |
| 0739 2003 3157 4773 6659 8172 9815 | 0860 2546 4258 5630 7507 8557 9500 |
| 0792 2151 3253 4830 6904 8202 9842 | 0874 2700 4278 5674 7514 8589 9614 |
| 0818 2209 3275 4838 6994 8253 9957 | 0977 2855 4594 5751 7544 8690 9682 |
| 1356 2230 3311 5117 7029 8309 | 1003 2872 4637 6062 7592 8756 |
| 1371 2272 3395 5239 7100 8338 | 1019 3192 4725 6091 7734 8817 |
| 1411 2285 3409 5269 7213 8374 | 1040 3287 4797 6616 7778 9081 |
| 1422 2442 3415 5287 7226 8579 | 1061 3379 4808 6670 7874 9085 |
| 1432 2479 3479 5641 7330 8807 | 1673 3400 4847 6721 7932 9095 |

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/02/23

| DAY - THANGAM SERIES Dr No:173 | DAY - VAIRAM SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.100000/- 251327 | 1st Prize Rs.50000/- 624713 |
| 2nd Prize Rs.7000/- 63171 | 2nd Prize Rs.7000/- 13177 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00004 07433 25633 37647 49061 | 04251 18506 25150 35586 40795 |
| 56835 66441 71010 85229 92224 | 45754 49395 70477 88687 89910 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0017 0646 4093 4751 7089 7172 8434 | 0305 0362 0425 0450 0688 0928 3016 |
| 8651 9831 9905 | 3119 6207 7481 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1896 3164 3554 5208 5245 5282 6295 | 1131 1456 2419 3978 4410 4582 4590 |
| 6809 8046 9344 | 7900 9624 9737 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0059 2058 3270 4291 5441 7373 8679 | 0000 1495 2957 5289 6721 7956 9114 |
| 0413 2291 3347 4378 5561 7378 8746 | 0140 1497 3546 5291 6882 7966 9153 |
| 0513 2403 3369 4401 5831 7386 8798 | 0158 1550 3572 5550 6894 7969 9191 |
| 0630 2421 3397 4441 6074 7471 9037 | 0298 1557 3741 5711 6959 7986 9367 |
| 0746 2481 3601 4562 6217 7484 9362 | 0454 1616 3814 5803 6993 8009 9399 |
| 0778 2525 3638 4563 6541 7587 9413 | 0486 1778 3863 5861 7008 8166 9433 |
| 0950 2541 3725 4586 6594 7644 9487 | 0718 1788 4027 5885 7030 8217 9613 |
| 1061 2704 3755 4601 6635 7699 9769 | 0755 1905 4086 5959 7057 8484 9826 |
| 1455 2856 3757 4914 6670 7749 9939 | 0855 1983 4236 6206 7202 8554 9856 |
| 1470 2885 3771 5050 6820 7991 9960 | 0877 2325 4262 6297 7300 8568 9924 |
| 1531 3006 3865 5054 6964 8071 | 0953 2354 4427 6323 7501 8593 |
| 1538 3054 3906 5121 7022 8440 | 0995 2410 4619 6543 7537 8710 |
| 1727 3059 4050 5147 7052 8526 | 1109 2440 4642 6549 7821 8765 |
| 2028 3084 4117 5249 7107 8533 | 1362 2689 4692 6641 7910 9020 |
| 2032 3105 4197 5386 7174 8669 | 1480 2938 4833 6674 7944 9094 |

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:173 | DAY - MANI SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 791291 | 1st Prize Rs.50000/- 948884 |
| 2nd Prize Rs.7000/- 52279 | 2nd Prize Rs.7000/- 62370 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16915 26550 34304 44919 49648 | 03493 20220 21393 22690 49451 |
| 51403 62699 70040 73430 80049 | 59803 68875 73687 77480 89205 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0247 0314 1855 2930 3438 5736 7218 | 0570 1606 3640 4775 4979 5664 6736 |
| 8934 9841 9845 | 7322 8545 9199 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0164 1441 1792 1833 1916 2345 4080 | 0457 0931 1525 1688 2071 2977 4396 |
| 5004 6661 7138 | 5757 7482 8421 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0524 1757 3017 4876 6647 8215 9221 | 0157 1720 3773 5280 6607 7602 8925 |
| 0579 1760 3179 5016 6927 8246 9375 | 0347 1777 3939 5292 6709 7655 9218 |
| 0690 1873 3312 5027 6968 8248 9394 | 0480 1841 3989 5443 6710 7773 9318 |
| 0726 1876 4129 5059 7047 8290 9402 | 0486 1943 4068 5480 6750 7802 9515 |
| 0748 2180 4186 5131 7052 8364 9499 | 0526 2035 4140 5610 6770 8026 9530 |
| 0955 2198 4356 5169 7159 8376 9621 | 0803 2251 4211 5647 6771 8086 9699 |
| 0976 2342 4395 5323 7182 8532 9701 | 0862 2376 4275 5672 6894 8117 9767 |
| 1070 2379 4413 5565 7207 8575 9758 | 0920 2433 4284 5716 6915 8167 9796 |
| 1095 2492 4428 5951 7342 8855 9791 | 0924 2502 4468 5760 7068 8177 9854 |
| 1150 2550 4507 5995 7489 8956 9895 | 1172 2901 4548 5955 7145 8180 9941 |
| 1312 2621 4585 6042 7522 8958 | 1432 3162 4636 5972 7205 8394 |
| 1431 2894 4622 6253 7566 8978 | 1467 3336 4666 6150 7434 8474 |
| 1669 2923 4734 6294 7802 9085 | 1504 3598 4874 6265 7529 8507 |
| 1680 2978 4835 6295 7806 9090 | 1615 3655 5201 6280 7558 8761 |
| 1744 3010 4855 6496 7934 9149 | 1684 3760 5249 6433 7589 8827 |

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/02/23

| DAY - KUMARAN SERIES Dr No:173 | DAY - VISHNU SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.50000/- 427334 | 1st Prize Rs.50000/- 536413 |
| 2nd Prize Rs.7000/- 48649 | 2nd Prize Rs.7000/- 67465 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00626 07111 13182 29590 39940 | 04114 05439 15325 18784 26295 |
| 46168 67863 77529 85223 88208 | 28910 45234 77030 93253 98653 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1571 3004 3904 4398 4533 4597 4932 | 0855 4021 4178 4222 4750 5078 5630 |
| 5789 7514 9655 | 8055 8783 9012 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0479 3339 3949 4083 4177 6811 7326 | 0230 0770 3941 4464 5698 7291 7561 |
| 8161 9128 9134 | 9093 9105 9152 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1092 2164 3768 4942 6858 9249 | 0080 1836 3305 5455 6676 7785 8773 |
| 0070 1225 2435 3850 4952 6995 9308 | 0111 1990 3731 5463 6715 7871 9098 |
| 0156 1266 2506 3867 5449 7081 9356 | 0121 1995 3735 5603 6803 7903 9119 |
| 0284 1648 2589 3872 5688 7288 9442 | 0163 2057 3878 5641 6813 7909 9127 |
| 0336 1652 2702 3930 5787 7484 9534 | 0194 2107 4265 5855 6824 7966 9167 |
| 0352 1725 2725 4325 5872 7495 9640 | 0489 2170 4444 5882 6852 8017 9569 |
| 0420 1738 2746 4394 5949 7711 9760 | 0730 2323 4642 5898 6933 8107 9775 |
| 0537 1774 2801 4408 6083 7843 9768 | 0866 2398 4781 6014 7124 8263 9817 |
| 0541 1795 2812 4451 6270 7890 9859 | 0896 2433 4784 6137 7225 8376 9858 |
| 0618 1814 2857 4457 6337 8286 9907 | 0924 2492 5136 6185 7260 8382 9872 |
| 0678 1892 3214 4523 6486 8311 | 0989 2659 5258 6339 7315 8562 |
| 0726 1922 3266 4546 6672 8349 | 1070 2705 5276 6346 7334 8600 |
| 0872 1997 3556 4812 6682 8593 | 1491 2727 5319 6475 7350 8644 |
| 0941 2133 3610 4859 6694 8671 | 1713 3114 5390 6517 7452 8662 |
| 1039 2156 3739 4910 6845 9112 | 1755 3275 5410 6624 7536 8689 |

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/02/23

| SWARNALAXMI SERIES Dr No:173 | DAY - LION SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 831828 | 1st Prize Rs.50000/- 139403 |
| 2nd Prize Rs.7000/- 86819 | 2nd Prize Rs.7000/- 63443 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18496 29287 31236 42439 53248 | 17770 28564 39215 39983 41793 |
| 53642 64706 75733 86339 97839 | 52700 63849 74450 85530 96331 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0386 4452 4680 5077 5944 5950 6165 | 0730 1802 2168 2913 3265 3756 5240 |
| 7649 8179 9090 | 5439 7939 9948 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0635 1149 3960 4944 5343 7204 7269 | 0113 0182 0885 1466 3465 3797 6752 |
| 7301 8081 9937 | 7912 8659 9084 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1951 3750 4927 6377 7674 9279 | 0025 1424 2925 4368 6002 7818 9427 |
| 0031 1953 4032 5011 6387 7683 9319 | 0077 1428 2926 4413 6046 7826 9466 |
| 0044 2114 4093 5058 6703 7883 9414 | 0103 1681 3056 4437 6215 7929 9497 |
| 0079 2398 4101 5138 6998 7899 9435 | 0114 1732 3175 4600 6288 8113 9515 |
| 0170 2405 4105 5437 7129 7963 9503 | 0198 1835 3218 4721 6485 8133 9563 |
| 0203 2642 4183 5460 7153 8028 9508 | 0536 1967 3385 4757 6494 8366 9747 |
| 0330 2910 4201 5555 7171 8093 9628 | 0702 2215 3440 4806 6516 8376 9778 |
| 0362 2913 4268 5628 7323 8232 9675 | 0800 2307 3460 5079 6554 8677 9821 |
| 0371 3295 4392 5664 7327 8261 9720 | 0840 2327 3467 5327 6655 8742 9923 |
| 0981 3415 4500 5668 7348 8284 9809 | 0995 2391 3488 5507 6757 8917 9982 |
| 1184 3600 4642 5734 7350 8557 | 1069 2502 3617 5678 6862 9037 |
| 1192 3653 4672 5932 7413 8757 | 1196 2577 3666 5734 7045 9065 |
| 1272 3654 4785 5991 7479 8781 | 1213 2578 3885 5786 7104 9133 |
| 1278 3713 4803 6114 7502 8907 | 1279 2597 4187 5850 7679 9398 |
| 1469 3729 4837 6300 7546 9032 | 1309 2789 4252 5988 7814 9419 |

## దేశంలో భారీగా లిథియం నిల్వలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** బ్యాటరీలు, ఇతర విద్యుత్తు పరికరాల తయారీలో అత్యంత కీలకమైన లిథియం నిల్వలు భారత్‌లో తొలిసారి భారీగా వెలుగు చూశాయి. జమ్ముకశ్మీర్‌లో 59 లక్షల టన్నులు లిథియం రిజర్వులు వెలుగుచూసినట్లు కేంద్ర గనుల శాఖ ప్రకటించింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా తొలిసారి జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలోని రియాసి జిల్లాలో సలాల్ హైమాన ప్రాంతంలో లిథియం నిల్వలు కనుగొంది అని గనుల శాఖ ట్విట్టర్‌లో పేర్కొంది. దేశవ్యాప్తంగా గనుల శాఖ మొత్తం 51 ఖనిజ క్షేత్రాలను గుర్తించింది. వాటిని గనుల శాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది. వీటిల్లో మొత్తం 5 క్షేత్రాల్లో బంగారం నిల్వలను కనుగొన్నారు. మిగిలిన చోట్ల పొటాష్, మాలిబ్డినం, ఇతర ప్రాథమిక లోహాలను గుర్తించారు. జమ్ముకశ్మీర్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఝార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిస్సా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ ప్రాంతాల్లో ఇవి ఉన్నాయి. 2018-19 మధ్య నిర్వహించిన సర్వేల ఆధారంగా గుర్తించారు. వీటిల్లో 17 చోట్ల 7,897 మిలియన్ టన్నుల బొగ్గు, లిగ్నైట్ ఉన్న గనులను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు అప్పగించింది. అయితే ప్రభుత్వం గత కొన్నేళ్లుగా దేశీయంగా విద్యుత్తు వాహనాల తయారీని ప్రోత్సహిస్తోంది. దీనిలో భాగంగా పలు పథకాలను ప్రవేశపెట్టింది. అంతే కాకుండా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు తక్కువగా ఉండడానికి పలు పన్ను ప్రోత్సాహకాలను కూడా ప్రకటించింది. ప్రస్తుతం భారత్ లిథియం, నికెల్, కోబాల్ట్ వంటి లోహాలను దిగుమతి చేసుకుంటోంది. తాజాగా జమ్ముకశ్మీర్‌లో 59 లక్షల టన్నుల లిథియం నిల్వలు కనుగొనడంతో భవిష్యత్తులో విద్యుత్తు కీలకం. భవిష్యత్తులో దీని దిగుమతులు తగ్గే అవకాశాలున్నాయి. అంతేకాకుండా, బ్యాటరీ ధరలు కూడా దిగిరానున్నాయి. జమ్ముకశ్మీర్‌లో లిథియం నిల్వలు కనుగొనడంపై గనులశాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ మాట్లాడుతూ, స్వయంసమృద్ధి సాధించే దశలో విలువైన ఖనిజాలు కనుగొనడం, వాటిని ప్రాసెస్ చేయడం చాలా కీలకం అని పేర్కొన్నారు. అదేవిధంగా స్మార్ట్ ఫోన్ల తయారీలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

## ప్రతిరోజూ చేసే ప్రసంగమే పార్లమెంటులోనూ...

### మోడీ ప్రసంగంపై విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** బడ్జెట్ పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానిమోడీచేసిన ప్రసంగం సాధారణరీతిలోనే ఉందని, తాము సంధించిన ప్రశ్నలకు సమాధానాలు లేవని, విపక్షనేత, కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఉభయసభల్లోను ప్రధానిమోడీ తన సహజధోరణి ప్రసంగాలనే చేసారని ఆయన విమర్శించారు. ప్రతిరోజూ ఆయన చేసే ప్రసంగాలే పార్లమెంటులోకూడా ప్రతిధ్వనించాయని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణంపై ప్రతిపక్షాలు సంధించిన ప్రశ్నలకు జవాబులేలేవని, ప్రభుత్వం అహంకారిగా వ్యవహరిస్తోందని, ఆదాని వ్యవహారంపై ఇప్పటికీ ప్రభుత్వంనుంచి నిర్దిష్టమైన సమాధానం లేనేలేదన్నారు. ఆదానిగ్రూప్‌తో ఉన్న సంబంధాలపై నోరువిప్పలేదని, షేర్ల లెక్కింపులో అవకతవకలు,అకౌంటింగ్‌మోసాలపై విచారణ జరిపించాలన్న తమ డిమాండ్‌పై స్పందించలేదన్నారు.



శుక్రవారం లక్నోలో గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

## అన్ని వర్గాలకు వేధింపులే

≫ భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్ వాలంటీర్ల ఉద్యోగాలు ఇచ్చి గ్రూప్-1, గ్రూప్-2 పోస్టులు భర్తీ చేసినట్లు ప్రచారం చేసుకొంటున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అలాగే చంద్రబాబునాయుడు సిఎంగా వున్న సమయంలో కెజీ నుండి పిజి వరకు ఉచితంగా విద్య అందించారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో దళితులపై దాడులు అధికంగా జరుగుతున్నప్పటికీ సిఎం వైఎస్ జగన్ స్పందించడం లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో దళితులపై దాడులు జరిగిన దాఖలాలు లేవని అలాగే ఆత్మహత్యలు సైతం జరుగలేదని ఇకనైనా ఈ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి చిత్తశుద్ధితో నిధులు మంజూరు చేసి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్ళకు ప్రస్తుత ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని దళితులు నారా లోకేష్ దృష్టికి తీసుకురాగా అర్థాంతరంగా ఆగిపోయిన ఇళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం తక్షణం నిధులు మంజూరు చేసి ఇళ్ళ నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకోవాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, జిడి నెల్లూరు నియోజకవర్గ దేశం సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మృతి

≫ షాక్‌కు గురై కన్నీరు పెట్టారు. శుక్రవారం సంఘటన స్థలానికి నగర డిసిపి గరుడ సుమిత్ చేరుకొని పరిశీలించారు. ఈ ముగ్గురు యువకులు బైకు అదుపు తప్పడం వల్ల మృతి చెందారా? లేక ఏదైనా భారీ వాహనం వెను క నుంచి ఢీకొనడం వలన చనిపోయారా అన్నది లోతుగా దర్యాప్తు చేయాలని కిందస్థాయి అధికా రులను ఆదేశించారు. సంఘటనా స్థలిని పరిశీ లించిన వారిలో డీసీపీ సుమిత్‌తో పాటు ఎడిషనల్ డిసిపి అరిపుల్ల, ద్వారకా జోన్ ఇన్‌ఛార్జ్ ఏసిపి బాపూజీ, నగర ట్రాఫిక్ ఏసిపి కుమార స్వామి, ఎంవిపి ట్రాఫిక్ లాండ్ ఆర్డర్ సిఐలు మల్లీశ్వరరావు. ప్రసాద్‌లు పాల్గొన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి ఎంవిపి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అదానీ వ్యవహారంపై నిపుణుల కమిటీ మేలు!

### చీఫ్‌జస్టిస్ నేతృత్వంలోని సుప్రీం బెంచ్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ఆదాని వ్యవహారంపై సమగ్ర దర్యాప్తుజరిపించాలని దాఖలయిన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఒక నిపుణుల కమిటీని నియమించడం మంచిదని భావించింది. జాయింట్‌పార్లమెంటరీ ప్యానెల్ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో విచారణజరిపించాలని ఆదానిగ్రూప్ కుంభకోణంపై సమగ్ర వివరాలను రాబట్టాలని చేసిన విజ్ఞప్తిపై చీఫ్‌జస్టిస్ వైవి చంద్రచూడ్‌తో కూడిన బెంచ్ విచారణ చేపట్టింది. ఇలాంటిపరిస్థితులు మరోసారి పునరావృతం కాకుండా తీసుకునేందుకు యంత్రాంగం ఉందా? ఎందుకంటే మేం విధాన నిర్ణాయక అంశాల్లోనికి పోలేమని అది ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలని వెల్లడించారు. ఈ ఆదాని మొత్తం పరిస్థితిపై ఒక నిపుణుల కమిటీని నియమించడం శ్రేయస్కరమని అదికూడా ప్రభుత్వ ప్రాధాన్యతలను బట్టి నియమించడం మేలన్నారు. కార్పొరేట్ రంగ నిపుణలతోపాటు ఒక న్యాయమూర్తిని కూడా ఈ నిపుణుల కమిటీలో వేయాలన్న డిమాండ్‌పై చీఫ్‌జస్టిస్ స్పందించారు. సొలిసిటర్‌జనరల్‌కు మా అభిప్రాయాన్ని చెప్పామని, చట్టపరంగా ప్రస్తుతం సెబీ ఈ వ్యవహారంచూస్తోందని సొలిసిటర్‌జనరల్ సమాధానం ఇచ్చారు. పోర్టులనుంచి ఇంధనంవరకూ అన్ని విభాగాల్లోను ఉన్న ఆదాని గ్రూప్‌కు గౌతమ్ ఆదాని అధినేత అన్న సంగతి తెలిసిందే. ఏడు కంపెనీల్లోని ఆదాని షేర్లు సుమారు 100 బిలియన్ డాలర్ల మార్కెట్‌విలువలు కోల్పోయాయి. అమెరికా కేంద్రంగా ఉన్న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కంపెనీ వెలువరించిన నివేదికతో కంపెనీ షేర్లు పేకమేడల్లా క్షీణించాయి. షేర్ల విలువల్లో అవకతవకలకు పాల్పడిందని హిండెన్‌బర్గ్‌చేసిన ఆరోపణలపై ఆదాని పూర్తిగా ఖండించినా ఇపుడు ఎన్నికైన ప్రజాప్రతినిదులకు ఇదొక అస్త్రంగా మారింది. మరోపక్క సుప్రీంకోర్టులో ఈ వ్యవహారంపై మొత్తం విచారణచేపట్టాలని పిటిషన్లు కడా దాఖలయ్యాయి. దీనిపై విచారణ చేపట్టిన చీఫ్‌జస్టిస్ ఆధ్వర్యంలోని బెంచ్ నిపుణుల కమిటీని నియమించడం మేలని అభిప్రాయపడింది.

## డ్రోన్లసాయంతో పాక్‌స్మగ్లర్లు గంజాయి రవాణా

### తరన్‌తరన్‌జిల్లాలో పట్టుకున్న బిఎస్ఎఫ్

**ఛండీఘర్, ఫిబ్రవరి 10:** పాకిస్థాన్ వైపునుంచి వచ్చిన ఒకడ్రోన్ పంజాబ్‌లోని తరన్‌తరన్‌జిల్లాలో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లో గంజాయి, ఒక చైనా పిస్టల్‌తోపాటు ఐదు క్యాట్రిడ్జ్‌లు అంటే తుపాకీ గుళ్లను వదిలిపెట్టినట్లు సరిహద్దుభద్రతా దళం గుర్తించి వాటిని స్వాధీనంచేసుకుంది. బిఎస్ఎఫ్, పంజాబ్‌పోలీసులసంయుక్త ఆపరేషన్‌లో ఈ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్‌మాట్లాడుతూ పాకిస్తాన్ కేంద్రంగాపనిచేస్తున్న స్మగ్లర్లు డ్రోన్ల సాయంతో సరిహద్దుల్లో వీటిని జారవిడుస్తున్నారని తెలిపారు. ఇండోపాకిస్థాన్ సరిహద్దుల్లో ఒక డ్రోన్ శబ్దం వినిపించిన వెంటనే స్థానికుడు ఒకరు పోలీసులను అప్రమత్తం చేసారు. సరిహద్దుల్లోని ఖెంకారన్ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుఝామున డ్రోన్ వస్తున్నట్లు గుర్తించారు. సరిహద్దుకు కిలోమీటర్ల దూరంలో ఉన్నపుడే ఈ డ్రోన్ అక్కడి పొలాల్లో గంజాయి, ఇతర పేలుడు సామగ్రిని వదిలిపోయిందని చెపుతున్నారు. మూడు కిలోల హాశ్రీరాయిన 'తోపాటు 30 బోర్‌పిస్టల్, తుపాకిగుళ్ల వంటివి వదిలిందని అధికారులు తెలిపారు. తరన్‌తరన్ జిల్లాలోని మియాన్‌వాల్ గ్రామంలో గుర్తించిన వీటిని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు.

## చంచల్‌గూడ జైలుకు ముగ్గురు నిందితులు

≫ ఎస్సీ01/2023 నంబరును కేటాయించింది. ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న నిందితులకు సమన్లు జారీ చేసిన న్యాయస్థానం ఫిబ్రవరి 10న విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీబీఐ అధికారులు నిందితులను కడప నుంచి హైదరాబాదుకు తీసుకొచ్చారు. వివేకా హత్య కేసు విచారణను కొద్ది రోజుల క్రితం ఏపీ నుంచి తెలంగాణకు సుప్రీంకోర్టు బదిలీ చేసిన విషయం విదితమే. కేసు బదిలీ నేపథ్యంలో సీబీఐ అధికారులు కడప జిల్లా సెషన్స్ కోర్టులో ఉన్న ఈ హత్య కేసుకు సంబంధించిన ఫైల్లు, ఛార్జిషీట్లు, వాంగ్మూలాలు, దస్త్రాలను మూడు బాక్స్‌ల్లో ప్రిన్సిపల్ సీబీఐ కోర్టుకు ఇప్పటికే తీసుకెళ్లారు.

## వారం - వర్జ్యం

**11-2-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తె ధనిష్ఠ
షష్ఠి తె.05-47; చిత్త రా.10-22
శేష వర్జ్యం ఉ.07-32
తిరిగి వర్జ్యం తె.04-00 ల 05-36
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

**వృషభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు బాధ్యతలధికం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. దేవాలయాలు సందర్శిస్తారు.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు పోటీ అధికం. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. వ్యవసాయ భూమి కొనుగోలు.

**కన్య:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. శుభ వార్తలు వింటారు.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు శుభ యోగం. ఆకస్మిక ధన లాభాలున్నాయి.

**ధనుస్సు:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** వివాదాలు తీరుతాయి. అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు.

**కుంభం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. విదేశీ ప్రయాణ సూచనలు.

**మీనం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇక రీయూజబుల్ రాకెట్ల పరిశోధనలు



## గగన్‌యాన్‌కు ముందస్తుగా విభిన్న ప్రయోగాలు
## షార్ నుంచి త్వరలో ఎల్‌వీఎం-3 ప్రయోగంతో 36 విదేశీ ఉపగ్రహాలు
## ఎస్‌ఎస్‌ఎల్‌వి-డి2 విజయం తర్వాత ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి



శుక్రవారం షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, రాకెట్ ప్రయోగాన్ని వీక్షిస్తున్న జనం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ ఇకపై రీయూజబుల్ రాకెట్ల పరిశోధనలు కొనసాగిస్తుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం శ్రీహరికోటలో ఎస్ఎస్ ఎల్వి డి-2 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఆయన ప్రసంగించారు. ఎస్ ఎస్ఎల్వి డి2 ప్రయోగ విజయం ఇస్రోకు ఒక సరికొత్త మలుపుగా అభివర్ణించారు. ఈ ప్రయోగ విజయంలో పాలుపంచుకున్న ఇస్రో బృందంతో పాటు ఎన్ఎస్ఐఎల్, స్పేస్ కిడ్స్, విద్యార్థినులను ఆయన అభినందనలతో ముంచెత్తారు. భవిష్యత్ ప్రయోగాల గురించి ఛైర్మన్ మాట్లాడుతూ త్వరలోనే రీయూజబుల్ రాకెట్ల తయారీపై దృష్టి పెడుతున్నామన్నారు. బెంగళూరు సమీపంలోని చిత్రదుర్గలో ఆర్ఎల్వి ప్రయోగంతో రీయూజబుల్ టెక్నాలజీకి మరింత దగ్గరవుతామన్నారు. ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రాజెక్టుకు ముందు మరిన్ని పరీక్షలు, ప్రయోగాలు ఉంటాయని సోమనాథ్ చెప్పారు. 2023 ప్రారంభంలోనే శ్రీహరికోట నుంచి రాకెట్ ప్రయోగాలు జరిపే అవకాశాన్ని సోమనాథ్ స్పష్టం చేశారు. మార్చి నెల మధ్యలో ఎల్వీఎం-3 భారీ రాకెట్ ద్వారా 36 వన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగం ఉంటుందని, అనంతరం పిఎస్ఎల్వి సి-55 రాకెట్‌ను ప్రయోగిస్తామన్నారు. ఈ రాకెట్ ప్రయోగం షార్‌లో నూతనంగా నిర్మించిన పిఎస్ ఎల్వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటీని అందుబాటులోకి తీసుకొస్తామని సోమనాథ్ వెల్లడించారు. జిఎస్ఎల్వి రాకెట్ల ద్వారా నావిక్ ఉపగ్రహాల ప్రయోగాలు ఉంటాయని, నావిక్‌లో మరో సిరీస్ మొదలవుతుందన్నారు. వచ్చే రోజుల్లో ఇస్రో ఎస్ఎస్ఎల్వి రాకెట్ల ద్వారా ఎన్నో వాణిజ్య ఉపగ్రహాలనుప్రయోగించుకునే అవకాశం శుక్ర వారం ప్రయోగంద్వారా తమకు లభించినట్లు చెప్పారు.

**ఎస్ఎస్ఎల్వి-డి2 ఒక స్మార్ట్ కిడ్: షార్ డైరెక్టర్**
ఎస్ఎస్ఎల్వి-డి2 రాకెట్ తమకు ఒక స్మార్ట్ కిడ్ లాంటిదని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. షార్‌లో శుక్రవారం చక్కటి వాతావరణం మధ్య రాకెట్ ప్రయోగాన్ని కన్నులపండువగా చేపట్టినట్లు ఆయన వివరించారు. వెహికల్ డైరెక్టర్ ఎస్.ఎస్.వినోద్ మాట్లాడుతూ 2018లో మొదలుపెట్టిన ఎస్ఎస్ఎల్వి సిరీస్ ఇప్పటికి ఒక గమ్యానికి చేరుకుందని, గత ఏడాది ఎదురైన తప్పులను సరిదిద్దుకొని కొవిడ్ అవాంతరాలను అధిగమించి ఎల్‌పిఎస్‌సిడి2ను విజయవంతంగా ప్రయోగించగలిగామన్నారు. ఇస్రోకుటుంబతో పాటు తన కుటుంబం, ప్రత్యేకించి తన భార్య సహకారం ఇందులో ఉందని, తాను మూడు వారాల పాటు అనారోగ్యం పాలైతే కంటికి రెప్పలా ఆమె చూసుకుందన్నారు. శాటిలైట్ డైరెక్టర్ రవి చంద్రబాబు తన ప్రసంగంలో ఖచ్చితమైన ఆర్బిట్‌లో మూడు ఉపగ్రహాలను చేర్చగలిగామని, ఈ ఉపగ్రహాలు ఉత్తమంగా పనిచేస్తున్నాయన్నారు. భవిష్యత్‌లో ఈ రాకెట్ల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్ మాట్లాడుతూ 6వ తరహా రాకెట్‌ను అభివృద్ధి చేశామని, దాని పని తనం ఎంతో అద్భుతంగా ఉందని చెప్పారు. విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్‌నాయర్ మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ఉపగ్రహాలు అంతరిక్షంలోకి పంపించడానికి త్వరగా రూపొందించుకునే అవకాశం ఉన్న ఎస్ఎస్ఎల్వి రాకెట్ల ద్వారానే సాధ్యమవుతుందనిచెప్పారు. యూఆర్ఎస్‌సి డైరెక్టర్ ఎం.శంకరన్ తన ప్రసంగంలో 2023 ఆరంభంలోనే ఈ మూడు పేలోడ్ల పనితీరు తమకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. ఎస్ఎసి డైరెక్టర్ నితేష్ ఎన్. దేశాయ్ తన ప్రసంగంలో డిమాండ్‌ను బట్టి వాణిజ్య ప్రయోజనాలకోసం ఎన్నో ఉపగ్రహాలను ప్రయోగించుకోవడానికి ఎస్ఎస్ఎల్వి రాకెట్లు ఉపయోగపడతాయని, ఎన్నో వాణిజ్య అవకాశాలు లభిస్తాయని ఆకాంక్షించారు. ఐఐఎస్‌యు శ్యామ్‌దయాళ్‌దేవ్ తన ప్రసంగంలో పక్కాగా ఎస్ఎస్ఎల్‌డిడి2ను లాంచ్ చేశామని, ఆర్బిట్‌లో ఖచ్చితమైన పనితీరును కనబరుస్తుందని వివరించారు.



విజయవాడ పుస్తక మహోత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

## మాతృభాషను ప్రేమించడం, ప్రావీణ్యం సాధించడం కనీస పౌర బాధ్యత: గవర్నర్

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి పౌరుడు తన మాతృభాషను అత్యధికంగా ప్రేమించాలని ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ఇది కనీస పౌర బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఇతర భాషలను నేర్చుకోవాలంటే మాతృభాషలో ప్రావీణ్యం అవసరమన్నారు. తద్వారా ఇతర భాషలను సులువుగా అధ్యయనం చేయవచ్చునన్నారు. మాతృభాష మాధ్యమంగా సాగే సంభాషణలు ,రచనలు ఎంతో ప్రభావవంతంగా ఉంటాయన్నారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ప్రఖ్యాత రచయిత, పాత్రికేయుడు, నటుడు గొల్లపూడి మారుతీరావు ప్రాంగణంలో 33వ విజయవాడ జాతీయ పుస్తక మహోత్సవాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హరిచందన్ మాట్లాడుతూ మాతృభాషలో అత్యున్న ఇతిహాసాలు, నీతి కథలను ప్రోత్సహించమని తమ చిన్ననాట పెద్దలనుంచి లభించిన ప్రోత్సాహన్ని గుర్తు చేసుకున్నారు. గవర్నర్ బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి ఇక్కడి విద్యావేత్తలు, సాహిత్యప్రముఖులతో నెలకొన్న సాంగత్యం ఫలితంగా తెలుగుభాష యొక్కగొప్పతనం గురించి తనకు అవగాహన వచ్చిందన్నారు. దేశంలో అత్యధికులు మాట్లాడే భాషల్లో తెలుగు నాల్గవదన్నారు. పుస్తకాలు మనలను జ్ఞానవంతులను చేస్తాయన్నారు. నిజమైన మిత్రుడు వంటిది పుస్తకం అన్నారు. పుస్తక పఠనం వలన మెదడుకు వ్యాయమం, మెరుగైన జ్ఞాపకశక్తి, దృష్టి కేంద్రీకరణ, సాహిత్య నైపుణ్యం. మంచి నిద్ర, ఒత్తిడిని అధిగమించడం సాధ్యమగుతుందన్నారు. విశ్వనాథ సత్యనారాయణ వేయి పడగలకు జ్ఞాన పీఠ అవార్డు లభించడం తెలుగువారికి గర్వకారణమన్నారు. ఈ పుస్తకాన్ని హిందీలో అనువదించిన దివంగత ప్రధాని పీవీ నరసింహారావు తెలుగువారు కావడం అమోఘమన్నారు. ఈ సభలో ఎమెస్కో విజయకుమార్, విశాలాంధ్ర బుక్‌హౌస్ ప్రతినిధులను రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సత్కరించారు. విద్యా, పౌర గ్రంథాలయశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు భాషాభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. విద్యావ్యవస్థలో తెచ్చిన మార్పులు తెలుగు భాషాభిమానానికి ఎటువంటి ఇబ్బంది కాదన్నారు. పాలనా వ్యవస్థలో తెలుగు వినియోగం అధికంగా ఉందన్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు మాట్లాడుతూ తెలుగులో కాలానుగుణ మార్పులు, సంస్కరణలు అవసరమన్నారు. పుస్తకం ప్రతి మనిషికి తోడులాంటిదన్నారు. తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి, పుస్తక మహోత్సవ కమిటీ ఛైర్మన్, కార్యదర్శులు మనోహర్‌నాయుడు, లక్ష్మయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పుస్తక మహోత్సవం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుంది. దాదాపు 200స్టాల్స్ ఈ ఉత్సవంలో ఏర్పాటు చేసారు.

## గోడౌన్‌ను తనిఖీ చేసిన ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్
### 15 టన్నుల కందిపప్పు లోడు వెనక్కి



జెడ్డంగి గోడౌన్‌లో కందిపప్పును గ్రాములో్ తూస్తున్న ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్ అనూష

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామం లో ఉన్న జిసిసి మండల లెవిల్ సివిల్ సప్లయిస్ స్టాక్ గోడౌన్‌ను శుక్రవారం రంపచోడవరం డివిజన్ సివిల్ సప్లయిస్ ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్ మడకం అనూష తనిఖీ చేసారు. విశాఖ పట్టణం డాబాగార్డెన్ ఖాదీబండార్ నుండి వచ్చిన 15టన్నుల కందిపప్పులో నాణ్యత, తూకాలను పరీక్షలు చేసారు. కందిపప్పు ప్యాకింగ్‌లో పాటించాల్సిన పార్సిల్ కవ రులో లోపం ఉన్నట్లు గుర్తించి జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్ గణేష్‌కుమార్ ఆదే శాలుతో లోడు వెనక్కి పంపించారు. గోడౌన్‌లో ఉన్న స్టాక్, రికార్డుల్లో ఉన్న వివరా లను పరిశీలన చేయడం జరిగింది. ఈసందర్భంగా అనూష ప్రభాతవార్తతో మాట్లా డుతూ చింతూరు, రంపచోడవరం, మారేడుమిల్లి, అడ్డతీగల, జెడ్డంగిలో యం. యస్.యస్ పాయింట్‌కు వచ్చే బియ్యం, కందిపప్పు పరిశీలన చేసి వాటి శాంపి ల్స్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో సివిల్ సప్లయిస్ డియం వారికి పంపడం జరుగుతుందన్నారు. అక్కడ ల్యాబ్‌లో పరీక్షలను చేస్తారన్నారు. తన పరిధిలో 671 డిపోలు, 58 రైతు బరోసా కేంద్రాలు, 221 యం.డి,యు వాహానాలు ఉన్నాయని తెలిపారు. రైతు బరోసా కేంద్రాల్లో ఎరువులు, ధాన్యంకు నాణ్యత, తూకం కూడా చూడటం జరుగుతుందని వెల్లడించారు. గోడౌన్లకు వచ్చిన బియంలో ఒక బస్తాలో 10 గ్రాములు తీసుకుని రసాయనాలను కలిపి ఏజియస్ పరీక్షలు చేయగా ఆరెంజ్, పసుపు రంగు రాకూడదని అన్నారు. కొత్త బియ్యం గ్రీన్ రంగు రావాలని వివరించారు. కిలో కందిపప్పు ప్యాకెట్ నుండి 25 గ్రామాలు తీసుకుని డిఆస్క్ లిక్విడ్ పరీక్షలు చేయగా 10 గ్రాములు పొట్టుతో కూడిన కందిపప్పు రాకూడని తెలిపారు. కందిపప్పు ప్యాకెట్ నుండి 25 గ్రాములు తీసుకుని తూకం వేసి దానిలో ఆకుపచ్చరంగు, పాడయిన కందిపప్పు ఒక గ్రాము దాటి ఉం డరాదన్నారు. బియ్యం, కందిపప్పులో లోపాలు ఉంటే మూడు నెలలు లోపు తిరిగి పంపవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్ మడకం అనూష, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కళాశాలలతో ఎపి నిట్ అవగాహన ఒప్పందం

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెంలోని ఎపి నిట్ మూడు ఇంజినీరింగ్ కళాశాలలతో ఎంఒయు కుదుర్చుకుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించేందుకు ఇది దోహదపడుతుంది. అకడమిక్ అంశాలు, పరిశోధన, పబ్లికేషన్స్, పేటెంట్లను సాధించడంలోను, అంతర్జాతీయ, జాతీయ, లోకల్ కమ్యూనిటీ ప్రాజెక్టు నిధులను సాధించడంలో పరస్పర సహకారం అందించుకోనున్నారు. టీచింగ్ లెర్నింగ్, జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడంలో, కరికులం డెవలప్మెంట్, స్టూడెంట్ స్పాన్సర్డ్ ప్రోగ్రామ్‌లలో సహకరించుకోనున్నారు. ఫ్యాకల్టీ, స్టూడెంట్ స్టార్టప్ లను సాధించడంలో సహకారం, కన్సెల్టెన్సీ సర్వీసెస్, ఆధునిక ప్రయోగశాలలను వినియోగించుకోవడంలో పరస్పరం సహకారం అందించుకునే విధంగా ఈ ఒప్పందం కుదిరింది. తాడేపల్లిగూడెం లోని శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాల, శశి ఇంజినీరింగ్ కళాశాల, భీమవరం ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కళాశాల ఈ మూడు కళాశాలలతో ఏపి నిట్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఎపి నిట్ లోని ఎస్.ఆర్.కె. సెమినార్ హాలులో నిర్వహించిన ఈ అవగాహన ఒప్పంద మార్పిడి కార్యక్రమంలో ఏపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి, రీసెర్చ్ అండ్ కన్సెల్టెన్సీ డీన్ డాక్టర్ జి.వి.రవికిరణ్ శాస్త్రి, శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలంచర్ల సుబ్బారావు, టెక్నికల్ డైరెక్టర్ చెక్కా అప్పారావు లు అవగాహన ఒప్పందం పై సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏపి నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఏపి నిట్ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు గడచిన ఏడు సంవత్సరాలలో ఎంతో వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. సుమారు రూ.438 కోట్లు తో భవన సముదాయాలు, మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఇంకా ప్రాజెక్టు రెండవ దశలో 150 కోట్ల రూపాయలతో ముఖ్య ప్రయోగశాలలు, 600 కోట్ల రూపాయలతో ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయడానికి గాను ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. ఈ ఎం.ఒ.యు.లను చేసుకోవడం ద్వారా ఏపి నిట్, ఆయా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు, ఫ్యాకల్టీ తదితరులు పరిశోధన, ఇంటర్న్‌షిప్, స్టార్టప్ లాంటి వాటిలో తమ ఆలోచనలను పంచుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయన్నారు. ఏపి నిట్ ఏర్పడిన నాటి నుండి తాము సొంత క్యాంపస్ కు మారేవరకు శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల లోనే తాత్కాలిక క్యాంపస్ నడపబడిందని, ఆ కాలంలో శ్రీ వాసవి అందించిన సహకారం ఏపి నిట్ ఎప్పటికీ మరచిపోలేదని కొనియాడారు. రీసెర్చ్ అండ్ కన్సెల్టెన్సీ డీన్ డాక్టర్ జి.వి.రవికిరణ్ శాస్త్రి మాట్లాడుతూ సొంత క్యాంపస్‌కు మారిన తర్వాత నుండి అకడమిక్ అంశాలతో పాటు రీసెర్చ్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ వివిధ ఐఐటి, ఎన్ఐటి తదితర వాటితో ఇప్పటివరకు 24 ఎంఒయు లను కుదుర్చుకోవడం జరిగిందన్నారు. వాటితో పాటు లోకల్ కళాశాలలతో కూడా ఎం.ఒ.యు. లను కుదుర్చుకోవడానికి ఆలోచన చేసి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మూడు కళాశాలలు శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాల, శశి ఇంజినీరింగ్ కళాశాల, ఎస్.ఆర్.కె.ఆర్.ఇంజినీరింగ్ కళాశాలలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఆయా సంస్థలు, కళాశాలలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం పరస్పర సహకారాన్ని అందించుకోవడంతో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ లను అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలంచర్ల సుబ్బారావు, శశి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇస్మాయిల్, ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కళాశాల రీసెర్చ్ డీన్ డాక్టర్ రామకృష్ణరాజు తదితరులు ప్రసంగించారు. ఏపి నిట్ ఇండస్ట్రియల్ కొలాబొరేషన్ అండ్ ఎంఒయుల అసోసియేషన్ డీన్ డాక్టర్ సందీప్, ఏపి నిట్ వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు, సీనియర్ ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.





అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఏపి నిట్, వాసవి ఇంజినీరింగ్ కాలేజి ప్రతినిధులు





## ఈ దుకాణమంతా శ్రీశ్రీ సాహిత్యమే!

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పుస్తక ప్రదర్శనలో ఓ ప్రత్యేకత, విశిష్టత సంతరించుకుంది. మహాకవి శ్రీశ్రీ రచించిన పుస్తకాలతో ఇక్కడ 87వ సంఖ్యతో ప్రత్యేక దుకాణాన్ని ఏర్పాటు చేసారు. ఈ పుస్తక దుకాణంలో అన్ని శ్రీశ్రీ రచనలే ఉండటంతో పాటుగా శ్రీశ్రీ రచించిన, ఆయన సాహిత్యంపై వచ్చిన విశ్లేషణ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. శ్రీశ్రీ రాసిన పుస్తకాలు అతి తక్కువ ధరకు ఇక్కడ ఇస్తారు. రూ.7 వేలు విలువ చేసే వంద పుస్తకాలను ఈ దుకాణం ఏర్పాటు చేసిన శ్రీశ్రీ సాహిత్యనిధి నిర్వాహకులు సింగపల్లి అశోక్‌కుమార్ అందజేస్తారు. వీటితో పాటు శ్రీశ్రీ బులిటిన్‌ను అందిస్తారు. మహాకవి శ్రీశ్రీ బొమ్మలతో కూడిన పుస్తకం, శ్రీశ్రీ స్వీయగ్రంథ పీఠికలు, శ్రీశ్రీ నందూరి రామ్మోహనరావు రచించిన కర్పూర నీరాజనం, రాచపాలెం చంద్రశేఖరరెడ్డి రచించిన శ్రీశ్రీ ప్రాపంచిక దృక్పథం, భూషణం రచించిన శ్రీశ్రీతో జ్ఞాపకాలు, సాలూరి బాణీలో శ్రీశ్రీ రచించిన పుస్తకం, టీఎల్ కాంతారావు రచించిన మరో ప్రపంచకవి జీవీ సుబ్రహ్మణ్యం రచించిన మహాకవి శ్రీశ్రీ, కొత్తపల్లి రవిబాబు రచించిన విప్లవ సాహిత్య రథసారథి, డాక్టర్ మిరియాల రామకృష్ణ రచించిన శ్రీశ్రీ కవితా వైభవం, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి స్మృతిపథంలో శ్రీరంగం. శ్రీశ్రీ రచించిన కవిత్రయం(పోతన. వేమన, గురజాడ)పతాంజలి రచించిన శ్రీశ్రీ గురించి, శ్రీశ్రీ రచించిన తిక్కన సోమయాజీ పుస్తకాలు ఈ దుకాణంలో ఆకర్షణీయంగా ఉన్నాయి.

# శివయ్య పండుగకు రండి

## అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి
## ముఖ్యమంత్రికి ఎంఎల్‌ఏ, ఛైర్మెన్ వినతులు



ముఖ్యమంత్రికి శివరాత్రి ఆహ్వాన పత్రికలను అందిస్తున్న ఎంఎల్ఏ, ఛైర్మెన్,ఇఓ


**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఒక్కసారి రావాలని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని అభ్యర్థించారు. శుక్రవారం తాడేపల్లిగూడెంలోని ముఖ్యమంత్రి నివాసంలో కలసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందించి శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు. ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రసన్నవదనంతో శివయ్య ప్రసాదాలను స్వీకరించారు. ఆయనకు దేవస్థానం వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

**శివం టు శివం రోడ్డుకు నిధులివ్వండి: ఎంఎల్ఏ:** శ్రీకాళహస్తీశ్వరాలయం అభివృద్ధితో పాటు ఇక్కడకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పనులకు సంబంధించి నిబంధనల ఉచ్చు బిగించుకకుంటుందని పుణ్యక్షేత్రంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఇతోధికంగా అధికారుల సహకారం అందించాలని సూచించాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో ఆలయం వద్ద నుంచి స్వర్ణముఃఒడ్డునే బైపాస్ వరకు సుమారు నాలుగు కిలో మీటర్ల మేరకు శివం టు శివం రోడ్డును రూ.34కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని అయితే నిధుల కొరత ఉందని ముఖ్యమంత్రి దయదలచాలని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్కడే ఉన్న వ్యక్తిగత సహాయకులకు ఆదేశాలిస్తూ పనిపూర్తి చేయటానికి తగిన చర్యలుతీసుకోవాలనిఆదేశించినట్లు ఎంఎల్ఏ వివరించారు.

**మాస్టర్ ప్లాన్ మందగమనం: ఛైర్మెన్:** ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విన్నవించుకుంటూ మీ సహాకారంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవ, సూచనలతో పురాతనమైన ఆలయాల జీర్ణోద్ధారణ చేపట్టామని 14 ఆలయాలకు కుంబాభిషేకాలు చేపట్టామని వివరించారు. అయితే మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి పనులు ముందుకు సాగటంలేదని పనులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీచేయాలని అభ్యర్థించగా ముఖ్యమంత్రి వెంటనే వ్యక్తిగత సహాయకులను పిలిచి సదరు పనికూడా వెంటనే చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని అడ్డంకులను తొలగింపుకు ఆదేశాలు జారీ చేయాలని సిఎం ఆదేశించారు. వారితో పాటు దేవస్థానం పౌరోహితులు అర్ధగిరి శర్మ, వైసిపి నాయకులు నరసింహులు(నంద)మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

## ఓవర్ లోడ్ పేరుతో విద్యుత్ శాఖ భారీ వసూళ్లు
### ఆందోళనలో పేద, మధ్య తరగతి వినియోగదారులు

**సచివాలయం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** అధిక విద్యుత్ వాడకం పేరుతో విద్యుత్ శాఖ పేద, మధ్య తరగతి వినియోగదారులపై భారీ వసూళ్లకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే విద్యుత్ బిల్లులతో పాటు గృహ అవసరాలకు మించి విద్యుత్ వినియోగం జరుగుతుందని దీనికి సంబంధించి అధిక యూనిట్లకు ప్రత్యేక బిల్లులు చెల్లించాలని లేదంటే విద్యుత్ సరఫరా కూడా నిలిపివేయబడుతుందని అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారు.



దీంతో ఎండలు పెరిగిపోతున్నప్పటికీ విద్యుత్ వాడకం ఏసీలకు సంబంధిచి, కూలర్లకు వినియోగించాలంటే పేద, మధ్య తరగతి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిధంగా ప్రతి ఏడాది ఓవర్‌లోడ్ నెపంతో వేసవి సమీపించే నాటికి విద్యుత్ శాఖ కొత్త ఎత్తుగడలతో ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. విద్యుత్ బిల్లుతో పాటు కలిపి ఓవర్ లోడ్ ఛార్జీలు చెల్లించకపోతే అపరాధ రుసుంతో పాటు సరఫరా నిలిపివేసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాలపై స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు వాపోతున్నారు. అయితే ఉన్నత వర్గాలకు సంబంధించి త్రీ ఫేస్ వాడకం పేరుతో మీటర్లు అందించే సమయంలోనే సుంఖాలు వసూళ్లు చేస్తారని ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా జరుగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తంఅవుతుంది. కానీ పేద, మధ్య తరగతి వర్గాలకు అందించే విద్యుత్ సరఫరాలో వోల్టేజీ సమస్యలు తలెత్తుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## వారంరోజుల ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు
### 13న ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల, ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు కూడా కోరిన రోజు, సాఫీగా సంతృప్తికరంగా దర్శించుకునేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానం 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లువిడుదల చేస్తుంది. ఈ నెల 22వతేదీ నుంచి 28వరకు వారంరోజులకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో 13వతేదీ సోమవారం ఉదయం 9గంటలకు విడుదల చేయనున్నారు. ఈ టిక్కెట్లు రోజువారీగా 25వేల వరకు జారీ చేస్తారు. ఈనెల 22వతేదీ నుంచి ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టేందుకు టిటిడి నిర్ణయించడంతో వారంరోజులు టిక్కెట్లను గతనెలలో విడుదల చేయలేదు. ప్రస్తుతం ఈ ఆగమోక్త కార్యక్రమం వాయిదాపడటంతో వారంరోజుల దర్శనాలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలటిక్కెట్లను తాజాగా విడుదల చేస్తోంది. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను 13వతేదీ సోమవారం ఉదయం 9గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండటంతో మరింతమంది భక్తులు బుక్‌చేసుకుని వెంకన్న దర్శనానికి రావడానికి సులభమైంది.

## 20నుండి హైదరాబాద్ జూబ్లీహిల్స్ వెంకన్న బ్రహ్మోత్సవాలు

**తిరుమల, ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 20వతేదీ నుండి 28వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న ఈ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు 19వతేదీ ఆదివారం రాత్రి అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 20వతేదీ సోమవారం ధ్వజారోహణం, 24న శుక్రవారం గరుడసేవ, 27న సోమవారం రథోత్సవం, 28న మంగళవారం చివరగా చక్రస్నానం జరుగుతాయి. మార్చి 1వతేదీ బుధవారం సాయంత్రం స్వామివారికి పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ వాహనసేవలు ప్రతిరోజూ ఆలయంలో ఉదయం 8గంటలనుండి 9వరకు, తిరిగి రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు ఆగమోక్తంగా నిర్వహిస్తారు.

## సోమల ఆవులపల్లిలో 28నుంచి ప్రసన్నవెంకన్న బ్రహ్మోత్సవాలు

**తిరుమల, ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరుజిల్లా సోమలమండలం ఆవులపల్లిలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 28నుండి మార్చి 9వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 27వ తేదీ సోమవారం అంకురార్పణ జరగనుంది. బ్రహ్మోత్సవాలకు 28వతేదీ మంగళవారంసాయంత్రం ధ్వజారోహణం, మార్చి 5న గరుడసేవ, 6న రథోత్సవం, 7వతేదీ వసంతోత్సవం జరుగుతాయి. 9నచక్రస్నానంమహోత్సవం నిర్వహిస్తారు.



## ఏ భక్తుడు అసంతృప్తి చెందకూడదు: ఎమ్మెల్యే



శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్యూలైన్‌లను పరిశీలించి సూచనలు చేస్తున్న ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే ఏ ఒక్క భక్తుడు కూడా శివరాత్రి పర్వదినాన అసంతృప్తిచెందకూడదని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, డివైయస్‌పి విశ్వనాధం, సిఐ అంజూ యాదవ్‌లు రూపొందించిన ప్రణాళికను ఎంఎల్ఏ క్షుణ్ణంగా పరిశీలించారు. పలు మార్పులు చేర్పులు సూచించారు. పోలీసులు రూపొందించిన ప్రణాళిక మేరకు భక్తుల భద్రత, క్యూలైన్లలో పర్యవేక్షణను అడిషనల్ ఎస్పి పర్యవేక్షించనున్నారు. అయితే ప్రతి ఏడాది నాల్గవ గేటు నుంచి ప్రవేశాల్లో గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది. ఇక్కడ నుంచి విఐపిలు, సాధారణ భక్తులు, స్థానికులు ప్రవేశించటం, లింగోద్భవ అభిషేకానికి ఈ మార్గంగుండా అనుమతించటం, అడుగడుగునా గేట్లు ఏర్పాటు చేయటం అక్కడ తోపులాట తొక్కిసలాట, చివరకు దేవస్థానం అధికారులను కూడా లోనికి ప్రవేశించకుండా అడ్డుకోవటంతో గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది.

**గేట్లు లేని క్యూలైన్లు రూపకల్పన:** అయితే గతాన్ని పరిగణలోకి తీసుకొని ఈ ఏడాది రెట్టింపు భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి సూచించిన మేరకు పోలీసులు పకడ్బందిగా ప్రణాళిక రూపొందించారు. వారు రూపొందించిన ప్రణాళిక మేరకు ఈ సారి స్థపద మండపం నుంచి స్వామి అమ్మవార్ల ఆలయం వరకు ఒకే క్యూలైన్లు ఉంటాయి. గతంలో లా అద్దాల మండపం, ధ్వజస్థంభం, కంచుగడప, దక్షిణామూర్తి ఆలయం వద్ద గేట్లు వాటికి తాళాలు ఉండవు. నాలుగు లైన్లును ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ప్రోటోకాల్ విఐపిలకు ఓ మార్గంను ఏర్పాటు చేసారు. అలాగే విఐపిల కు ఓ క్యూలైన్ ఏర్పాటు చేసారు. ఇందులోనే రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారిని అనుమతిస్తారు. గురుదక్షిణామూర్తి ఆలయం నుంచి ప్రోటోకాల్ విఐపిలకు ప్రత్యేకంగా అనుమతిస్తారు. ప్రోటోకాల్ విఐపిలు లేనపుడు ఈ క్యూలైన్లో కూడా భక్తులను అనుమతించి సత్వర దర్శనంకు ప్రణాళిక రూపకల్పన చేసారు. వాటిని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పర్యవేక్షించారు. ఈ క్యూలైన్లలో గందరగోళం జరగదు కదా? అని ప్రశ్నించారు.

**పార్కింగ్,సెల్‌ఫోన్ల భద్రత:** ఇకద్విచక్రవాహనాలకు సంబంధించి సన్నిధి వీధిలో పార్కింగ్ అవకాశం కల్పించారు. అక్కడే భక్తుల సెల్ ఫోన్లను భద్రపరచు అంశాన్ని పోలీసులు రూపొందించిన ప్రణాళికలో ఎంఎల్ఏ పరిశీలించారు. అంతేకాక పాదరక్షల భద్రతను కూడా అక్కడే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పరిశీలనల్లో ఎంఎల్ఏ మధుసూ ధనరెడ్డితోపాటు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ సాగర్‌బాబు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఉన్నారు.

## తహాశీల్దార్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి
### ఎపిరాష్ట్ర విఆర్వో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు డిమాండ్

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం పెదముడియం తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి గుండ్లకుంటకు చెందిన విఆర్వో శివకుమార్‌ని వేధిస్తూ, మాజీ మంత్రి సుబ్బారెడ్డి భూమికి రెండు లక్షల రూపాయలు వసూలు చేసి ఇస్తేనే గాని ఫైల్‌ను కలెక్టర్ వద్దకు పంపను అని ఒత్తిడి తెచ్చి, ఆత్మహత్యపరిస్థితికి కారకురాలైనందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆందోళన కర స్థితిలో ఉన్న విఆర్వోను మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించడం జరిగిందని, తాసిల్దార్ జ్యోతి రత్నకుమార్‌ని తక్షణమే విచారించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
No.PSOc-II/e-auction/1/2020-21 ఇ-వేలం ప్రకటన తేది: 08.02.2023
ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన పనికిరాని వాహనాలు/బస్ బాడీస్/టైర్లు/మెటీరియల్ మొదలగు వాటి ఈ-వేలం ప్రభుత్వ పోర్టల్ తరఫున ఉపాధి టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడును. (ఫోన్ నెం.7337318404/7337445545/7337445546). 1) కరీంనగర్ (KRMR) - 15.03.2023, 2) ఉప్పల్ (HZ/UPL) - 23.03.2023. రిజిస్ట్రేషన్, ఇతర వివరములకు https://auction.telangana.gov.in మరియు TSRTC యొక్క https://tsrtc.telangana.gov.in (టెండర్స్)ను చూడగలరు. సం/- చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్
DIPR.No.12422-PP/CL/Advt/1/2022-23, తేది: 10.02.2023

11-2Pg4:Layout 1 2/11/23 12:02 AM Page 1



వార్త

నువ్వు చూసినదాంట్లో సగం నమ్ము,
విన్న దానిని దేనినీ నమ్మవద్దు.


-లా ఎస్ట్రేంజ్

-దీనా ములాక్ క్రాక్

# 'అదృశ్యా'లకు అంతం లేదా?


దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్‌కేసులు పట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం మరోకారణంగా చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని వివిధ హైకోర్టులు, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇలా ఎన్నో కేసుల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఏమైనా ఫలితం ఉంటుందనే విశ్వాసం రానురాను పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఏమీ జరగదని నమ్మకం మరొకపక్క పెరుగుతున్నది. అదృశ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు దేశంలో లక్షలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో లేక ఇతర కారణాలతోనో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతి చెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమర వేసుకుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి, ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో? తిరిగివస్తారా? రారా? తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవిస్తున్న మానసిక వేదన క్షోభ వర్ణనాతీతం. దురదృష్టవశాత్తు అదృశ్యాలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా చిన్నారులు పెద్దసంఖ్యలో మిస్ అవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. 2020లో దేశవ్యాప్తంగా లక్షమందికిపైగా చిన్నారులు తప్పిపోయారు. తెలంగాణ రాష్ట్రం 3వేల 775 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 3వేల294 మంది తప్పిపోయినట్లు ఎన్‌సిఆర్‌డీ గణాంకాలు వెల్లడి స్తున్నాయి. చిన్నారులు తప్పిపోవడానికి అనేక కారణా లున్నాయి. క్లిష్టమైన కుటుంబ పరిస్థితుల్లో ఇల్లువిడిచి వెళ్లేవారు కొందరు అయితే అక్రమ రవాణాదారుల ప్రభావం కొంత, బాల కార్మికుల అపహరణలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక కుటుంబ పెద్దలు కూడా అదృశ్యమవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దశాబ్దాలు దాటిపోతూన్న ఆచూకీ దొరకక పోతున్నది. కుటుంబ సభ్యులు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి మొక్కు తున్నారు. అంజనం వేసి జాడచెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆబాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంతోడబ్బు ఖర్చు చేస్తున్నారు. ఎన్నో అదృశ్యాలు పోలీసుల దృష్టికి కూడా రావడం లేదు. వచ్చిన కేసుల్లోకూడా పోలీసులు పెద్దగాశ్రద్ధ తీసుకోలేకపోతున్నారు. వారికి ఉన్న పనుల ఒత్తిడి, ప్రాధాన్యత దృష్ట్యా వీటిపైదృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసువిభాగానికి నేరాలతో పాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి విఐపి భద్రత లాంటికార్యక్రమాలు పెరగడంతో ఇటువైపు దృష్టి పెట్టలేకపోతున్నారు. ఎవరైనా విఐపిలో, వారి కుటుంబ సభ్యులో అదృశ్యమైతే కొద్దిగా శ్రద్ధచూపి దర్యాప్తు చేస్తున్నట్లు కన్పించినా ఫలితాలు రావడం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి.వెంకటస్వామి మనువడు వికాస్ చాలా ఏళ్ల క్రితం అదృశ్యమైన కేసులో పోలీసులు శక్తి వంచన లేకుండా కృషిచేసినా ఫలితం లేకుండాపోయింది. తర్వాత ఆ కేసును సిబిఐకి అప్పగించినా ప్రయోజనం కలగలేదు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణచేసిన సైదులు ఇంటి నుంచి అదృశ్యమైపోయారు. ఆయన కుటుంబ సభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి ఉన్నతాధికారుల చుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకీ లేదు. అంతకు ముందు కరీంనగర్‌జిల్లాలో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆయన కుమారుడితోసహా కన్పించకుండా పోయాడు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధ వర్ణనాతీతం. బతికిఉన్నాడో లేదో చెప్పలేరు. అదృశ్యమైన వ్యక్తికి సంబంధించిన వారసత్వహక్కుల ధృవీకరణ పత్రంరాదు. పింఛన్‌లాంటి అవకాశాలు అంత సులభం కాదు. చట్టప్రకారం ఏడు సంవత్సరాలు ఎదురు చూడా ల్సిందే. ఏడేళ్ల తర్వాత ఆచూకీ దొరక్కపోతే అప్పుడు మరణించినట్లుగా భావించి పింఛన్, ఇతర సౌకర్యాలను ఆ కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తుంది. మాయమాట లతో నమ్మించి, మోసంచేసి తీసుకు వెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చుననే నమ్మకం రోజురోజుకు నేరస్తుల్లో పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరంనమోదు అవుతుంది. దొరకకుండా చేయ గలిగితే ఒకవేళ దొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసులకే పరిమితమై ఎఫ్ఐఆర్ మాత్రమే ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధ చూపాలి. చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికొక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా పాలకులపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

ప్రజల భాషలో మాట్లాడాలి,
మేధావుల ఒరవడిలో
ఆలోచించాలి.



అరిస్టాటిల్

మనల్ని గురించిన మన
అభిప్రాయాలకన్నా, మన
శత్రువుల భావాలే యదార్థానికి
దగ్గరగా ఉంటాయి.



రోష్ ఫోకాల్డ్

## ప్రజావాక్కు



### మళ్లీ పెరిగిన వడ్డీ రేటు

భారత రిజర్వుబ్యాంకు మళ్లీ అంటే సంవత్సరం తిరక్కుండానే ఆరోసారి రెపోరేట్ పెంచింది. ప్రస్తుతం 25 బేస్ పాయింట్స్ పెరిగి వడ్డీ 6.5 శాతానికి చేరుకుంది. దీనివల్ల బ్యాంకులు రిజర్వుబ్యాంకు దగ్గర తీసుకునే అప్పులకు కట్టాల్సిన వడ్డీలు పెరుగుతాయి. ఆ వడ్డీల్ని రుణంతీసుకునే ఖాతాదారుల జేబు నుండి కక్కిస్తాయి. వెరసి ఇంటిరుణం వాయిదాలతో సహాకొత్త రుణాలూ, పాతవీ అన్నీ ప్రియమవుతాయి. తద్వారా నగదు చెలామణి కట్టడి జరిగి ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుందని ఆశ. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఇది శాస్త్రీయ మార్గమే అయినప్పటికీ, ప్రజల్ని బాధకు ఈ మార్గమే ఏకైక మార్గంగా కనబడడంబాధాకరం. రిజర్వుబ్యాంకు దానిలెక్కల్లో అది ఉన్నా ప్రజలకు ఉపశమనం కలిగించడానికి అందుబాటులో ఉన్న మిగతా మార్గాల్ని ప్రభుత్వం చూడాలి. ప్రజల కొనుగోలుశక్తి పెంచడానికి, ఉపాధి పెంచడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రజారోగ్యానికి పెనుసవాల్

ప్రపంచవ్యాప్తంగా అనేకదేశాలలో పెరుగుతున్నయాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రజారోగ్యానికి పెనుసవాలు విసురుతోంది అన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికల పట్ల మన ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇష్టారాజ్యంగా యాంటీ బయాటిక్స్ వాడకంతో శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా తగ్గి అంటు వ్యాధుల నిర్వహణలో అనేక సమస్యలకు దారి తీసి, పేషెంట్లను తీవ్ర అనారోగ్యం పాలు చేస్తుంది. యాంటీ బయోటిక్స్ అధికంగా వాడితే అది మరణానికి కూడా దారి తీయవచ్చునని సదరు నివేదిక హెచ్చరించింది. దీంతోపాటు రోగుల వైద్య వ్యయాన్నిజీవితకాలాన్ని కూడా ప్రభావితంచేస్తోంది. ఎఎంఆర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా యేటా మృత్యువాతపడుతున్న వారి సంఖ్య ఏడు లక్షలకుపైగా ఉంటుంది. ఈ సమస్యను ఎదుర్కొనేందుకుప్రభుత్వాలు పటిష్టమైనచర్యల్ని తీసుకోవాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### ఆలోచించి ఎన్నుకోండి!

రాజకీయాలు ప్రజాస్వామ్యంలో చాలా కీలకమైనవి. డెమొక్రసీగురించి అందరికీతెలియాలి. రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపన చేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశంముందుంది. ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజాసమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### కర్నూలుకు హైకోర్టు తరలింపు సరికాదు!

చట్టపరమైన అంశాలు పక్కనబెడితే, కర్నూలుకు హైకోర్టు తరలించాలని, తరలించుకోవచ్చని కొంతమంది చేస్తున్న వాదన రాష్ట్ర భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా చాలా ఇబ్బందికరమైనది. కోస్తా ప్రాంతం వారికే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ పాలనా యంత్రాంగం అంతా అమరావతిలోనో విశాఖపట్నంలోనో ఉంటే కోర్టు వాయిదాలకు కర్నూలు వెళ్లిరావడం సామాన్యమైన విషయంకాదు. అలాగే మౌలిక వసతుల కల్పన, నిర్వహణ తలకు మించిన భారం అవుతుంది. రాష్ట్రహైకోర్టు కర్నూల్‌లో ఏర్పాటు చేయడంవలన కర్నూలుప్రజలకు పెద్దగా ఒనగూడే ప్రయోజనం కూడాలేదు. రాయలసీకు కావల్సింది సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన. రాష్ట్ర రాజధానితో అనుసంధానానికి కోస్త ప్రాంతంతో రవాణా సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలి. పాలకులు రాజకీయ పార్టీలు, మేధావులు ప్రజలు సమస్యల పరిష్కారానికి వాస్తవ దృక్పథంతో ముందుకు రావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### క్రికెట్ జట్టులోకి తెలుగు కుర్రాడు

తెలుగు కుర్రాడు, ఆంధ్ర రంజి ప్లేయర్ కోనశ్రీకర భరత్ భారత టెస్టుక్రికెట్లో ఆరంగేట్రం చేయడం తెలుగువారందరికీ గర్వకారణం. ఈ నెల9న నాగపూర్ వేదికగా ప్రారంభమైన ప్రతిష్టాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2023 తొలి టెస్ట్‌లో భరత్‌కు చోటు దక్కడం జరిగింది. ఫస్ట్‌క్లాస్ క్రికెట్లో 86 మ్యాచులు ఆడి 9 సెంచరీలు సాధించిన భరత్ వికెట్ కీపింగ్ నైపుణ్యాలు తిరుగులేనివి. ఐపిఎల్‌లో గతంలో రాయల్ ఛాలెంజర్స్‌కు ఆడిన భరత్ ప్రస్తుతం ఢిల్లీక్యాపిటల్స్‌కు ఆడనున్నారు. క్రికెట్ కెరీర్‌గా ఎన్నుకున్న క్రీడాకారులు భరత్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి. కష్టపడేతత్వం, ఆటలో నిలకడ ఉంటే భారత జట్టులో స్థానం సంపాదించడం తమ కలను నెరవేర్చుకోవడం ప్రతి క్రీడాకారుడికి సాధ్యమేనని నిరూపించారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఇది ప్రజాస్వామ్యమా?

ఇటీవల కాలంలో కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ప్రతిపక్షాల గొంతులునొక్కుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్య బద్ధంగా పాదయాత్రలు, బహిరంగ సభలు, రాస్తారోకోలు, బంద్‌లు చేసుకొనే హక్కు అన్ని రాజకీయ పార్టీలకు ఉంది. మీరు అధికారంలోకి రాకముందు ఈ పనులు చేసే కదా అధికారంలోకి వచ్చింది. మరి ఇప్పుడు ఈ నియంతలుగా వ్యవహరించడం మంచిదికాదు. ఎన్నో రాజ్యాంగ హక్కులు ఇచ్చారు. వాటిని కాలరాయాకూడదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు!

**ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా, అమలులోనే ఉంది అసలు విషయం. ఒక కానిస్టేబుల్ పోస్టుకు అన్ని అర్హతలు సాధించినా కేవలం ఒక్క క్రిమినల్ కేసు పెండింగ్ ఉంటే ఆ అభ్యర్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి అనర్హుడని ప్రకటించే భారతావనిలో హత్యానేరాలు, అత్యాచారాలు, కోట్లాది రూపాయలు ప్రజాసొమ్మును భోంచేశారనే తీవ్ర ఆరోపణలతో కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా శాసన నిర్మాణాల్లోనూ, పరిపాలనలో భాగస్వాములు కావడం దురదృష్టకరం. ఏదిఏమైనా రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతుండడం ప్రజాస్వామ్య ఉనికికే ప్రశ్నార్థకంగా మారుతున్నది. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. బడితగలవాడిదే బర్రె అన్నట్లుగా పరిస్థితి తయారవుతున్నది. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం క్షేమంకాదు.**

దామెర్ల సాయిబాబ

పేదరికం, వ్యాధులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కీర్తి, జ్ఞానం వస్తే పోవు. అలాగే కాలం, పరువు పోతేరావు. ఇక పాపం, పుణ్యం నీడలా వెంటాడుతూనే ఉంటాయని పెద్దలంటారు. ఇలాంటివి ఎన్నో దృష్టిలో పెట్టుకొని ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణే కాదు వేషభాషల పట్ల ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలిని ప్రతి నిత్యం వేయికళ్ల గమనిస్తూనే ఉంటాయనే జంకు, భయం వారిలో ఉండేవి. అందుకే రాజకీయాల్లోకి ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, వీటన్నింటిని మించి ప్రవర్తనపట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామ సర్పంచులుగా రాజకీయ ప్రవేశం చేసినవారు అంచలంచెలుగా సమితి అధ్యక్షులుగా (మండల అధ్యక్షుడు), శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా రాష్ట్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఎదిగిన వారు ఎందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్నిరంగాలతోపాటు రాజకీయరంగం కూడా కలుషితమైపోయింది. నేరారోపణలు ఎదుర్కొంటున్న వేలాది మంది ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొన్న రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసిన ప్రజాప్రతినిధుల్లో నలభైశాతం మందికిపైగా వివిధ రకాల కేసులను ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ వెల్లడించాయి. అందులో ఇరవైశాతం మందికిపైగా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నట్లు ఆ నివేదిక బయటపెట్టింది. గత రెండుమూడు దశాబ్దాలుగా పరిశీలించినా రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుందనేదానికి అధికారిక గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. సమాజంలో వస్తున్న మార్పులు కూడా ఇందుకు దోహదపడుతున్నాయి. గతంలో తమ ప్రాంత అభివృద్ధికి ఏంచేశారు? మళ్లీ ఓటు వేస్తే ఏంచేస్తారని అడిగే ప్రజలు ఇప్పుడు మాకేమిస్తారు? ఆ పార్టీవారు ఇంత ఇచ్చారు అంటూ పోటీ పడుతున్న అన్ని పార్టీల అభ్యర్థులను బహిరంగంగానే డిమాండ్ చేసి డబ్బులు తీసుకొనే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఓటర్లందరూ అలా వ్యవహరిస్తున్నారని చెప్పడంలేదు కానీ అధికశాతం ఆ బాటలో పయనిస్తున్నారని చెప్పొచ్చు. అందుకే రాజకీయాల్లో డబ్బుప్రాముఖ్యత బాగా పెరిగి వ్యాపారంగా రూపాంతరం చెందింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గతచరిత్ర లాంటివి పక్కనపెట్టి ఎంత ఖర్చు పెట్టుకుంటారు? పార్టీకి ఎంత ఇస్తారు? కులబలం ఏమిటి? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీలు అదేబాటలో నడుస్తున్నా తమ పార్టీ అభ్యర్థులను ఏమిచేసి అయినా గెలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకునే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలిస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో చేయకూడని, చేయరాని పనులు కూడా చేస్తున్నారు. రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలడం సాధ్యంకాదనే విషయం అందరికీ తెలుసు. రాజకీయ పార్టీలు విరాళాల పేరుతో నల్లధనస్వాముల నుంచి నిధులు పోగుచేసుకుంటున్నాయి. ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బును వెదజల్లుతున్నాయి. చట్టంలోని లొసుగులను అడ్డంపెట్టుకొని కొన్ని పార్టీలు ధనసేకరణకు పాల్పడుతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిందికాదు. కొన్ని రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో నల్లధనాన్ని మార్చుకునేందుకు కాగితాల మీదనే ఉద్భవించాయనే ఆరోపణలు తోసిపుచ్చలేం. గ్రామ స్థాయి నుండి సాధారణ శాసనసభ, లోక్‌సభ ఒకటేమిటి ఏ ఎన్నికలు అయినా కోట్లాది ధనం నీరులా ప్రవహింపచేసే పరిస్థితులు దాపురించాయి. అయితే వీటిని నియంత్రించేందుకు ఏనాటి నుంచో చట్టాలు ఉన్నాయి. మరెన్నో నిబంధనలు ఉన్నాయి. వాటిని అమలు చేయాల్సిన అధికారుల్లో చిత్తశుద్ధి లేదేమోననిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీలవ్యయంపై గరిష్టపరిమితి లేకపోయినా అభ్యర్థుల ఖర్చులో మాత్రం ఎన్నికల సంఘం కొన్ని స్పష్టమైన నిబంధనలు విధించింది. భారతదేశంలో లోక్‌సభ నియోజకవర్గాలకు, శాసన సభలకు పోటీపడుతున్న అభ్యర్థులకు గరిష్టంగా ఎంత ఖర్చు చేయవచ్చో పటిష్టమైన చట్టం ఉంది. ఇది ఎంతవరకు అమలవుతుందో అందరికి తెలుసు. కొన్నిరాష్ట్రాల్లో డబ్బులు, చీరలు, ముక్కుపుడకలు ఒక్కటేమిటి ఏమి ఇస్తే వారు తమకు ఓటువేస్తారనే

## ఒక్క మాట

విషయంలో సర్వేలు చేయించి, తర్జనభర్జనలు చేసి ముందుగా నిల్వ చేసుకుంటున్నారు. ఇలాంటివి ప్రతి సాధారణ ఎన్నికల్లో పెద్దఎత్తున పోలీసులకు పట్టుబడుతున్నాయి. ఇవి కేవలం సమాచారం ద్వారానో, లేక ఆకస్మిక తనిఖీల్లోనూ అందులోనూ ప్రత్యర్థి పార్టీలకు సంబంధించినవి మాత్రమే పట్టుబడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీలజోలికి అధికారులు కన్నెత్తి చూసే పరిస్థితులు కూడా లేవు. పట్టుబడుతున్నవి ఒక్కశాతం కూడా ఉండకపోవచ్చు. మొన్న తెలంగాణలో మునుగోడు నియోజకవర్గానికి చెందిన ఉప ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి ఐదారువందల కోట్లు ఖర్చుపెట్టి ఉండవచ్చునని అంచనా. లోక్‌సభ స్థానాలకు వందల కోట్లు ఖర్చు అవుతున్నాయి. ఎన్నికల సంస్కరణలకోసం ఏర్పాటుచేసిన కమిటీల ప్రతిపాదనలు కూడా పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. 1990లో ఏర్పాటు చేసిన గోస్వామి కమిటీ, 1993లో ఓరా కమిటీ, 1998లో ఇంద్రజిత్‌గుప్తా లాంటి కమిటీలు ఎన్నో అధ్యయనం చేసి నివేదికలు ఇచ్చాయి. 1999 నాటి న్యాయకమిషన్ రాజ్యాంగ పనితీరును అధ్యయనం చేసినా 2001నాటికి జాతీయ కమిషన్, 2004నాటి ఎన్నికల కమిషన్, 2008 నాటి పరిపాలనా కమిషన్ అంటూ అనేక కమిటీలు, కమిషన్‌లు నేరరాజకీయాలను కట్టడి చేయడానికి అనేక మార్గాలు చూపాయి. 2015 మార్చిలో న్యాయకమిషన్ ఇచ్చిన 255వ నివేదికలోని డబ్బు నేరగాళ్ల ప్రభావాన్ని అరికట్టేందుకు అనేక మార్గాలను, పరిష్కారాలను చూపించారు. కానీ ఆ సూచనలు కానీ సిఫార్సులు కానీ అమలుకు నోచుకోలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం నేరచరితులను రాజకీయాలకు దూరంగా ఉంచాలనే డిమాండ్‌కు అన్ని రాజకీయ పార్టీలు ఆమోదముద్రవేస్తున్నాయి. 1960దశకంలో నేరచరితులు పక్కన కూర్చోడానికి భయపడుతూ ప్రజలు ఏమనుకుంటారని జంకేవారు. కాలంతోపాటు పరిస్థితులకు అనుగుణంగా ఇవి కూడా మారిపోయాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోనే చేరుతున్నారు. అధికారాలను అనుభవిస్తున్నారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేరచరితులను దూరంగా పెట్టాలనే విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు నేరచరితుల పేర్లను బయటకూడా పెట్టాయి. అయితే వారికి ఆయా పార్టీలు టిక్కెట్లు ఇవ్వలేకుండా ఉండలేకపోయాయి. ఈ విషయంలో గతంలో ఆనాటిముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్ ఎన్నికల సభల పాల్గొంటూ నేరచరితులకు, సారా రాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించినట్లు బహిరంగంగానే ప్రకటించారు. ఆ తర్వాత ఆదిలాబాద్‌జిల్లాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో 'మీరు సారా రాజులకు, నేరచరితులకు ఎందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ఎన్టీఆర్‌నే సూటిగా ప్రశ్నించాడు. ఏమి చేయమంటావ్ బ్రదర్ వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి, దుష్టుడిని దుష్టుడితోనే కొట్టాలని తకీమని సమాధానం ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులో లేదోకానీ తమ పార్టీతరపున అక్కడ పోటీ చేసే వారు దుష్టులు అనేది తేల్చేశారు. ఇది ఆయన పక్కన వేదికపై కూర్చున్న కొందరికి చాలాఇబ్బంది కలిగించింది. కానీఇదివాస్తవం. ఇలా ఒకరిని చూసి ఒకరు నేరచరితులను రంగంలోకి దించుతున్నారు. మరోపక్క నేరచరితుల నినాదం కేవలం తమప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతుందే తప్ప రాజకీయాల్లో వారిని రానీయకుండా నిలువరించలేకపోతున్నారు. ఎన్నికల కమిషన్ కూడా అంతసమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. రాజకీయ ఒత్తిడికి లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆనాటి ఎన్నికల కమిషనర్ టి.ఎన్ శేషన్ చేతల్లో చేసి చూపెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు ఏమాత్రం వెనుకంజవేయలేదు. కానీ ఆ తర్వాత ఎందుకోఏమోకానీ ఎన్నికల కమిషన్ ప్రాముఖ్యత, ప్రాధాన్యత తగ్గిపోయింది. ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా, అమలులోనే ఉంది అసలు విషయం. ఒక కానిస్టేబుల్ పోస్టుకు అన్ని అర్హతలు సాధించినా కేవలం ఒక్క క్రిమినల్ కేసు పెండింగ్ ఉంటే ఆ అభ్యర్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి అనర్హుడని ప్రకటించే భారతావనిలో హత్యానేరాలు, అత్యాచారాలు, కోట్లాది రూపాయలు ప్రజాసొమ్మును భోంచేశారనే తీవ్ర ఆరోపణలతో కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా శాసన నిర్మాణాల్లోనూ, పరిపాలనలో భాగస్వాములు కావడం దురదృష్టకరం. ఏది ఏమైనా రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతుండడం ప్రజా స్వామ్య ఉనికికే ప్రశ్నార్థకంగా మారుతున్నది. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. బడితగలవాడిదే బర్రె అన్నట్లుగా పరిస్థితి తయారవుతున్నది. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం క్షేమంకాదు. ●

# ఉన్నత విద్యలో మహిళా చైతన్యం

ఎం. చిరంజీవి

ఒకప్పుడు మహిళలను పాఠశాలకు, కళాశాలకు పంపాలంటే భయపడేవారు. ఇంటి నుండి గడప కూడా దాటనిచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు పాఠశాలలకు, కళాశాలకు పంపిస్తూ, వారి ఉన్నత భవితవ్యం కోసం పాటుపడుతున్నారు తల్లిదండ్రులు. తన కూతురు ఉన్నత విద్యను అభ్యసిస్తేచాలు మానసికంగా ఎంతోఎదుగుతుందని అనుకుంటున్నారు. అందుకే మహిళలను ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో అడ్మిషన్లు తీసుకొని మరీ, చదివించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. సమైక్య రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యతకొరవడింది. రాష్ట్రంలో మహిళా ప్రాధాన్యత కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది తెలంగాణ రాష్ట్రప్రభుత్వం. అందులో ఉన్నత విద్యకోసం అనేక పాఠశాలలో కళాశాలలో అధికసంఖ్యలో మహిళలే అడ్మిషన్ పొంది, మంచి మార్కులతో విజయాలు నమోదు చేస్తున్నారు. అమ్మాయిలకు ఉన్నత విద్య, దాని ద్వారా లభించే ప్రయోజనాలపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలి. దీనికి ఉపాధ్యాయులు కీలకంగా వ్యవహరించాలి. గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రుల్లో నిరక్షరాస్యులసంఖ్య ఎక్కువ. ఆడపిల్లలకు అంత చదువులు ఎందుకు. ఎంత చదివినా పెళ్లి చేసి పంపడమే కదా అనే అభిప్రాయం నేటికీ కొంతమందిలో ఉంది. ఇలాంటి అభిప్రాయం పోగొట్టాలి. ఆడపిల్లలకు విద్యతో లభించే ప్రయోజనాలు తెలియచేయాలి. ప్రస్తుతం పలు రంగాల్లో ఉన్నతస్థానాల్లో రాణిస్తున్న మహిళల్లో చాలా మంది మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవారే. వీరినే స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందడుగు వేయాలి. రాష్ట్రంలో ఉన్నతవిద్య అడ్మిషన్లలో మహిళలే పొందారు. డిగ్రీ, పిజి వంటి వృత్తివిద్యాకోర్సుల్లో 2019-20విద్యాసంవత్సరానికి పిజి కోర్సుల్లో 81,042 మంది పురుషులు, 1,03,478 మంది మహిళలు ప్రవేశాలుపొందారు. డిగ్రీకోర్సుల్లో 5,19,501 మంది పురుషులు, 5,59,280 మంది మహిళలు. సర్టిఫికెట్ కోర్సుల్లో 923 మంది పురుషులు, 1,290 మంది మహిళలు చేరారు. ఇప్పుడు2020-21లో మహిళల అడ్మిసన్ల సంఖ్య 4.5 శాతం పెరిగింది. 2013-14 నుంచి పురుషుల ఎన్‌రోల్‌మెంట్ క్రమంగా తగ్గుతుండగా మహిళల అడ్మిషన్ల సంఖ్య పెరుగుతున్నది. తాజాగా ఏఐఎస్‌హెచ్‌ఈ సర్వే గణాంకాల ప్రకారం ఉన్నత విద్యలో మహిళల సంఖ్య దాదాపు యాభై శాతానికి చేరింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే అధిక శాతం మంది సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లోనే చేరుతున్నట్లు స్పష్టమవుతోంది. కాబట్టి ఇంజినీరింగ్, టెక్నికల్, మేనేజ్‌మెంట్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లోనూ అమ్మాయిల సంఖ్య మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలి. సొంతఊర్లో కాలేజీ లేకపోవడంతో దూర ప్రాంతంలోని కళాశాలలకు పంపించాలంటే తల్లిదండ్రులు విముఖత చూపుతున్నారు. తల్లిదండ్రులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు తమ ఆడపిల్లలను కో-ఎడ్యుకేషన్ కాలేజీలు, యూనివర్సిటీల్లో చేర్పించే విషయంలో ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి ఆందోళన పోగొట్టే విధంగా అన్ని వర్గాలు కృషి చేయాలి. నేటికీ మన సామాజిక పరిస్థితుల్లో అమ్మాయిలకు వివాహం చేయడమే తమ తొలి ప్రాధాన్యంగా తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగాలు చేస్తున్న మహిళలు కూడా పెళ్లి చేసుకున్న తర్వాత పలు కారణాల వల్ల కొలువులకు స్వస్తి పలుకుతున్నారు. ఇది సరికాదు. ●

# మోసపోతున్న మదుపుదారులను ఆదుకునేదెవరు?

బి. లలితానంద ప్రసాద్

అదానీ ఎఫ్‌పిఓ (ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్) ఎపిసోడ్ ముగిసినట్లు కనిపిస్తుంది. కానీ దీనివలన రేకెత్తిన ప్రశ్నలకు మాత్రం ముగింపు ఉన్నట్లు కనిపించడం లేదు. అన్ని రంగాల్లో లాగానే కార్పొరేట్ రంగంలో తెరవెనుక జరిగే రకరకాల తంతులకు ఇది తాజా తార్కాణం. అనేక కంపెనీలు ఆయా నిబంధనలకు నియమాలకు లోబడి ఎఫ్‌పిఓల ద్వారా పబ్లిక్ ఆఫర్ స్తాయి. ఇది అన్నివిధాలా తొలి పబ్లిక్ ఆఫర్ లాంటిదే. అయితే అప్పటికి కంపెనీ వాటాలు స్టాక్‌ఎక్స్ఛేంజిలో లిస్ట్ అయి ఉండవు. ఈ తొలి, మలి మూలధన పెంపుని కంపెనీలు పలు విధాలుగా ఉపయోగించుకుంటాయి. అది నూతన సాంకేతిక కొనుగోలుకు లేక ఉత్పత్తి సామర్థ్యం పెంపునకు లేక నూతన ఉత్పత్తుల విస్తరణకు లేక నూతన ప్రాజెక్టులకు లాంటి వాటికి ఉపయోగిస్తారు. ఈమూలధనం పెంపుద్వారా వారికి అదనపు రుణం ఆయా బ్యాంకుల ఆర్థిక సంస్థల నుండి పొందే సదుపాయం ఉంటుంది. ఈ సదుపాయం ద్వారా ఆయా కంపెనీలు పొందేదంతాపరోక్షంగా ప్రజల సొమ్ము. సాధారణంగా వీటి గురించి ఆయా లావాదేవీలు చేసేవారు తప్ప ఇతరులు ఎవరు అంతగా పట్టించుకోరు. కానీ అదానీ ఈ ఎఫ్‌పిఓని వెనక్కితీసుకోవడంతో అందరి దృష్టి దీనిపై మరలింది. అందుకు తగిన నేపథ్యం అప్పటికే ఏర్పడి ఉంది. అది అన్నివిధాలా ప్రేరితమైన, వారి గ్రూపుషేర్లు మార్కెట్లో కుప్పకూలడానికి కారణమైన హిండెన్‌బర్గ్ రిపోర్టు పలు రూపాల విశ్వవ్యాప్త ప్రకంపనలు సృష్టించింది. ఈ ఉదంత అనంతరం తిరిగి మార్కెట్లో వారి షేర్లు క్రమంగా కోలుకుంటున్నా, మన ఆర్థికమంత్రి దీని ప్రభావం ఆర్థిక రంగంపై ఏమాత్రం లేదన్నా, అంతర్జాతీయంగా విలువ కోల్పోయిన వారి బాండ్లు తిరిగి పుంజుకుంటున్నట్లు కనిపిస్తున్నా, దేశ ప్రతిష్ట ఆ గ్రూపు సంస్థలప్రతిష్టతోపాటు మసకబారించిందనేది కాదనలేని వాస్తవం. కోల్పోయిన ప్రతిష్ట, విశ్వసనీయత పునరుద్ధరణకు, మదుపుదారుల విశ్వాసం తిరిగి పొందేందుకు, ఇప్పటికే తమ గ్రూపు సంస్థలలో వివిధ రూపాలలో ఆర్థిక లావాదేవీలు గల ప్రభుత్వ సంస్థలలో తమ పరపతి తగ్గకుండా ఉండేందుకు, పబ్లిక్ నుండి పెట్టుబడులు రాబట్టేందుకు లాంటివి ఈ ఉపసంహరణకు తెరవెనుక కారణాలు. ఒకసారి కోల్పోయిన మదుపుదారుల విశ్వాసం తిరిగి పొందడం అంత సులువు కాదని వారికి తెలియనిది కాదు. ఇంతేకాక ఈ ప్రయత్నంలో భాగంగా వారు తాము తాకట్టు పెట్టి రుణాలు పొందిన షేర్ల దాదాపు తొమ్మిది వేలకోట్ల రూపాయలు చెల్లింపునకు గడువు మార్చి చివరి వరకు ఉన్నా ముందుగానే చెల్లించడానికి సంసిద్ధులు అవ్వడం గమనార్హం. దీనిబట్టి వారు ఎంతపటిష్టంగా ఉన్నది ప్రపంచానికి చెప్పదలిచారు. అయితే రిటైల్ ఇన్వెస్టర్లలో 12శాతం, సంస్థ ఉద్యోగులలో 55 శాతం మాత్రమే కేటాయించిన షేర్లని వినియోగించుకోవడంలో వారి సంస్థ పట్ల వారికి నమ్మకం ఏ రీతిలో ఉందో తెలుస్తుంది. పైగా ఈ ఇష్యూ గడువులోపు పూర్తి కాగలిగిందంటే




అది కృత్రిమంగా చేసిందనేది విమర్శలకు మాటల్ని ఈ పరిణామాలు ధ్రువపరుస్తున్నాయి. ఇందులో కీలకపాత్రధారులుగా వీరికే చెందిన ఎలారా కేపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మోనార్క్ నెట్‌వర్క్ కేపిటల్ అనే సెల్ కంపెనీలను వారి నిర్వాహకాలను ప్రస్తావిస్తున్నారు. అన్నింటిని మించి అదానీ 418 పేజీల సమాధానాలు ఇచ్చినా ఇంకా 63 ప్రశ్నలకు ఎలాంటి బదులు లేదంటున్నారు రీసెర్చ్‌వారు. ఇక అదానీ, ప్రధానుల అన్యోన్యత జగద్వితం. కొన్నిదేశాలు సైతం అధికారికంగానే దీన్ని ధృవీకరించడం బహిరంగ రహస్యం. ఎవరి వెనుక ఎవరెవరు ఉన్నది ఎవరికి ఎవరు చెప్పనవసరం లేదు. ఒకే సంస్థ గొడుగు కింద ఉండే వివిధ కంపెనీలు ఆ గ్రూపుకు చెందిన హోల్డింగ్ కంపెనీకి చెందుతాయి. అవి అంతర్గతంగా పరస్పరం సహకరించుకుంటాయి. అవసరమైనప్పుడు ఆపత్కాలంలో కావాల్సిన నిధులు సమకూర్చుకుంటాయి. సర్దుబాటు చేసుకుంటాయి. వాటి అంతర్గత లావాదేవీలు ఎన్ని నియంత్రణలు ఉన్నా లోపాయికారీగా జరగకూడనివి అన్నీ జరుగుతూనే ఉంటాయి. ఇక ఇవన్నీ ఒకే కుటుంబానికి చెందినవి అయితే వారి పోకడలు ఇకచెప్పనక్కర్లేదు. కార్పొరేట్ రంగంలో ఈ అనారోగ్య దుష్పరిణామాల కారణంగా పెద్దలంతా బాగానే ఉంటారు. ఈ పరిణామాలు కారణంగా విపరీతంగా నష్టపోయిన అమాయక మదుపుదారులంతాఏమైపోవాలి? వారి గోడు ఎవరికి పడుతుంది? అందులో వీరు గత రెండు సంవత్సరాలలో ఐదారు దశాబ్దాలలో ఎన్నడూలేనంతగా రెట్టింపునకు మించి దాదాపు ఏడుకోట్లకుపైగా ఉన్నారు. గతంలో హర్షద్ మెహతా, కేతన్ పరేక్ కారణంగా ఎందరో బలయ్యారు. అనేక కుటుంబాలు బజారుపాలయ్యాయి. మరి ఇప్పుడు ఎందరెందరు ఏయే రూపాల్లో మౌనరోధనలో కకావికలమయ్యారో తెలియదు. ఎంతకాలం ఇవి ఇలా కొనసాగాలి? అసలు ఎఫ్‌పిఓకి వెళ్లాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? దానికి సంబంధించిన సమస్త అనుమతులు నియంత్రించే సంస్థలనుండి వారి నియంత్రణనిబంధనల ప్రకారమే పొంది ఉండాలి. రాబోవుకాలంలో ఎలా వినియోగించ దలచినది కాలప్రణాళిక ప్రకారం సవివరంగా పొందుపరిచి ఉంటారు. దీని సమర్థనకు, సద్వినియోగాల హామీకి ప్రాతిపదికగా గతంలో వారి పనితీరును, సామర్థ్యాన్ని, ఫలితాలు, పురోగతి లాంటి గత వాస్తవిక వివరాలతో సంబంధితులని సంతృప్తి పరుస్తారు. ఇవన్నీ సహజంగా ఎవరి విషయంలోనైనా జరిగేవి. జరగాల్సినవి. జరుగుతున్నవి కూడా. వీటిసమగ్ర సమాచారం మీడియాలోనూవిస్తృతంగా వస్తుంటుంది. అన్ని స్థాయిలలో మదుపుదారులు వాటిని పూర్తిగా విశ్వసించి తమ కష్టార్జితాన్ని వీటిలో పెట్టుబడిగా పూర్తి నమ్మకంతో పెడుతుంటారు. సత్ఫలితాలు ఆశిస్తారు. వారు చదివింది, చూసింది, విన్నది సంపూర్ణ సత్యంగాభావించి నిశితంగా ఉంటారు. ఇలాంటి అనూహ్య ఉపద్రవాలప్పుడు తలకిందులు అయిపోతారు. తిరిగి కోలుకోలేనంతగా దెబ్బతింటారు. ఒకవేళ ఎఫ్‌పిఓను రద్దు చేయడం ద్వారా వీరందరికీ, సభ్యసమాజానికి ఎలాంటి సందేశం అందుతుంది? ఈమొత్తాన్ని వెనక్కి ఇవ్వడం ద్వారా వారికి సేకరించిన సొమ్ము అవసరం లేదనేకదా! దీని ప్రమేయం లేకుండా నేతమ వ్యాపారవిస్తరణ కార్యక్రమాలు జరుపుకోగలమని తెలపటమే కదా! తెలివైనవారి దగాలకు మోసాలకు అమాయకులు ఇంకెంతకాలం బలికావాలి? వీటికి ముగింపు ఎప్పటికో. ●

11-02Pg5:Layout 1 2/11/23 12:10 AM Page 1



# మరో ఇద్దరు సుప్రీం న్యాయమూర్తుల నియామకం..
## పూర్తిస్థాయికి చేరిన న్యాయమూర్తుల సంఖ్య

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో జడ్జిల నియామకానికి కొలీజియం చేసిన రెండు సిఫార్సులకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ అరవింద్ కుమార్ సుప్రీం కోర్టు న్యాయ మూర్తు లుగా నియ మితులైనట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు.



రాజ్యాంగంలోని నిబంధన ప్రకారం రాష్ట్రపతి అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ రాజేశ్ బిందాల్, గుజరాత్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అరవింద్ కుమార్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించారు. వారికి శుభాకాంక్షలు అని రిజిజు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 31న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం ఈ ఇద్దరు జడ్జిల పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనలను అంగీకరించిన కేంద్రం రాష్ట్రపతికి సిఫార్సు చేయగా ప్రథమ పౌరురాలు ఆమోదం తెలిపారు. త్వరలోనే వీరిద్దరు ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరి నియామకంతో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తుల సంఖ్య పూర్తిస్థాయికి చేరింది. అయితే ఈ ఏడాది మే నుంచి జులై మధ్య ఆరుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు. హైకోర్టు జడ్జిల పదోన్నతుల విషయంలో జరుగుతున్న జాప్యంపై సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల పలుమార్లు కేంద్రంపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గతేడాది డిసెంబరులో చేసిన కొలీజియం సిఫార్సులను ఇటీవల కేంద్రం ఆమోదించింది. దాదాపు రెండు నెలల తర్వాత ఆ అయిదుగురు న్యాయమూర్తులను సుప్రీంకోర్టు జడ్జిలుగా నియమిస్తూ ఫిబ్రవరి 4న నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవలే వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో తెలుగు రాష్ట్రానికి చెందిన జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్‌కుమార్ కూడా ఉన్నారు.

# ఐదు ఖండాల్లోని 40 దేశాలపై చైనా నిఘానేత్రం!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 10:** అయిదు ఖండాల్లోని సుమారు 40 దేశాలపై నిఘా పెట్టేందుకు చైనా సైన్యం తలపెట్టిన బెలూన్ ప్రాజెక్టును అడ్డుకుని, కఠిన చర్యలు తీసుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తున్నట్లు ఆ దేశ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ఆయా దేశాలతో బైడెన్ ప్రభుత్వం ఇప్పటికే చర్చలు ప్రారంభించిందని, వారి అనుమానాలు నివృత్తి చేసేందుకు ప్రయత్నిస్తోందని వివరించారు. ఈ బెలూన్‌లను చైనా ఖచ్చితంగా నిఘా కోసమే ఉపయోగించిందని ఇప్పటికే రుజువైందని ఆయన స్పష్టం చేశారు. బెలూన్‌ను రూపొందించిన సంస్థతో చైనా సైన్యానికి పూర్తి సంబంధాలున్నాయని తెలిపారు. అమెరికాతో పాటు ఇతర దేశాలపై ఎగిరిన తమ బెలూన్‌ల వీడియోలను ఆ సంస్థ తమ సైట్‌లో కూడా పెట్టుకుంటుం దన్నారు. మరోవైపు భారత్, జపాన్ తదితర దేశాలపై నిఘా వేసేందుకు చైనా పెద్ద బెలూన్ పటాలాన్ని నిర్వహిస్తోందని భద్రతా నిపుణులు వెల్లడించినట్లు వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. తాజా ఘటనలో అమెరికా కూల్చేసిన చైనా బెలూన్ పొడవు 60 మీటర్లు ఉండగా, దాని పేలోడ్ ఏకంగా విమానం పరిమాణంలో ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. సమాచార సేకరణకు యాంటెన్నాలు, విద్యుదుత్పతికి సౌర పలకలు భారీగా ఉన్నట్లు తెలుస్తోంది. చైనాకు చెందిన నిఘా బెలూన్‌లు అమెరికా గగనతలంలోకి వచ్చిన ఘటనలు గతంలోనూ నాలుగు నమోదయ్యాయని పెంటగాన్ వెల్లడించింది. అమెరికా ఆరోపణలను చైనా మరోసారి ఖండించింది. తమపై జరుగుతున్న సమాచార యుద్ధంలో భాగంగానే ఈ విమర్శలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతి ఒక్కరితోనూ ఘర్షణ పడే దేశంగా చైనా తయారయిందని అమెరికా కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి ఆరోపించారు. ఇది ఆ దేశ ప్రజలకు మంచిది కాదని హితవు పలికారు. దేశ వాణిజ్య అవసరాలను పరిరక్షించుకునే క్రమంలో పాశ్చాత్య దేశాలతో ఘర్షణ పడేందుకు ఉన్న పరిమితులను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గుర్తించారని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. తాజా బెలూన్ ఘటన నేపథ్యంలో ఇరు దేశాల సంబంధాలపై ఆయన ఓ ముఖాముఃలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ బెలూన్ ఘటన ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతుందా? అని ప్రశ్నించగా అలాంటిదేమీ ఉండదన్నారు. జిన్‌పింగ్ చాలా క్లిష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని తట్టుకునే సామర్థ్యం ఆయనకుందని తెలిపారు.



## అసెంబ్లీలో పాత బడ్జెట్ చదివిన రాజస్థాన్ సిఎం!

**జైపూర్, ఫిబ్రవరి10:** రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాత్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అసెంబ్లీలో గందరగోళానికి దారి తీసింది. ఆయన గతేడాది పద్దులోని విషయాలనే ఈసారి కూడా చదవడంతో ఈ పరిస్థితి ఎదురైంది. దాదాపు ఎనిమిది నిమిషాల పాటు ఆయన గత ఆర్థిక సంవత్సరానికి చెందిన గణాంకాలనే చదివారు. కాంగ్రెస్ మంత్రి ఒకరు ఈ తప్పిదాన్ని గుర్తించి ప్రసంగాన్ని ఆపించారు. సిఎం అశోక్ గెహ్లాత్ వద్దే ఆ ఆర్థిక శాఖ కూడా ఉంది. ఈ క్రమంలో ఆయనే అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ ప్రతులను చదవడం ప్రారంభించిన ఆయన పాత పథకాలు, గత ఏడాది అమలు చేసిన పట్టణాభివృద్ధిప్రణాళికలను ప్రస్తావించారు. కాంగ్రెస్ మంత్రి మహేష్ జోషి ఈ విషయాన్ని గుర్తించి సిఎంకు తెలియజేశారు. ఈ పరిణామంతో బిజెపి సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కొత్త పద్దులోని విషయాలు లీక్ అయ్యాయా? అని నిలదీశారు. దీంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. ఎనిమిది నిమిషాల పాటు సిఎం పాత బడ్జెట్‌ను చదివారు. ఇలా జరగడం చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు. నేను సిఎంగా ఉన్నప్పుడు ఒకటికి రెండు సార్లు ప్రతులను పరిశీలించుకునేదాన్ని. ఇలా పాత బడ్జెట్‌ను చదివేవారి చేతిలో రాష్ట్రం ఎంత సురక్షితంగా ఉంటుందో మీరే ఊహించుకోగలరు అని మాజీ సిఎం వసుంధరారాజే విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అవుతుందని, గెహ్లాత్ క్షమాపణలు చెప్పాలని కమలం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. దీనిపై ఆయన ట్విటర్ వేదికగా స్పందించారు. నేను చదువుతున్న ప్రతులకు, మీ చేతిలో ఉన్న ప్రతుల్లోని అంశాలకు తేడా ఉంటే మీరు లేవనెత్తాలి. ఆ పాత పత్రాలను చూసుకునేందుకు తెచ్చాను. ఇక్కడ ఎలాంటి లీక్ జరగలేదు. బిజెపి తన చెత్త రాజకీయాలకు బడ్జెట్‌ను కూడా వదిలిపెట్టదని దీన్ని బట్టి తెలుస్తోంది. రాజస్థాన్ అభివృద్ధికి ఒకే ఒక్క అవాంతరం బిజెపి మాత్రమే అని తనపై వచ్చిన విమర్శలను తిప్పికొట్టారు. నిరసనల కార్యకలాపాలు తిరిగి ప్రారంభ మయ్యాయి.

# 21 వేలు దాటిన భూకంప మృతులు
## టర్కీలో 17,674..సిరియాలో 3,377మంది మృతి
## ప్రపంచ బ్యాంక్ 178 కోట్ల డాలర్ల సాయం
## సిరియాకు డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అధానమ్

**అంకారా, ఫిబ్రవరి 10:** టర్కీ, సిరియాల్లో సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య 21 వేలు దాటింది. వరుస ప్రకంపనల వల్ల ఈ రెండు దేశాల్లో వేలాది భవనాలు నేలమట్టమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం శిథిలాల కింద చిక్కుకున్నవారిని బయటకు తీసేందుకు



సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారత్‌సహా 20కి పైగా దేశాల నుంచి సహాయక బృందాలు ఆ రెండు దేశాలకు చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. శిథిలాలను తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. దాంతో, మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. భూకంపం సంభవించి మూడు రోజులు గడవడంతో శిథిలాల కింద చిక్కుకున్నవారిలో ఇంకా ఎంతమంది బతికి బయటపడ్తారనేది అనుమానాస్పదమే. భూకంపం సంభవించి గురువారం ఉదయానికే 72 గంటలు(మూడు రోజులు) గడిచిపోయాయి. భూకంపం సంభవించినపుడు మూడు రోజుల వ్యవధిలో శిథిలాల కింద చిక్కుకొని బతికి ఉన్నవారిని 90 శాతంమేర సజీవంగా బయటకు తీసే వీలుంటుంది. మూడు రోజుల తర్వాత శిథిలాల కింద ఉన్నవారికి తాగునీరు, ఆహారం అందించాలి. లేదంటే వారు బతికే అవకాశాలు చాలా తక్కువేనని అంటున్నారు. మరోవైపు భూకంపం తీవ్రత ఉన్న ప్రాంతాల్లో ఇంకా ప్రకంపనలు వస్తున్నాయని, మంచు కురుస్తోందని..దాంతో, సహాయక చర్యలకు ఒకింత ఆటంకం కలుగుతోందని పరిశీలకులు తెలియజేస్తున్నారు. శుక్రవారానికి టర్కీలో మృతుల సంఖ్య 17,674కు, సిరియాలో 3,377కు చేరుకుంది. ఈ రెండు దేశాల్లో కలిపి మొత్తంమీద 21,051మంది చనిపోయారు. శిథిలాల తొలగింపు పూర్తయితేగాని మృతుల సంఖ్యపై స్పష్టత వస్తుంది. అయితే, రోజులు గడిచేకొద్దీ సజీవంగా బయటపడేవారు తక్కువే ఉంటారని భావిస్తున్నారు. దాంతో,వీలైనంత వేగంగా సహాయక చర్యలు కొనసాగించేందుకు నిపుణులైన సిబ్బందిని భూకంప ప్రాంతాలకు పంపిస్తున్నారు. గాయపడిన వారి సంఖ్య ఇంకా అధికంగానే ఉంది. ఒక్క టర్కీలోనే వీరి సంఖ్య 70 వేలు దాటింది. శిథిలాల కింద చిక్కుకున్న ఓ 20 యేళ్ల విద్యార్థిని వాట్సప్ సందేశం కాపాడింది. తూర్పు టర్కీలోని ఓ అపార్ట్‌మెంట్ కూలిపోగా..దాని శిథిలాల కింద చిక్కుకున్న ఆ విద్యార్థి సమయస్ఫూర్తితో సోషల్ మీడియా ద్వారా తన స్నేహితులకు వీడియో సందేశం పంపాడు. అందులో తాను ఏ ప్రాంతంలో ఉన్నది తెలియజేశాడు. ఆ సమాచారాన్ని సహాయక సిబ్బందికి అతని స్నేహితులు చేరవేశారు. దాంతో, సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని శిథిలాల నుంచి అతడిని కాపాడింది. కాగా, తన బంధువులు ఇంకా శిథిలాల కిందే ఉన్నారని ఆ విద్యార్థి తెలిపాడు. భూకంపంతో తీవ్రంగా నష్టపోయిన ఈ రెండు దేశాలకు పలు దేశాలు, సంస్థలు సహాయాన్ని ప్రకటించాయి. ప్రపంచ బ్యాంక్ 178 కోట్ల డాలర్ల సహాయాన్ని ప్రకటించింది. అత్యవసర మానవతా సహాయం కింద అమెరికా 85 మిలియన్ డాలర్లను ప్రకటించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానమ్ సిరియాకు వెళ్లారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించనున్నారు. భూకంపం ధాటికి టర్కీ దేశం భౌగోళికంగా 5 నుంచి 6 మీటర్లు పక్కకు జరిగి ఉంటుందని భూగర్భ శాస్త్రవేత్తలు అంచనా వేశారు. భూమి పొరల్లోని టెక్టోనిక్ ప్లేట్స్(ఫలకాలు) తీవ్ర రాపిడికి గురి కావడం వల్ల అలాంటిది సంభవిస్తుందని వారు వివరించారు. సిరియాతో పోలిస్తే టర్కీ భూభాగంలోని ఫలకాలు అధిక ఒత్తిడికి గురయ్యాయని, ఫలితంగా ఆ దేశం కాస్త పక్కకు జరిగిందని ఇటలీకి చెందిన సెసిమాలజిస్ట్ ప్రొఫెసర్ కార్లో డొగ్లోని తెలిపారు.



## అసోంకు రావాలని హాలీవుడ్ నటుడు లియొనార్డోకు సిఎం ఆహ్వానం

**గువహటి, ఫిబ్రవరి 10:** టైటానిక్ స్టార్ లియొనార్డో డికాప్రియోకు అస్సాం నుంచి ఆహ్వానం అందింది. తమ రాష్ట్రానికి రావాలని, కజిరంగా పార్క్‌ను సందర్శించాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆహ్వానించారు. అయితే ఈ హాలీవుడ్ నటుడికి, హిమంతకు మధ్య సంభాషణకు కారణం ఒంటికొమ్ము ఖడ్గమృగాలు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సంబంధిత అంశాలపై డికాప్రియో తరచూ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంటారు. దాని పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తున్నారు. తాజాగా ఆయన అంతరించే దశలో ఉన్న ఒంటికొమ్ము ఖడ్గమృగాల గురించి ప్రస్తావించారు. వాటి పరిరక్షణ కోసం అస్సాం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొనియాడారు. 2000 నుంచి 2021 మధ్య కాలంలో 190 ఖడ్గమృగాలను చంపివేశారు. కొమ్ముల కోసం వీటిని హత్య చేశారు. కజిరంగా నేషనల్ పార్కులో వాటిని వేటాడకుండా చూసేందుకు 2021లో అస్సాం ప్రభుత్వం చర్యలు తీసుకుంది అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ క్రమంలో 2022లో ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని చేరిందని, 1977 తర్వాత ఆ ప్రాంతంలో మొదటిసారి ఒక్క ఖడ్గమృగాన్ని కూడా వేటాడలేదని డికాప్రియో పేర్కొన్నారు. దీనిపై హిమంత స్పందించారు. నటుడి పోస్ట్‌ను షేర్ చేస్తూ వన్యప్రాణులను రక్షించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగం. మన వారసత్వాన్ని కొనసాగించేందుకు మేం అంకితభావంతో ఉన్నాం. మీ మాటలు సంతోషాన్నిచ్చాయి. అస్సాంను ఇక్కడి కజిరంగా పార్క్‌ను సందర్శించాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం అని సిఎం ట్వీట్ చేశారు. ఒంటికొమ్ము ఖడ్గమృగాలు ప్రపంచంలోనే అత్యధికంగా అస్సాంలో ఉన్నాయి. చైనీయులు తమ సంప్రదాయ ఔషధాల తయారీలో ఖడ్గమృగాల కొమ్ములను ఉపయోగిస్తుండగా, వియత్నాంలో ఈ కొమ్ము కలిగి ఉండటం ఒక హోదాగా భావిస్తారు. ఈ కొమ్ములపై మూఢనమ్మకాలు పెరగడంతో అంతర్జాతీయ వీటికి డిమాండ్ పెరిగింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 114, మృతులు ఇద్దరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,862

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 114 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,862 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,315మంది కోలుకోగా 1797 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,750కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతం ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్‌లు 81,37,253కి చేరారు.



## ఇమ్రాన్‌పై అనర్హత వేటుకు పిటిషన్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ తనకు ఓ కుమార్తె ఉన్న విషయాన్ని దాచిపెట్టిన దృష్ట్యా ఆయనపై అనర్హత వేటు వేయాలని దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించాలా, వద్దా అనే విషయాన్ని ఇస్లామాబాద్ హైకోర్టు పరిశీలించింది. 2018 ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు సమయంలో ఇద్దరు కుమారులైన సులేమాఖాన్, ఖాసింఖాన్‌ల పేర్లను వెల్లడించిన ఇమ్రాన్ కుమార్తె గురించి మాత్రం చెప్పలేదని పిటిషనరు ఆక్షేపణ తెలిపారు. ప్రాథమిక వాదన తర్వాత ఇమ్రాన్ తరఫు న్యాయవాది వినతి మేరకు విచారణను మార్చి ఒకటో తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆమెర్ ఫరూఖ్ ప్రకటించారు. 1995లో జెమీమాఖాన్‌తో ఇమ్రాన్‌కు జరిగిన వివాహం అనంతరం కుమారులు సులేమాన్, ఖాసిం పుట్టారు. ఆ తర్వాత ఈ జంట విడిపోగా జెమీమాకు పుట్టిన టైరియన్‌ను మటుకు తన కుమార్తెగా ఇమ్రాన్ అంగీకరించకపోవడంపై గతంలోనూ వివాదం నడిచింది. ఈ వ్యవహారంలో డిఎన్ఎ పరీక్షకు ఇమ్రాన్ తిరస్కరించడంతో 1997లో కాలిఫోర్నియా కోర్టు టైరియన్‌ను ఇమ్రాన్ కుమార్తెగా ప్రకటిస్తూ డఫాల్ట్ జడ్జిమెంట్ ఇచ్చింది.

# నవభారత్ రూపకల్పనకు యుపి గ్రోత్ ఇంజిన్!
## గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సులో ప్రధానిమోడీ



**లక్నో, ఫిబ్రవరి 10:** నవీనభారతావని రూపకల్పనకు ఉత్తరప్రదేశ్ అభివృద్ధిఇంజన్‌లా పనిచేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. శుక్రవారం మూడురోజులపాటు లక్నోలోజరిగే గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సును ప్రారంభించి అనంతరం ప్రసంగించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌తోపాటు మరికొన్ని ఉత్తరాది రాష్ట్రాలను బీమారుగా ప్రకటించేవారని ఇపుడు ఉత్తరప్రదేశ్ సుస్థిర అభివృద్ధిపథంలో మరింత ముందుకు శరవేగంగా కదులుతున్నదన్నారు. బీమారు రాష్ట్రాల్లో బీహార్, మధ్యప్రదేశ్; రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లను బీమారు రాష్ట్రాలుగాపిలిచేవారు. గతంలో ఈరాష్ట్రాల్లోకుంభకోణాలు వెల్లువలా చోటుచేసుకున్నాయని, దీనితోప్రజల్లో నిరాశావాదంపెరిగిపోయిందని, ఇపుడు అదే రాష్ట్రంలో అభివృద్ధినిచూసి ప్రజలు సైతం సంతోషిస్తున్నారన్నారు. సంస్కరణలపరంగా యుపి ఎంతో ముందంజలో ఉందన్నారు. పెట్టుబడులకు ప్రపంచంలో భారత్ ఒపుడు ఒక మంచి కేంద్రంగా మారిందని, దేశం శరవేగంగా అభివృద్ధిచెందడంలో యుపి పాత్ర కీలకంగా ఉందని, విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆలోచనా విధానం, అనుసరణ వైఖరి, పాలకకుల తీరును బట్టి ప్రజలు సానుకూలదృక్పథంతో ఉన్నారని, అలాగే పారిశ్రామిక వేత్తలుసైతం ముందుకువస్తున్నారన్నారు. గడచిన ఐదారేళ్లలో ఉత్తరప్రదేశ్ ఎంతో ముందంజలో ఉందన్నారు. అంతకుముందు యుపిలో పెట్టుబడులు వృధా అని భావించేవారని, ఇపుడు ఇదే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం మంచిదన్న భావనకు ఇన్వెస్టర్లు పారిశ్రామికవేత్తలు వచ్చారన్నారు. సులభశైలి వాణిజ్య విధానంలో ఉత్తరప్రదేశ్‌లో ఎంతోఅనువైన వాతావరణాన్ని రాష్ట్రప్రభుత్వం కల్పించిందన్నారు. సుపరిపాలనకు పెట్టిందిపేరుగా యుపి నిలిచిందని, శాంతిభద్రతలు, శాంతియుత వాతావరణం, రాజకీయ సుస్థిరతకు యుపి మారుపేరుగా నిలిచిందన్నారు. ఇటీవలికాలంలోనే మౌలికవనరులను అభివృద్ధిచేసామని, విద్యుత్‌నుంచి కనెక్టివిటీవరకూ యుపిలో అన్ని రంగాల్లోను అభివృద్ధి శరవేగంగాజరిగిందన్నారు. దేశంలో ఒక్క యుపిలోనే ఐదు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులున్నాయని గుర్తుచేసారు. భారత్ అభివృద్ధికి ఆరోగ్యం, విద్య, హరిత వృద్ధి, సామాజిక మౌలికవనరులు వంటివి కీలకమని, ఇన్వెస్టర్లకు ఇక్కడ పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయన్నారు. ఉత్తరప్రదేశ్‌లోపెట్టుబడులు పెడితే పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లకు ఎంతో లబ్దిచేకూరుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సామాజిక, ఇతర మౌలికరంగాల అభివృద్ధి, డిజిటల్ ఇన్‌ఫ్రా వంటివి యుపికి ఎంతోమేలుచేసాయన్నారు. రాష్ట్రంలోని వస్త్రపరిశ్రమ, ఉత్పత్తిరంగం, వ్యవసాయం, రవాణా, డిజిటల్ క్లస్టర్లు తోపాటు డైరీ, ఆహారశుద్ధి, మత్స్యపరిశ్రమల్లో పెట్టుబడులకు ఎన్నో అవకాశాలున్నాయని యుపి అభివృద్ధి కథానికకు ఇన్వెస్టర్లు భాగస్వాములు కావాలని మోడీ పిలుపునిచ్చారు. అంతకుముందు యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రంలో శాంతిభద్రతలపరిస్థితి ఎంతో మెరుగుపడిందని, యుపిలో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించిందన్నారు. 18వేల ఎంఒయులు ఇప్పటివరకూ జరిగితే వాటిలో 32 లక్షలకోట్ల పెట్టుబడులకు ఒడంబడికలున్నాయన్నారు. ఇన్వెస్టర్లు, పారిశ్రామికవేత్తలకోసం నివేశ్‌మిత్ర కొత్తపోర్టల్‌ప్రారంభించామని, 406 సేవలు, 33 విభాగాలకు సంబంధించి విధానాలు వంటివాటిని మొత్తం పొందుపరిచినట్లు తెలిపారు. 25 విభిన్నరంగాల వివరాలను కూడా పొందుపరిచామన్నారు. రాష్ట్రంనుంచి ఎగుమతులు గడచిన ఐదేళ్లలో రెట్టింపు అయ్యాయన్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఆర్థికాభివృద్ధికి అత్యధికప్రాధాన్యతనిచ్చి ందని, వ్యాపార వాణిజ్యరంగాలకు విభిన్న సడలింపులు తెచ్చిందన్నారు. దేశంలో కొనసాగిన అసమర్థ లౌకికతత్వం వల్లనే ఇప్పటివరకూ రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు రాలేదని, పరిశ్రమలు స్థాపించలేకపోయారని విమర్శించారు. గతంలో పాత, అసమర్థ, కాలంచెల్లిన నిబంధనలు పారిశ్రామికరంగానికి చేటుతెచ్చాయని, ప్రస్తుతం అవేమీ లేవని రెడ్‌టేపిజంనుంచి పరిశ్రమలకు రెడ్‌కార్పెట్‌వేస్తున్నట్లు రాజ్‌నాథ్ వెల్లడించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు
## 67.71 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 10:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు మరింతగా ఎరుగుతున్నాయి. వ్యాక్సిన్‌గురించి దాదాపుగా మరిచిపోయిన రోజుల్లో వైరస్ మళ్లీ తన ఉనికిని చాటుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి మొత్తం 67.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.79 లక్షలమంది చనిపోయారు. మరో 41,349 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.52 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.09 లక్షలమంది చనిపోయారు. మరో 6461మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.39 కోట్లకు పైగా కరోనా కేసులు వెలుగులోకిరాగా 16.04 లక్షల మరణాలు నమోదయ్యాయి. మరో 8313 కేసులు తీవ్రస్థాయిలో ఉన్నట్లు తేలింది. రికవరీలు 11.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.66 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు తెలుస్తోంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.34కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.32 లక్షలమందిచనిపోయారు.

**67.79 లక్షలకు చేరుకున్న మృతులు**

## బడ్జెట్ సమావేశాల నుంచి కాంగ్రెస్ మహిళా ఎంపి సస్పెన్షన్

**గన్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కాంగ్రెస్ పార్లమెంటుసభ్యురాలు రజని అశోక్‌రావ్‌పాటిల్‌ను బడ్జెట్ సమావేశాల ముగిసేంత వరకూ రాజ్యసభనుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు సభాచైర్మన్ జగదీప్‌థంకర్ ప్రకటించారు. సభా కార్యకలాపాలు, రాజ్యసభలో ప్రధాని ప్రసంగాన్ని విడియోచిత్రీకరించి నందుకుగాను ఆమెను సస్పెండ్‌చేస్తున్నట్లు థంకర్ వెల్లడించారు. అంతకుముందురోజే థంకర్‌సభలో మాట్లాడుతూ ఎవరైనా సభా కార్యక్రమాలను చిత్రీకరిస్తే వారిపై పార్లమెంటుచట్టాలప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా సభ్యులు తమతమ అభిప్రాయాలు చెప్పుకోవచ్చని అన్నారు. ఆ తర్వాత రజనిపాటిల్‌ను బడ్జెట్‌సమావేశాలు ముగిసేంతవరకూ సస్పెండ్‌చేసేవిధంగా తీర్మానం ఆమోదించారు. ఈలోపు పార్లమెంటరీ హక్కుల కమిటీ ఈ అంశంపై విచారణ నివేదిక ఇస్తుందని థంకర్ వెల్లడించారు. అత్యంత కీలకమైన సభా కార్యక్రమాలను విడియో తీయడం అంటే చట్టాన్ని



అతిక్రమించడమేనని, ఎంపి సభా హక్కులను ఉల్లంఘించి వ్యవహరించారని అనైతిక చర్యలకు పాల్పడినట్లు థంకర్ పేర్కొన్నారు. అందువల్లనే సభా చట్టాలప్రకారం ఆమెపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. సభా హక్కుల కమిటీ ఈ అంశంపై విచారణచేస్తుందని, అప్పటివరకూపాటిల్‌ను సస్పెన్షన్‌లో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని ఎలాంటి బయటి ఏజెన్సీలకు అప్పగించడంలేదని, పార్లమెంటు పవిత్రతను కాపాడే చర్యల్లోభాగంగానే హక్కుల కమిటీ దర్యాప్తునకు ఆదేశించినట్లు జగదీప్‌థంకర్ వెల్లడించారు.

## ఆరుదేశాల ప్రయాణీకులకు ఆర్టీపీసిఆర్ సడలింపులు
## ఎయిర్‌సువిధ పోర్టల్‌లో స్వీయధృవీకరణ తప్పనిసరి
## కేంద్ర ఆరోగ్యశాఖ తాజా మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కరోనా వైరస్ కేసులు దేశంలో స్వల్పంగా నమోదవుతున్నప్పటికీ జాగ్రత్తలను మాత్రం విస్మరించకూడదని కేంద్రం హెచ్చరికలుచేస్తోంది. అయితే కొన్ని దేశాలనుంచి వచ్చే ప్రయాణీకులకు కొవిడ్ ఆర్టీపిసిఆర్ చట్టం తప్పనిసరి అన్న నిబంధనలను సడలించింది. ఎయిర్‌సువిధ పోర్టల్‌లో వారు స్వీయ ఆరోగ్యధృవీకరణను పొందుపరచాల్సి ఉంటుందని కేంద్రం స్పష్టంచేసింది. ఈనెల 13వ తేదీనుంచి ఈ సడలింపులు అమలులోకి వస్తాయి. చైనా, హాంకాంగ్, జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, థాయిలాండ్ దేశాలనుంచి భారత్‌కు వచ్చే ప్రయాణీకులు ఇకపై ఎయిర్‌సువిధ పోర్టల్‌లో ఆరోగ్యధృవీకరణను ఇవ్వాల్సి ఉంటుందని కేంద్రం తాజా నిర్ణయాన్ని ప్రకటించింది.ఈదేశాల్లో కరోనా కేసులు గణనీయంగా తగ్గుతున్నట్లు నివేదికలున్నందున విదేశీ ప్రయాణీకులకుసైతం కొంతమేర సడలింపులు ఇస్తున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ తెలిపారు. గడచిన 28 రోజులుగా ఈ దేశాలనుంచి వస్తున్న నివేదికలను పరిశీలించిన కేంద్రం ఈనిర్ణయం తీసుకుంది. రోజుకు వందకేసులకంటేతక్కువ నమోదవుతున్న దేశాలనుంచి వచ్చే ప్రయాణీకులకు మాత్రమే ఈ సడలింపులు వర్తిస్తాయని తెలిపింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజా స్థితిగతుల నివేదికల ఆధారంగాచూస్తే 89శాతం కొత్తకేసులు తగ్గుముఖం పట్టాయని, గడచిన 28 రోజులుగా ఇదే కనిపించినట్లు డబ్ల్యుహెచ్ఓ స్పష్టంచేసిందన్నారు. కేసులు తగ్గుముఖం పడుటతున్నందున కొన్ని దేశాల ప్రయాణీకులకు ఆర్టీపీసిఆర్‌ను తప్పనసరి నిబంధనలను సడలింపులు ఇస్తున్నట్లు రాజేష్‌భూషణ్ తెలిపారు.

## బెంతో ఓరియాలను గిరిజన జాబితాలో చేర్చవద్దని వినతి

పాడేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



బోయవాల్మీకి, బెంతో ఓరియాలను గిరిజన జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తు గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ బృందమైన గిరిజన సంఘం-2 రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు లోత రాంబాబు, కీల్లో సురేంద్ర గిరిజన సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చిట్టిబాబు విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు శోభ దామోదర్ తదితరులు ఆధ్యర్యంలో బోయ వాల్మీకి, బెంతో ఒరియాలను అధ్యాయనానికి ప్రభుత్వం నియమించిన శ్యాముల ఆనంద్ కుమార్ (ఐఏఎస్) ఎక్కసభ్య కమిషన్ వారికీ విజయవాడ బందరు రోడ్డు వద్ద గల కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందిందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతరం గిరిజన సంఘం రాష్ట్ర, అధ్యక్షకార్యదర్శి లోత రాంబాబు, కిల్లో సురేంద్ర గిరిజన సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చిట్టి బాబు విలేకరులతో మాట్లాడుతూ బోయవాల్మీకి, బెంతో ఓరియాలను గిరిజన జాబితాలో చేర్చుటకు ఎటువంటి అర్హత లేదన్నారు. రాయలసీమలోని 40 లక్షలు జనాభా కల్గిన బోయవాల్మీకిలు నన్ షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తు (బీసీఏ)ల జాబితాలో ఉన్నారని వారికీ ఎటువంటి ప్రత్యేక బాష, ఆచారాలు, సాంప్రదాయలు లేవని మిగత అభివృద్ధి చెందిన కులాల వారితో బాటు విద్య, వైద్య, ఉపాధిలో ముందు ఉన్నారన్నారు. డా.బిఎన్ లోకూరు కామిషన్ ప్రామాణికల ప్రకారం బోయవాల్మీకి, బెంతో ఓరియాలకు గిరిజన జాబితాలో చేర్చేందుకు ఎటువంటి అర్హత లేదని సురేంద్ర, గిరిజన సంకృతి పరిశోధనా, శిక్షణ సంస్థ (టిసిఆర్‌టిసి), ఆంధ్ర విశ్వావిద్యలయం ఆంత్రో పొలాజీ విభాగం ప్రొఫెసర్ వి.సుబ్రహ్మణ్యం కమిటీ బోయ వాల్మీకి బెంతో ఓరియాలను గిరిజన జాబితాలో చేర్చ వద్దని గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక నీచ్చిన 1891లోనే 9బోయ వాల్మీకులు మైదాన ప్రాంత జనాభలో నమోద్దై గిరిజనేతారూలుగా జీవిస్తున్నారు. ఏజెన్సీ గిరిజన తెగలతో వీరికి ఎటువంటి సంబంధం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ లబ్దికోసమే బోయ వాల్మీకులను బెంతో ఓరియాలను గిరిజన జాబితాలో చేర్చేందుకు జీవో 52 తీసుకొని వచ్చిందని గతంలో టిడిపి ప్రభుత్వం కుడా బోయవల్మీకి లను గిరిజన జాబితా లో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేశారని దీనికీ అప్పుటి బిజెపి వైసిపి కూడ మద్దతుగా నిలిచిందని విమర్శలు చేశారు. కమిషన్ సభ్యులు నిజమైన గిరిజనులకు న్యాయం చేసి బోయవాల్మీకి బెంతో ఓరియాలను గిరిజన జాబితాలో చేర్చరాదనీ కమిషన్ సభ్యులకు వివరించారు.

## మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి : సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి

### వైఎస్ఆర్ జిల్లాలో 51 మందికి రూ.51,500లు జమ

పాడేరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మహిళలు చదువులతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గొప్ప చదువులతో పేదలు తలరాతలు మారతాయని అన్నారు. వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకాల ఆర్థిక సహాయాన్ని సిఎం క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం బటన్ నొక్కి 4536 మంది జంటలకు రూ.38.18కోట్ల ఆర్థిక సహాయాన్ని జమ చేశారు. బాల్య వివాహాలు నివారణకు, పాఠశాలల్లో డ్రాపౌట్లు నివారణకు 10వతరగతి కనీస అర్హతగా నిర్ణయించామని అన్నారు. 2022 సంవత్సరం అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసాలలో వివాహం చేసుకున్న వధూవరులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సంయుక్త కలెక్టర్ జె.శివశ్రీనివాసు మాట్లాడుతూ జిల్లాలో 51 జంటలకు రూ.51 లక్షల 50వేలు వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పారదర్శకంగా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. లబ్దిదారులు ప్రజా ప్రతినిధులు, అధికారులు చుట్టూ తిరగలేదని అన్నారు. 49 మంది గిరిజనులకు, ఒక పెద్యాల్లు కులం, 1 వెనుక బడిన వర్గానికి చెందిన జంటలకు పథకం మంజూరైందన్నారు. వైఎస్ ఆర్ కళ్యాణ మస్తు లబ్ధిదారు అనంతగిరి మండలం సపెదబిడ్డ గ్రామానికి చెందిన లబ్దిదారు సింబోయిన సువర్ణరత్న మాట్లాడుతూ మా నాన్నకి ఆర్ఓఎఫ్ఆర్ భూములకు రైతు భరోస, మా అమ్మకు ఆసరా, చేయూత పథకాలు ఆర్థిక సహాయం అందుతోందన్నారు. మా చెల్లికి విద్యాదీవెన పథకం ఆర్థిక సహాయ వస్తోందన్నారు. నాన్నకు రూ.2750లు వృద్ధాప్యం పింఛను ప్రతీ నెలా 1న ఇంటికి తెచ్చి ఇస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమానికి ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. సబ్ కలెక్టర్ వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ డిఆర్‌డిఎ పిడి మురళి, డిఆర్ఓ, అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, 25 జంటల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే అర్హతలేదు: వైసీపీ సర్పంచ్‌లు

పాడేరు, ఫిబ్రవరి10,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలానికి చెందిన అయినాడ, దేవాపురం, సలుగు, వంట్లమామిడి కి సంబంధించిన 12 మైళ్ళ నుండి దేవాపురం వరకు రోడ్డు కోసం గిడ్డి ఈశ్వరికి మాట్లాడే అర్హత లేదని టిడిపి ప్రభుత్వంలో ఉన్నప్పుడు గిడ్డి ఈశ్వరి దగ్గర వెళ్ళి రోడ్డు కోసం అడగగా మీకు రోడ్డు వేస్తేనే ఓట్లు వేస్తారా లేకపోతే వెయ్యరా అని ప్రశ్నించడం జరిగిందని పాడేరు మండల వైసీపీ ప్రెసిడెంట్ సీదరి రాంబాబు, అయినాడ పంచాయితీ తూపూరు ఎర్రయ్యమ్మ ఎంపీటీసీ, సర్పంచ్ భీమలమ్మ, సలుగు పంచాయితీ చిప్పాడ మీనా ఎంపీటీసీ, దేవాపురం పంచాయితీ సర్పంచ్ కిల్లు పరమేశ్వరి, వంట్లమామిడి పంచాయితీ సర్పంచ్ పాంగి రాంబాబు, చిట్టమ్మ ఎంపీటీసీ, మార్కెట్ యార్డ్ మెంబర్ వేమల గోపి, ఎక్స్ మార్కెట్ యార్డు కమిటీ మెంబర్ రామనాయుడు, అయినాడ మండల కమిటీ సభ్యులు సారె చిన్నలక్ష్మన్న, ఎక్స్ సర్పంచ్ కర్రీ బోయిన దేవుడు, వై సర్పంచ్ నూకరాజు, సీనియర్ నాయకులు తుఫురు గంగరాజు దూసురు గంగరాజు రబ్బ కృష్ణారావు సుకురు జాను కిల్లు కృష్ణ కొరబు కృష్ణం నాయుడు గుర్తు చేశారు. అలాంటిది రోడ్డు మంజూరు చేశానని అని చెప్పడం విడ్డూరంగా ఉందని నాలుగు పంచాయితీల ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ప్రజలు అడుగుతున్నారని మీరు శాంక్షన్ చేస్తే కొబ్బరికాయ కొట్టి ఎందుకు చేయించలేకపోయారని మీరు సమాధానం చెప్పాలని కొట్లగొల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మాదుగుల నుండి దేవాపురం వరకు రోడ్డు చేయించడం జరుగుతుందని న్నారు. అలాగే 12 మైల నుండి దేవాపురం వరకు తారు రోడ్డు చేయించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే కొట్లగొల్లి భాగ్యలక్ష్మి చరిత్రలోనే ఆ నాలుగు పంచాయితీల ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అలాంటిది, మా భాగ్యమ్మ ఎక్కడ గిడ్డిఈశ్వరి ఎక్కడ? ఇలాంటి కల్లి బొల్లి మాటలు చెప్పితే ప్రజలెవరు ఇక్కడ నమ్మేవారు లేదని ప్రజలు ఈశ్వరికి నాలుగు పంచాయితీల ప్రజా ప్రతినిధులు ప్రజలు హెచ్చరించారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మండలం అభివృద్ధి పాయనిస్తుందని మండల ప్రెసిడెంట్ సీదరి రాంబాబు, అయినాడ పంచాయితీ తూపూరు ఎర్రయమ్మ ఎంపీటీసీ, సర్పంచ్ భీమలమ్మ, సలుగు పంచాయితీ చిప్పాడ మీనా ఎంపీటీసీ, దేవాపురం పంచాయితీ సర్పంచ్ కిల్లు పరమేశ్వరి, వంట్లమామిడి పంచాయితీ సర్పంచ్ పాంగి రాంబాబు, చిట్టమ్మ ఎంపీటీసీ, మార్కెట్ యార్డ్ మెంబర్ వేమల గోపి, ఎక్స్ మార్కెట్ యార్డు కమిటీ మెంబర్ రామనాయుడు, అయినాడ మండల కమిటీ సభ్యులు సారె చిన్నలక్ష్మన్న, ఎక్స్ సర్పంచ్ కర్రీ బోయిన దేవుడు, వై సర్పంచ్ నూకరాజు, సీనియర్ నాయకులు తుఫురు గంగరాజు దూసురు గంగరాజు రబ్బ కృష్ణారావు సుకురు జాను కిల్లు కృష్ణ కొరబు కృష్ణం నాయుడు పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలి

### లేకుంటే మున్సిపల్ కమిషనర్ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలి: రాష్ట్ర అధ్యక్షులు రంగనాయకులు

యలమంచిలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



గత మూడు సంవత్సరాలుగా యలమంచిలి మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ డబ్బులు కట్టించుకుని కార్డులు ఇవ్వడం లేదని వారికి ఎటువంటి హాని జరిగినా పూర్తి బాధ్యత మున్సిపల్ కమిషనర్ దే అని దీనిపై రాష్ట్ర సిడిఎంఎ అండ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్తామని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రంగనాయకులు తెలిపారు. అదే విధంగా ఈపీఎఫ్‌లో కార్మికులకు కూడా చాలా ఇబ్బందులు గురి అవుతున్నారని అవి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల నుండి జరుగుతున్న సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవ సలహాదారులుగా ఏ రంగనాయకులు గౌరవ అధ్యక్షులుగా వైఎస్ భద్రం అధ్యక్షులుగా ఎం.రమణ ప్రధాన కార్యదర్శిగా గన సెట్టి ఏసురాజు వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల నరసింహామూర్తి ఉపాధ్యక్షులుగా సిహెచ్ వెంకటరమణ, సాంబాబు కార్యదర్శులుగా వై. నూకరాజు, డి.అప్పారావు, ఈ.చంద్రరావు, డి.మహేష్, డి.నరసింహామూర్తి అనంతరం కార్యవర్గం కౌన్సిల్ ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశాలకు 180 మంది ప్రతినిధులు హాజరయ్యారని ఏసురాజు తెలిపారు.

## గిరిజన ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం

### సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం -గిరిజన ప్రాంతంలో 20 నుండి 40 లక్షలకు నిధులు పెంపు : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సచివాలయాలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు రెట్టింపు చేసినట్టు స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షల కేటాయిస్తున్నారన్నారు. అయితే గిరిజన ప్రాంతంలో అభివృద్ధి వెనకబడి ఉండడంతో గిరిజన ప్రాంతం ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 40 లక్షలు రూపాయలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. దీనికి సానుకూలంగా అందించిన ముఖ్యమంత్రి, గిరిజన ప్రాంతంలో అభివృద్ధి పనుల కోసం ప్రతి సచివాలయం పరిధిలో రూ.40 లక్షలను కేటాయించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గిరిజన ప్రాంతంలో అభివృద్ధి కోసం రూ.20 నుండి 40 లక్షలకు కేటాయించడంతో హర్షం వ్యక్తం చేస్తూ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కిల్లో రామన్న తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులను నియమించాలని వినతి

యలమంచిలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల కొరత ఉందంటూ ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ వీరభద్రాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యలమంచిలి డివిజన్ సెక్రెటరీ పి.కేశవ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 1200 మంది విద్యార్థులు విద్యను అభ్యసించు చుండగా కాలేజీలో ఇంగ్లీష్, కామర్స్ అధ్యాపకులు లేకపోవడం తీవ్రనష్టం వాటిల్లుతుందని, బైపీసీ విద్యార్థులకు బొటని జువాలజీ ప్రయోగశాలలో ప్రయోగాలు చేయించకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. అదేవిధంగా రానున్న నెల రోజుల్లో ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉండగా ఈ సమయంలో ప్రాక్టికల్స్ చేయించకపోవడం వలన విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యే అవకాశం ఉందంటూ వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ అధ్యాపకుల నిర్మించాలంటూ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. యలమంచిలి కార్యదర్శి పి.కేశవ డివిజన్ నాయకులు పి.సింహాద్రి అంజి జ్యోతి వందన శ్రీను సంతోష్ కార్తీక్ పాల్గొన్నారు.

## నేడు యలమంచిలిలో జాతీయ లోక్ అదాలత్

యలమంచిలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

యలమంచిలిలోని కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు కేసులు రాజీమార్గం చేసుకునే వీలుంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పారిశుధ్య నిర్వహణపై శిక్షణ

చింతపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఇకనుండి స్థానిక శిక్షణా కేంద్రంగా వినియోగించుకొని జిల్లాలో పంచాయితీ రాజ్ సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు పారిశుధ్య నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నామని, పారిశుధ్య నిర్వహణతో పాటు ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలని జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు అన్నారు. శుక్రవారం చింతపల్లి, పెదలబుడు, రంపచోడవరం పంచాయితీల సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలను చెత్త,వ్యాధి రహితంగా సుందరంగా మార్చేందుకు స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం విధిగా అమలు చేయాలన్నారు. జిల్లాలో 430 పంచాయితీలకు గాను కేవలం 249 పంచాయితీలలో మాత్రమే చెత్త నుండి సంపద కేంద్రాలు నిర్మాణం పూర్తయినట్లు ఆయన తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో కీలకమైన క్లాప్ మిత్రలకు వేతనాలు సక్రమంగా అందచేయాలని ఆయన ఆదేశించారు. జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలోని రహదారికిరువైపులా నిర్మించిన కాలువల మరమ్మత్తులు చేపట్టాలని ఆయన కోరారు. చింతపల్లి చెత్త నుండి సంపద కేంద్రానికి బోర్ మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం ఎంపిపి అనుషాదేవి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్యం నిర్వహించాలని, డంపింగ్ యార్డ్‌లకు స్థలాలు మంజూరు చేయాలని ఆమె కోరారు. ఎంపిడిఓ లాలం సీతయ్య మాట్లాడుతూ పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చింతపల్లి, పెదలబుడు, రంపచోడవరం సర్పంచులు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారీని ప్రభుత్వమే కట్టడి చేయాలన్నారు. అనంతరం ఆపరేషన్ జీరో వేస్ట్‌లో భాగంగా గ్రామంలో పర్యటించి తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. స్థానిక చెత్త నుండి సంపద కేంద్రంలో సేంద్రీయ ఎరువు తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధురియా పుష్పలత, ఎంపిటిసిలు దాసరి ధారలక్ష్మి, చింతాడ జయలక్ష్మి, ఈవోఆర్డి కె శ్రీనివాస్, డిఆర్పిలు దేముడుబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి జాతరపనులు ప్రారంభం

మోతుగూడెం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పంచాయితీ పరిధిలోని పొల్లూరు జలపాతం వద్ద ఫిబ్రవరి 27న జరగబోవు ఆంధ్రా ఒడిస్సా గిరిజనుల ముఖ్య దేవతైన ముత్యాలమ్మ తల్లి జాతర పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పొల్లూరులోని సీలేరు నది వద్ద జాతర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అర్చకులు కుమారస్వామి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాంతో జాతర పనులు ప్రారంభమయ్యాయి. ఈ పూజా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆకేటి సీత ఎంపిటీసి వేగి నాగేశ్వరరావు తదితరులు కొబ్బరికాయలు కొట్టి ఈ పనులను ప్రారంభించారు. అనంతరం శివాలయం అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ మాట్లాడుతూ ఒడిస్సా మల్కనగిరిలో వున్న ముత్యలమ్మ తల్లి సీలేరు సరిహద్దు నున్న దారకొండలో అమ్మవారిని దర్శించుకుని వస్తూ నదిలో సాయం సంధ్య వేళలో జలస్నానం చేస్తున్న సమయంలో మత్స్యదేవత చేపరూపంలో ముత్యాలమ్మ తల్లి చీర కొంగులో ఎగిరిపడిందని దాంతో జలపాతం వద్దకు ప్రతి రెండేళ్లకు ఒకసారి వచ్చి మత్స్య దేవతకు ఆహరాన్ని ఇస్తారని దాంతో ప్రతి రెండేళ్లకు ఒకసారి జాతర నిర్వహిస్తారని ఆ సమయంలో ఆ జలపాతంలో బంగారు చేప రూపం లో మత్స్య దేవత కనిపిస్తుందని అనంతరం అమ్మవారి స్నానఘట్టం ఆచారాలు నిర్వహిస్తూ పండుగ జరుపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు మల్లికార్జునరావు జి.వరప్రసాద్ మణికంఠ సూరినీడు నాయుడు మట్టపర్తి వెంకటరమణ మాదేశి శ్రీనివాసరావు లక్కి సుధాకర్ పంచాడా నాని ఎం.ఆర్ వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11 నుంచి ఆలయ వార్షికోత్సవాలు

నర్సీపట్నం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



నర్సీపట్నంలో వెలసిన శ్రీ కనకదుర్గమల్లేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం విశ్వేశ్వర పూజ తర్వాత ఆదివారం ఉదయం పల్లకి సేవ అనంతరం, సాయంత్రం శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తామని, సోమవారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో భక్తులకు భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసామని తెలిపారు. భక్తులు భారీగా పాల్గొనాలన్నారు.

## ఆయిల్ ఫ్యాక్టరీలో ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

### రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు

నర్సీపట్నం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



కాకినాడ జిల్లాలోని ఆయిల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన కుటుంబాలకు ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా కోవాలన్నారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగంతో పాటు సొంత భూమి, ఇల్లు ఇవ్వాలన్నారు. లేకుంటే గిరిజన నేతలతో కలిసి ఆదుకో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పరిశ్రమలు స్థాపించినప్పుడే తగిన జాగ్రత్తలు పాటించడం లేదన్నారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా విచారణ చేపట్టి చేతులు దులుపుకుంటున్నారన్నారు. అధికారులు కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఆ కంపెనీని సీజ్ చేయాలన్నారు. లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పాపారావు హెచ్చరించారు.

## ఎం.కోడూరులో ఇదేం కర్మ రాష్ట్రానికి

మాడుగుల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి న ఇదేం కర్మ - మా రాష్ట్రానికి, రచ్చ బండ కార్యక్రమం శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీవిజి కుమార్ మాట్లాడుతూ ఈ ప్రభు త్వం చేస్తున్న ఆరాచక పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం హయాం లో నిత్యావసర సరుకులు భారీగా పెంచి పేదలను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తుంది. అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2,60,000 ఉద్యో గాలు భర్తీ చేస్తానన్న ఈ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఎటువంటి ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ యువత అందరిని మోసం చేశాడనీ, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి నిరుద్యోగ యువతకు అండగా ఉండాలని అందరి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అలాంటిది ఈ జగన్ రెడ్డి రాగానే నిరుద్యోగ భృతిని తీసేసి నిరుద్యోగలందరినీ మోసం చేసాడు అన్నారు. ఎం.కోడూరులో రచ్చబండ కార్యక్రమం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో భాగంగా గడప గడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి నారా లోకేష్ బాబు యువత యొక్క కష్టాలను, సమస్యలను తెలుసుకున్న పోరాడానికే యువగళం పేరుతో 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. మళ్లీ మన చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటే మనందరి కష్టాలు తీరుతాయని ముక్తకంఠంతో చెప్పారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి గొల్లవెల్లి శ్రీరామ్మూర్తి, నియోజకవర్గం బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెల్లీ సూర్యప్రకాశ రావు, యూనిట్ ఇన్‌చార్జ్ అప్పాన రమణ, గ్రామ శాఖ అధ్యక్షులు మింది వరాహ మూర్తి, బూత్ ఇన్‌ఛార్జి అప్పన శ్రీనివాసరావు, అలమండ సాయి కుమార్, పాతాళం ఆనంద్, వానపల్లి పోతురాజు, సోషల్ మీడియా జెల్లీ హరి ప్రసాద్, సనివడ సత్తిబాబు, సొంటాయన చిన బాబు, పడల రామారావు, మింది అప్పారావు, దంట్ల మహేష్, గారపాటి పణేంద్ర, గోకాడ ఈరినాయుడు, అల్లంగి శంకరరావు, కాకర దేముడుబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గదభలో ఆధ్యాత్మిక కార్యక్రమం

చోడవరం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



అమెరికాలో ప్రఖ్యాత బ్రిగ్ హమ్ యంగ్ యూని వర్సిటీ ఆంత్రోపాలజీ ప్రొఫెసర్ చార్లెస్ నికోలస్ ముఖ్యవక్తగా పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా ప్రొ.కృష్ణారావు ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం వ్యవస్థాపకులు ఆర్క్ ప్రసాద్ రిటైర్ట్ ఆర్‌జెడి తిరుపతిరావు సమన్వయంతో చోడవరం మాడుగుల ప్రాంతాల్లో సమావేశంలో పాల్గొన్నారు. చోడవరం ఆర్క్ సెంట్రల్ ఆఫీస్‌లోను, చోడవరం ప్రేమ సమాజంలోను ముందుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతోనూ సమావేశాలు నిర్వహించారు. అదేవిధంగా మాడుగుల మండలం చింతూరు గదభ ఊరులో ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. భారత దేశం గొప్పతనాన్ని సనాతన ధర్మం, ఆచార వ్యవహారాలు, బలమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవన విధానం సుస్థిరతకు తరతరాల సంస్కృతి పరిరక్షించడానికి కారణమైంది. భారతీయ ధర్మంలోనే జీవన విధానంలోనే విలువలు గౌరవ ప్రదమైన జీవనం వుందని అన్నారు. అమెరికాలో రాబోయే ఆర్థిక విపత్తు, వయోవృద్ధులకు నిరాదరణ, గౌరవం లేకపోవడం లాంటి ఎన్నో అంశాలు ప్రధానంగా ప్రసంగించారు. శ్రీకాకుళంలో శ్రీకూర్మ దేవాలయం విశిష్టత వారి పరిశోధనకు ప్రధాన అంశంగా తీసుకున్నట్టు చెప్పారు. ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం సభ్యులు రిటైర్డ్ ఆర్‌జెడి తిరుపతి రావు, గణేష్ డిఫెన్స్ అకాడమీ గణేష్, దేముడు మాస్టర్, తెలుగు పండితులు కొండలరావు, ప్రేమ సమాజం రాజు, లక్కవరం సత్యన్నారాయణ మాస్టారు, గోవింద్ మాస్టారు, పోస్టల్ కృష్ణ, రిటైర్డ్ సిఐ సూర్యనారాయణ, కన్నయ్య శెట్టి, బలరాం, బి.రాజు, దిబ్బిడి ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సతీష్ రాజు, డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్, రాజ్ కుమార్, బుజ్జీ, రూప, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## అదాని ఆస్తుల్ని జప్తు చేయాలని సిపిఐ డిమాండ్

చోడవరం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



చోడవరం స్టేట్ బ్యాంక్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థని నష్టపరిచిన అదాని ఆస్తుల్ని జప్తు చేయాలని నరేంద్ర మోడీకి అదానిపై అమిత మైన ప్రేమతో భారతదేశంలో ఉన్న సామాన్య ప్రజల పై మధ్యతరగతి ప్రజలపై భారం మోపే పద్ధతిలో బిజెపి ప్రభుత్వం కార్పొ రేట్ వాసులకి కొమ్ముకాసే పద్ధతుల్లో బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడం వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో నష్టం ఏర్పడుతుందన్నారు. సామాన్య పేద ప్రజలు బ్యాంకుల్లో రుణాలు తీసుకుం టే వెంటనే కట్టకపోతే జప్తు చేసే బ్యాంకు అధికారులు అదానీ ఆస్తులు పై ఎందుకు చర్యలు చేపట్టడం ట్లేదని భారత కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలరాజు అన్నారు. ప్రధానమం త్రి నరేంద్ర మోడీ వెంటనే అదాని ఆస్తులు జప్తు చేయాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తూ అదే సం దర్భంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అదే పద్ధతిలో అదానికి పోర్ట్‌లను పరిశ్రమల్ని అప్పజెప్పాలని చూస్తున్నార న్నారు. దీన్ని సిపిఐ ఖండిస్తూ స్టేట్ బ్యాంకు వద్ద నిరసన చేపట్టారు. అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు, దొడ్డి జగదీష్, పత్తి సత్తిబాబు, సబి పొంచు, దేవుడు, వెంకట్రావు పాల్గొన్నారు.

## కామునాయుడు మాస్టారు సంతాప సభ

చోడవరం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



చోడవరం మెయిన్ స్కూల్ ఆవరణలో కాము నాయుడు మాస్టారు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ పు కార్యదర్శి వేణు మాస్టారు మాట్లాడుతూ చప్పా కాము నాయుడు మాస్టర్ 1938వసం.లో జన్మించి ఫిబ్రవరి 2023లో స్వర్గస్తులయ్యారని ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఆయన ఎంతోమంది విద్యార్థులను తీర్చి దిద్దారని అలాగే టీచర్ల సమస్యలు ఎన్నో పరిష్కరించారని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామాలలో ఎన్నో సమస్యలు పరిష్కరించారని గుర్తు చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాథ్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు టివి రమణ, ప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మం డల శ్రీరామమూర్తి, వేగి మురళి,చిరికి దుర్గాప్రసాద్, మహాలక్ష్మి నాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంపాను సత్కరించిన వాసవి ప్రతినిధులు

చోడవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



అంతర్జాతీయ వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు గంప నాగేశ్వరరావు శుక్రవారం చోడవరం ఈ సందర్భంగా శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి విచ్చేసిన ఆయనకు చోడవరం కపుల్స్ క్లబ్ వారిచే చిరు సత్కారం జరిగింది. జిల్లా సెక్రెటరీ శ్రీనాథ వెంకట మధు, పాలకుర్తి సునీల్, జిల్లా ఇన్‌చార్జ్ బలబద్ధుని రాజేష్ రీజనల్ చైర్మన్ కందుకూరు నాగేశ్వరరావు, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ విన్నకోట నాగేశ్వరరావు పాల్గొన్నారు. గంప శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారిని, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేసిన సహాయ సంచాలకులు

మాడుగుల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని ముకుందపురం గ్రామంలో జరుగు తున్న ఉచిత గొర్రెలు, మేకలకు పి.పి.ఆర్. వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంను మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడుగుల మండలం లో పిపి ఆర్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం జరుగుతుందని దానిలో భాగంగానే శుక్రవారం గొట్టివాడ అగ్రహారం, ముకుందపురం, తాటిపర్తి గ్రామాల్లో మొత్తం 350 జీవాలకు పి.పి.ఆర్. వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందన్నారు. మొత్తంగా ఇప్పటివరకు మండలంలో 2955 జీవాలకు పి.పి.ఆర్. వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి గొర్రెలు మేకల పెంపకం దారులు ఈ కార్యక్రమం వినియోగించుకోవాలని కోరారు.

## అన్ని స్థానాలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### రాబోయే రోజుల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల పాత్ర కీలకం

చోడవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుపే లక్ష్యంగా సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు పనిచేయాలని, మరోపక్క ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పుకొడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేటట్టు చూడాలని అన కాపల్లి జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. శుక్రవారం చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రావికమతం మండలం కొత్తకోట రవి థియేటర్‌లో జరి గిన రావికమతం మండల సచివా లయ కన్వీనర్ల, గృహ సారథుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. 2024 ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు పిలుపునిచ్చారు. చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చక్కని పాలన జరుగుతోం దన్నారు. ప్రజల్లో వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఉన్న సానుకూల ధోరణిని ఓట్ల రూపంలో తీసుకురావాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులపై ఉందన్నారు. అం దరం కలిసి కట్టుగా పనిచేస్తే 175 స్థానాలు గెలవడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ గడపకూ తీసుకెళ్లాలని, ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా కలిసి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. రాబోయే రోజుల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల పాత్ర కీలకం కానుందని చెప్పారు. సీఎం జగన్ లాంటి ధైర్యమైన నాయకుడు ఉండడం సంతోషదాయకమన్నారు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు చేస్తున్న విమ ర్శలను తిప్పికొట్టాలని కోరారు. జగన్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. సీఎం జగన్ పాలన ఆదర్శంగా, పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. సీఎం జగన్ బలమైన నాయకుడు అయినందునే శత్రువులు ఏకమయ్యారన్నారు. ఎనభై శాతం ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నా రన్నారు. పార్టీని మళ్లీ అధికారంలోకి తేవడానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలన్నారు. వైఎస్ఆర్ సిపిలో కష్టపడి పనిచేసిన వారికి తగిన సమయంలో తగిన గుర్తింపు, విలువ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం పరిశీలకులు కోలా గురువులు, మండల పరిషత్ ఎంపీపీ పైల రాజు, మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, డిసిఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్లు గృహసారథులు సంబంధిత వైఎస్ఆర్సిపి నేతలు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా కేశవస్వామి కళ్యాణోత్సవం





వార్త 11లో

# రైళ్లలో అత్యవసర మందులతో ఫస్ట్ ఎయిడ్

## రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రైలు ప్రయాణీకులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు దేశంలోని అన్ని రైళ్లు, రైల్వే స్టేషన్లలో అత్యవసర మందులు, మెడికల్ సామగ్రి, ఆక్సిజన్ సిలెండర్ కలిగిన మెడికల్ బాక్స్‌లను ఏర్పాటు చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ అత్యవసర పరిస్థితులలో ప్రయాణీకులు ఫస్ట్ ఎయిడ్ సేవలు చేసేలా ఫ్రంట్ లైన్ సిబ్బంది అయిన ట్రైన్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ), ట్రైన్ గార్డులు, సూపరిండెంటెంట్లు, స్టేషన్ మాస్టర్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. రైళ్లు, రైల్వే స్టేషన్లలో అత్యవసర వైద్య సేవలు కల్పించే అంశాన్ని పరిశీలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులతో ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. అన్ని ప్రయాణీకులు రైళ్లతో పాటు రైల్వే స్టేషన్లలో అత్యవసర మందులతో కూడిన మెడికల్ బాక్స్‌లను ఏర్పాటు చేయాలని, రైల్వే సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ సేవలు అందించడంలో శిక్షణ ఇవ్వాలని, రైలు ప్రయాణీకులలో ఎవరైనా డాక్టర్ అందుబాటులో ఉంటే వారి చేత లేదా సమీప రైల్వే స్టేషన్‌లో అస్వస్థతకు గురైన ప్రయాణీకునికి తక్షణ వైద్య సేవలు అందే సదుపాయం కలి ్పంచాలని నిపుణుల సంఘం సిఫార్సు చేసినట్లు మంత్రి తెలిపారు. ఫస్ట్ ఎయిడ్ సేవలు అందించే రైల్వే సిబ్బందికి ఎప్పటికప్పుడు రిఫ్రెషర్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే రైల్వే స్టేషన్‌కు సమీపాన ఉన్న ఆసుపత్రులు, అక్కడ పనిచేసే వైద్యులు, వారి మొబైల్ నెంబర్లతో కూడిన జాబితాను రైల్వే స్టేషన్లలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అస్వస్థతకు గురైన లేదా గాయపడిన ప్రయాణీకుడిని ఆసుపత్రికి తరలించేందుకు రైల్వే, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం, ప్రైవేటు ఆసుపత్రుల అంబులెన్స్ సర్వీసులను కూడా అందుబాటులో ఉంచినట్లు మంత్రి పేర్కొన్నారు.

### బిఐఎస్ ఆమోదం లేని బొమ్మల తయారీపై చర్యలు

బిఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్) ఆమోదం మిగతా 11లో

## కొంతమంది కేంద్ర మంత్రులను ఆహ్వానించిన

# మంత్రి అమర్నాథ్, బుగ్గన రాజేంద్రనాథ్





విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

వచ్చేనెల మూడు నాలుగు తీదీల్లో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు హాజరు కావలసిందిగా పలువురు కేంద్ర మంత్రులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాద్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సంబంధిత శాఖ అధికారులు ఆహ్వానించారు. గురువారం కేంద్ర మంత్రులను ఆహ్వానించిన సంగతి తెలిసిందే అదేవిధంగా శు క్రవారం కూడా మరి కొంతమంది కేంద్ర మంత్రులను మంత్రులు గుడివాడ అమర్నాథ్, బుగ్గన రాజేంద్రనాద్ ఆహ్వానించారు. వీరిలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు మంత్రిత్వ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సిందియా, పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి వి కె సింగ్‌లను కూడా వీరు ఆహ్వానించారు.

# గృహ సారథులతో సమీక్షా సమావేశంలో ముత్తంశెట్టి

భీమిలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

జివిఎంసి 7,8 వార్డులు వాంబేకాలనీ లాస్ట్ బస్‌స్టాప్ వద్ద శుక్రవారం మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయం కన్వీనర్‌లు , గృహసారథులతో మా నమ్మకం నీవే జగనన్న అనే నినాదంతో సమీక్ష సమావేశంను భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం బాకురుపాలెం కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి బాలరాజు ముఖ్య అతిధిగా విచ్చేసారు. కార్యక్రమంలో భాగంగా సమావేశంలో ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు అందించిన సంక్షేమ పథకాలను సచివాయం కన్వీనర్‌లు,గృహసారథులు ఎటువంటి విధులు నిర్వహించాలో స్రీ క్రన్‌పై వేసి చూపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టిశ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట విషయంలో మాట తప్పకుండా , మడం తిప్పకుండా నవరత్నాలతోపాటు మాట ఇవ్వని వాటిని పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థద్వారా సంపూర్ణంగా చేసి





చూపిన సిఎం జగన్‌మోన్‌రెడ్డి అనే గొప్పనాయకుని నాయకత్వంలో పనిచేసే గొప్ప అవకాశం మాతోపాటు మీకు కలిగిందన్నారు. ప్రజలకు మంచి చేయడానికి తండ్రి ఒక అడుగు వేస్తే, జగన్‌మోహన్‌రెడ్డి పది అడుగులు వేసారని , ఆయన అందించిన కులం, మతం పార్టీ చూడని వివక్షతలేనిసంక్షేవ పథకాల పాలనను ప్రజల్లోకి లోతుగా భాధ్యతగా తీసుకుని వెళ్ళి ముఖ్యమంత్రి ఏదైతే అన్నారో రాబోయే ఎన్నికల్లో 175 స్థానాలకి 175 స్థానాలతో విజయం సాధించాలని ఆ ఆశయం నెరవేర్చే సారధులు వారధులు గృహసారథులు అయిన మీరే అని ఎవరుఎన్ని చేసినా ఆయనపై ఎంత చెడుప్రచారంచేసినా రాబోయే ఎన్నికల్లో వైసిపియే విజయకేతనం ఎగురవేయడం జరుగుతుందన్నారు. మునుపలికంటే మరింత భాధ్యతో కష్టపడి పనిచేయాలిని, పార్టీలో ప్రతీ ఒకౄ కార్యకర్తలమే అని మీ అందరిసహకారంతో భీమిలి నియోజకవర్గంను వైసిపి కి కంచుకోటగా చేస్తానని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యంపిపి, జెడ్పిటిసి వైఎస్‌యంపిపిలు, యంపిటిసిలు, సర్పంచ్‌లు ఆయా పదవుల్లోఉన్నవారు, వార్డు కార్పొరేటర్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు,వార్డు ప్రెసిడెంట్‌లు, సచివాలయం కన్వీనర్‌లు, గృహసారథులు, నాయకులు పాల్గొన్నారు.

# బీచ్‌రోడ్డులోని ప్రజా మరుగుదొడ్లను మెరుగుపరచండి

## జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



వార్త 11లో

## 36వ వార్డు జామియా మసీదు, ఏవిఎన్

# కాలేజ్ వద్ద ప్రజాదర్బార్‌కు విశేష ఆదరణ

## దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని జామియా మసీదు, ఏవిఎన్ కళాశాల దగ్గరలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి మిగతా 11లో

# ఏపీలో ప్రజాస్వామ్యానికి చోటు లేదు అనే రీతిలో ప్రభుత్వ పాలన

## తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఏపీలో ప్రజాస్వామ్యానికి చోటు లేదు అనే రీతిలో జగన్‌రెడ్డి పాలన కొనసాగుతుంది జగన్‌రెడ్డి అధికార దాహము అధికార మదము తెలియడం లేదు అని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో కుప్పం నుంచి పాదయాత్ర చేస్తుంటే రాబోయే ఎన్నికలలో అధికారానికి దూరం అవుతాము అనే భయంతో అడుగడుగునా లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఈ రాష్ట్రంలో నువ్వు ఒక్కడివే ఉండాలి అనుకున్నటు ్లయితే మొత్తం అన్ని పార్టీలను కూడా నీకు దమ్ముంటే నిషేధించి చూడు శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవడం నియంతను తలపించే విధంగా ఉంది మీ ప్రభుత్వానికి ఎంతో భయం లేకపోతే మిగతా 11లో

# వి.సి.సి.ఐ మహిళా విభాగం ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నివారణ శిబిరం



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

లైంగిక వేధింపుల నివారణ శిబిరాన్ని విశాఖపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ ఇండస్ట్రీ మహిళా విభాగం ఐ.ఐ.ఎ.ఎమ్ కళాశాల, ఎంవిపికాలనీలో లైంగిక వేధింపుల నివారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీడర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ మిగతా 11లో

# హైవేపై మృత్యుఘోష

ముగ్గురు ఒకే వీధిలో పక్క పక్కనే నివసిస్తున్నారు వారిని స్నేహం కలిపింది. ఎక్కడికెళ్లినా ముగ్గురు కలిసే వెళ్లేవాళ్లు కొన్నాళ్లుగా ఇంటిపట్టునే ఉన్న వాళ్లపై మృత్యువు కన్నేసింది.. అంతే అర్ధరాత్రి ఒకే బైకు మీద ప్రయాణిస్తున్న ఆ ముగ్గురు రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృత్యువు చెంతకు చేరారు. గురువారం అర్ధరాత్రి వెంకోజిపాలెం జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎండాడ ప్రాంతానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందారు. దీంతో రోడ్డుపై చెల్ల చెదురుగా పడి ఉన్న మృతదేహాలతో విశాఖలో విషాదఛాయలు అలముకున్నాయి.



11లో

# సినీ ఫక్కీలో చేజింగ్

- గంజాయి రవాణా అడ్డుకొన్న సెబ్ అధికారులు - 150 కేజీల గంజాయి, కారు స్వాధీనం



11లో

## ఏయూ భూమి మాది అంటూ ప్రైవేట్ వ్యక్తులు

- టైటిల్ డీడ్ లేదు, సరైన పత్రాలు లేవు



వార్త 11లో

## మూగ జీవులకు తప్పని ప్లాస్టిక్ వినియోగం

- రెడీమేడ్ ప్రయోగాలు

వార్త 11లో



## ఆక్రమణలను గుర్తించి రెవెన్యూ వర్గాలు.... హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

### చట్టపరమైన చర్యలు తప్పవు : ఇన్‌చార్జి తహశీల్దార్



నక్కపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు అప్పలరాజు చెరువుకు సంబంధించిన ఆయకట్టు కొంత ప్రాంతాన్ని అన్యాక్రాంతమైందని భావించిన రెవెన్యూ వర్గాలు ఆక్రమణకు మిగతా 11లో



# పేటలో ఆవుల దొంగల మాయాజాలాలు

**లబో దిబోమంటున్న ఆవుల పెంపకందారులు-దొంగిలించిన ఆవులు కోసి అమ్మకందారులకు అమ్మేస్తున్నారని అనుమానం**

పాయకరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



పాయకరావుపేటలో ఆవులు మాయమవుతున్నాయి. గతలో ఎప్పుడూ లేని విధంగాప్రత్యేకంగా ఆవుల దొంగతనానికి గురికావడంపై ఆవుల పెంపకందారులు లభోదిబోమంటున్నారు. రోజూ మెయిన్‌రోడ్‌మీద తిరుగుతూ రాత్రంతా మెయిన్‌రోడ్‌మీద విశ్రాంతి తీసుకునే ఆవులేకాకుండా మకాంలో కట్టి పెంచుతున్న ఆవులు సైతం దొంగతనానికి గురవుతున్నాయి.కేవలం ఆవులు మాత్రమే ఇలా ఎందుకు దొంగతనానికి గురవుతున్నాయో ఎవరికీ అర్థంకావడంలేదు. హిందూసాంప్రదాయ ప్రకారం ఆవు అంటే ప్రతిఒక్కరికీ అభిమానం. ఆవుకనిపిస్తే దండంపెట్టుకోని వారు ఎవరూ ఉండరు. సెంటిమెంటుగా ఆవును ఎవరు కొట్టరు.ఆవుకు హానిచేస్తే అంతకన్నా పాపం మరొకటి ఉండదని హిందువులు భావిస్తారు.అలాంటి ఆవులు నేడు ఎందుకు దొంగతనానికి గురవుతున్నాయో ఎవరికీ అర్థంకావడంలేదు. సుమారు ఇటీవలకాలంలో 15కు పైగా ఆవులు దొంగతనానికి గురయ్యాయి. ఇందులో పాయకరావుపేటకు చెందిన శంకర్‌అనేవ్యక్తికి చెందిన 5ఆవులు దొంగతనానికి గురయ్యాయి. నెలరోజుల క్రితం మకాంలో కట్టిన రెండు ఆవులు దొంగతనానికి గురికాగా ఊరుమీదకు మేతకు వదిలేసిన మరో మూడు ఆవులు దొంగతనానికి గురైనట్లు శంకర్ విలేఖరులకుతెలిపారు. ఆవుల దొంగతనంపై పాయకరావుపేట పోలీసులకు కూడా పిర్యాదుచేసినట్లు చెప్పారు. మరికొంతమంది ఆవులు దొంగతనానికి గురైనట్లు ఆవుల పెంపకందారులు విలేఖరులదృష్టికి తీసుకువచ్చారు. అయితే దొంగతనానికి గురైన ఆవులు స్థానికంగా కొంతమందిదొంగిలించి మాసంకోసి కోతకోస్తున్నారని అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి. మరికొంతమందిఆవులు కొంతదూరం తోలుకునిపోయి అక్కడ వ్యాన్లమీద ఎక్కించుకుని వేరే ప్రాంతాలకు తరలించిఆవులు మాంసంకోతవారికి అమ్మివేస్తున్నట్లు తెలిసింది. ముఖ్యంగా పాయకరావుపేటలోచాలామంది ఆవుల పెంపకందారులు పాలిచ్చే ఆవులను ఇంటికాడ కట్టుకుని పాలుఇవ్వనిఆవులు రోడ్డుమీదకు మేతకోసం వదిలేస్తుంటారు. రోడ్డుమీదకు వచ్చిన ఆవులను ఎవరూపట్టించుకోరు. ఇదే అదనుగా కొంతమంది దొంగలు తయారై ఆవులనుదొంగతనంచేసి ఆవుమాసంకోతఅమ్మకందారులకు అమ్మివేస్తున్నట్లు తెలిసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవలకాలంలో జరుగుతున్న ఆవులు దొంగతనాలపై ఆవుల పెంపకందారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఈఆవుల దొంగతనంపై సిఐ అప్పలరాజును సంప్రదించగా సుమారు రెండునెలల క్రితం రెండు ఆవులు దొంగతనంనకు గురైన విషయం తనదృష్టికి వచ్చిందని దీనిపై దర్యాప్తుచేస్తున్నామన్నారు. ఇటీవల ఆవుల దొంగ తునిలో ఆవులు అమ్ముతుండగా పట్టుకుని చెరసాలలో పెట్టడం జరిగిందన్నారు. అతను జైలునుండి విడుదలైన తరువాత విచారణనిర్వహిస్తే ఈఆవుల దొంగతనాలపై నిజాలు బయటపడే అవకావం ఉందన్నారు. మిగిలినఆవులు దొంగతనానికి గురైన విషయం తనదృష్టికి ఎవరూ తీసుకురాలేదని అన్నారు.ఆవుల పెంపకందారులు వాటిని కాపలా కాసుకోకుండా భాద్యతలేకుండా ఆవులను రోడ్డుమీదకువదిలేసి ఆవులు దొంగతనానికి గురైనట్లు చెప్పడం సమంజసం కాదన్నారు. ఆవులుపెంపకందారులు ఆవులు పట్ల భాద్యతగా వ్యవహరించాలని వాటిని రోడ్డుమీద వదలకుండాకట్టిపెట్టి కాపలా కాసుకోవాలని సూచించారు. ఆవులు మాయంపై ప్రత్యేక దృష్టిపెడతామని సీఐ అప్పలరాజు చెప్పారు.

# ఎలాంటి అవినీతికి పాల్పడలేదు

**-మరమ్మత్తుల్లో భాగంగానే చెట్టుకొమ్మలు తొలగించడం జరిగింది**

**విద్యుత్‌శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం**

వార్త ప్రభావం



పాయకరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

చెట్టుకొమ్మలు నరకడంలో డిపార్ట్‌మెంటు ఎలాంటి అవినీతికి పాల్పడలేదని పాయకరావుపేట విద్యుత్‌శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం వివరణ ఇచ్చారు. తరచూ విద్యుత్‌వైర్లు తెగిపోతున్నాయని ఆపైనా విద్యుత్ వినియోగదారులు ఇచ్చిన పిర్యాదుమేరకు వెళ్ళి చెట్టుకొమ్మలు నరికి విద్యుత్‌వైర్లు సరిచేయడం జరిగిందన్నారు. బిల్డింగ్ నిర్మాణదారులతో విద్యుత్‌శాఖ కుమ్మక్కు అనే శీర్షికన ప్రభాతవార్త ఫిబ్రవరి 10వ తేదీన వార్తాకథనం ప్రచురించినవిషయం తెలిసిందే. ఈవార్త కథనంపై స్పందించిన విద్యుత్‌శాఖ ఏఈ సుబ్రహ్మణ్యంపలుఅంశాలను ఎత్తుకొచ్చుకుంటూ ఉన్న ఫోల్సు తొలగించి ఆస్థానంలో ఎత్తైన ఫోల్సువేస్తున్నామనికూడా వేసే క్రమంలో స్థానిక భవనం ప్రక్కన బిల్డింగ్ వద్ద ఉన్న చెట్టుకొమ్మలు నరకడం జరిగిందని ఏఈ అన్నారు. బిల్డింగ్ నిర్మాణదారుల దగ్గర నుంచి ఎలాంటి సొమ్ములు తీసుకోలేదని అన్నారు. విద్యుత్‌శాఖ ఏఈ వివరణ ఇలా ఉంది. కొమ్మలు మీడిపార్టమెంటుసరికించిందని అంటున్నారు చెట్టుకొమ్మలు నూతనంగా నిర్మిస్తున్న ఇండియనుమని కూలీలనుపెట్టి నరికించినట్లు అందరూ బాహాటంగానే చెబుతున్నారు మీరు కొత్తగా వేసే ఫోల్సుకుఅడ్డంగా ఉన్న కొమ్మలేకాకుండా బిల్డింగ్‌కు అడ్డంగా ఉన్న మరికొన్ని కొమ్మలు తొలగించి బిల్డింగ్ యజమానికి అండగా ఉండే విధంగా నాలుగు అడుగుల సైజు చెట్టుకొమ్మలు నరికివేసినట్లు అక్కడ సీన్‌చూసిన అందరికీ అర్థం అవుతుంది. ఇందులో మీడిపార్టమెంటుక్రిందిస్థాయి సిబ్బంది హస్తం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈతతంగం అంతాఏఈకు తెలియకుండా క్రిందిస్థాయి సిబ్బంది చేస్తున్నారా అనేవిషయంపైకూడాఏఈ సంభందిత ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి వాస్తవాలు వెలుగులోనికితీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

# జెడ్డంగి ఎం.ఎల్.ఎస్ గొడౌన్‌ను ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

**15 టన్నుల కందిపప్పు లోడు వెనక్కి**

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో ఉన్న జిసిసి మండల లెవెల్ సివిల్ సప్లయిస్ స్టాక్ గొడౌన్‌ను శుక్రవారం రంపచోడవరం డివిజన్ సివిల్ సప్లయిస్ ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్ మదకం అనూష తనిఖీ చేసారు. విశాఖ పట్నం దాబా గార్డెన్ ఖాదీబండార్ నుండి వచ్చిన 15 టన్నుల కందిపప్పులో నాణ్యత, తూకాలను పరిక్షలు చేసారు. కందిపప్పు ప్యాకింగ్‌లో పాలిథిన్‌కవర్లకు బదులుగా లోపల ఉన్నట్లు గుర్తించి జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్ గణేష్‌కుమార్ ఆదేశాలతో లోడు వెనక్కి పంపించారు. గోడౌన్‌లో ఉన్న స్టాక్, రికార్డుల్లో ఉన్న వివరాలను పరిశీలన చేయడం జరిగింది. ఈసందర్భంగా అనూష ప్రభాతవార్తతో మాట్లాడుతూ చింతూరు, రంపచోడవరం, మారేడుమిల్లి, అడ్డతీగల, జెడ్డంగిలో యం.యల్.యస్. పాయింట్‌కు వచ్చే బియ్యం, కందిపప్పు పరిశీలన చేసే వాటి శాంపిల్స్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో సివిల్ సప్లయిస్ డియం వారికి పంపడం జరుగుతుందన్నారు. అక్కడ ల్యాబ్‌లో పరిక్షలు చేస్తారన్నారు. తన పరిధిలో 671 డిపోలు, 58 రైతు బరోసా కేంద్రాలు, 221 యం.డి.యు వాహనాలు ఉన్నాయని తెలిపారు. రైతు బరోసా కేంద్రాల్లో ఎరువులు, ధాన్యంకు నాణ్యత, తూకం కూడా చూడటం జరుగుతుందని వెల్లడించారు. గోడౌన్లకు వచ్చిన బియంలో ఒక బస్తాలో 10 గ్రాములు తీసుకుని రసాయనాలను కలిపి ఏజయస్ పరిక్షలు చేయగా ఆరెంజ్, పసుపు రంగు రావాలన్నారు. కొత్త బియ్యం గ్రీన్ రంగు రావాలని వివరించారు. కిలో కందిపప్పు ప్యాకెట్ నుండి 25 గ్రాములు తీసుకుని డిటెక్ట్ లిక్విడ్ పరిక్షలు చేయగా 10 గ్రాముల పొట్టుతో కూడిన కందిపప్పు రాకూడని తెలిపారు. కందిపప్పు ప్యాకెట్ నుండి 25 గ్రాములు తీసుకుని తూకం వేసి దానిలో ఆకుపచ్చరంగు, పాడైన కందిపప్పు ఒక గ్రాము దాటి ఉండరాదన్నారు. బియ్యం, కందిపప్పులో లోపాలు ఉంటే మూడు నెలలు లోపు తిరిగి పంపవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్ మదకం అనూష, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రెండు గిరిజన శిశు మరణాలు

**చనిపోయిన శిశువుకి జన్మనిచ్చిన గిరిజన మహిళ -(స్కానింగ్‌కు డబ్బులు లేని పరిస్థితి) -ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం**

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుసుకర్ర పంచాయతీ దొనెలపాలెం గ్రామానికి చెందిన రెండు గిరిజన శిశువులు చనిపోయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. దొనెలపాలెం గ్రామానికి చెందిన కుంజం రజని (26)కు. అనే గిరిజన మహిళ నాలుగో కాన్పు ప్రసవానికి ముందు రెండోసారి స్కానింగ్‌కు డబ్బులు లేకపోవడంతో చెరుకుంపాలెంలో ఉన్న తన సోదరి ఇంటికి వెళ్ళింది. అక్కడ ప్రసవనొప్పులు రావడంతో జెడ్డంగి పిహెచ్‌సి ఎఎన్‌ఎమ్ శేషారత్నం, ఆశావర్కర్లు వెంకటలక్ష్మి తీసుకుని వచ్చారు. పిహెచ్‌సి డా.సుజి వైద్యపరీక్షలు చేసేటప్పటికి శిశువు యొక్క చేయి బయటకు రావడంతో, ఏలేశ్వరం సిహెచ్‌సి రిఫర్ చేసి ఐటిడిఏ అంబులెన్స్‌లో డా.సుజి, స్టాఫ్‌నర్స్ సత్యవేణి వెంటవెళ్లారు. ఏలేశ్వరం సిహెచ్‌సిలో సుఖప్రసవానికి వీలుపడకపోవడంతోనే కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసారు. అక్కడ నుండి ఎఎన్‌ఎమ్ శేషారత్నం, ఆశావర్కర్ కుంజం దేవి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళారు. కాకినాడ ఆసుపత్రిలో సర్జరీ చేయగా చనిపోయిన ఆడశిశువు పుట్టింది, ఇదే గ్రామానికి చెందిన కుంజం లక్ష్మీదేవి (29)కు. రెండో కాన్పుగా గత ఏడాది సెప్టెంబరు 13 తేదీన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయగా ఆడశిశువు జన్మనిచ్చింది. ఆశిశువు అస్వస్థతకు గురికావడంతో అడ్డతీగల, ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యపరీక్షలు తీసుకుని వెళ్ళారన్నారు. ఈమధ్య నాటు వైద్యం చేయించినట్లు తెలిసిందని లాగారాయి డా.ఉష వెల్లడించారు. ఫిబ్రవరి మూడో తేదీన ఏలేశ్వరంలో ఓపివేసి హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళి తిరుగు ప్రయాణంలో దొనెలపాలెం ఆశావర్కరు దేవి తల్లిబిడ్డలను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళడం జరిగిందన్నారు. అక్కడ వైద్యసేవలు పొందుతూ ఫిబ్రవరి 6 తేదీన రాత్రి 8.15 ని.శిశువు చనిపోయిందని తెలిపారు. కాని ఈశిశు మరణానికి వైద్యులు వేసిన నోరు, కార్డియాక్ అరెస్టు (గుండె సమస్య)తో చనిపోయినట్లు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల రిపోర్టులో పేర్కొన్నారని డా.ఉష పోన్‌లో వివరణ ఇచ్చారు. గడుసుకర్ర పంచాయతీ బీడిపాలెం గ్రామంలో అమ్మగారింటికి ప్రసవానికి వచ్చిన జాగరపు దుర్గాభవానికి పిట్టు రావడంతో అడ్డతీగల సిహెచ్‌సికి ఆశావర్కరు తీసుకుని వెళ్ళారు. అక్కడ నుండి రాజమహేంద్రవరం, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళారు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత ప్రసవం జరిగి ఆడశిశువు జన్మించింది. నాటు వైద్యం వలనే శిశు మరణం సంభవిస్తున్నాయని లాగరాయి పిహెచ్‌సి డా.ఉష అన్నారు. జెడ్డంగి పిహెచ్‌సిలో గల దొనెలపాలెం, గొట్టిపాడుమలు, బోంగిరిపాలెం గ్రామాలు 25 కి.మీ. దూరంలో ఉన్నా లాగారాయి పిహెచ్‌సికి కలపడం, సచివాలయానికి కూడా ఈగ్రామం దూరంగా ఉండని సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు.

# సచివాలయ భవన నిర్మాణ పనులను డిఇ తనిఖీలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం ప్రక్కనే నిర్మాణ పనులు జరుగుతున్న సచివాలయ భవనాన్ని శుక్రవారం పంచాయతీరాజ్ డిఇ దుర్గాప్రసాద్ తనిఖీలు చేసారు. పనులు వేగవంతంగా పూర్తి కావాలని కాంట్రాక్టరు చింతలపూడి వెంకటరమణకు సూచించారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ 11 మండలాల్లో 108 సిసి రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. రంపచోడవరం, గంగవరం, మారేడుమిల్లి, దేవీపట్నం, రాజవొమ్మంగి మండలాల్లో సచివాలయ, రైతు బరోసా, హెల్త్‌వెల్‌నెస్ సెంటర్లు కలిపి 88 భవనాలకు తొమ్మిది పూర్తయి మిగతా భవనాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు.రూ. 24.54 కోట్లు నిధులను ఈభవన నిర్మాణాలకు ఎస్టిమేట్లు వేయడం జరిగిందన్నారు. ఏడాదిగా బిల్లులు లేక ఇబ్బందులు పడుతున్నామని కాంట్రాక్టర్లు డిఇ దృష్టికి తెచ్చారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ జెఇ సిహెచ్.రవితేజ, వెంకటరమణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళిని పాటించాలి : ఎంపిడిఓ కోసు బాపన్నదొర

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

స్ధానిక సంస్ధల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నియమావళి అమలులోకి వచ్చిన కారణంగా అందరూ ఖచ్చితంగా నిబంధనలను పాటించాలని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర తెలియజేస్తున్నారు. మార్చి 21 తేదీ వరకూ కోడ్ అమలులో ఉంటుందన్నారు. పంచాయతీ కార్యదర్శులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి కోడ్‌నియమావళిని యంపిడిఓ వివరించారు.

# జగనన్న కాలనీ పనులు పరిశీలించిన సెంట్రల్ కమిటీ సభ్యులు

మాకవరపాలెం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మాకవరపాలెం శరవేగంగా నిర్మాణం జరుగుతున్న జగనన్న కోలనీలను సెంట్రల్ విజిలెన్స్ కమిటి సభ్యులు పరిశీలించారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని తామరం గ్రామంలో శరవేగంగా జరుగుతున్న జగనన్న కాలనీ నిర్మాణాలను ప్రతీ ఇంటికి నేరుగా వెళ్లిన సెంట్రల్ కమిటి సభ్యులు పరిశీలించారు. కాలనీ పరిశీలిస్తున్న సభ్యులకు తామరం వైసిపి సీనియర్ నాయకులు గొంతినహరిబాబు జరుగుతున్న పనుల పనితీరును వివరించారు. ఈసందర్భంగా పరిశీలించిన కమిటి సభ్యులు కాలనీ నిర్మాణాలపై సంతృప్తి చెందారు. కాలనీ నిర్మాణంలోఎటువంటి లోపాలు లేకుండా జరుగుతున్న తీరును ప్రసంశించారు. ఈసందర్భంగా హరిబాబు మాట్లాడుతూ మరో రెండు,మూడునెలల్లో కాలనీ పూర్తిస్థాయిలో నిర్మాణం జరుగుతుందన్నారు. నిర్మాణం అనంతరం స్థానిక ఎమ్మెల్యే జిల్లా మంత్రుల చేతులమీదగా తామరంలో గృహాలు ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ నుంచి జగన్నాధం సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పంటనమోదు చేసుకున్నప్రతిరైతుకూ ఇకెవైసి తప్పనిసరి

**వ్యవసాయ కమిటి సమావేశంలో సహాయ సంచాలకులు కె.జాహ్నవి**



కొయ్యూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త

పంటనమోదు చేసుకున్న ప్రతీరైతూ విధిగా ఇకెవైసి చేయించుకోవాలని వ్యవసాయ సహాయసంచాలకులు కె.జాహ్నవి సూచించారు. శుక్రవారం మండలంలో మండల స్థాయి వ్యవసాయసలహాకమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రబీసీజన్‌కు సంభంధించి పంటనమోదు గూర్చి సభ్యులకు వివరించారు. పిఎంకిసాన్ పథకంలో లబ్ధిదారులైన రైతులందరూ ఇకెవైసి నమోదుచేయించుకోని ఎడల పిఎంకిసాన్ సొమ్ము ఖాతాలో జమకాదని వివరించారు. ప్రతీరైతుభరోసాకేంద్రం పరిధిలోఉన్న సిహెచ్‌సి గ్రూపులు 50శాతం రాయితీపై యంత్రపరికరాలు పొందవచ్చునని వివరించారు. ఈ సమావేశంలో చింతపల్లి మార్కెట్‌కమిటి ఛైర్‌పర్సన్ రాజులమ్మ మాట్లాడుతూ-చిరుధాన్యాల సాగుకు రైతులను ప్రోత్సహించాలని, ప్రకృతివ్యవసాయం దిశగా దృష్టిసారించాలని అభిప్రాయపడ్డారు. ప్రతీరైతు పొలంలో భూసారపరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు. జీడిపంటకు ప్రకృతివైపరీత్యాల కారణంగా పంటనష్టం వాటిల్లితే ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండలవ్యవసాయాధికారిణి కృష్ణవేణి, మార్కెట్‌కమిటి డైరెక్టర్ పి.అచ్చుత్, వ్యవసాయసలహామండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్విరామంగా లోకులగాంధీ వాలీబాల్ టోర్నమెంట్

కొయ్యూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని కొండగోకిరి కేంద్రంగా ప్రారంభమైన జిల్లాస్థాయి లోకులగాంధీ వాలీబాల్‌టోర్నమెంట్ నిర్విరామంగా సాగుతోంది. టోర్నమెంటును వీక్షించడానికి చుట్టుప్రక్కల గ్రామాలనుండి అధికసంఖ్యలో క్రీడాభిమానులు తరలివస్తుండటంతో గ్రామంలో పండగ వాతావరణం సంతరించుకుంటుంది. కాగా ఈనెల16వరకు లీగ్‌మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్టు టోర్నమెంటు ఆర్గనైజర్లు తెలిపారు. అలాగే క్రీడాప్రాంగణంలో క్రీడాకారులకు, వీక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిరానంపాకులు ఏర్పాట్లు చేసారు. కొండగోకిరి దత్తపుత్రుడు మఠంమురళీకృష్ణ నేతృత్వంలో టోర్నమెంట్ ఆద్యంతం నిర్వహణాతీరును ఆర్గనైజర్లు స్వామి, రాజేష్, దిలీప్, లవకుశ, లోకేష్ , యువసైన్యంసభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

# ముప్పయ్యేళ్లు పార్టీపోరు.. ఇరవైఏళ్లు మృత్యువుతో పోరు



**ఏళ్లతరబడి అనారోగ్యంతో బాధపడి మృతిచెందిన సీనియర్‌కామ్రేడ్**

కొయ్యూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

సుమారు ముప్పయేళ్లు సిపిఐలో కీలకభూమిక పోషించి,అటుపై తీవ్రఅనారోగ్యానికిగురై ఇరవైయేళ్లు మంచంపట్టి ఎట్టకేలకు మృతిచెందిన ఓ సీనియర్‌కామ్రేడ్ సంఘటనిది. మండలంలోని రాజేంద్రపాలెంలో నివాసముంటున్న దండిఅప్పారావు(72) ఏజన్సీలో సిపిఐ ప్రాముల్యంపొందడానికి కృషిచేసిన నేతల్లో ఒకరు. ఇతనిగూర్చి తెలిసినవారంతా ఇతన్ని సీనియర్‌కామ్రేడ్ అని పిలుస్తాంటారు. సిపిఐదివంగతనేతలు మేకాసూరిబాబు, మాజీఎమ్మెల్యే గొడ్డేటిదేముడు, మాజీఎంపిపి బడుగురామరాజ్యం, లగుడునూకినాయుడు తదితరులతోనేకాక జిల్లాస్థాయి సిపిఐ నేతలతో కూడా ఇతనికి సత్సంభంధాలు ఉండేవి. విధివక్రించి సుమారు ఇరవైయేళ్ల క్రితం దండి అప్పారావు అనార్యోంతో మంచంపట్టారు. అనారోగ్యంతో ఉన్న ఇతన్ని కష్టం అనుకోకుండా, కుటుంబసభ్యులు ఇష్టంగా సపర్యలుచేస్తూ రావడంతో ఇతను ఇరవైయేళ్లపాటు ఆరోగ్యపరంగా ఇబ్బందిపడుతూనే జీవించగలిగారు. ఎట్టకేలకు శుక్రవారం దండిఅప్పారావు మృతిచెందారు. విశేషమేమిటంటే ఈ తరంసిపిఐ నేతలకు ఇతనిగూర్చి పెద్దగా తెలియకపోవడం గమనార్హం.

# చెట్టును ఢీకొన్న ద్విచక్రవాహనం : ఒకరు మృతి, మరొకరికి గాయాలు



చింతూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

చింతూరు మండలం కాటుకపల్లి సమీపంలోని చిమిలివాగు వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఎపి 39జెడ్ 6125 నెంబరుగల ద్విచక్రవాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో మాండి రాము(30) అక్కడి అక్కడే ప్రాణాలు కోల్పోగా గుంట్ల రాంబాబుకు గాయాలు అయ్యాయి.

# ఆటో-మ్యాజిక్ ఎదురెదుగా ఢీ : ఒకరు మృతి

చింతూరు/ఎటపాక ఫిబ్రవరి 10 ప్రభాతవార్త





చింతూరు మండలం కాటుకపల్లి-ఎటపాక మండలం బండిరేవు గ్రామాల మధ్య శుక్రవారం సాయంత్రం ఎపి 39 ఎక్స్ 6440 నెంబరుగల మ్యాజిక్ ,ఎదురుగా వస్తున్న మూడ చక్రాల ఆటోను ఢీకొంది.ఈ ప్రమాదంలో బండిరేవు గ్రామానికి చెందిన ఒంగోటి బ్రహ్మాచారి(50) అనే వ్యక్తి తలకు గాయమై ప్రాణాలు కోల్పోయాడు.ఎడుగురాళ్ళపల్లిలో శుక్రవారం జరిగే వారపు సంతకు వెళ్ళి ఇంటికి తిరిగి వెళ్ళటం కోసం ఆటో ఎక్కగా అతని ఇంటికి సమీపంలో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తులసిపాక పిహెచ్‌సి వైద్యుల ఆధ్వర్యంలో వైద్యశిబిరం



చింతూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తుసిపాక పిహెచ్‌సి వైద్యాధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎపిఆర్‌యస్ పాఠశాల,జూనియర్ కళాశాల్లో వైద్యశిభిరం నిర్వహించారు.ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్దులకు రక్త నమూనాలను సేకరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా॥ఉదయ్‌కుమార్‌రెడ్డి.డా॥నిఖిల్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# మరిడితల్లి ఆలయం నిర్మాణానికి భూమి పూజ

గొలుగొండ ఫిబ్రవరి 10,ప్రభాతవార్త



కొంగసింగి గ్రామంలో మరిడితల్లి అలయం నిర్మాణంకు గ్రామ పెద్దలు భూమిపూజ నిర్వహించారు. దేవాలయలు నిర్మాణంకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ ద్వారా మంజూరైన నిదులతో అలయం నిర్మాణ పనులు చేపట్టినట్లు వైసిపి మండల పార్టీ కార్యదర్శి, గ్రామపార్టీ కన్వినర్ నాయుకులు కసవరాజ సత్యనారాయణ తెలిపారు. గుడినిర్మాణంకు 10లక్షలు నిధులు మంజూరుకాగ శుక్రవారం భూమిపూజ చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలతో కలిసి పూజలు నిర్వహంచి పనులు ప్రారంభించామని అన్నారు. మరిడితల్లి అలయం నిర్మాణంకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు, సహకారం అందించిన మార్కెట్ కమిటీ నాయుకులు చిటికెల బాస్కరనాయుడు,ఎంపిపి గజ్జలపు మణికుమారిలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసవరాజు బాబురావు, శేషగిరారవు,మహిళా కన్వినర్ కసవరాజు మణమ్మ,కర్రి రమణమ్మ,గంటా నూకరత్నం,మాజీ సర్పంచ్ చెల్లూరి సత్యనారాయణ,కోంకుంపూడి రమణ,గంటా మల్లేష్,మజ్జి సత్యనారాయణ,కర్రి కృష్ణ,చెల్లూరి కృష్ణ పోలుపల్లి వరం,ఎలమంచిలి రమణబాబుతో పాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్రం సహకారంతో దేశ సంపద కొల్లగొట్టిన అదాని

గొలుగొండ పిబ్రవరి 10, ప్రభాతవార్త



కేంద్రం అండదండలతో అదాని దేశ సంపదను కొల్లగోట్టిన అదాని అస్తులను తక్షణం జప్తు చేయాని సిపిఐ పార్టీ జిల్లా సహయక కార్యదర్సి మాకిరెడ్డి రామునాయుడు అన్నారు. పార్టీ పిలుపు మేరకు కృష్ణాదేవిపేట ఎస్‌బిఐ బ్యాంకు ఏదుట అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం ప్రజా సంపదను అదానికి దోచిపెడుతుందని వ్యాపారం పేరుతో ప్రజా దనం బ్యాంకుల ద్వారా అదానికి అప్పులుగా ఇస్తు దోచుకుంటుదన్నారు. పేదల కష్టాన్ని బ్యాంకు కార్పోరేట్‌కు దారదత్తంగా చేస్తున్నాయని అన్నారు. అదాని అస్తులు జాతీయం చేయాలని డిమాండ్ చేసారు. అలాగే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిందని అయినా మఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి ఏమాత్రం రోషం లేదని ఏద్దేవా చేసారు. అలాగే కేసులకు బయపడి కేంద్రం ముందు మెకాళ్లు ఒడ్డుతున్నారని విమర్సిలు గుప్పించారు. అలాగే ప్రభుత్వ రంగసంస్దలను తాకట్టు పెడుతంటే కేంద్రం చూస్తు ఉండటం దున్నపోతు తీరును అభివర్ణించారు. విశాఖ స్టీలు ప్లాంట్‌ను ప్రవేటీకరణ చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మెడీ జపం చేస్తుదన్నారు. ప్రభుత్వ రంగసంస్దలను ప్రవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుదని అన్నారు. ఈకకార్యక్రమంలో రైతు సంఘం నాయుకులు మేకా సత్యనారాయణ,పార్టీ మండల కార్యదర్సి మేరా బాస్కరరావు,ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయుకులు జి రాదాకృష్ణ,ఎల్ బాబులు,జి సత్యనారాయణ,ఎమ్ శ్రీరామమూర్తి, అప్పలనాయుడు తదితరులు పాల్గోన్నారు.

# అక్రమ మద్యం వ్యాపారిపై పోలీసు దాడులు

పరవాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

అక్రమ మద్యం అమ్మకాలు కోసం తరలిస్తున్న మద్యం సీసాలుతో పాటు తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోనికి తీసుకున్న సంఘటన స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. దీనికి సంభందించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాయుడుపాలెం శివారు హస్తినాపురంలో వంక ధార బాబు అనే వ్యక్తి అక్రమ మద్యం వ్యాపారం కోసం వాడచీపురుపల్లి ప్రభుత్వ మద్యం దుకాణం నుండి 40 మద్యం సీసాలు తరలిస్తుండగా ఎస్ఐ మల్లేశ్వరరావు తన సిబ్బందితో ఆక్రమ మద్యం తరలిస్తు ధారబాబును పట్టుకుని అతని నుండి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

నక్కపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని పెదబోదిగల్లం ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సర్పంచ్ మున్నీషా ఆటవస్తువులను పంపిణీ చేశారు. సర్పంచ్ ముందుకు రావడంతో విద్యార్థులు ఆనందంలో సర్పంచ్ మున్నీషాకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు, అభినందనలు తెలిపారు.

# 14 నుంచి ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం



అరకు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల అరకువేలి జాతీయ సేవా పథకం యూనిట్-1, యూనిట్-2లకు సంబంధించిన ఆరుగురు వాలంటీర్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో హర్యానాలో జరగబోయే 14వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం ఈనెల 14 నుంచి 16 వరకు జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వలన వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన వస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ లు పి.నాగబాబు, వై.విజయలక్ష్మిలు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇటువంటి కార్యక్రమాలకు హాజరవడం వలన సృజనాత్మకత పెంపొందించుకోవచ్చన్నారు. వాలంటీర్లు మాట్లాడుతూ ఇటువంటి సదావకాశం రావడం ఆనందంగా ఉందన్నారు.

# కోడ్ అమల్లో ఉంది... రాజకీయ పార్టీలు సహకరించాలి : ఎండిఓ, ఇఓ ఆర్టీ





నక్కపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఉత్తరా ంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోడ్ అమల్లో ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఇఓ పిఆర్టీ వెంకటనారాయణలు సంయుక్తంగా శుక్రవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అధికారి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ప్రజా ప్రతినిధులు ప్రొటోకాల్ విధులకు హాజరు కాకూడదని కోరారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర చోట్ల ప్రచా హోర్డింగులు ఉండకూడదని, ఉంటే తక్షణమే తొలగించాలని విగ్రహాలకు ముసుగు వేయాలని ఆదేశాలు వచ్చాయని వారు తెలిపారు. ఈ ఎన్నికల నియమావళి మార్చి 21 వరకు అమల్లో ఉంటుందని, ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

**హోర్డింగ్ తొలగింపు.. విగ్రహాలకు ముసుగులు ఏర్పాటు**

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల హోర్డింగ్‌లను తొలగించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఇఓ ఆర్టీ వెంకటనారాయణల ఆధ్వర్యంలో నక్కపల్లి, ఉపమాక ప్రాంతాల్లో ఉన్న హోర్డింగ్‌లను రాజకీయ పార్టీలకు నోటీసులు జారీ చేసి తొలగించారు. పలుచోట్ల నాయకులు విగ్రహాలకు ముసుగులు తొడిగారు. కోడ్ అమల్లో ఉన్న కారణంగా రాజకీయ పార్టీల నాయకులు హోర్డింగ్‌లు స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. ఇఓ పివిపి రాజశేఖర్, కుమారస్వామిలు ఉన్నారు.

# సంపద కేంద్రాలు, లే అవుట్ల పరిశీలన





నక్కపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక గ్రామం నందు చెత్తనుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని లే అవుట్లను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఇఓ ఆర్టీ వెంకటనారాయణలు శుక్రవారం పరిశీలించారు. ఉపమాక లే అవుట్లలో లబ్ధిదారులతో వేగవంతంగా గృహాలు నిర్మించుకోవాలని, ఆలస్యం చేయవద్దని ఎండిఓ సూచించారు. ఇదిలా ఉం డగా చెత్తనుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఏ విధంగా ఉపయోగించాలనేది వివరించారు. ఎండిఓతో హౌసింగ్ ఏఇ రాజు, ఇంజనీరింగ్ సిబ్బంది వర్క్‌ఇన్‌స్పెక్టర్లు నాయుడు, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని దేవవరం ఎంపీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి ఓటర్ల జాబితాను మార్చి 2వ తేదిని పంచాయితీల్లో ప్రచురించడం జరుగుతుందని ఎండిఓ సీతారామరాజు తెలిపారు. దేవవరం ఎంపీటీసీ గొర్ల రాఘవకుమారి సర్పంచ్ ఎన్నిక కావడంతో ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎన్నిక నిర్వహణ కొద్ది రోజుల్లో జరగనున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు దేవవరంతో పాటు చినదొడ్డిగల్లు, రేబాక వార్డులకు సంబంధించి కూడా ఓటర్ల ప్రచురణ ఈ నెల 27న పంచాయితీలలో చేయనున్నామని, అభ్యంతరాలు ఉంటే తెలిపేందుకు అవకాశం ఉందన్నారు. ఇఓ ఆర్టీ వెంకటనారాయణ ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా పరిశీలనలో టీడీపీ

నక్కపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు పాయకరావుపేట ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పట్టభద్రుల ఓటర్ల జాబితా పరిశీలనలో టీడీపీ నేతలు నిమగ్నమైయ్యారు. శుక్రవారం అడ్డురోడ్డు పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అమలకంటి అబద్ధం, పెదిరెడ్డి చిట్టిబాబు జానకీశ్రీను తదితరులు గ్రామాల వారీగా పరిశీలన మొదలు పెట్టారు. ప్రతి ఒక్కరిని కలవాలని, బాధ్యతగా ముందడుగు వేయాలని సిద్ధమయ్యారు. పార్టీ జిల్లా, మండల నాయకులు గింజాల లక్ష్మణరావు గోసల చినతాతారావు, వైయిబోయిన రమణ, వెలగా శ్రీను, కొంద్ర కాసులు, గింజాల శ్రీను, ఏడిద సత్యనారాయణ, గుర్రం రామకృష్ణలు ఉన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతూ వైసీపీ కార్యకర్త రమణయ్య మృతి



విఆర్‌పురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త కొల్లిబోయిన రమణయ్య (50) క్యాన్సర్‌తో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. రమణయ్య మరణ వార్త తెలుసుకున్న రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, వైసీపీ సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య, మామిడి వెంకటరమణ, మాదిరెడ్డి సత్తిబాబు, ముత్యాల శ్రీనివాస్‌రావు, బొడ్డు సత్యనారాయణ, చిక్కాల బాలు తదితరులు రమణయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతుడు రమణయ్యకు భార్య రాజేశ్వరి, వరలక్ష్మి, కన్నం రాజులు, రాఘవమ్మ అనే ఇద్దరు ఆడపిల్లలు అబ్బాయి ఉన్నారు.

# అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళు...

## 55వ వార్డులో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు ధర్మానగర్ సచివాలయం ధర్మానగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 55వ వార్డు కార్పొరేటర్ కె వి యస్ శశికళతో కలిసి పర్యటించారు. ముందుగా ధర్మానగర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి



నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళు లా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి నేటివరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, డైరెక్టర్లు నూకరాజు, రాయుడు శ్రీను, 55వ వార్డు నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, సొండి సురేష్, కరుణ, లక్ష్మి, నాగలక్ష్మి, యడ్ల శ్రీనివాసరెడ్డి జె శ్రీనివాసరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, జామి దాసు, సీనియర్ నాయకులు అంబటి, శైలేష్ హరిపట్నాయక్, బోగవల్లి గోవింద్, షేక్ బాబ్జి, రాఘవులు, సుజాత, నేపాల్ శ్రీను, దనరాజు, అశోక్, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్ చేతుల మీదుగా సంతోష్ పుట్టినరోజు వేడుకలు

గాజువాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ చేతుల మీదుగా శుక్రవారం వైసీపీ యువనాయకులు కరకవలస సంతోష్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఆయనే స్వయంగా కేక్ కటింగ్ చేయించి ఆశీర్వదించారు. పార్టీ పటిష్టతకు తమలాంటి యువనాయకులు కృషి ఎంతైనా



ఉందని అన్నారు. కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, నాయకులు బద్రీనాథ్, గుండపు నాగేశ్వరరావు, దాడి సత్యనారాయణ, పిలక రామ్మోహన్‌రావు, అనిల్, బాబూ రావు, హనుమంతురావు, ఆకుల కనకరాజు, నారాయణరావు, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త




విశాఖ ఆదిత్య డిగ్రీ కళాశాల, డాబాగార్డెన్స్‌లో గల క్యాంపస్‌లో ఇన్ఫోసియస్ బిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో మొత్తం 195 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నేపధ్యంలో కళాశాల ప్రిన్సిపల్ కదారి కుమార్ ఆదిత్య కళాశాల విద్యార్థులు మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలల ఉత్తరాంధ్ర డైరెక్టర్ పి.రామకృష్ణారెడ్డి, ఎంపికైన వారికి వార్షిక వేతనం 2.22 లక్షలు వరకు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్స్ సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డా.ఎన్.సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా. బి. ఇ.వి.ఎల్. నాయుడు, వైస్ ప్రిన్సిపల్ ఎస్.వి.బాబ్జి ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు తమ అభినందనలు ఎంపికైన విద్యార్థులకు తెలిపారు.

## వెరైటీ వస్త్రాలతో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ప్రారంభం



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

వివిధ రాష్ట్రాలకు చెందిన పట్టు, ఫ్యాన్సీ జరీ చీరలతో పాటు వివిధ హస్త కళాఖండాలను ప్రదర్శిస్తూ చేపట్టిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పోను గ్రామీణ హస్తకళ సంస్థ కార్యదర్శి జయేష్ కుమార్ గుప్తా, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ సన్‌మూర్తి కలిసి శుక్రవారం ప్రారంభించారు. బీచ్ రోడ్డులోని ప్రముఖ హోటల్ నందు ప్రారంభించారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 10 నుంచి 14వ తేదీ వరకు ఐదు రోజుల పాటు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించేందుకు, హస్తకళ నైపుణ్యానికి తగి ప్రాధాన్యత నిస్తూ ఈ తరహా ప్రదర్శనలు నిర్వహించినట్టు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ఉచితమని ఆకర్షించే రీతిలో ఈ రకమైన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎం సతీష్‌కుమార్, వివిధహస్త కళా సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు జితిన్‌కుమార్ త్యాగి, మధు, విజయ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## దిశ పోలీసులు పిల్లల ప్రేమను సొంతం చేసుకోవాలి


జగదాంబ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త




రాష్ట్రవ్యాప్తంగా అన్ని దిశ పోలీసు స్టేషన్‌లు మాదిరిగానే విశాఖ నగరంలోని దిశ పోలీసు స్టేషన్ అధికారులు, సిబ్బంది ఫిర్యాదులు అందించేందుకు వచ్చే పిల్లలతో ప్రేమ, అభిమానాన్ని కైవసం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కమిషన్ సభ్యులు గొందు సీతారం అన్నారు. విశాఖ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం ఎండాడ దిశ పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. సమావేశ మందిరంలో పోలీసు, స్త్రీశిశు సంక్షేమ శాఖ, వార్డ్ మహిళా సంరక్షణా కార్యదర్శులు, 1098 చైల్డ్‌లైన్, జిల్లా బాలల సంరక్షణ ప్రతినిధులతో సమీక్ష చేపట్టారు. గత మూడేళ్ళుగా స్టేషన్‌లో నమోదైన కేసులు ఎన్ని పరిష్కరించబడ్డవి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని ? ఎన్ని పరిష్కరించారు. 18 ఏళ్ళ లోపల పిల్లలు గల తల్లిదండ్రులు కేసులు ఎన్నినమోదై ఉన్నాయి. అవి ఏ స్థాయిలో ఉన్నా తదితర అంశాలపై దిశ పోలీసు ఎసిపి వివేకానంద, స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌లు రూపవతి, నీలిమలు నుండి అడిగి తెల్సుకున్నారు. అక్కడి ఫిర్యాదిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దిశ పోలీసు అధికారులు బాలల హక్కుల చట్టాలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం కమిషన్ సభ్యులు సీతారం మాట్లాడుతూ పిల్లల మనసులను కష్టపెట్టకుండా దిశ పోలీసులు ఏర్పాట్లు చేశారన్నారు. మరికొన్నింటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి ఏర్పాటు జరిగేలా సూచనలు చేయనున్నామన్నారు. దిశ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వివేకానంద మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిసన్ సభ్యులు సీతారం ఆదేశించిన విధంగా మరిన్ని మౌళిక సదుపాయాల కల్పన దిశగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి చర్యలు చేపడతామన్నారు. ఈ సమీక్షలో జిల్లా ఇన్‌చార్జి బాలల సంరక్షణ అధికారి రమేష్, 108 చైల్డ్‌లైన్ జిల్లా కో ఆర్డినేటర్ డేవిడ్‌రాజు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత, చైల్డ్‌రైట్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శకుంతల, జిల్లా కన్వీనర్ బి.లవకుశ, పోలీసు అధికారులు, అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అనిల్‌కుమార్ జన్మదిన వేడుకలు

గాజువాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఉడాకాలనీ వినాయక నగర్‌లో జాతీయ బీసీ సంఘం యువనేత, రాష్ట్ర వైసీపీ సీనియర్ నాయకులు, ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న గీత కులాల యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏకుల వెంకటేశ్‌గౌడ్, శ్రీమతి అఖిల దంపతుల ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దూతగా విశేషమైన ప్రఖ్యాంతగాంచిన బ్రదర్ ఎం.అనిల్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. భారీ కేక్‌ను కట్ చేసి అనిల్‌కు పుట్టినరోజు శుభాకంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, జెర్రిపోతుల గోవిందరావు, నెల్లి సాధూరావు, దేవాడ వరమహేశ్వరరెడ్డి, పోలవరపు రమణబాబు, గొందేశి వెంకటరమణారెడ్డి, ఏకుల సూర్యప్రకాశ్, చుక్క ఈశ్వరరావు, అనిపిద్ది ఈశ్వరరావు, జెర్రిపోతుల సురేష్, వానపల్లి ప్రసాద్, వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవిప్రసాద్, మద్ది కృష్ణారెడ్డి, అధిక సంఖ్యలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## 12న కంచి కామకోటి పీఠాధిపతి శంకర్ విజయేంద్ర సరస్వతి గాజువాక రాక



గాజువాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

గాజువాకలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయానికి కంచి కామకోటి పీఠాధిపతి శంకర్ విజయేంద్ర సరస్వతి ఆదివారం వస్తున్నారని గాజువాక వర్తక సంఘం, గాజువాక ఆర్య వైశ్యసంఘం ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అమ్మవారిని దర్శించి అనంతరం భక్తులకు ప్రవచనాలు చెబుతారని పేర్కొన్నారు. పరిసర ప్రాంత భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

## విశాఖలో జీ-20 సమావేశాలకు రూ. 50 కోట్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

వచ్చేనెల మార్చి 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా జీ-20 సమావేశాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులు కేటాయించింది. నగర సుందరీకరణ నుంచి వివిధ దేశాల నుంచి హాజరయ్యే అతిరధ మహారధులకు వసతి, ఆతిధ్యం ఇతర సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులు వెచ్చించనున్నారు. ఇందుకు సంబంధించిన పరిపాలన అనుమతులిస్తూ పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి ఉత్తర్వులిచ్చారు.

## బీసీ రోడ్డు ప్రాంతాలను పరిశీలించిన స్టీల్‌ప్లాంట్ అధికారులు

గాజువాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



స్టీల్‌ప్లాంట్ బీసీ రోడ్డు పరిసర ప్రాంతాలను శుక్రవారం ప్లాంట్ అధికారులు పరిశీలించారు. బీసీ రోడ్డు మార్గంలో ప్రమాదాలు ఎక్కువుగా జరుగుతున్నాయని వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని ప్లాంట్ ఇంటక్ నాయకులు భద్రతా విభాగాధిపతికి వినతి పత్రం ఇచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం అధికారులు పరిశీలించారు. ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయో అన్న విషయాలు తెలుసుకున్నారు. స్పందించిన అధికారులు భద్రతపరంగా తక్షణమే చర్యలు తీసుకుంటామని ప్రమాదాల నివారణకు చేపట్టనున్న చర్యలకు కార్మిక సంఘాలు సహకారం అందించాలన్నారు. ఇంటక్ వర్కింగ్ లేఖకు స్పందించి అధికారులు రావడం గొప్ప విషయమని ఇంటక్ వర్కింగ్ ప్రెసిడెంట్ కారు రమణ పేర్కొన్నారు. రోడ్డు పరిశీలనలో డీజీఎం కె.బాబునాయక్, టౌన్ అడ్మిన్ అధికారి బోయ్, భద్రాధికారి కృష్ణమూర్తి, ఇంటక్ నాయకులు గొందేశి ప్రభాకర్‌రెడ్డి, గంగవరం గోపి, రామిరెడ్డిలు ఉన్నారు.

## 87వ వార్డు పరిధిలో మెయిన్‌రోడ్డు వేయించాలంటూ వినతి



గాజువాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని గాంధీ బొమ్మ నుండి వడ్లపూడి వరుకు మెయిన్‌రోడ్డు వేయించాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కోరుతూ ఆ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్లకు నాడు నేడు కార్యక్రమంలో భాగంగా రోడ్డులు వేయడం ఫుట్‌పాత్ నిర్మాణం కోసం సుమారుగా 3 కోట్లు 50 లక్షల నిధులు మంజూరు చేసారన్నారు. ఈ రోడ్డు గురించి సంభందిత జీవీఎంసీ అధికారులతో మాట్లాడారు. ఈ మధ్యకాలంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ఉండడం వలన టెండర్ పిలువుటకు ఆటంకం అయ్యిందని ఎన్నికలు పూర్తి అయిన వెంటనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే జీవీఎంసీ అధికారులతో చెప్పారు.కార్యక్రమంలో నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, భూపతిరాజు శ్రీనివాసరావు, సబ్బావరపు ఈశ్వరరావు, దాసరి అప్పుడు, జె.శ్రీను, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీచ్‌రోడ్డులో ఘంటసాల 49వ వర్ధంతి

జగదాంబ, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త

బీచ్‌రోడ్డులో గల స్వర్గీయ ఘంటసాల విగ్రహం వద్ద 49వ వర్ధంతి కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్టు ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు.అధ్యక్షుడు ఎస్ఎన్‌కె మహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ, కళా, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు హాజరై ఘంటసాల విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తారని తెలిపారు.

## 12న శ్రీశ్రీనివాస కళ్యాణం

జగదాంబ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



శృతిలయ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సీతమ్మధార టిపిటి కాలనీ ద్రావిడ సంక్షేమ సంఘం శ్రీలలితా నూకలకామేశ్వరి కళ్యాణ మండపంలో లోకకళ్యాణార్థం శ్రీశ్రీనివాస కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం పది గంటలకు సంకీర్తన వైభవం పేరిట అన్నమాచార్య సంకీర్తన కార్యక్రమం జరుగుతుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, శృతిలయ ప్రభాకర్‌లు తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు సీతమ్మధారలో గల త్రిమూర్తిక వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం వద్ద నుంచి తిరువీధి మహోత్సవం మంగళధ్వని సంకీర్తనలు, కోలాటం, నృత్యాలతో ప్రారంభమై కళ్యాణ మండపం వద్ద ముగుస్తుంది. నవచైతన్య కళా నాట్యమండలి వారచే శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్యరూపకం జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ శేఖానస ఆగమ సాంప్రదాయంలో శ్రీమాన్ పాణంగిపల్లి రంగనాథ ఆచార్యస్వామి వారి బృందంచే శ్రీనివాస కళ్యాణం, సంకీర్తనలతో నిర్వహిస్తామన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ వ్యాఖ్యతగా వ్యవహరిస్తారన్నారు. కళ్యాణోత్సవం అనంతరం పాల్గొన్న ఉభయులకు శేషవస్త్రము, ప్రసాదం స్వామి వారి చిత్రపటం అందజేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీశ్రీనివాస కళ్యాణోత్సవ కమిటీ ప్రతినిధులు, వి.ప్రభాకర్, ఎస్.ఫణిస్వామి కొణతాల రాజు, సిహెచ్.వి.సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ మీడియా ఇన్‌చార్జి చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## లక్షకే ఒకాయ ఫాస్ట్ ఎఫ్ 3 వాటర్ రెసిస్టెంట్ ఎలక్ట్రిక్ స్కూటర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఎలక్ట్రిక్ వెహికల్స్ బ్రాండ్ ఒకాయ ఫాస్ట్ సిరీస్ వాహనాల శ్రేణిలో ఫాస్ట్ ఎఫ్ 3 పేరిట వాటర్ ప్రూఫ్ డస్ట్ రెసిస్టంట్ బ్యాటరీ టెక్నాలజీతో మరో ఎలక్ట్రిక్ స్కూటర్ లాంచ్ చేసింది. ఎలక్ట్రిక్ స్కూటర్ టాప్ స్పీడ్ 70కిమీ కాగా సింగిల్ చార్జింగ్‌తో 125కిమీ వరకు దూసుకుపోయే బ్యాటరీ కెపాసిటీ ఈ స్కూటర్ సొంతం ఈ స్కూటర్ ఫాస్ట్ సిరీస్‌ని మరింత ధృడపునుంది వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఒకాయా ఈ ఎలక్ట్రిక్ స్కూట్‌ని లాంట్ చేసింది. ఇందులో బ్యాటరీ లైఫ్ పెరిగేలా స్విచబుల టెక్నాలజీని ఉపయోగించారు 4-5గంటల వ్యవధిలో బ్యాటరీ ఫుల్ చార్జింగ్ అవుతుంది. స్కూటర్ మోటర్ బ్యాటరీపై ఒకాయా 3ఏళ్ల వారంటి అందిస్తోంది.

## టార్గెట్ బాల్ విజేత ఆంధ్ర యూనివర్సిటీ జట్టు

రుషికొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల టార్గెట్ బాల్ పోటీల ఫైనల్స్ ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు అత్యధిక పాయింట్లు సాధించి టోర్నమెంటు విజేతగా నిలిచింది. శుక్రవారం ఫైనల్స్‌లో అతిద్య గీతం విశ్వవిద్యాలయం జట్టు రన్నరప్‌గా ద్వితీయ స్థానంలో నిలిచింది. దాదాపు దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి 29జట్లు ఈ పోటీలలో పాల్గొనగా ప్రారంభం నుంచి ఆంధ్ర, గీతం విశ్వవిద్యాలయం జట్లు ప్రతిభ చాటుతూ వరస విజయాలతో ముందుకు సాగాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం జట్టు రాజస్థాన్‌కు చెందిన ఓపిజెఎస్ యూనివర్సిటీ జట్టు పై 34-8స్కోరుతో విజయాన్ని నమోదు చేయగా ద్వితియ స్థానం కోసం జరిగిన పోటీలో గీతం జట్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన జిఎల్ఎ యూనివర్సిటీ నాలుగవ స్థానం కోసం జరిగిన పోటీలో గీతం జట్టు ఉత్తర ప్రదేశ్ కు చెందిన జిఎల్ఎ యూనివర్సిటీ జట్టు 15-9 స్కోరుతో విజయం సాధించి రన్నరప్‌గా నిలిచింది. ఓపిజెఎస యూనివర్సిటీ తృతీయ స్థానంలో జిఎల్ఎ యూనివర్సిటీ నాలుగవ స్థానంలో నిలిచాయి. ఈ పోటీల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆంధ్రయూనివర్సిటీ క్రీడాకారుడు ఎమ్.ప్రణీత్ సుకుమార్ ఉత్తమ డైమండ్ క్రీడాకారుడుగా పతకాన్ని అందుకోగా గీతం క్రీడాకారుడు ఎస్ స్నేహిత్ ఉత్తమ షూటర్‌గా పతకాన్ని అందుకున్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ, గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, భారతీయ టార్గెట్ బాల అసోసియేషన్ అధ్యక్షుడు సోనూశర్మ, గీతం క్రీడా విభాగం డైరెక్టర్ అరుణ్‌కార్తిక్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ హాజరై విజేతలను అభినందించారు.

ఆంధ్రయూనివర్సిటీ జట్టు : పి.సుమంత్ (కెప్టెన్) జి సందీప్, బి ప్రణీత్‌కుమార్, సిహెచ్ దిలీప్, ఎమ్ స్వరూప్‌కుమార్, ఎ రాంబాబు, ఎ రవి, ఎమ్ గణేష్, ఎన్ భానుప్రకాష్, కె కృష్ణంనాయుడు, కె గోవింద్, కె బంగారురాజు, గీతం యూనివర్సిటీ జట్టు: శ్రేయాస్ ఆర్.యాదవ్ (కెప్టెన్) నియాజ్‌నబి, ఎన్ భవేష్‌సాయి, వై అనిరుద్, ఆకాష్ బెహరా, ఎ గిరి, ఎస్ స్నేహిత్, వెలగపూడి హేమంత్, పి దీక్షత్‌రెడ్డి, కె అసిస్‌కుమార్, డి గురుదత్తు, జి సూర్యప్రకాష్

## అనీల్ నీరుకొండ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



రైమనుగూడ శ్రీకాకుళంకు చెందిన వెంకటలక్ష్మి అనే 54 సంవత్సరాల మహిళ నెలసరులు ఆగిపోయి ఒక సంవత్సరం గడిచిన తరువాత మళ్ళీ రక్తస్రావం, తెల్లబట్ట సమస్యలతో అనీల్ నీరుకొండ ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రిలో గైనకాలజీ డాక్టర్లు తనిఖీ చేసి ముక్క పరీక్ష చేసి అది గర్భసంచి క్యాన్సర్‌గా గుర్తించారు. రేడియోలజీ విభాగంలో ఎంఆర్ఐ స్కాన్ చేసి క్యాన్సర్ గర్భసంచికి మాత్రమే పరిమితమయిందని గుర్తించారు. పేషెంట్ వారి కుటుంబ సభ్యులకు పరిస్థితిని వివరించి విస్తృతమైన శాస్త్రచికిత్స చేయాలని అవగాహన కల్పించడం జరిగింది. ఆపరేషన్‌కు అవసరమైన అన్నా పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. గైనకాలజీ నిపుణులు, విభాగాధిపతి వైద్యబృందం ఆపరేషన్‌కు అవసరమయ్యే అన్ని పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. గైనకాలజీ నిపుణులు విభాగాధిపతి ఆపరేషన్ చేసి గర్భసంచి అండాశయాలు తొలగించడంతో పాటు క్యాన్సర్ కణాల వ్యాప్తిని తెలిపే లింఫ్‌నోడ్స్ గ్రంధులను కూడా తీసి పెథాలజీ డిపార్ట్‌మెంటుకు పరీక్షకు పంపించడం జరిగింది. వారు క్యాన్సర్ గర్భసంచికి మాత్రమే పరిమితమై ఉందని ఇతర అవయవాలకు వ్యాప్తించలేదని నిర్ధారించడమైనది అనీల్ నీరుకొండ ఆసుపత్రిలో వైద్యులు టెస్టులు స్కాన్‌లు శస్త్రచికిత్స ఉచితంగా ఎంతో నేర్పుతో చేసి క్యాన్సర్‌ను పూర్తిగా తొలగించినందుకు చాలా సంతోషంగా ఉన్నామని ఆపరేషన్ తరువాత కూడా జాగ్రత్తగా చర్యలు తీసుకున్నారని అన్నారు. అనీల్ నీరుకొండ ఆసుపత్రికి గైనకాలజీ విభాగం వైద్య బృందానికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్రాన్ని ప్రయోగశాల ప్రారంభం

### నాట్కో ఫార్మా ప్రతినిధి కెవి శ్రీనివాస్‌బాబు, కార్పొరేటర్ శ్రీనివాస్

అగనంపూడి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాల అగనంపూడి భౌతిక శాస్త్రం ప్రయోగశాల రసాయన శాస్త్రం ప్రయోగ శాలలను శుక్రవారం నాటకో ఫార్మా ఆపరేషన్స్ విభాగాధిపతి కెవి శ్రీనివాస్‌బాబు, హెచ్‌ఆర్ సుబ్బరాజు ప్రారంభించారు. గత సంవత్సరం రౌతు శ్రీనివాసరావు, 79వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థన మేరకు నాట్కో ఫార్మా స్పందించి భౌతిక శాస్త్ర ప్రయోగశాలకు రూ. 1.55 లక్షల సామాగ్రి రసాయన శాస్త్ర ప్రయోగశాలకు రూ. 2.60 లక్షల సామగ్రి, విద్యార్థులకు రూ. 2 లక్షలకు చెంచీలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.సుశీల కుమార్ సన్నపనేని వెంకయ్యచౌదరి, నాట్కో స్థాపికులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కె వి శ్రీనివాస్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అయినప్పటికీ కార్పొరేట్‌కి దీటుగా ఐటిలో ఆర్హత జిల్లా స్థాయిలో మంచి ఫలితాలు, క్రమశిక్షనతో విద్యాబోధన చూసి ఎంతో సంతోషంగా వుందన్నారు. 950 మార్కులు సాధించే ప్రతి విద్యార్థికి తాను స్వయంగా రూ.10,000/-నగదు పురస్కారం ఇస్తానని ప్రకటించారు. హెచ్‌ఆర్ సుబ్బరాజు మాట్లాడుతూ మంచి ఉద్యోగి పాటించవలసిన నియమాలు వివరించారు. రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ తాను కూడా జిల్లాపరిషత్ స్కూల్‌లో చదువుకున్నానని పార్టీలకు అతీతంగా కళాశాల అభివృద్ధికి పెద్దలు తోడ్పడుతున్నందుకు సంతోషించారు. అనంతరం కళాశాల అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ బొత్స శశికళ, ఉపాధ్యక్షురాలు ఇంద మహేశ్వరి, కెవి శ్రీనివాస్‌బాబు, సుబ్బరాజు, సన్మానించారు. శ్రీనివాస్‌బాబు జ్ఞాపికను రౌతు శ్రీనివాసరావుకి అందించారు. కళాశాల సిబ్బంది నాగేశ్వరరావు, మంగ, శ్రీదేవి, అనూష, సువర్ణరుత్, నాగేంద్ర సిహెచ్ ఆదినారాయణ, శివదయాల్, ప్రదీప్ పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిలో అందరూ సహకరించాలి



### అధ్యక్షుడు చింతాడ సూర్యం


జగదాంబ, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం, అలాగే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తున్నాయని అభివృద్ధి ఏరక ంగా చేసు ్తందని భారత్ సమాజ్ డెవలప్‌పార్టీ అధ్యక్షులు చింతాడ సూర్యం ప్రశ్నించారు. శు క్రవారం ఆయన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ఎక్కడ ఆంధ్రప్రదేశ్‌లో మెట్రోరైల్వేస్టేషన్ అభివృద్ధి, మెట్రో రైల్వేస్టేషన్ ఎక్కడ?, ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపించలేదని ఆవేదనను వ్యక్తం చేసారు.ఈ నాలుగు సంవత్సరాలలో కేంద్రప్రభుత్వం గానీ, రాష్ట్రప్రభుత్వం గాని రోడ్లు మరమ్మతులు రోడ్డు నిరా ్మణాలు, అలాగే పోవరం ప్రాజెక్టుగానీ, ఎటువటి ప్రాజెక్టులు గాని కంపెనీఉకాని ఎంతవరకు ఈ ప్రభుత్వాలు అభవృద్ధి చేసాయని భారత్ సమాజ్‌పార్టీ ప్రశ్నిస్తుందన్నారు.మూడు రాజధానులు ఎక్కడ, ఎస్సీకారొప్రరేషన్‌నిధులు బిసి కార్పొరేషన్ నిధులు, ఎస్సీకార్పొరేషన్ నిధులు ఏరకంగా చేశారన్నారు. డిమాండ్‌చేసారు. ఆంధ్రరాష్ట్రంలోని అధికారులు, ముఖ్యమంత్రి వర్యులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు యావన్మంది ఈ రాష్ట్ర అభివృద్ధి చేయడానికి పరిపాలన ఇంకా ఆరునెలలు మాత్రమే గడువందని, ఈ సమయంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పైన పేర్కొన్న అంశాలపై సర్వే నిర్వహించి పేద ప్రజలకు న్యాయం చేయాలని భారత సమాజ్ పార్టీ విజ్ఞప్తి చేస్తుందని చింతాడ సూర్యం కోరారు.

## భగవంతుడ్ని కోరికలు కోరడం కాదు-భగవంతుడ్నే కోరుకోవాలి

### సద్గురు మాతాజి సుదీక్షాజీ సవిందర్‌హారదేవ్‌జీ

జగదాంబ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



సంత్ నిరంకారి మిషన్ ప్రస్తుత సద్గురు మాతాజీ సుదీక్షాజీ సవిందర్ హారదేవ్‌జీ, జీవిత భాగస్వామి పూజ్య రమిత్ చందనా జీ వారి సమక్షంలో మాతాజి వారి విశ్వకళ్యాణ యాత్రలో భాగంగా ఒక బృహత్ సమాగం విశాఖనగరంలోని సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో జరిగింది. ఈ సమాగంలో అనేక మంది పుర ప్రముఖులు పాల్గొన్నారు. సద్గురు మాతాజి దివ్య సందేశంలో సంత్‌నిరంకారి మిషన్ మానవాళికి ఇస్తున్న బ్రహ్మజ్ఞానం ద్వారా మనిషి తను ఎవరో, మానవ జన్మ యొక్క లక్ష్యం ఉద్దేశ్యం అయిన ఇహంలోనే భగవత్‌సాక్షాత్కారం పొందుట సాధ్యం అని చెప్పారు. మాతాజీ గత 10 రోజుల నుంచి తెలంగాణా, ఆంధ్రరాష్ట్రాలలో పర్యటిస్తూవేవిశాఖలో వేలాది నిరంకారి భక్తులకు ఆశీర్వాదమిస్తూ, భగవంతుని భక్తి చేయడమంటే జీవితంలో కోరికలు కోరడం కాదు, భగవంతుడిని కోరుకోవాలని ధర్మగ్రంధాలన్నీ భోధిస్తున్నాయని చెప్పారు.మనుషులు ధర్మం పేరిట మనుష్యులను విడదీస్తున్నారుకానీ ధర్మ మనుష్యులను జోడిస్తుందేకానీ విడదీయదని అన్నారు.మనుషులంతా ఆ భగవంతుని బిడ్డలే, కానుక అందరిలోనూ ఆ భగవంతుడే ఉన్నాడు. అందుకే జాతికులమత వర్ణవివక్షను త్యజించి మానవుల మనసులో ప్రేమ, సంహనం,క్షమ, విశాలత్వం,సత్భావనలను నింపి విశ్వమంతాఒకే కుటుంబం అనే వసుదైవ కుటుంబం అనే మహా తత్వాన్ని ప్రపంచానికి అందించడం నిరంకారి మిషన్‌యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ సమాగమాన్ని ఉభయ రాష్ట్రాల జోనల్ ఇన్‌చార్జి మోహి బెహన్‌జీ, సంయెజకులైన ప్రేమ్ మిర్పురి ఆయోజించారు. వారితోపాటు అనేక మంది మిషన్ సభ్యులు, సేవాదార్లు,అధిక సంఖ్యలో భక్తులు సమాగంలో పాల్గొన్నారు.

## అభయం ఆటో ప్రయాణంతో మహిళలకు భద్రత



మాధవధార, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

అభయం ఆటో ప్రయాణంతో మహిళలకు భద్రత లభిస్తుందని కాబట్టి అభయం ఆటోలలో ప్రయాణించాలని ఉప రవాణా కమిషనర్ తెలిపారు. మహిళల భద్రత కొరకు ఆటోలలో అభయం పరికరాన్ని నవంబర్ 20, 2020న ప్రారంభించి నేటి వరకు విశాఖ జిల్లాలో 14వేలకు పైగా ఆటోలలో అభయం ఐఓటి పరికరాన్ని అమర్చడం జరిగిందని, ప్రయాణ సమయంలో మహిళలకు ఏదైనా ఆపద సంభవిస్తే ఆటోలోని అభయం పరికరంపై ఉన్న ఎరుపు రంగు బటన్‌ను నొక్కితే వెంటనే పోలీస్ కమాండెంట్ కంట్రోల్ రూంకు సమాచారం అందుతుందని సంబంధిత పోలీస్ అధికారులు వెంటనే స్పందించి బాధితురాలిని రక్షించడం జరుగుతుందని అంతేకాకుండా బటన్ నొక్కిన తర్వాత కేవలం రెండు కి.మీ లోగా వాహనం నిలిచిపోతుందన్నారు. దీని ద్వారా బాధిరాలిని రక్షించడం సులభమవుతుందని అంతేకాకుండా అభయం యాప్‌ని స్మార్ట్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుంటే కుటుంబ సభ్యులకు ప్రయాణం యొక్క రూటుని షేర్ చేయవచ్చని స్మార్ట్ ఫోన్లో ఉన్న ప్యానిక్ బటన్ నొక్కితే పోలీస్ కమాండెంట్ కంట్రోల్‌రూమ్‌తో పాటుగా సమాచారం కుటుంబ సభ్యులకు మొబైల్‌కు మెసేజ్‌రూపంలో చేరుతుందని మహిళలు భద్రతకు ఇన్ని ప్రయోజనాలు కల్పించడం జరిగిందని కాబటి మహిళలు ఈ అభయం పరికరం బిగించిన ఆటోలలో ప్రయాణించాలని కోరారు.

## 12న మాస్టర్ ఇ.కె సంస్కృతీ సదన్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

మాధవధార, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

తాటిచెట్లపాలెంలో ఉన్న మాస్టర్ ఇ.కె.సంస్కృతీ సదన్‌లో ఆదివారం 12న ఉదయం 9గం. నుండి 12గం.ల వరకు సెవెన్ హిల్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరం- ఉచిత రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్ చింతలపాటి సత్యదేవ్ తెలిపారు. నగరంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ ప్రముఖ హృద్రోగ నిపుణులు డా.ఎం.ఎస్.రాజు, కన్సల్టెంట్ ఫిజీషియన్ డా.సి.హెచ్ వరప్రసాద్ పర్యవేక్షణలో గుండె వ్యాధుల పరీక్ష ఇసిజి, హైటు, వెయిట్, రక్తపోటు, చక్కెరవ్యాధి తదితర రక్త పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను కూడా అందజేస్తారని, ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణకు వైద్యులు పలు సలహాలను సూచిస్తారని సత్యదేవ్ తెలిపారు. అవసరమైనవారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు గావించి సంపూర్ణ వైద్య సహాయం అందిస్తామని సెవెన్ హిల్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మింది లోకేశ్ పేర్కొన్నారు. స్థానిక ప్రాంతవాసులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా చింతలపాటి సత్యదేవ్ విజ్ఞప్తి చేశారు. జగద్గురుపీఠం ఆధ్వర్యంలో 1995వ సం.నుండి ఉచితంగా హొమియో వైద్యం, టైలరింగ్ వంటి వృత్తి విద్యా కోర్సులు తదితర రంగాల ద్వారా సంస్కృతీ సదన్‌లో సేవలను అందిస్తోందని తెలిపారు.

## సీతమ్‌లో ఐఐటి ప్రొఫెసర్లతో చర్చా సదస్సు



మాధవధార, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

టెక్నాలజీ రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న పరిణామ క్రమంలో విద్యార్థులు కొత్త రంగాలలోని నైపుణ్యాలను ఆకళింపు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రొఫెసర్ శంతను చటోపాధ్యాయ అన్నారు. ఐఐటి ఖరగ్‌పూర్‌లో ప్రొఫెసర్, రబ్బర్ టెక్నాలజీ సెంటర్ డీన్ అయిన ప్రొఫెసర్ చటోపాధ్యాయ సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి చర్చా సదస్సులో పాల్గొన్నారు. సాంకేతిక జ్ఞానంతో బాటు లాభదాయక నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకుంటేనే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ప్రొఫెసర్ చటోపాధ్యాయ వివరించారు. ఐఐటి ఖరగ్‌పూర్ నుంచి రిషి శిరోహి (అసిస్టెంట్ రిజిస్ట్రర్ అకాడమిక్), సురోజీత్ నాథ్ (అసిస్టెంట్ ఇంజనీర్ వాటర్ వర్క్స్) ప్రొఫెసర్ చటోపాధ్యాయతో బాటు ఈ చర్చలో పాల్గొన్నారు. విద్యార్థుల ఆసక్తికరమైన ప్రశ్నలతో వక్తల సమీక్షతో చర్చా సదస్సు జరగడం ఎంతో ఆనందదాయకం అని కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సభలో కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యక్షుడు డా.వేణు మాధవ్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు జరుపుతున్నందుకుగాను సీతమ్ సిబ్బందిని అభినందిస్తూ సత్యా సంస్థల అధినేత బొత్స సత్యనారాయణ, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి తమ సందేశాలను పంపించారు.

## మాతృ, శిశు మరణాలపై సమీక్ష సమావేశం



పీఎం పాలెం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధ్యక్షతన కలెక్టర్ వారి సమావేశ మందిరంలో మాతృ, శిశు మరణాలపై సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో గత మూడు నెలల్లో జరిగిన 5 మాతృ మరణాలు, 3 శిశుపై జిల్లా కలెక్టర్ చర్చించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఎఎన్ఎంలతో చర్చించి, గర్భిణులైన సమయం నుంచి అయినప్పటి నుంచి ప్రసవించే వరకు, ప్రసవానంతరం సేవలు సక్రమంగా సేవలు అందేలా చూడాలని, అనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పెదగంట్యాడ, పెందుర్తి రూరల్, కణితి, నరసింహనగర్‌లలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 5 మాతృ మరణాలు, రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆనందపురంలో, పెదగంట్యాడలో మొత్తం 3 శిశు మరణాలు సంభవించాయని అని కలెక్టర్ తెలిపారు. ఇటువంటి మరణాలు సంభవించకూడదని దానికి సంబంధించి గైనకాలజిస్ట్ల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు, స్టాఫ్ నర్సులకు, ఎఎన్ఎం లకు ప్రతీ ఆరు నెలలకు స్కిల్ డెవలప్‌మెంట్ మీద శిక్షణ ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డా.రమేష్‌కుమార్, డా.ఎస్.జీవనరాణి, డి.వెంకటలక్ష్మి, డా.సంధ్యా దేవి, డా.అర్జునకుమార్, డి.విద్యాసాగర్, డా.బి.శ్రీనివాసరావు, డా.గణేష్, డా.ఉషా ప్రసాద్, డా.శ్యామల, డా.ఉషారాణి, డా.సి.బి. నాయుడు, డా.బి.ఉమాపతి, బి.జ్యోతి, మెడికల్ ఆఫీసర్లు, బి.నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో తక్షణం హెల్త్ వాలంటరీ విధుల్లోకి తీసుకోండి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు డిమాండ్

పాడేరు, ఫిబ్రవరి10,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలం టీర్లు గతంలో 13సం.లు పాటు 250 మంది పని చేశారని ఎటువంటి కారణం లేకుండా వీరిని మూడు సంవత్సరాల కిందట తొలగించారని తక్షణం హెల్త్ వాలంటీర్లు అందరిని వీధిలోకి తీసుకోవాలని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఐటీడీఏ ముందు హెల్త్ వాలంటీర్లు ఆందోళనకు దిగారు. తొలగించిన హెల్త్ వాలంటరీ విధుల్లోకి తీసుకోవాలని ఉన్నత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయినా పట్టించుకోలేదని తెలిపారు. తక్షణం ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు ఆరోగ్య భద్రత కోసం హెల్త్ వాలంటరీ విధుల్లోకి తీసుకోవాలని బకాయి పడ్డ నాలుగు నెలలు వేతనాలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థి తల్లిదండ్రులతో ఐటీడీఏ ముందు నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడా రాధాకృష్ణ హెల్త్ వాలంటీర్లు సంఘం నాయకులు రాజబాబు లక్ష్మణ్ వెంకట్రావు శాంతి చంద్రకళ విజయనగరం జిల్లా నుండి హైమా, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.సుందర్రావు పాల్గొన్నారు.

### ఆయిల్ ఫ్యాక్టరీ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి

## కోటి రూపాయల ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్



పాడేరు, ఫిబ్రవరి10,ప్రభాతవార్త

కాకినాడ జిల్లా పెద్దాపురం పరిధిలో రాగంపేటలో సుబ్బన్న ఆయిల్ ఫ్యాక్టరీ ప్రమాదంలో ఐదుగురు మరణించిన వారి కుటుంబానికి రాష్ట్ర వైసిపి ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. అరకు నియోజకవర్గం పెదబయలు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కిడారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు కూలి పనులకు వెళ్ళి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని కూలి పనులకు వెళ్లి అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయిన దుస్థితి నెలకొందని ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల నష్టపరిహారం ఇచ్చి ఆ కుటుంబాన్ని అద్దుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు తైసభ త్రినాథ్, అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు కూడ భూషణంరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సల్లంగి రవి కుమార్, మాజీ ఎంపీటీసీ కటారి బాలం నాయుడు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, వార్డు మెంబర్ కిముడు తిరుపతి రావు, టీడిపి నాయకులు వెంకటరమణ, రాజారావు, యువ నాయకులు మండి కిషోర్ కుమార్, నాగేంద్ర, త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్

అరకులోయ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



అరకులోయ మీదగా అక్రమంగా గంజాయిని తరలిస్తున్న తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లాకు చెందిన రవీంద్ర రెడ్డి (22), ఒడిస్సా రాష్ట్రం చట్వా గ్రామానికి చెందిన గోపాల్ ఖరా(25) అనే ఇద్దరు యువకులను శుక్రవారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించి ఎస్సై సంతోష్ విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని యండపల్లివలస రైల్వే స్టేషన్ జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు యువకులను తనిఖీ చేయగా వారి వద్ద రెండు కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీన పరచుకొని, అందుకు పాల్పడిన ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై సంతోష్ తెలిపారు.

## వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ.. వారి సమస్యలు వింటూ..

### పాడేరు జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో తొలిరోజు : చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



పాడేరు, ఫిబ్రవరి10,ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర తన సేవలను ప్రజలకు మరింత చేరువ చేయా లనే ఉద్దేశంతో అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులోని జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి శుక్రవారం గిరిజనులకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. శుక్రవారం తొలిరోజు పాడేరు, అరకు నియోజకవర్గాల నుంచి ప్రజలు క్యాంప్ కార్యాలయానికి వచ్చి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రని మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చిన వారిని చైర్‌పర్సన్ సుభద్ర ఆప్యాయంగా పలకరిస్తూ సావధానంగా వారు చెప్పేవి సమస్యలు, వింటూ సమస్యల ప్రస్తావించిన వారితో మాట్లాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. జిల్లా పరిషత్ నుంచి అందాల్సిన సహకారాన్ని అందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని, ప్రతి శుక్రవారం ఉదయం 10గం.ల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్యాంప్ ఆఫీసులో అందుబాటులో ఉంటానని చైర్‌పర్సన్ సుభద్ర పేర్కొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నుండి పలువురు వైఎస్ఆర్సిపి పార్టీలో చేరికలు



యలమంచిలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

యలమంచిలి మండలం గుంద్రుబిల్లీ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఎంపీపీ బోదుపు గోవింద్ సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పరిపాల న, సంక్షేమ పథకాలను ఆకర్షితులే వైఎస్ఆర్సిపి పార్టీలో జాయిన్ అయ్యారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరిన వారు సర్వసిద్ధి అప్పారావు కొల్లి పామేష్, ఓగిపోయిన రమణ కొల్లి సత్తిబాబు యలమంచిలి సాయి కురందాసు బండయ్య సర్వసిద్ధి మునలయ్య కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంబూరు అప్పారావు మండల వైఎస్సార్సీపి అధ్యక్షుడు ప్రెసిడెంట్ మర్రి రాజు, రుక్మిణీపురం ప్రెసిడెంట్ పండు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ కార్యక్రమాల పరిశీలన

నర్సీపట్నం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం అమలాపురం గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను నర్సీపట్నం ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ మల్లేశ్వరి పరిశీలించారు. పెద ఉప్పరగూడెం, కన్నంపేట గ్రామాలలో ఇంటింటికి కొళాయి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, కొన్ని ప్రాంతాల్లో వాటర్ లీకేజ్ కొన్ని కుళాయిలు ఇంటింటికి ఇవ్వాల్సి ఉండగా కొంత ఆలస్యం అవ్వడంతో జలజీవన్ మిషన్ కాంట్రాక్టర్ గంగబాబు ద్వారా ఎవరికైతే ఇంటింటికి కూడా ఇవ్వలేదో వారికి తక్షణమే కుళాయి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి కుళాయి ఇచ్చే విధంగా ఉండాలని ఎక్కడా కూడా నీరు వృధా కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీరు సక్రమంగా వస్తున్నది లేనిదో ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడాలని నీరే జీవకోటికి జీవనాధారమన్నారు. నీరు ఎంత పొదుపుగా వాడితే భావితరాల వారికి అంత నీరు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. విడబ్ల్యూఎస్సీ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు ఈ పనులను పర్యవేక్షణ చేయాలన్నారు. సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుమా గ్రామంలో జలజీవన్ మిషన్ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని, దీని ద్వారా అందరికి నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జి.రమణ, ఏఐఐఎస్ఎస్సి సంస్థ నుండి ఎం.త్రిమూర్తులు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసీపీలో చేరిన దేశం శ్రేణులు



మాడుగుల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త

మాడుగుల మండలం కింతలి గ్రామానికి చెందిన 24 కుటుంబాలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వైసిపి పార్టీలో చేరారు. వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదర్శాలు తమను ప్రభాతం చేశాయని, బూడి ముత్యాలనాయుడు నాయకత్వంలో గ్రామాలు నలు దిశల అభివృద్ధి చెందడం ద్వారా సంతోషకరమని నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలు అన్నారు. కింతలి గ్రామానికి చెందిన వైఎస్సార్ సిపి అధ్యక్షులు జామి చిన్న సీనియర్ నాయకులు వేచలపు సహదేవుడు, పెట్లా ఈశ్వరరావు, కాకినాడ శ్రీను, చిన్న బాబు, మోహన్, ముక్క చిన్న, పెదపూడి మల్లేశ్వర రావు, బిక్కన్నా ఆధ్వర్యంలో చీడికాడ మండలం చుక్కపల్లి గ్రామంలో శుక్రవారం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సమక్షంలో చేరిన రావాడ అర్జున, మల్లారపు అరిబాబు, మల్లేటి రాజేష్, పెట్లా మాణిక్యం, అంగులూరి ప్రభ, పూడి మారాజు, తుమ్మలపు సంజీవ తదితరులకు కండువాలు వేసి ఆహ్వానించారు. వైసీపీ పార్టీ తరపున ఎటువంటి కష్టం వచ్చిన శక్తి వంచన లేకుండా సహాయ సహకారాలు అందిస్తామని, పార్టీ బలోపేతానికి వారంత మరింత కృషి చేయాలని మంత్రి వారికి చెప్పారు.

## పరమ సింగవరం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

### వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందాలి: వైద్యాధికారిని డీకే హిమబిందు





గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం పరమశింగవరం గ్రామంలో దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డీకే హిమబిందు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివాసీలు వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వచ్చి మెరుగైన వైద్యం పొందాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శివారు గ్రామమైన పరమసింగవరం గ్రామం నుంచి గర్భిణీలు, బాలింతలు, రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి రావడం లేదు.ఈ మేరకు వైద్యాధికారి శుక్రవారం గ్రామాన్ని సందర్శించి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోనున్న 98 మంది గిరిజనులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో ముర్ల మల్లేష్(15) అనే బాలుడు కడుపు ఉబ్బిపోయి తీవ్ర అస్వస్థతతో గ్రామంలో ఉండడంతో అంబులెన్స్‌లో పీహెచ్సీకి తరలించారు. వైద్యాధికారి మాట్లాడుతూ గిరిజనులు వ్యాధి సోకిన వెంటనే పసర మందులు పట్టడాన్ని పూర్తిగా విడిచి పెట్టాలని ఆమె సూచించారు. గిరిజనులు అనారోగ్యానికి గురైన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స పొందాలన్నారు. జ్వరాలు, వ్యాధులపై నిర్లక్ష్యం చేయరాదన్నారు. గర్భిణీలు తరచూ తనిఖీలు చేయించుకోవాలని, 9 నెలల కాలంలో ఒకసారైనా అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయించుకోవాలన్నారు. ఈ స్కానింగ్ చేయించుకోవడం వల్ల ప్రమాదకరమైన ప్రశ్నలను ముందుగా గుర్తించవచ్చునని ఆమె తెలిపారు. గర్భిణీలు కచ్చితంగా ఆసుపత్రిలోనే ప్రసవం పొందేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గ్రామంలో 9, పదిమంది పిల్లలు కలిగిన నలుగురు మహిళలను గుర్తించి కుటుంబ నియంత్రణ చికిత్స చేయించుకోవాలని వైద్యాధికారి అవగాహన కల్పించారు. కాగా కడుపు ఉబ్బరంతో బాధపడుతున్న ముర్ల మహేష్‌కి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం చింతపల్లి తరలించారు. వైద్యాధికారిణి డీకే హిమబిందు, ఎంపిహెచ్ఈఓ పోతురాజు, పీహెచ్ఎన్ రాణి, ఏఎన్ఎం మత్స్యకొండ సీత, హెల్త్ అసిస్టెంట్ అప్పారావు బాలకృష్ణ పాల్గొన్నారు.

## అంతరంగ దర్శనంతో - ఆధ్యాత్మిక చైతన్యం

### బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ

మాధవధార, ఫిబ్రవరి10 ప్రభాతవార్త



అంతరంగ దర్శనంతో ఆధ్యాత్మిక చైతన్యం సిద్ధిస్తుందని, సనాతన ధర్మ వేద విజ్ఞానం అందరిదీనని, మననం చేసేదే మంత్రమని, మంత్రాలను భక్తి, శ్రద్ధ, ఆసక్తితో ఉచ్చరించాలని, ప్రతిఒక్కరికీ లౌకిక విద్యతో పాటుగా ఆధ్యాత్మిక విజ్ఞాన మవసరమని సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ పేర్కొన్నారు. ఎంవీపి కాలనీ సెక్టార్ -6లోని ఏబీసీ పార్క్ ప్రాంగణంలో శ్రీ శక్తి పంచాయతన యాగ పూర్వక శ్రీ సౌందర్యలహరి ప్రవచన మహోత్సవాన్ని షణ్ముఖ శర్మ 6వ రోజు శుక్రవారం కొనసాగించారు. కేవీఎస్ శ్యామ్, అరుణాగాయత్రి దంపతుల నేతృత్వంలో వీవీ ఆదినారాయణ మూర్తి, దొంతకుర్తి శ్రీనివాస్, శ్రీ మాత భక్త బృందం నిర్వహించిన శ్రీలలితా సహస్రణనామ సామూహిక కుంకుమార్చనలో ఐదు వందల మహిళలు పాల్గొన్నారు. లలితా చంద్ర శేఖర్ బృందం తమ భక్తి సంగీత గానామృతంతో అహూతులను అలరించాయి. ఈ కార్యక్రమాలలో జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్, శ్రీ వారి సేవాబృందం కో-ఆర్డినేటర్ సిహెచ్. శ్రీనివాసరాజు నగర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## బురుగులో నూతన పాఠశాల భవనం నిర్మాణం పూర్తి



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామపంచాయితీలో గల, గాదేల బురుగు గ్రామంలో, (ఎస్ఎస్ఏ) నిధులు 13 లక్షల రూపాయలతో నూతన పాఠశాల భవనం నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా గురువారం స్థానిక సర్పంచ్, సిరగం నరసింగరావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి జిపిఎస్ నూతన పాఠశాలను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్, ఎ.జమున, గృహ సారధులు, కృష్ణారావు, టీచర్లు, చిన్న అబ్బాయి, లోకి నాథ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కిలగాడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీలు



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

పెదబయలు మండలం, ప్రాథమిక ఆరిగ్య కేంద్రం పెదబయలు, ముంచంగిపుట్టు మండలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఎస్.ఎన్.సి.యూ, పి.హెచ్.సి కిలగాడలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె లీలాప్రసాద్ తెలిపారు. పి.హెచ్.సి వార్డులను తనిఖీ చేశారు. వార్డులను పరిసరాలను పరిశుభ్రంగా ఉండునట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డెలివరీ రూమ్‌ను పరిశీలించారు. సుఖ ప్రసవాల కొరకు వచ్చిన గర్భిణీ స్త్రీలకు అన్ని సౌకర్యాలు కలిపించాలని తెలిపారు. మాతృ, శిశు మరణాలు నివారణకై ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుఖ ప్రసవాలు అధికంగా జరుగుట, తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు వైద్య సిబ్బంది గ్రామ స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యాక్రమాలను నిర్వహించి అవగాహన కలిపించాలని తెలిపారు. పి.హెచ్.సిలో అందుబారులో ఉన్న మందులను, వ్యాక్సిన్‌ను పరిశీలించారు. అనంతరం అన్ని రికార్డులను పరిశీలించారు. ఎపిడమిక్ సీజన్ సమీపిస్తున్న దృష్ట్యా డయేరియా, డెంగ్యూ, మలేరియా, ఇతరత్రా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. పి.హెచ్.సిలలో వైద్య సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని, వైద్యం కొరకు వచ్చే రోగులపై ఆప్యాతతో పలకరిస్తూ అంకితభావంతో సేవలు అందించాలని సిబ్బందికి తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చూపే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.రమ, డా.రమేష్ పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, ఎం.హెచ్.ఏం పాడేరు డివిజన్ టి.పి.ఏంఎస్ సంజీవ్ కుమార్, పి.హెచ్.సిల సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అదనంగా రాగి జావ

### జగనన్న గోరుముద్దలో భాగంగా మార్చి 2 నుంచి అమలు

కూనవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకంలో అదనంగా రాగిజావను జగనన్న గోరుముద్దలో భాగంగా మార్చి రెండో తేదీ నుండి అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంపూర్ణ పోషకాలను అందించే భాగంలో ఈ పథకంలో అదనంగారాగి పిండి, బెల్లం పొడితో కూడిన రాగిజావను అందించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతున్న జగనన్న గోరుముద్దలో భాగంగా ఈ పథకంలో అదనంగా చేరుస్తున్నారు. విలీన మండలాల్లో మొత్తం 303 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఎటపాక మండలంలో 96, కూనవరం మండలంలో 41, చింతూరులో 112, వీఆర్‌పురంలో 54, పాఠశాలలు ఉన్నాయి. వారానికి మూడు రోజులపాటు విద్యార్థులకు రాగిజావను అందించనున్నారు. విద్యా రంగంలో అనేక విప్లవ తరహా మార్పులను తీసుకురావడంతోపాటు, విద్యార్థులకు సంపూర్ణ పోషకాహారం అందించడం అభినందనయంగా చెప్పవచ్చు. ఈ పథకంకు సంబంధించి మండల విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వం నుండి సమాచారం అందడం జరిగింది.

## ఘనంగా ప్రారంభమైన అమ్మవారి ఉత్సవాలు

నక్కపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక గ్రామంలో దుర్గామాత ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 24 గంటల భజన ఏకాహాన్ని శ్రీనివాసా భజన భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రారంభించారు. శనివారం ఉదయం వరకూ ఏకాహం జరుగుతుంది. ఆలయ ధర్మకర్త కొప్పిశెట్టి వెంకట రమణ,ఉప సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఆలయ సేవకుడు కొప్పిశెట్టి లచ్చబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు.

## రామజోగి అగ్రహారంలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారిణి



భీమునిపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ. బాలామణి మండల ప్రాథమిక పాఠశాలలు నేరెళ్ల వలస, రామజోగి అగ్రహారంలను సందర్శించారు. పాఠశాలలో రాత పుస్తకాలు, సాధన పుస్తకాలు, ఉపాధ్యాయుల డైరీలు, పాఠ్య ప్రణాళికలు, లీడ్ (అభ్యసనాభివృద్ధి కార్యక్రమం), తరల్ కార్యక్రమం రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. విద్యార్థులచే పాఠ్య పుస్తకాలను చదివింప చేశారు. ఉపాధ్యాయులతో పాటు పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు కూడా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేశారు. విద్యార్థులు అనర్గళంగా చదవాలని, వీలైతే పాఠశాల అనంతరం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలియజేశారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉన్నతాధికారుల సందర్శన సమయంలో ప్రతి ఒక్క టీచరు ఆయా తరగతులకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులు, కుములేటివ్ రికార్డులు జాగ్రత్తగా భద్రపరిచి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎం. కొండ, నేరెళ్ల వలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కృష్ణవేణి, ఉపాధ్యాయురాలు బి.పద్మాక్షి అలాగే రామ జోగి అగ్రహారం ప్రధానోపాధ్యాయులు డి.జోజిబాబు తదితరులు పాల్గొన్నారు.


## జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ఆనందపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



వైఎస్సార్ కళ్యాణమస్తు కానుకులను అందించిన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆనందపురం మండలం వేముల వలస జంక్షన్‌లో గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద వికలాంగుల విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు ఆధ్వర్యంలో సీఎం జగన్ అన్నకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాద యాత్రలో ప్రజలకు ఇచ్చిన, ఇవ్వని హామీలను దేశంలో ఎక్కడా లేని విధంగా అవినీతికి తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా నూటికి తొంభై శాతం పైగా అమలు చేసి చూపించిన మంచి మనసున్న బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి జన హృదయ నేత సీఎం జగన్ నేడు వివాహ కానుకగా పెళ్లి చేసుకున్న వికలాంగుల జంటలకు ఒక లక్ష యాభై వేల రూపాయలు, అలాగే బిసి లకు యాభై వేల రూపాయలు, ఎస్సీ ఎస్టీ మైనార్టీల వారికి లక్ష రూపాయలు, భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు నలభై వేల రూపాయలు అలాగే బిసిల ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న వారికి డెబ్భై ఐదు వేల రూపా యలు, ఎస్సీ ఎస్టీల ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న వారికి లక్ష ఇరవై వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మిఠాయిలు ఒకరికొకరు పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు రాంబాబు, పైడిరాజు, పైడితలమ్మ టైలర్ల సంఘం అధ్య క్షుడు బోద నారాయనప్పడు, ఉపాధ్యక్షుడు ఎస్.అప్పలనాయుడు, సభ్యులు బి.వరలక్ష్మి పాల్గొన్నారు.

## జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



ఆనందపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

దేవాలయాల పాలకమండలిలో నాయిబ్రాహ్మణులకు స్థానం కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవట్టం యానాదయ్యకి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి ఆనందపురం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వేమనవలస కూడలిలో పాలాభిషేకం చేశారు. సంగం అధ్యక్షులు ఇనపకుర్తి కనకరాజు కనకరాజు గౌరవ అధ్యక్షులు తాతపూడి గోవిందరావు ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇనపకుర్తి రాంబాబు మండల కోశాధికారి పసుపులేటి గౌరీ శంకర్ సభ్యులు రాలి శ్రీను రాలి సోమరాజు తాతపూడి సాయి బందారు సత్యం పాల్గొన్నారు.

# ఏయూ భూమి మాది అంటూ ప్రైవేట్ వ్యక్తులు

## - టైటిల్ డీడ్ లేదు, సరైన పత్రాలు లేవు

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

గత 80 సంవత్సరాలుగా మా సొంతం అంటూ ఆంధ్రవిశ్వవిద్యాలయానికి చెందిన మూడు ఎకరాల భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులది అని వాళ్ల తాతగారు కుంచం అప్పారావు నుంచి తమకు వచ్చిందని చెబుతున్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ మా తాతాల తరం నుంచి వచ్చిందని చెప్పారు. విలేకరుల అడిగిన ప్రశ్నలకు వారు సరైన పత్రాలు చూపించలేకపోయారు. కోర్ట్ ఆర్డర్ కూడా చూపించలేకపోయారు. ఈ ప్రైవేట్ వ్యక్తులు తమకు తాము గానే విలేకరుల సమావేశం పెట్టి ప్రధాని మోడీ సభ కోసం చేసిన ఏయూ చదును చేసి భూమి తమదేనంటూ చెప్పడానికి ప్రయత్నించారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు. కనీసం టైటిల్ డీడ్ చూపించమన్న చూపించలేదు. మోడీ సభ జరిగి మూడు నెలల అయిన తర్వాత ఇప్పుడు వచ్చి ఈ భూములు తమదేనంటున్నారు. తమ తండ్రి అప్పారావు ఏయూలో మిల్క్ సప్లయిర్‌గా కాంట్రాక్టు పనులు చేసే వారని పార్వతి చెప్తున్నారు. ఆ స్థలంలో చాలా ఏళ్లుగా ఉన్నారని ఆమె తెలిపారు. తండ్రికి చెందిన స్థలంపై 1987లో కోరుటకు వెళ్లామని 1992 ఫిబ్రవరిలో తమ స్థలం అక్కడ ఉన్నట్టు తీర్పు వచ్చిందని దీంతో అప్పటి వీసీ వేణుగోపాలకృష్ణ తమ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి మిగిలిన ఏయూ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు. అర్ధరాత్రి వేళ ఏయూ భుములు చదును చేసి స్థలాన్ని కూడా చదును చేశారని దీంతో తామంతా ఆందోళన చెందామన్నారు. ఏయూ స్థలం కాజేయడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు మీడియా సమావేశం పెట్టించారా అని విలేకరులు ప్రశ్నించగా అదేమీ కాదని బదులిచ్చారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి తమ స్థలానిన తమకు అప్పగించాల్సిందిగా కోరుతామన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ భూములలో తమ స్థలం ఉందని చెబుతున్న అప్పారావు కుటుంబీకులు సరైన డాక్యుమెంట్లను చూపించకపోవడం గమనారహం హైకోర్టు, సుప్రీంకోర్టులలో గెలిచామని చెబుతున్న వారు తీర్పు కాపీలను చూపించక పోవడం గమనార్హం. ఈ సమావేశంలో అప్పారావు కుటుంబీకులు ఎల్.మాలతి, దేవమణి, బి సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లలో అత్యవసర మందులతో ఫస్ట్ ఎయిడ్

7వపేజీ తరువాయి

లేకుండా బొమ్మలు తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు శుక్రవారం రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు వినియోగదారుల వ్యవహారాల సహాయ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి చెప్పారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్న బీఐఎస్ మార్కులేని బొమ్మలు పిల్లల ఆరోగ్యానికి ఎలాంటి చేటు కలిగిస్తున్నవో ప్రభుత్వం మదింపు చేస్తోందా అన్న ప్రశ్నకు మంత్రి జవాబు ఇస్తూ బిఐఎస్ ఆమోదం లేకుండా బొమ్మలు తయారు చేస్తున్న వారిపై తరుచుగా దాడులు నిర్వహిస్తూ జరిమానాలు విధిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## 36వ వార్డు జామియా మసీదు, ఏవిఎన్

# కాలేజ్ వద్ద ప్రజాదర్బార్‌కు విశేష ఆదరణ

7వపేజీ తరువాయి

గణేష్‌కుమార్ ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో అనేకమంది ప్రజలు విచ్చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజాదర్బార్‌కి ప్రజలు విశేష ఆదరణ లభిస్తోంది. 39వ వార్డు వాడ వీధిలో నివసించే కర్రి ఎర్ని నాగ చైతన్య, 12 సంవత్సరాల నిమాన్‌పిక్ వ్యాధి వలన అప్పుడప్పుడు కొల్లాప్స్ అయి చాలా ఇబ్బందులు పడుతున్నామని, కోటి మందిలో ఒక్కరికే ఈ వ్యాధి వస్తుందని మెరుగైన వైద్యం అందించాలని కోరగానే వెంటనే సంబంధించిన డాక్టర్స్‌తో మాట్లాడి ఉచితంగా వైద్యం అందించాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రజలు ఇల్లు స్థలాలు హామీ పత్రాలు ఇచ్చినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఇళ్ల స్థలాల రానివారికోసం మూడవ దఫాలో మంజూరు చేయాలనీ కోరారు. నిరుద్యోగ యువకులు కలెక్టరేట్ లో డిఈఓ జాబ్స్ జీవీఎంసీ శానిటేషన్ వింగ్ జాబ్స్ కల్పించాలని పెన్షన్ కొరకు, వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి ద్వారా లబ్ధిపొందిన వారు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి జీవితాంతం రుణపడి ఉంటామని సీఎం జగన్మోహన్‌రెడ్డికికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులిరాజు, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబఖాన్, కాసారపు వాసు, దశమంతుల చిన్ని, సురేష్, మత్స్యకార నాయకులు, ప్రభుత్వ అధికారులు విఆర్ఓ, హౌసింగ్ డబ్ల్యు నాయుడు, జీవీఎంసీ వాటర సప్లై, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, యుజీడీ, సివిల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఏపీలో ప్రజాస్వామ్యానికి చోటు లేదు అనే రీతిలో ప్రభుత్వ పాలన

7వపేజీ తరువాయి

పాదయాత్రను అడ్డుకుంటున్నారు. జగన్‌రెడ్డి నీకు నిజంగా భయం లేకపోతే ఈ రోజు నుంచి పాదయాత్ర నిరాటకంగా కొనసాగినిచ్చి ప్రజాస్వామ్య పట్ల మీ చిత్తశుద్ధిని తెలియజేసుకోండి అని అన్నారు.

# ఆక్రమణలను గుర్తించి రెవెన్యూ వర్గాలు... హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

7వపేజీ తరువాయి



గురైన సంఘటనపై దృష్టి పెట్టారు. సర్వే 207లో గల అప్పలరాజు చెరువును ఆనుకొని ఒక ప్రైవేటు వ్యక్తి లే అవుట్ వేశారు. ఆ లే అవుట్ వేసిన సందర్భంగా అక్కడ ఉన్న పంట కాల్వ ఆనుకుని చదును చేసి కొంత ఆక్రమణకు గురైనట్లు పత్రికల్లో శీర్షికలు మండల పరిషత్ సమావేశంలో లేవనెత్తడంతో రంగంలోకి దిగిన తహశీల్దార్ నీరజ ఎంత మేరకు ఆక్రమణకు గురైందనేది సర్వే ద్వారా గుర్తించేందుకు సిద్ధమయ్యారు. ఆ మేరకు రెండు రోజుల పాటు లే అవుట్లను ఆనుకుని ఉన్న స్థలం ఎంత వరకు అన్యాక్రాంతమైంది అనేది సర్వేయర్ మూర్తితో పాటు ఆర్ఐ ప్రసాదు, విఆర్వో రమేష్‌లు గుర్తించారు. ఆ గుర్తించిన నివేదికను తహశీల్దార్ నీరజకు అందజేయడంతో శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో అన్యాక్రాంతమైన అప్పలరాజు చెరువు ఆయకట్టు ఎంత మేరకు ఉందనేది సర్వే రాళ్ల వేసి ఆ భూమిని స్వాధీనపర్చుకున్నారు. ఆ గుర్తించి రాళ్ల ఏర్పాటు చేసిన స్థలంలో ఇది ప్రభుత్వ చెరువు ఎవ్వరూ ఆక్రమణలు చేయరాదు. లోపలకి ప్రవేశం లేదు అటు చేస్తే శిక్షార్హులు, క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వేంపాడు నెల్లిపూడి రహదారి ప్రక్కనే ఎదురుగా ఉన్న చెరువు స్థలం ఆక్రమణకు గురికావడం, ప్రక్కనే కాల్వను ఎటువంటి అనుమతులు లేకుండా చదును చేయడంపై రెవెన్యూ వర్గాలు దృష్టి సారించాయి. పత్రికల్లో మండల సమావేశంలో సమస్య లేవనెత్తిన అనంతరం రంగంలో దిగటం వల్ల హుటా హుటిన సర్వే చేసి రాళ్ల ఏర్పాటు చేసి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.



**చర్యలు తప్పవు ... తహశీల్దార్ నీరజ**

అప్పలరాజు చెరువు గర్భాన్ని కొంతమేరకు ఆక్రమణలకు పాల్పడిన సంఘటనపై చర్యలు తప్పవని జిల్లా అధికారులకు దృష్టికి నివేదిక పంపించామని తహశీల్దార్ నీరజ స్థానిక విలేకరులకు శుక్రవారం తెలిపారు. ఇదే కాకుండా ఎటువంటి అనుమతులు లేకుండా చెరువుకు సంబంధించిన పంట కాల్వను చదును చేయడంపై చర్యలకు ఆదేశించామని చెప్పారు.

# వి.సి.సి.ఐ మహిళా విభాగం ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నివారణ శిబిరం

7వపేజీ తరువాయి

ట్రైనర్ డాక్టర్ హేమ, అళ్వార్‌దాస్ గ్రూప్ డైరెక్టర్, విసిసిఐ మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, విజయరవీంద్ర, విసిసిఐ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ జీజావల్సరాజ్‌లు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విసిసిఐ మహిళ విభాగం కార్యదర్శి అనిలా నార్ల, విసిసిఐ మహిళా విభాగం సభ్యులు 90 మంది సమత కళాశాల, అళ్వార్ దాస్ పబ్లిక్ స్కూల్ మహిళా ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లైంగిక వేధింపులు అంటే ఏమిటి మహిళ తనను తాను ఎలా రక్షించుకోవాలి, లైంగిక వేధింపుల కేసులను నిరోధించేందుకు యాజమాన్యం చేపట్టు తున్న బాధ్యతల గురించి చర్చించారు. ఈ శిబిరం మహిళకు ఉద్దేశించి విద్యాసంబంధమైన అవగాహన సదస్సు. దీనిలో హాజరైన మహిళా సభ్యులు అందరూ ఈ సదస్సులో జరిగిన అంశాలను అర్థం చేసుకొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.




విశాఖలోని డిఆర్‌ఎం సమావేశ మందిరంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో సాయి భక్తులతో పాటు డిఆర్‌ఎం అనూప్ సత్పతి పాల్గొన్న దృశ్యం (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# పశువులకు తప్పని ప్లాస్టిక్ వినియోగం

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త

మనిషి దైనందన జీవితంలో నిద్ర లేచింది మొదలు, నిద్రపోయే వరకు తనకు అవసరమైన తిండి నుండి మిదలుకొని వాడే వస్తువులన్నింటిని రెడిమేడ్ పద్ధతినే అవలంభిస్తున్నాడు. ఇది పట్టణాలకే పరిమితం అనుకుంటే పొరపాటే. మారుమూల కుగ్రామాలల్లోని ప్రజలు సైతం ప్రకృతి పరంగా సహజ సిద్ధంగా లభించే వాటికన్నా రెడిమెడ్ పద్దతినే అనుసరిస్తున్నారు. రెడిమెడ్ వస్తువుల్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకమే అన్నింటికన్నా ముందు వరసలో ఉంది. పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ వినియోగం ప్రజలు పశువుల పైన రుద్దుతున్నారు. ఈ చిత్రంలో చూడండి! గేదె లేగదూడ మట్టి తిన కుండ ఒక రైతు తాటా కులతో తయారు చేసే చిక్కం (మూతికి కట్టే పరికరం) స్థానంలో ఎంచగ్గా వాడి పడేసిన ప్లాస్టిక్ డ్రింక్ బాటిల్ ఉపయోగించాడు. శుకృవారం ప్రభాతవార్త మండలంలోని ములకపల్లి గ్రామం వైపు వెళ్ళగా, ఈ దృశ్యం తారసపడింది. సహజ సిద్ధంగా తయారుచేసే తాటాకు చిక్కం అయితే, ఆ లేగ దూడకు గాలి ప్రశాంతంగా పీల్చుకునే వీలుంటుంది. దాని స్థానంలో రైతు ఉపయోగించిన ప్లాస్టిక్ బాటిల్ కార ణంగా లేగదూడకు ప్రశాంతంగా గాలి పీల్చుకునే అవకాశం లేకుండాపోయింది. ప్రతీ వస్తువు రూపం లో వీజిగా లభిస్తున్న ప్లాస్టిక్ వస్తువుల వినియోగం మూలంగా ప్రకృతికే ప్రమాదం కాదని, అది మాన వాళికి సైత ప్రమాదమని గుర్తించి, ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలి.

# దేశం ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ విజయానికి కృషి చేయండి



మాడుగుల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ తరపున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ పడుతున్న డాక్టర్ వేపాడ చిరంజీవిరావు విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యంగా తెలుగుదేశం శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకుడు, ఉండూరు దేవుడు చేశారు. శుక్రవారం మాట్లాడుతూ సామాన్య కుటుంబానికి చెందిన ఉన్నత విద్యా వంతుడిగా ఒక ప్రొఫెసర్‌గా ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చిన చిరంజీవిరావుకు ఉత్తరాంధ్ర పట్ట బద్రులందరూ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఉత్తరాంధ్రలో యువకులు, విద్యార్థులు ఉపాధ్యాయ వర్గాలు కేజీబీవీ, అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి డా.వేపాడ కృషి చేస్తారని చెప్పారు. సిపిఎస్‌పై పోరాటం చేసేందుకు, ఉత్తరాంధ్రలో క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు, బాలికలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు, తదితర సమస్యలు పరిశీలించేందుకు తగు ప్రణాళిక రూపొందించారన్నారు. ముఖ్యంగా రావికమతం ప్రాంత వాసిగా అందరకు అందుబాటు లో ఉంటారని చెప్పారు. కాబట్టి త్వరలో జరగనున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ చిరంజీవి రావుని గెలిపించాలని కోరుతున్నారు. త్వరలో ఆయన మాడుగుల ప్రాంతంలో పర్యటిస్తారని చెప్పారు.

# నాగేశ్వరావు సత్కరించిన విసీఐ ప్రతినిధులు

చోడవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



చోడవరంలో గల ఒక కళాశాల విద్యార్థుల మోటి వేషన్ కార్యక్రమానికి హాజరైన అంతర్జాతీయ వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు విసిఐ సభ్యులు మర్యాద పూర్వ కలిసి శాలువతో సత్కరించారు. అంతర్జాతీ య వాసవి క్లబ్ సభ్యులు, తాజా మాజీ గవర్నర్ శ్రీనాథ శ్రీను, అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసరావు, కేబినెట్ కార్యదర్శి ఎస్.మధు, సతీష్, చోడవరం ఎండిఓ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేశవ స్వామి కళ్యాణోత్సవం

చోడవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ కేశవ స్వామి ఆలయంలో నూతన ఉత్సవమూర్తుల సంప్రోక్షణ కల్యా ణోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా 29న సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించగా, శుక్రవారం ఉత్సవ మూర్తులకు కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ నేతృత్వంలో నిర్వహిస్తుండగా గురు, శుక్రవారం జరిగిన ప్రతిష్ఠా, కళ్యాణోత్సవ కార్యక్ర మంలో విగ్రహ దాతలు మండల కామేశ్వరరావు, సరస్వతి దంపతులు, గూనూరు వెంకట సత్య నారాయణ (పెదబాబు) కొండతల్లి దంపతులు, గూనూరు మల్లు నాయుడు, శ్రీదేవి దంపతులు, బండా వెంకట సత్యగౌరీ శంకర్, హేమలత దంపతులు, లక్ష్మీ వెంకటరమణ, గీతాంజలి దంపతులచే రెండు రోజులు కార్యక్రమం జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పి జయదేవ్, చైర్మన్ అలమండ ఈశ్వరరావు కార్యనిర్వాహణాధికారి ఎస్.వి.సత్యనారాయణమూర్తి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# ఆక్రమణలను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు



మధురవాడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

జోన్ 2 పరిధిలో ఉన్న మధురవాడ 5వ వార్డు శివశక్తి నగర్ 72వ సచివాలయం పరిధిలో సర్వే నంబర్ 97/1 మూడున్నర ఎకరాల భూమి గతంలో కబ్జాకు గురైన విషయం తెలిసిందే. అయితే అప్పటి రెవెన్యూ అధికారు లు తూతూ మంత్రంగా పనులు ఆపివేశారు. ఇప్పుడు పాత ఎంఆర్వో మారి కొత్త అధికారి వచ్చే కాస్త సమయాన్ని ఆక్రమణదారులు అదునుగా తీసుకుని మళ్లీ నిర్మాణం చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా కొత్త ఎంఆరోవో భాద్యత చేపట్టిన మరుసటి రోజే చర్యలు తీసుకుని సిబ్బందిని పంపించి ఆక్రమణలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ అధికారి విఆర్ఓ మంగరాజు, 72వ సచివాలయం విఆర్ఓ పూర్ణిమ ఆధ్వర్యంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించారు.

# నేడు సంగివలస తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్–3, విశాఖపట్నం సూచనల మేరకు 11న శనివారం 11కేవీ సంగివలస ఫీడర్ ట్రీ కటింగ్, మరమ్మత్తుల నిర్వహణను చేపట్టాలని కావున ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు సంగివలస, వూళ్లపేట, ఎన్.ఆర్.ఐ. ఏరియా, ఏడాదాసరిపేట, నమ్మివానిపేట, చిల్లపేట ఏరియాల్లో విద్యుత్తు సరఫరా అంతరాయం ఉంటుందని బొట్ట రవి సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్, ఏ.ఫి.ఈ.ఫి.డి.సి.ఎల్, చిట్టివలస కోరారు.

# చెత్త నుండి సంపద తయారీపై సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతి

ఆనందపురం ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా చెత్త నుండి సం పదపై వేములవలసలో సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణా తర గతిని శుక్రవారం నిర్వహించారు. వేములవలస సర్పంచ్ లంక కొండమ్మ అధ్యక్షతన ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ సమక్షంలో సచివాలయ సిబ్బందికి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఒకరోజు శిక్షణా తరగతిని నిర్వహిం చారు. ఈ శిక్షణా తరగతికి డిప్యూటీ సీఈఓడి సత్య నారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.లవరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వేములవలస, వెల్లంకి సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులకు ఇళ్ల నుండి తడి చెత్త పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను సేకరించే విధానంపై శిక్షణనిస్తూ తడిచెత్తలో వానపాముల ఉత్పత్తి తయారీ విధానంపై శిక్షణను ఇవ్వడమైనది. శిక్షణలో భాగంలో మండల స్థాయి నోటిఫైడ్ కలెక్షన్ యార్డ్, యానిమల్, బర్డ్‌యార్డ్ నిర్వహణపై అం దరికీ వివరించడమైనది. జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం ప్రతినిధి ఎన్‌వివిఎన్ మూర్తి, రిసోర్స్ పర్సన్ నళినిలు శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ సీఈవో, సిసిఆర్‌డి ఓ, పంచాయితీ కార్యదర్శులు హాజరైనారు.

# సినీ ఫక్కీలో చేజింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి రవాణాపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఉక్కుపాదం మోపారు. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు విశాఖ సెబ్ జాయింట్ డైరెక్టర్ బమ్మిడి శ్రీని వాసరావు ఆధ్వర్యంలో విశాఖ నగరంలో గంజాయి అక్రమ రవాణా పైన సెబ్ అధికారులు నిఘా వేసి వరుసగా దాడులు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా వేపగుంట జంక్షన్ నుంచి హను మంత వాక వరకు సినీ ఫక్కీలో చేజింగ్ భారీఎత్తున స్వాధీనం చేసుకున్నారు. నగరంలోకి భారీగా సరఫరా అవుతుందని సమాచారం రావటంతో సెబ్ అధికారులు వేపగుంట జంక్షన్ వద్ద రూట్ వాచ్ నిర్వహించారు. అధికారులను గమనించిన స్మగ్లర్లు కార్‌ను అడవివరం జంక్షన్ మీదుగా హనుమంత వాకకు మళ్ళించారు. మరో సెబ్ అధికారుల బృందం హనుమంతు వాక వద్ద కాపు కాయడంతో గం జాయితో సహా కారును వదిలేసి నిందితుడు పరారయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న విశాఖ పట్నం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు కారును, 150 కేజీల గంజాయిని స్వాధీనం చేసు కున్నారు. పరారైన నిందితులను గుర్తించి త్వరలోనే అరెస్టు చేయడం జరుగుతుందని స్పెషల్ ఎన్ఫో ర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ బమ్మిడి. శ్రీనివాసరావు తెలిపారు.నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా అడ్డుకోవడంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని సెబ్ జాయింట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో పాల్గొన్న ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ బి.శ్రీనాథుడు, సహచర సిబ్బందిని గంజాయి అక్రమ రవాణాను సమర్థంగా అడ్డుకున్న అధికారులను ఆయన అభినందించారు.

# ఒడ్డుకు కొట్టుకొచ్చిన మృతదేహం


(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

విశాఖ నగర సాగర తీరానికి శుక్రవారం మధ్యాహ్నం ఓ మృతదేహం కొట్టుకొచ్చింది. మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి పాండు, బీచ్ రోడ్, పాండురంగాపురం, స్విమ్మింగ్ పూల్ ఎదురుగా వున్న సముద్రం నుండి మగ మృతదేహం కొట్టుకు వచ్చింది. సమాచారం అందుకున్న పోలిసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. మృతుని వయస్సు సుమారు 40 సం.లు, ఎత్తు 5 అడుగులు, ఎరుపు రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతిని వివరాలు తెలిసిన వాళ్ళు 3 టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# పొలిటికల్‌గా కాకర రేగుతున్న పేట మెయిన్ రోడ్డు విస్తరణ

## ఎమ్మెల్యేగా ఎన్నికైన మరుక్షణం నా తొలి అభివృద్ధి కార్యక్రమం మెయిన్ రోడ్డు విస్తరణే అంటున్న మాజీ ఎమ్మెల్యే అనిత -2024 ఎన్నికల లోపే మెయిన్ రోడ్డు విస్తరణ పూర్తి చేసి ప్రజలు మనల్ని పొందే ప్రయత్నంలో ఎమ్మెల్యే గొల్ల -మెయిన్ రోడ్డు విస్తరణ క్రెడిట్ ఏ పార్టీ ఖాతాలో పడుతుందో మరి

పాయకరావుపేట ఫిబ్రవరి 10 ప్రభాతవార్త





పాయకరావుపేట మెయిన్ రోడ్డు విస్తన్న పొలిటికల్ హీట్ పుట్టిస్తుంది. ఈ రోడ్డు విస్తరణను బట్టి పట్టణ ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పేందుకు సిద్ధం అవుతున్నారు. పట్టణ ప్రజల నాడి కనిపెట్టిన రాజకీయ నాయకులు, గతంలో అశ్రద్ధ చేసినప్పటికీ, ప్రస్తుతం ప్రజల నుండి మెయిన్ రోడ్డు విషయమే తిరుగుబాటు వచ్చే రీతిలో ఉన్న నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు ఏదోలా ఈ రోడ్డు వేసి ప్రజల మన్ననలు పొందే ప్రయత్నం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత టిడిపి ప్రభుత్వం హయాంలో పేట మెయిన్ రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయించి విస్తరణ పనులు చేపట్టారు. అయితే చిల్లర వర్తకులు కోర్టును ఆశ్రయించడంతో విస్తరణ పనులు నిలిచిపోయాయి. అయితే మళ్లీ ఆ విస్తరణ పనులు ప్రారంభించే విషయమై మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పెద్దగా పట్టించుకోలేదు. దీంతో 2019 ఎన్నికల్లో మెయిన్ రోడ్డు విస్తరణ చేయలేదన్న ఆక్రోషంతో ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా కొంతమంది ఓటు వేసినట్టు తెలిసింది. ఈ విషయాన్ని గ్రహించిన మాజీ ఎమ్మెల్యే వంగలపూడి ప్రజల మన్నల్ని పొందే ప్రయత్నంలో భాగంగా మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టాలని సుమారు మూడు నెలల క్రితం టిడిపి కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున గౌతమ్ జంక్షన్ నుండి వై జంక్షన్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఆ సమయంలో మాజీ ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ తాను 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అయిన మరుక్షణం మెయిన్ రోడ్డు విస్తరణ పనులు మొదలు పెడతానని ఇది పాయకరావుపేటకు ఇచ్చే నా తొలి హామీ అని అన్నారు. ఇటీవల వైసిపి నాయకులు కూడా మెయిన్ రోడ్డు విస్తరణపై దృష్టిపెట్టారు. అయితే మెయిన్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులు తొలగించడంలో కాలయాపన చేస్తూ కాలం గడిపేస్తున్నారు. ప్రస్తుతం మెయిన్ రోడ్డు పూర్తి గోతులతో అధ్వానంగా తయారైంది. దీంతో ప్రజల్లో తిరుగుబాటు మొదలై విస్తరణపై ప్రజల నుండి ఒత్తిడి మొదలైంది. చివరకు మెయిన్ రోడ్డు విస్తరణ జరగకపోతే అధికార పార్టీకి 2024 ఎన్నికల్లో బుద్ధి చెప్పే స్థాయిలో ప్రజల ఆలోచన ధోరణి మారింది. ప్రజల నాడి పసిగట్టిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఎలాగైనా మెయిన్ రోడ్ వేయాలని కృత నిశ్చయంతో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న కోర్టు అడ్డంకులు తొలగించి సాధ్యమైనంత తొందరలో మెయిన్ రోడ్డు వేయాల్సిందే లేకపోతే 2024 ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీకి ప్రజల ఓట్ల రూపంలో బుద్ధి చెప్పే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి. అధికార పార్టీ మెయిన్ రోడ్డు విస్తరణ చేయకపోతే తెలుగుదేశం పార్టీ ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి మెయిన్ రోడ్డు విస్తరణ విషయంలో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుంది. మెయిన్ రోడ్డు విస్తరణ క్రెడిట్ ఏ పార్టీ ఖాతాలో పడుతుందో వేచి చూడాలి. ప్రస్తుతం పాయకరావుపేట మెయిన్ రోడ్డు మీదే వాడి వేడిగా ఇటు ప్రజల్లోనూ అటు రాజకీయ నాయకుల్లోను చర్చ జరుగుతోంది.

# వివాహ వేడుకల్లో సందడి చేసిన గంటా

భీమునిపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మాజీమంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ నేత గంటా శ్రీనివాసరావు భీమిలిలో జరిగిన ఒక వివాహ వేడుకలో పాల్గొని సందడి చేసారు. గిడుతూరి శ్రీనివాసరావు సోదరుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక పార్టీ నాయకులతో ముచ్చటించి కొంతసమయం గడిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ చిక్కాల విజయ్‌బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఎన్.స్వామి, నాయకులు కారి అప్పారావు, సుధాకర్, ఎల్లమ్మ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, పాసి త్రినాద్ కుమార్, సిద్దార్థ వర్మరాజు, కొక్కిరి అప్పన్న, రాజగిరి రమణ, వాడమొదలు సత్యారావు, అప్పికొండ నూకరాజు, వియ్యపు పోతురాజు, కందుల సుందర్ రావు, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, మురళి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కొంకి వీధి సమస్యలపై టిడిపి ఇన్‌చార్జ్‌కు వినతి

భీమునిపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ మూడో వార్డులో కొంకి వీధిలో 60 ఏళ్లుగా నివాసముంటున్న ఇళ్లను ఖాళీ చేయాలని ఆ స్థలం మేము కొనుక్కున్నామని తక్షణమే ఖాళీ చేయాలని కిరాయి రౌడీలతో భయభ్రాంతులకు గురి చేయడం వలన కొంకి వీధి గ్రామ ప్రజలు లిఖితపూర్వకంగా భీమిలి నియోజక వర్గం టిడిపి ఇన్‌చార్జికి వినతిపత్రం ఇస్తూ వారి సమస్యలను తెలియజేయడం జరిగింది. దానికి భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు స్పందిస్తూ పరిష్కార మార్గమై అధికారులతో మాట్లాడతానని భరోసానిస్తూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మూడో వార్డు తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు కనకల వెంకట్రావు కనకల శివ కనకల శ్రీను తదితర నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# హైవేపై మృత్యుఘోష

**-వెంకోజిపాలెం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం -అక్కడికక్కడే ముగ్గురు యువకుల మృతి -అతివేగమా లేదా భారీ వాహనం ఢీకొట్టిందా..? -ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు -సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీసీపీ సుమిత్ సునీల్ -తల్లిదండ్రులకు తీరని శోకం -విశాఖలో విషాద ఛాయలు**

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని వెంకోజిపాలెం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాద సంఘటన చోటు చేసు కుంది. ఈ సంఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల సమాచారం మేరకు ఎండాడ, రాజీవ్ నగర్‌కు చెందిన పీతల సాయి(21), ఇప్పిలి దుర్గాప్రసాద్(21), రొంగలి గోపి(24) స్నేహితులు ఎండాడలో ముగ్గురు పక్కపక్కనే ఉండే నివసించే వాళ్ళు గురువారం అర్ధరాత్రి 1.30 నుండి 2 గంటల మధ్యలో పీతల సాయికి చెందిన ద్విచక్రవాహనంపై ముగ్గురు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జాతీయ రహదారిపై మద్దిలపాలెం వైపు ప్రయాణిస్తున్నారు. సరిగ్గా వెంకోజీపాలెం జంక్షన్‌కు చేరుకొనే సరికి ఘోర రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు. ఈ ప్రమాదంలో యువకులకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు జాతీయ రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి. సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకొన్న ఎంవిపి పోలీసులు మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. రాత్రి బయటకు వెళ్లిన తమ పిల్లలు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారన్న వార్త విన్న మృతుల కుటుంబ సభ్యులు ఒక్క సారిగా షాక్ కు గురై కన్నీరుపెట్టారు.

**అతి వేగమా లేదా భారీ వాహనం ఢీ కొట్టిందా..?**

వెంకోజీపాలెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. యువకులు అతి వేగంగా ప్రయాణించినప్పుడు వాహనం అదుపు తప్పి పల్టీలు కొట్టినప్పుడు ప్రమాదం సంభవించి ఉండొచ్చని కొందరు..? వెనుక నుండి భారీ వాహన ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగిందని మరి కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ముగ్గురు అర్ధరాత్రి ఎందుకు బయట తిరుగుతున్నారు? ఏ పని మీద వచ్చారో? తెలియాల్సి ఉంది. ముగ్గురులో బైకు నడుపుతున్నడి ఎవరో కూడా గుర్తించాల్సి ఉంది. మృతులలో ఇద్దరు మద్యం సేవించినట్టు తెలుస్తుంది. దీనిపై ఆరా తీసేందుకు శుక్రవారం సంఘటన స్థలానికి నగర డిసిపి గరుడ సుమిత్ చేరుకొన్నారు. సిసి టివి ఫుటేజ్‌లను పరిశీలించాలని, యువకులు బైకు అదుపుతప్పడం వల్ల మృతి చెందారా? లేక ఏదైనా భారీ వాహనం వెనుక నుంచి ఢీకొనడం వలన చనిపోయారా అన్నది లోతుగా దర్యాప్తు చేయాలని కింది స్థాయి అధికారులను ఆదేశించారు. సంఘటనా స్థలిని పరిశీలించిన వారిలో డీసీపీ సుమిత్ తో పాటు ఎడిషనల్ డిసిపి ఆరిఫుల్ల, ద్వారకా జోన్ ఇన్చార్జి ఏసిపి బాపూజీ, నగర ట్రాఫిక్ ఏసిపి కుమారస్వామి, ఎంవిపి ట్రాఫిక్, లాండ్ ఆర్డర్ సిఐలు మల్లీశ్వరరావు, ప్రసాద్‌లు పాల్గొన్నారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి ఎంవిపి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బీచ్ రోడ్డులోని ప్రజా మరుగుదొడ్లను మెరుగుపరచండి : జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు

విశాఖపట్నం, ఫిబ్రవరి10 ప్రభాతవార్త

బీచ్ రోడ్‌లో ఉన్న ప్రజా మరుగుదొడ్లను మెరుగుపరచాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు ఇంజ నీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ పరిధిలోని సిరిపురం జంక్షన్ నుండి ఆర్కే బీచ్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మార్చి నెలలో రెండు ఇంటర్నేషనల్ సదస్సులు జరగనున్నందున దేశ విదేశాల నుండి అతిథులు విచ్చేయుచున్న దృష్ట్యా వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నగర సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని, ముఖ్యంగా పారిశుద్ధ్యం, నగర సుందరీకరణ, ఇంజ నీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీచ్ రోడ్‌లో ఉన్న ప్రజా మరుగుదొడ్లను మెరుగుపరిచి శుభ్రంగా ఉండేటట్లు చూడాలని, ముఖ్యంగా సిరిపురం జంక్షన్ నుంచి వైఎంసిఏ వరకు పచ్చదనాన్ని పెంపొందించడంతోపాటు చెట్లను ట్రిమ్మింగ్ చేయడం, గోడలకు పెయింటింగ్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఫుట్ పాత్‌లపై ఆక్రమణలు లేకుండా చూడాలని, రోడ్డు పక్కన ఉన్న దుకాణాదారులు వ్యర్థాలను డస్ట్‌బిన్లలో వేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డా.కెఎస్ఎల్జి శాస్త్రి, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, కార్య నిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ప్రారంభం వాయిదా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ప్రారంభ కార్యక్రమం వాయిదా పడినట్టు నగర పోలీస్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు అన్నీ ఏక కాలంలో ప్రారంభం చేయాలన్న ఉద్దేశంతో నగరంలో పూర్తయిన టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ప్రారంభ కార్యక్రమం వాయిదా పడినట్టు పేర్కొన్నారు. టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ప్రారంభ వివరాలను త్వరలోనే తెలియజేస్తామని స్పష్టం చేశారు.

## డప్పు కొట్టి చెపుతున్న టీడీపీదే విజయం : సంధ్యారాణి



**సాలూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ 21 వ వార్డు గొల్ల వీధిలో జగన్ ప్రభుత్వ పాలనలో "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమం టిడిపి నాయకుడు బందాపు సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. శుక్రవారం ఉదయం పోలీట్ బ్యూరో సభ్యులు సంధ్యారాణి టిడిపి శ్రేణులతో అక్కడికి చేరుకోగా ఆమెకు మేళతాళాలతో, పసుపు కుంకుమలతో, చీరసారేలతో, పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి హారతులు ఇస్తూ, తిలకం దిద్దుతూ, పూలదండలు వేసి ఆశీర్వదించారు. సంధ్యారాణి సరదాగా డప్పు కొడుతూ అక్కడ వారిలో జోష్ నింపారు. అనంతరం వార్డు పర్య టనలో భాగంగా మహిళలు వచ్చి మునుపెన్నడూ లేని విధంగా చెత్త పన్నులు వలన, పెరిగిన ధరల వలన నానా ఇబ్బందులు పడుతున్నామని ఆమెకు తెలియజే శా రు. బందాపు. సీతమ్మ మాట్లాడుతు కౌన్సిలర్ గా గెలిచి ప్రజలకు ఏమీ చేయ లేకపోతున్నానని బాధపడుతున్నానని, నాకు వార్డులో ఏ సమాచారం ఇవ్వకుండా వాలంటీర్‌తో చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, ప్రజల కష్టాలు తీరుతాయని సంధ్యారాణి భరోసా కల్పించారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్, అల్లు. అప్పయమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా, గంజాయిపై ఉక్కు పాదం

### – ఎస్ఈబి సిఐ ధర్మారావు



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
నాటుసారా, గంజాయి తయారీ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని అలాగే గట్టి నిఘా ఉంచామని ఎస్.కోట ఎస్ఈబి సిఐ ఎస్. ధర్మారావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన 'ప్రభాతవార్త'తోమాట్లాడుతూ 2022 జనవరి నెల నుంచి డిసెంబర్ వరకు ఎస్ కోట ఎస్ఈబి పరిధిలో ఉన్న ఎస్ కోట, జామి మండలాల్లో ఆలాగే ఇతర వివిధ కేసులుకు సంబంధించి మొత్తం 109 కేసులు నమోదయ్యాయని, ఈకేసులలో 56 మందిని అరెస్టు చేశామని ఆయన తెలిపారు. 10,800 లీటర్ల నాటుసారా తయారీకి సంబంధించి ఊటను ద్వంసం చేశామన్నారు. 347 లీటర్ల నాటుసారాను పట్టుకుని సీజ్ చేశామన్నారు. 33.98 కేజీల గంజాయిని సీజ్ చేశామన్నారు. ఆలాగే అక్రమ బెల్ట్ షాపులు ఏర్పాటు, రవాణాకు సంబంధించి 286 మద్యం సీసాలును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. నాటు సారా, గంజాయి, తయారీ రవాణా అలాగే అక్రమ బెల్ట్ షాపులు ఏర్పాటుపై ఎస్ఈబి పరదిలో నున్న అన్ని గ్రామాల్లో ప్రస్తుతం గట్టి నిఘా ఉంచామన్నారు. అల్లూరిసీతారామరాజు జిల్లా అరుకు, అనంతగిరి ఏజెన్సీ ప్రాంతాల్లో నుంచి నాటుసారా, గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏజెన్సీ ముఖద్వారం మైన బొడ్డవర ప్రాంతంలో ఎప్పటికప్పుడు గట్టినిఘా ఉంచి విశృతంగా వాహనాలు తనిఖీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక నాటుసారా, మద్యం సేవించడం వలన కలిగే అనర్థాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబాలు వీదినపడడం, మానసిక ఆందోళన లాంటివి ఏవిధంగా చోటుచేసుకుంటున్నాయో వివరించేందుకు ఎస్ఈబి ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో 'పరివర్తన' కార్యక్రమాలు నిర్వహించేమన్నారు. ప్రస్తుతం స్కూల్, కళాశాలలో 'మత్తుపధార్థాలు మాధకద్రవ్యాలు" వలన జరిగే నష్టాలు, కష్టాలు, అనార్థాలు, ఆత్మహత్యలు గురించి కూడా విద్యార్థులుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాటుసారా, మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చెడుమార్గాలకు మరింత దూరంగా ఉండాలని ఎస్ఈబి సీఐ ధర్మారావు తెలిపారు.

## నిరుపేదలకు అండగా వైఎస్ఆర్ భీమా



**గుర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
నిరుపేదలకు అండగా వైఎస్ఆర్ భీమా అండగా ఉంటుదని వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు తెలిపారు. శుక్రవారం గూడెం గ్రామంలో వైఎస్సార్ భీమా నగదును బాధిత కుటుంబానికి వైస్ ఎంపిపి తోట, గ్రామ సర్పంచ్ యజ్జపురపు లక్ష్మణ రావులు అందజేశారు. గ్రామానికి చెందిన సూర్యనారాయణ ఇటీవల మృతి చెందడంతో లక్ష రూపాయల భీమా మంజూరైంది. ఈమేరకు తక్షణ సహాయం కింద మృతుని భార్య సీతమ్మకి 10 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ వైసీపీ హాయాంలో ప్రజలకు అన్నివిధాలుగా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సూర్యారావు, సూర్య నారాయణ రమణ తదితరులు పాల్గొన్నారు.

## చెలరేగుతున్న పిచ్చికుక్కలు.. భయాందోళనలో ప్రజలు



**పాచిపెంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
పార్వతీపురం మన్యం జిల్లా పాచి పెంట మండల కేంద్రంలో పిచ్చికుక్కల స్వైర విహారంతో ప్రజలు భయభ్రాంతు లవుతున్నారు. అఖిల భారత మహిళా సంఘం సిఐటియు ఆధ్వర్యంలో శుక్ర వారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా సంఘం నాయకులు కాల సత్యవతి, సిహెచ్ సౌజన్య, కె. లక్ష్మి, జి. అప్పలనరస మాట్లాడుతూ పాచిపెంట మండల కేంద్రంలో సుమారు 150 పైగా కుక్కలు ఉన్నాయని దీనివలన చిన్న పిల్లలు అంగన్వాడి సెంటర్‌కి వెళ్ళడానికి భయపడుతు న్నారని వారన్నారు. ఆడవాళ్లు కొళాయికి వెళ్ళడానికి భయపడుతున్నారని అలాగే ఆఫీసుకు వెళ్లడానికి, స్కూల్‌కు వెళ్లడానికి కూడా విద్యార్థులు భయపడుతున్నారని, మూడు రోజుల క్రితం దాదాపు 18 మంది ప్రజలకు దీని వలన ప్రజలు మరింత భయభ్రాంతులవుతున్నారని అధికారులు చర్యలు చేపట్టి ఈ కుక్కలను వేరే ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని దీనివలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు జిల్లా కలెక్టర్ దీనిపైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. నాలుగు రోజుల క్రితం దాదాపు 18 మందికి కుక్కలు కరిచాయని అదేవిధంగా సంతల్లో వచ్చినటువంటి గిరిజనులు కూడా కరుస్తున్నాయని ప్రభుత్వాధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి ఈ ప్రాంతంలో కుక్కలను వేరే ప్రాంతానికి తరలించే పని చేపట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## అమరావతిని, పోలవరాన్ని నాశనం చేసిన జగన్



**కొత్తవలస (ఎల్.కోట), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
అమరావతిని, పోలవరాన్ని నాశనం చేసిన జగన్ నాశనం చేసారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆరోపిం చారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏపీ రాజధాని అంశాన్ని వైసీపీ ఎంపి నిజయసాయిరెడ్డి పార్లమెంట్ సమావేశంలో లేవనెత్తగా, దీనికి స్పందించిన కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని సెక్షన్ 5, 6 ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఏర్పాటైందని తేల్చి చెప్పిందని అన్నారు. అదేవిధంగా జగన్మోహన్‌రెడ్డి మన దేశ అత్యున్నత న్యాయస్థానం మీద గానీ, రాజ్యాంగం మీద గానీ గౌరవం, నమ్మకం గానీ లేదన్నారు. వాటి విలువలు కూడా తెలియదు. కాబట్టే దేశోన్నత ధర్మాసనాలైన సుప్రీంకోర్ట్, హైకోర్టులు ఎన్నిసార్లు మొట్టికాయలు, చీవాట్లు పెట్టినప్పటికీ తిట్లు తినడం తప్పా, పనికిరాని, పనికిమాలిన సలహాదారులు మాటలు వింటూ, గందరగోళం సృష్టిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతినేలా 2020 సంవత్సరంలో మూడు రాజధానుల బిల్లును తెచ్చి ఇటు అమరావతి రాజధాని ప్రజలను, రైతులను మరియు అటు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను, రైతులను, మరి ముఖ్యంగా రాజధాని మహిళా రైతులను ఇబ్బంది పెట్టడము, భయాందోళనకు గురిచేస్తూ, వారి మీద అక్రమకేసులు బనాయించడం, వారిని మానసికంగా వేధించడమే కాకుండా ఒక సైకో మాదిరిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను దుర్మార్గముగా బాధ పెడుతు న్నాడన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ కూడా లిసైకో పోవాలి... సైకిల్ రావాలి... అని ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు. సంపద సృష్టించే అమరావతిని, పోలవరాన్ని నాశనం చేసిన సీఎం జగన్ రెడ్డిని మరల రాష్ట్ర ప్రజలు నమ్మి మోసపోరని తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్, లక్కవరపుకోట మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, వైస్ సర్పంచ్ కొట్టాన శ్రీను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టాన కృష్ణ, నిరుజోగి అమ్మతల్లి నాయుడు, కోళ్ల రామునాయుడు, జాగరపు ఆదినారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తోపటల్లి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ తోటపల్లి దేవాలయాన్ని సంద ర్శించారు. గతంలో పిలిచినప్పుడు రాలేకపోయానని ఎంతో ప్రాముఖ్యం ఉన్న గుడి శిధిలావ్థలో ఉన్నందుకు ఆవేదన వ్యక్తం చేశారు. పున:నిర్మాణానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

## ప్రెస్ క్లబ్ నిర్వహణకు నూతన కార్యవర్గం ఎన్నిక

### భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించిన సభ్యులు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
విజయనగరం ప్రెస్ క్లబ్ కార్య కలాపాల నిర్వహణకు సంబంధించిన తాత్కాలిక నూతన కార్యవర్గం ఎంపిక ప్రక్రియ శుక్రవారం జరిగింది. పట్టణ పరిధిలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్, చిన్న మధ్య తరహా పత్రికల విలేకరులు, వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లు, లోకల్ కేబుల్ టీవీ ఛానెళ్ల కేటగిరీల నుంచి 21 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గాన్ని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశాల మేరకు స్థానిక నెహ్రూ యువ కేంద్ర భవనంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ భవిష్యత్తు కార్యాచరణపై సభ్యులందరూ సుదీర్ఘంగా చర్చించారు. ప్రెస్ క్లబ్ కార్యకలపాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, వీలైనంత త్వరగా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సమన్వయంతో ముందకెళ్లాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. మీడియా మిత్రులకు అన్ని విధాలా అండగా ఉంటూ, సంక్షేమ సహాయ సహకారాలు అందించే విషయంలో అందరూ కలిసి కట్టుగా ముందుకెళ్లాలని తీర్మానించుకున్నారు. ఆరు నెలల పాటు తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటైన నూతన కార్యవర్గం అన్ని వర్గాల వారినీ కలుపుకుంటూ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని మూకుమ్మడి ప్రకటన చేశారు. స్నేహ పూర్వక వాతావరణంలో అందరం కలిసి కట్టుగా ముందుకెళ్లి ప్రెస్ క్లబ్ ద్వారా మీడియా మిత్రులందరికీ అండగా నిలవాలని తీర్మానించుకున్నారు. ఇప్పటి వరకు బాధ్యతగా వ్యవహరించి ప్రెస్ క్లబ్ వ్యవహారాలను సజావుగా నిర్వహించిన అడ్ హాక్ కమిటీ సభ్యులకు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారికి సభ్యులంతా కరతాల ధ్వనులతో అభినందనలు తెలిపారు. ఈ సమా వేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి. రమేష్‌తో పాటు ఏపీఆర్వో డి. నారాయణ రావు, ఏవీఎస్ సత్యనారాయణరావు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్యతరహా పత్రికలు, పీరియాడికల్స్ నుంచి పలువురు జర్నలిస్టులు, కెమెరా మెన్లు, ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం సభ్యులు వీరే :**

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో సభ్యులుగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా, మధ్య చిన్న తరహా పత్రికలు, పీరియాడికల్స్ నుంచి ప్రతినిధులను ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో పి.ఎస్.ఎస్.వి. శివ ప్రసాద్, బూరాడ శ్రీనివాస్, ఎం.ఎం.ఎల్. నాయుడు, వి. వెంకట జగన్నాథం, కె. శేఖర్, కె. రమేష్‌నాయుడు, బీజీఆర్ పాత్రో, వీఎం పాత్రో, బి. శ్రీనివాస్, ఎ. సూరిబాబు, కె. శ్రీనివాసులు, పంచాది అప్పారావు, అవనాపు సత్యనారాయణ, వీఎంకె లక్ష్మణ రావు, ఎం. ఎస్. ఎన్. రాజు, జయరాజు, రవి చంద్రశేఖర్, గొర్లె సూరిబాబు, కరీం, ఈశ్వర్, డి. సత్యనారాయణ ఉన్నారు. ఈ మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి. రమేష్ పేర్లను ప్రకటించారు.

## జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్‌గా వెంకటసుబ్బయ్య బాధ్యతలు స్వీకరణ



**విజయనగరం (ప్రభాత వార్త) :**
జవహర్ లాల్ నెహ్రు సాంకేతిక విశ్వ విద్యాలయం గురజాడ నూతన వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్. కె. వెంకట సుబ్బయ్య శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. యూనివర్సిటీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని, అందరి సహాయ సహకారాలతో యూనివర్సిటీని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తానని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రొఫెసర్ కె. వెంకట సుబ్బయ్య విశాఖలోని ఆంధ్రాయూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయనను యూనివర్శిటీ రిజిష్టర్ స్వామినాయుడు, అధ్యాపకులు అభినందించారు.

## ఉపాధ్యాయులు బోధనకే పరిమితం కావాలి



**కురుపాం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
తరగతి గదిలో దేవాలయాలుగా భావించిన ఉపాధ్యాయులకు బాదునికే పరిమితం చేయాలని ఉత్తరాంధ్ర ఉపా ధ్యాయ ఎపిటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపటి రఘువర్మ అన్నారు. శుక్ర వారం కురుపాం వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యా యులకు భయాందోళన కలిగే విధంగా నేటి ప్రిన్సిపల్ సెక్రెటరీ వ్యవహరిస్తున్నారని ఇది ఉపాధ్యా యులపై కక్ష సాధించే చర్యేనని ఆయన అన్నారు. ఒకటవ తరగతి నుంచి ఓఎంఆర్ షీట్స్ పేరున విద్యార్థులకు భారం మోపి వాతావరణము సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. విభజించు పాలించే విధంగా ఉపాధ్యాయుల యూనియన్లను రెండు ముక్కలుగా చేస్తున్న ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. జీవో నెంబర్ ఒకటిపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా సమాధానం చెప్పారు. ఆయనతో పాటు ఏపీటీఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్రపు మహేష్, ఏపీటీఫ్ జిలా కార్యదర్శి బాలకృష్ణ పాల్గొన్నారు.

## జాతీయ సైక్లింగ్ పోటీలకు గణేష్



**గరివిడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
అఖిల భారత విశ్వవద్యాలయ స్థాయి సైక్లింగ్ పోటీలకు శ్రీరాంనగర్ ఎస్.డి.ఎస్. స్వయంప్రతిపత్తి కళాశాలకు చెందిన డి. గణేష్ అనే విద్యార్థి ఎంపికయ్యారు. ఈ నెల 14 నుంచి 17 వరకు మహరాష్ట్ర, ఔరంగాబాద్ విశ్వవిద్యాల యంలో జరిగే సైక్లింగ్ పోటీల్లో గణేష్ పాల్గొనున్నారు. జాతీయ యూనివర్సిటీ లెవెల్ సైక్లింగ్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థి పాల్గొనుండడంతో కళాశాల కార్యదర్శి టి. కమలాకరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ప్రసన్నలక్ష్మి, వ్యాయామ అధ్యాపకులు ఎం. భానుమూర్తి, బి. శ్రీను, వైస్ ప్రిన్సిపాల్ జె. సత్యనారాయణలు హర్షం వ్యక్తం చేసి గణేష్‌ని అభినందించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**బొబ్బిలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
మండలంలోని ఎం. బూర్జివలసలో ఎంపీడీఓ అల్లు బాస్కరరావు ముందుగా పాఠశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పనులు పరిశీలించి హాజరు పట్టీ వివరాలు అడిడి తెలుసుకున్నారు. పనికి అందరూ తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు. దొంగ మస్తర్లు వేస్తే ఉపేక్షించబోనని హెచ్చ రించారు. అనంతరం చెత్త సేకరణ కేంద్రాలు పరిశీలించారు. సచివాలయ హాజరు పట్టీ పరిశీలిం చారు. విధులకు సక్రమంగా అందరూ హాజరవుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తప్పనిసరిగా పాటించాలి



**కురుపాం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
ఎన్నికల కమిషనర్ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రకటించడంతో కోడ్ తప్పనిసరిగా పాటించాలని కురుపాం తహశీల్దార్ రమేష్ అన్నారు. శుక్ర వారం కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న రాజకీయ నాయకుల ఫోటోలను తొలగించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో కోడ్ పాటించాలని ఆయన ఆదేశించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
శనివారం, 11 ఫిబ్రవరి 2023

## ఆనంద్‌కుమార్‌కు టీడీపీ అధిష్టానం భరోసా ఇవ్వాలి

### – నెల్లిమర్ల మండల నాయకుల తీర్మానం – ఆనంద్‌కు వెన్నంటి ఉంటామని ప్రకటన



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
'మా నాయకుడు కడగల ఆనంద్ కుమార్ పార్టీ కోసం లక్షలు ఖర్చు చేశారు. పార్టీని పటిష్టం చేశారు. ఇన్నాళ్లు కార్య కర్తలకు అండగా నిలిచారు. ఇన్‌చార్జ్ కోసం ఎంతో ఆశగా ఎదురుచూశారు. కాని అధిష్టానం మరో వ్యక్తికి కట్టబెట్టింది. అధిష్టానం నిర్ణయాన్ని మేం తప్పుపట్టడం లేదు. ఆ నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం. కానీ ఆనంద్‌కుమార్ సేవలను అధిష్టానం గుర్తించలేదు. అధిష్టానం భరోసా ఇవ్వాలి' అంటూ నెల్లిమర్ల మండల టిడిపి నాయకులు తీర్మానం చేశారు. టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా కర్రోతు బంగార్రాజును అధిష్టానం ప్రకటించిన దృష్టా గత వారం రోజులుగా నియోజక వర్గంలో వాడి వేడి చర్చలు జరగుతున్నాయి. ఇందులో భాగంగా నెల్లిమర్ల మండల నాయకులు, ప్రధానంగా ఆనంద్‌కుమార్, సువ్వాడ రవిశేఖర్ అభిమానులు విజయనగరంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆవేదనతో ఉన్న ఆనంద్‌కుమార్‌ను కలుసుకున్నారు. ఆయనకు అండగా నిలవాలని నిర్ణయించుకుని తీర్మానం చేశారు. ఇన్నాళ్లు మా కోసం ఆనంద్‌కుమార్ అండగా ఉన్నారు. ఇప్పుడు మేమంతా ఆనంద్‌కోసం అండగా ఉంటాం. ఆయన తీసుకున్న ఏ నిర్ణయానికైనా మేమంతా కట్టుబడి ఉంటాం. ఆయనకు వెన్నంటి ఉంటాం. అంటూ తీర్మానం చేశారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా టిడిపికి పెద్ద దిక్కుగా ఉన్న ఆనంద్‌కుమార్‌కు అధిష్టానం భరోసా ఇవ్వాలంటూ ఏక వాక్యతీర్మానం చేశారు. ఇదే సమ యంలో అధిష్టానం నిర్ణయానుసారం బంగార్రాజును గౌరవిస్తాం. అధిష్టానం నిర్ణయాన్ని గౌరవిస్తాం. మా బాధంతా ఆనంద్‌కుమార్ గురించే అని తీర్మానించారు. ఆ తర్వాత మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడును కలిసి ఆయనకు సానుభూతి వ్యక్తం చేస్తామని నాయకులు ప్రకటిం చారు. ఈ సమావేశంలో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ తనకు అధిష్టానం నుంచి ఆశించినంత గుర్తింపు లభించలేదని, తనను చిన్నచూపుచూసిందని బాధగా ఉందని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా తాను, తన కుటుంబం తెలుగుదేశం పార్టీకి ఎన్నో సేవలు చేశామని, ఇప్పుడు తమకు గుర్తింపు కరువైందన్నారు. కొన్ని సార్లు అవమానాలను కూడా ఎదుర్కొనాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, ఆనంద్‌కుమార్‌కు అండగా ఉంటామని, వెన్నంటి ఉంటామని మండలంలోని అన్ని గ్రామాల నాయకులు ఏకత్రాటిపైకి ప్రకటించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సమా వేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నెల్లిమర్ల నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, బెల్లాన రాజినాయుడు, రెడ్డి వేణు, మహిళా విభాగం నేతలు లెంక హైమావతి, కింతాడ కళావతి, గురాన అసిరినాయుడు తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు 72 పోలింగ్ కేంద్రాలు

### – ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి – జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి స్థానం కోసం మార్చి 13న ఎన్నిక జరుగుతుందని, దీనికోసం జిల్లాలో అదనంగా 8 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి తెలిపారు. జిల్లాలో ఈ ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, దీనికి రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబం ధించి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ తన ఛాంబర్‌లో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. కొన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య 1400 కంటే ఎక్కువగా ఉండటం వల్ల, అదనంగా 8 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో 64 కేంద్రాలు ఉండగా, ఈ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల సంఖ్య 72కు చేరిందని తెలిపారు. రాజాంలో 1, బొబ్బిలిలో 2, విజయనగరంలో 2, శృంగవరపుకోటలో 2, లక్కవరపు కోటలో 1 చొప్పున పోలింగ్ కేంద్రాలు పెరుగుతున్నాయని చెప్పారు. బొబ్బిలి, విజయనగరం, శృంగవరపుకోటల్లో ఒక్కో పోలింగ్ కేంద్రంలో చిన్నపాటి మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ ఎంఎల్‌సి స్థానం ఎన్నికకు సంబంధించి నామినేషన్లు, స్క్రూటినీ, ఉపసంహరణ, లెక్కింపు తదితర ప్రక్రియలన్నీ విశాఖపట్నంలోనే జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. ఓటర్ల జాబితాల్లో తప్పులు దిర్లకుండా, డూప్లికేషన్ లేకుండా ఖచ్చితమైన జాబితాను తయారు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్నిక ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీలన్నీ దీనికి సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్‌ను వివరించారు. ఈ సమావేశంలో వైకాపా, టిడిపి, సిపిఐ, సిపిఎం పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, వివిధ మండలాల తాశీల్దార్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయండి : ఆమ్ ఆద్మీ



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఈ-క్రాప్‌లో నమోదు చేసిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి, చెల్లింపులు జరపాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె. దయా నంద్, కోఆర్డినేటర్ సీర రమేష్‌లు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌ను కోరారు. శుక్రవారం జేసీని ఈమేరకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజులు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించామని ప్రధానంగా పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో కల్లాల వద్ద ధాన్యం బస్తాలతో రైతులు పడిగాపులు పడుతున్నారన్నారు. టార్గెట్ అయిపోయిందంటూ అధికారులు చెబుతుండడంతో రైతులంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం ఇచ్చిన విత్తనాలే వేసి, ఈక్రాప్‌లో నమోదు చేయించుకున్నా కొనుగోలు చేయకపోవడం బాధాకరమన్నారు. స్పందించిన జేసీ రైతుల వద్ద నున్న ధాన్యం కొనుగోలు చేస్తామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. జేసీని కలిసినవారిలో కోకన్వీనర్ రంప సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, యువజన నాయకులు నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగుడిపాలలో ప్రారంభమైన పరస



**వేపాడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
మండలంలోని చినగుడిపాల గ్రామంలో దశాబ్దాల కాలంగా వెలసి ఉన్న శ్రీ పరదేశి మాంబ గ్రామ దేవత తీర్థమహోత్సవం అట్టహాసంగా ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు, రమణమ్మ దంపతులు గ్రామదేవతకు పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపి ఉత్సవాన్ని ప్రారంభిం చారు. అనంతరం గ్రామస్తులందరూ ప్రత్యేక పూజలు జరిపి వారి మెక్కులను తీర్చుకున్నారు. ఈ ఉత్సవం సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా శనివారం నిర్వహించనున్న జిల్లా స్థాయి గుర్రాల పోటీలకు పరిసర గ్రామాల ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని సర్పంచ్ కోరారు.

మత సామరస్యతను చాటుతూ..

# ఘనంగా హజరత్ డేంఖేషా వలీ బాబా 306వ ఉరుసు మహోత్సవం



## – దర్గాను దర్శించిన ప్రముఖులు, భక్తులు – చాదర్, సుగంధ, పూల సమర్పణ – విశ్వ శాంతికై ప్రార్థనలు – వేలాది మందికి అన్న సమారాధన

**విజయనగరం, ఫిబ్రవరి 10 (ప్రభాత వార్త) :**
మత సామరస్యాతకు ప్రతీకగా, కుల మత, ధనిక, పేద తారతమ్యాలకు అతీతంగా, విజయనగర సంస్కృతి, సంప్రదాయ, వారసత్వ సంపదకు చారిత్రక దిక్సూచీలా నిలిచిన హజరత్ సయ్యద్ డేంఖేషా వలీ బాబా(ర.అ.) వారి 306వ ఉరుసు మహోత్సవ వేడుకలు మూడు రోజుల పాటు ఘనంగా జరిగాయి. సూఫీ తపో యజ్ఞ ఋషిలా మెహబూబ్ వలీ (డేంఖషా వలీ బాబా) జీవించిన కాలంలో నేటి విజయనగరం సంస్థానాధీశుల చారిత్రక ప్రస్థానం విజయనగరంలో ప్రారంభమైంది. నాటి 17వ శతాబ్దం నుంచి కోట కూడలి వద్దనున్న దర్గాలో డేంఖషా బాబా వారి ఉరుసు మహోత్సవాలు జరుగుతూ వస్తున్నాయి. అదే క్రమంలో ఈ ఏడాది బాబా వారి 306వ ఉరుసు మహోత్సవ్– 2023 బుధ, గురు, శుక్ర వారాల్లో ఘనంగా జరిగాయి. మూడు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాల్లో అనేక మంది ప్రముఖులు, బాబా భక్తులు, ముస్లిం సోదరులు డేంఖషా బాబా దర్గాను దర్శించుకుని, సూఫీ సంప్రదాయం ప్రకారం చాదర్, గంధ, పూల సమర్పణలు చేశారు.

కాగా తొలి రోజు ప్రారంభమైన ఉరుసు ఉత్సవాల్లో విజయనగర సంస్థానాధీశులు, పూసపాటి గజపతుల వారసుడు, కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతిరాజు బాబా దర్గాను దర్శించి, చాదర్ సమర్పించారు. ఆయన చేతుల మీదుగా తొలిరోజు అన్న సమారాధన ప్రారంభమైంది. అదేవిధంగా రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి, పార్లమెంట్ మాజీ సభ్యురాలు బొత్స ఝాన్సీలక్ష్మీ కూడా బాబా దర్గాను దర్శించి, చాదర్, గంధ సమర్పణ చేశారు. ఈ సందర్భంగా వీరు విశ్వ శాంతికై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రెండో రోజు గురువారం ప్రధాన ఉరుసు మహోత్సవ్‌లో భాగంగా హజరత్ సయ్యద్ డేంఖషా వలీ బాబా వార్కి ఖాదీమ్(వంశ పారంపర్య సేవకులు) కుటుంబీకులైన షేక్ బహుదూర్(ఛోటా) ఇంటి నుంచి సుగంధ చాదర్ సందల్, ఫకీరు మేళాతో భారీ ఊరేగింపుగా జరిగింది. గురువారం అర్ధరాత్రి వరకు జరిగిన ఈ ఉత్సవాల్లో అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. హజరత్ సయ్యద్ ఖాదర్ బాబా దర్గా, దర్బార్ ముతవల్లి(ధర్మకర్త) డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్(ఖలీల్ బాబు), కుమారుడు మహమ్మద్ బాబుతో కలిసి డేంఖషా బాబా దర్గాను దర్శించికుని, ప్రత్యేక చాదర్ సమర్పణ చేశారు.

అదేవిధంగా జనసేన నాయకుడు గురాన అయ్యలు తదితరులు బాబా దర్గాను దర్శించుకుని ప్రార్థనలు చేశారు. మూడో రోజు శుక్రవారం ఉదయం దర్గాలో దివ్య ఖురాన్ పఠనం, సాయంత్రం ఫాతేహా ఖానీ జరిగాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉరుసు ఉత్సవాల్లో వేలాది మంది ప్రజల కొరకు కోట ఎదురుగా ఉన్న బొంకుల దిబ్బ వద్ద భారీ అన్న సమారాధన జరిగింది. విజయనగరం ముస్లిం పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మూడు రోజుల పాటు తమ సంపూర్ణ సహాయ సహకారాలను అందించడంతో ఈ ఉత్సవాలు దిగ్విజయంగా జరిగాయి.





# వివాహం చేసుకున్న వారికి కల్యాణ మస్తు, షాది తోఫా

## – జిల్లాలో 145 జంటలకు 98.45 లక్షల రూపాయల జమ



**విజయనగరం (ప్రభాత వార్త) :**
వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి మొదటి విడతగా జిల్లాలో 145 జంటల ఖాతాల్లో రూ.98.45 లక్షల రూపాయలను జమ చేశారు. గతేడాది అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 మధ్య వివాహాలు చేసుకుని అర్హత ఉన్నవారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. అలాగే ఈ పథకం కింద వివాహం చేసుకుంటే రూ.లక్ష, అదే కులాంతర వివాహం చేసుకున్న వారికి రూ.లక్షా 20 వేలు, దివ్యాంగులకు అయితే ఈ పథకం కింద రూ.1.5 లక్షలు ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందిస్తోంది. గతేడాది అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 మధ్య వివాహాలు చేసుకుని, అర్హత ఉన్న వివిధ వర్గాలకు చెందిన యువతులకు ఆర్థిక సాయాన్ని అందిస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు వైఎస్సార్ కళ్యాణమస్తు.. ముస్లింలకు షాదీ తోఫా పేరుతో పథకం వర్తిస్తుంది. భర్త చనిపోయిన సందర్భంలో వితంతువుకు ప్రబుత్వం మినహాయింపు ఇచ్చింది. ఆడపిల్లకు మొదటి పెళ్లికి మాత్రమే నగదు ప్రోత్సాహం అందుతుంది. పెళ్లి అయిన 60 రోజుల్లోపు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి , జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రత్నం, జిల్లా పంచాయతి అధికారి నిర్మలా దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెండ్

**మక్కువ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
మండలంలో కోన ఎం.పి.యు.పి స్కూల్ పాఠశాలలో ఇటీవల విద్యార్థులు అస్వస్థతకు గురైన సంగతి పాఠకులకు విదితమే. ఈ మేరకు విద్యాశాఖాధికారి ఎస్.డి.వి.రమణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయకుమార్‌ను మరో ఉపాధ్యాయుడు సూరిబాబును సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్యకర్త అయిన గొట్టాపు లక్ష్మిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త మద్యాహ్న భోజన కార్యకర్తను నియమించాలని ఆదేశించారు. ప్రతిరోజు మధ్యాహ్నభోజన పథకం ఉపాధ్యాయులు రుచి చూడాల్సిందిగా జారీ చేశారు. సస్పెండ్ చేసిన ఇద్దరు ఉపాధ్యాయుల స్థానంలో మరో ఇద్దరిని డిప్యుటేషన్ మీద నియమిస్తామని తెలియజేశారు. మండల విద్యాధికారి మల్లేశ్వరరావుకు షోకాజ్ నోటీసులు అందించడం జరిగింది.

### లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్న

# ఆదానికి ఊడిగం చేస్తున్న మోడీ

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు




**విజయనగరం (ప్రభాత వార్త) :**
కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేసి, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, దేశ సంపదను అంబానీ, ఆదానీలకు దోచి పెడుతున్న నరేంద్ర మోడీ విధానాలు దేశానికి అతి ప్రమాదకరమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు ధ్వజమెత్తారు. శుక్రవారం ఉదయం విజయనగరం పెద్ద పోస్టాఫీసు ముందు సిపిఐ జాతీయ, రాష్ట్ర సమితిల పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ అధ్యక్షతన నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు మీడియాలో మాట్లాడుతూ అంబానీ, ఆదానీలకు ఊడిగం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని మండిపడ్డారు. హిండెన్ బర్గ్ ఇచ్చిన రిపోర్టులో ఆదాని దేశ ఆర్థిక అరాచకత్వాన్ని బట్టబయలు చేస్తే మోడీ కనీసం నోరుమెదపడం లేదు సరికదా.. ఆదానికి కాపలాకాయడం దేశం చేసుకున్న దురదృష్టమన్నారు. ఇదేనా దేశం కోసం, ధర్మం కోసం అని మోడీ చెప్పేదన్నారు. ప్రజలు స్వార్జితం బ్యాంకుల్లో దాచుకుంటే మోడీ ఇష్టాను సారంగా కార్పొరేట్లకు లక్షలాది రూపాయలు దోచిపెడుతూ బ్యాంకు గజదొంగలను దేశం దాటింపచేస్తున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం చేస్తున్న మోడీని ప్రశ్నించే దమ్ము రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కి లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదన్నారు. ప్రధాని విశాఖ పర్యటన నేపథ్యంలో విశాఖ కేంద్రంగా ప్రత్యేక జోన్ ఏర్పాటు కానుందని ఓఎస్డీని సైతం నియమించి డిపిఆర్ ఇచ్చి నేటికి రెండు సంవత్సరాలు గడిచినా దాని అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జిల్లా సహాయ కార్యదర్శులు బుగత అశోక్, అలమండ ఆనందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.రంగరాజు, ఎన్.నాగభూషణం, బాయి రమణమ్మ, బుగత పావని, జిల్లా సమితి సభ్యులు పురం అప్పారావు, విశాలాంధ్ర బుక్ హౌస్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం, కార్మికులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో

# వ్యవసాయరంగానికి మొండిచేయి



**పాలకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం ఈ యడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి మొండిచేయి చూపి ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి బుడితి అప్పల నాయుడు విమర్శించారు. శుక్రవారం భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ కార్యాలయమైన హెడ్‌పోస్టాఫీజు ఇన్‌చార్జి పోస్టుమాస్టర్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా బుడితి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలకు గతం కన్నా నిధులను తగ్గించడమే కాకుండా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి నిధులను పూర్తిగా తగ్గించడం గ్రామీణ ఆర్థిక పరిస్థితి క్షీణిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను అదాని వంటి బహుళజాతి సంస్థలకు అప్పగించడానికి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో నిర్మించబడిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడాన్ని ఆంధ్ర ప్రజల త్యాగాలకు గుర్తింపులేకుండా చేయడమేనన్నారు. అదాని ఆస్తులను జాతీయం చేయాలని పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మండల కార్యదర్శి ద్వారపూడి అప్పలనాయుడు, సీతంపేట మండల కార్యదర్శి కోరంగి జగదీష్, భామిని మండల కార్యదర్శి జనార్దనరావు తదితరులున్నారు.

# చిన్నారులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు



**వీరఘట్టం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
చిన్నారులను పనిలో పెట్టుకుంటే ఆయా షాపుల యజమానులపై చర్యలు తప్పవని ఎస్సై ఎం.హరికృష్ణ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా చైల్డ్ లేబర్, దిశ టీం, శిశు సంక్షేమ శాఖ, హెల్త్, రెవెన్యూ శాఖలతో కలిసికట్టుగా ప్రతీ షాపుకి వెళ్లి అవగాహన కల్పించారు. బడిలో ఉండాల్సిన చిన్నారులు షాపులలో పని చేయకూడదని, చట్టరీత్యా నేరమన్నారు. దీనిపై ప్రత్యేక నిఘా వుంటుందని, ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు.

# డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్సీ విక్రాంత్



**పాలకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
పాలకొండ పట్టణంలోని డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చేపడతామని శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ హామీనిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 1,2, 3 వార్డులకు సంబంధించిన ప్రజా ప్రతినిధు విక్రాంత్‌ను కలసి డంపింగ్ యార్డుతో తాము పడుతున్న సమస్యలను విన్నవించారు. దీనిపై స్పందించిన ఎంఎల్‌సి విక్రాంత్ వెంటనే కమిషనర్ సర్వేశ్వరరావును పిలిపించి సమస్య పరిష్కారానికి సూచనలిచ్చారు. ముందుగా ఇక్కడ వున్న చెత్తను తరలించే ఏర్పాటు చేయాలని యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలికంగా రాజాం డంపింగ్ యార్డుకు చెత్తను తరలించేందుకు చర్యలు చేపట్టారు. అలాగే అట్టలి వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# జాతీయ హ్యాండ్ రైటింగ్ పోటీలలో స్టేట్ ఫస్ట్ నందిని



**సాలూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణానికి చెందిన 7వ తరగతి విద్యార్థిని కొల్లి నందిని జాతీయస్థాయిలో హ్యాండ్ రైటింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. జాతీయ హ్యాండ్ రైటింగ్ డే సందర్భంగా ఈ ఏడాది జనవరి 27న దేశవ్యాప్తంగా నేషనల్ బిగ్గెస్ట్ హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్ 2023 పోటీలు నిర్వహించారు. రవీంద్రభారతి పాఠశాలలో చదువుతున్న కొల్లి నందిని పోటీలలో మంచి ప్రతిభ కనపరచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్టు నిర్వాహకులు శుక్రవారం వెల్లడించారు. గతనెల 29న ఆన్ లైన్ లో వివిధ కేటగిరీలలో పోటీలను నిర్వహించగా 6వ తరగతి నుండి 10వ తరగతి విభాగంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. సీనియర్ జర్నలిస్టు కొల్లి రామకృష్ణ కుమార్తె నందిని గత ఏడాది కాలీగ్రఫీ హ్యాండ్ రైటింగ్ అసోసియేషన్ నిర్వహించిన పోటీలలో విజ యనగరం, పార్వతీపురం మన్యం జిల్లా స్థాయిలో తొలిసారిగా ప్రథమ స్థానం సాధించింది. ఆ తర్వాత అదే సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవగా ఈసారి పోటీలలో స్టేట్ ఫస్ట్ సాధించి ప్రసంశలు అందుకుంటోంది. పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# స్విమ్మింగ్ పోటీలకు తేజేశ్వరరావు ఎంపిక



**సంతకవిటి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
మండలంలో సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.తేజేశ్వరరావు అండర్–17వ విభాగంలో ఎంపికైనట్లు హెచ్ఎం వెంకట్రావు తెలిపారు ఈనెల 11 నుంచి 13 వరకు కృష్ణాజిల్లాలో కంకిపాడులో జరగనున్న స్విమ్మింగ్ పోటీల్లో తేజేశ్వరరావు పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ విద్యార్థినికి పట్ల ఉపాధ్యాయులు మహాలక్ష్మి నారాయణబాబు, ఆదినారాయణ, శ్రీనివాసరావు, అప్పలరాజు, సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

# ఖాసాపేటలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



**కొత్తవలస, (ఎల్.కోట), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం లక్కవరపుకోట మండలం లక్కవరపుకోట మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లు నాయుడు ఆధ్వర్యంలో శృంగవరపుకోట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్ "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ 2019 ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి పరిపాలనలో ఈ నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలందరూ కూడా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారంటే కారణం రాష్ట్రంలో పరిశ్రమలు, అభివృద్ధి, యువతకు, ప్రజలకు పనులు లేకపోవడమే మరియు అప్పులే అన్నారు. అందుకే మనమందరము కూడా మరల తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, చంద్రబాబు నాయుడు గారిని సీఎం చేయడము వలన రాష్ట్రంలో పరిశ్రమలు, అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు తెచ్చి, మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. స్థానికులు పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ బస్సు ఛార్జీలు, తదితరలు గురించి ఆమెకు వివరించారు. "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతులకు ధాన్యం కొనుగోలు ఆర్.బి.కె లు ద్వారా చేయడం లేదని, గిట్టుబాటు ధరలు కూడా ఇవ్వడం లేదని చెప్పడము జరిగింది. ఈ కార్యక్రమంలో లక్కవరపుకోట మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, వైస్ సర్పంచ్ కొట్టాన శ్రీను, టీడీపీ సీనియర్ నాయకులు కోళ్ల రామునాయుడు, కొట్టాన కృష్ణ, సి.హెచ్.తులసి, పైడితల్లి నాయుడు మాస్టర్, అక్కిరెడ్డి రమణ, గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనే ధ్యేయంగా వైఎస్ఆర్ ప్రభుత్వం కృషి



**గుర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
సంక్షేమ పాలనే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తుందని, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. సూర్యనారాయణరాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం గుర్ల గ్రామంలో మూడవరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి అక్క చెల్లెమ్మలను, అవ్వ తాతలను,ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రలో పేద ప్రజల కష్టాలను చూసి కరోనా లాంటి అడ్డంకులు వచ్చిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్ళలో 95 శాతం హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని తెలిపే కరపత్రాలను చూపిస్తూ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమణమ్మ, ప్రసాద్, సీతారాం, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధు సూదనరావు, జమ్ము స్వామినాయుడు, వైసిపి నాయకులు చందక రమేష్, వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.


# బొగ్గులదిబ్బలో ఇళ్లు కూల్చివేత



**విజయనగరం (ప్రభాతవార్త) :**
నగరంలోని బొగ్గులదిబ్బలో దళితుల ఇళ్లను శుక్రవారం ప్రభుత్వం అక్రమంగా తొలగిం చింది. ఈ అక్రమ తొలగింపులను సిపిఎం, టిడిపి, జనసేన ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. దీంతో సిపిఎం నాయకులతో పాటు స్థానికులను మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నగరంలో బొగ్గులదిబ్బలో నిరుపేద దళితులు 50 ఏళ్లుగా నివాసముంటున్నారు. ఆ ఇళ్లను అక్రమంగా తొలగించేందుకు మున్సిపల్ అధికారులు శుక్రవారం సిద్ధమయ్యారు. జెసిబితో ఇళ్ల తొలగింపులు చేపట్టారు. దీన్ని సిపిఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు, నాయకులు బి.రమణ ఆధ్వర్యాన స్థానికులు అడ్డుకు న్నారు. జిఒ నంబర్ 225 ప్రకారం నివాసమున్న చోటే పట్టాలు ఇవ్వాలని రెడ్డి శంకరరావు అధికారులను డిమాండ్ చేశారు. అక్రమ తొలగింపులు ఆపి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈలోగా పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న వారిని ఈడ్చు కుంటూ వెళ్లి అరెస్టు చేశారు. రెడ్డి శంకరరావు, బి.రమణతో పాటు టిడిపి మాజీ కౌన్సిలర్ ముద్దాడ చంద్రశేఖర్, నలుగురు స్థానికులను అరెస్టు చేసి, వన్‌టౌన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. రెండు ఇళ్లను జెసిబితో తొలగించారు.

# రక్తహీనత నివారణకు అవగాహన కల్పించాలి

## – జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి జగన్నాధరావు



**వీరఘట్టం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
రక్తహీనత నివారణకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాధరావు అన్నారు. శుక్రవారం మండలంలోని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. సిబ్బంది హాజరు, మందుల లభ్యత తదితర వివరాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనవరి నెలలో మొత్తం 19 ప్రసవాలు జరుగగా 11 ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగాయని వైద్యులు తెలిపారు. దీనిపై డిఎంహెచ్ఓ స్పందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు ఇంకా పెరగాలని ఆదేశించారు. గర్భిణీలు, బాలింతలు, 10 నుంచి 19 సంవత్సరాల బాలికలలో రక్తహీనత నివారణకు కృషి చేయాలని ఆయన సూచించారు. సిడి, నాన్ సిడి సర్వే విస్తృతంగా చేయాలని, బిపి, మధుమేహంపై అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం పక్కాగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలోవైద్యులు డాక్టర్ మానస, డాక్టర్ నితీషా, డెమో వై.యోగేశ్వరరెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగం భవిష్యత్తును మారుస్తుంది

## టీడీపీ యువనేత గొంప



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
చక్కటి విద్య ఉద్యోగం మన భవిష్యత్తు తలరాతలను మారుస్తుందని అందువల్ల ప్రతీ ఒక్కరూ మంచి విద్య నభ్యసించాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు.శుక్రవారం ఎస్.కోటలోని ఆర్కే ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ యువనేత గొంప ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భవిష్యత్‌ను తీర్చిదిద్దేది చదువు ఒక్కటేనని అందరూ చదువుపై దృష్టిపెట్టి తమ లక్ష్యాన్ని చేరువకావాలని తెలిపారు. మంచి ఉద్యోగంతో మీఇంటికి మీరే ఆర్థిక సారధులుగా నిలవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు వివిధ రకాల నైపుణ్యాలు సాఫ్ట్ స్కిల్స్, ఐటి స్కిల్స్‌లో కూడా రాణించాలని క్రీడల్లో కూడా ప్రతిభను కనబరచాలన్నారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని మంచి చదువులతో భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువనేత గొంప తన సొంత నిధులతో పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఎడ్యుకేషనల్ సంస్థ వ్యవస్థాపకుడు ముక్కా రామకృష్ణ, టీడీపీ మండల పార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం,టీడీపీ నాయకులు లాలం అర్జున్, లంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – అర్బన్ పిహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ రవీంద్ర



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**
ఫైలేరియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించా లని నగరపంచాయితీ లోని అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి.రవీంద్ర సూచించారు. ఫైలేరియా నివారణ, నులి పురుగుల నివారణలకు సంబందించిన మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన జరజాపు పేటలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి దోమల వల్ల వస్తుందని, ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం సరఫరా చేసిన నివారణ మాత్రలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే నులిపురుగుల నివారణ మందులను కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నగర పంచాయితీలో 25 వేల మందికి ఈ మాత్రల పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం మంగమ్మ, ఆశ కార్యకర్తలు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# రాజమౌళితో స్టీవెన్ స్పీల్‌బర్గ్ లైవ్ వీడియో

ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ మూవీ ఆర్ఆర్ఆర్ అందరికీ తెలిసిందే. అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సైతం దక్కించుకుంటోంది.. ఇండియానా జోన్స్, జురాసిక్ పార్క్, వంటి భారీ సినిమాలను తెరకెక్కించిన స్టీవెన్ స్పీల్‌బర్గ్





రాజమౌళిపై ప్రశంసలు కురిపించిన సంగతి విదితమే. ఇదిలా ఉండగా తాజాగా వీరిద్దరూ కలిసి ఒక వీడియో లైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పీల్‌బర్గ్ తాజాగా తెరకెక్కించిన ది పాటెల్ మాన్స్ మూవీకి సంబంధించి జరిగిన ఈలైవ్‌లో మరోసారి రాజమౌళిని ప్రశంసించారు. వీరిద్దరి వీడియో లైవ్‌ను శుక్రవారం రాత్రి యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు. ఇందులో ఆర్ఆర్ఆర్ మూవీ అద్భుతంగా ఉందని, నేను ఎంతో ఎంజాయ్ చేశానని రాజమౌళితో స్పీల్‌బర్గ్ పేర్కొన్నారు. దీంతో రాజమౌళి స్పందిస్తూ ఈ వీడియోను ఆపేసి డ్యాన్స్ చేయాలని అన్పిస్తోందని అన్నారు. వీరిద్దరి సంభాషణల వీడియోను ప్రముఖ రిలయెన్స్ ఎంటర్‌టైనర్‌మెంట్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా రిలీజై మంచి వ్యూస్‌ను దక్కించుకుంటోంది.




'అమిగోస్' మూవీ గ్రాండ్ సక్సెస్ సెలబ్రేషన్స్‌లో హీరో నందమూరి కళ్యాణ్‌రామ్, తదితరులు

# 'ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు' కోసం వెయిట్ చేస్తున్నా: గోపీచంద్ మలినేని

యూత్, మెసేజ్ , ఫ్యామిలీ కథా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలి చిన స్టార్ డైరెక్టర్ ఎస్వీకృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం ఆర్గానిక్ మామ, హైబ్రిడ్ అల్లుడు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్, ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై కోనేరు కల్పిన నిర్మిస్తున్న ఈ చిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్ మృణాళిని హీరోహీరోయిన్లుగా నటిస్తు న్నారు.. ఇతర ముఖ్యపాత్రల్లో ప్రముఖ నటీనటులు నటిస్తు న్నారు. ఈచిత్రానికి కృష్ణారెడ్డి మాటల కూడ రాయటం విశేషం.. తుది దశ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈచిత్రానికి సంబంధించిన రెండో లిరికల్ ..నమ్ము కోరా.. సాంగ్ ను విడుదల చేశారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్ర మంలో సి.కల్యాణ్ తనయుడు వరుణ్‌కుమార్ అతిథులకు పుష్పగుచ్ఛం ఇచ్చి వేదిక మీదకు ఆహ్వానించారు.. ముఖ్య అతిథిగా ప్రముఖ దర్శకుడు గోపీచంద్ మలినేని పాల్గొన్నారు.. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడారు.. కృష్ణారెడ్డిగారిసినిమాలు అంటే తెలుగు ప్రేక్షకుల్లో ఒక క్రేజ్ ఉందన్నారు. ఆయన సినిమాలను నేను నెల్లూరులో చదువుకునే రోజుల్లో రిపీట్‌గా చూసేవాడినని అన్నారు. దర్శకుల పేరు



చూసి సినిమాకు వెళ్లే ట్రెండ్‌ను సృష్టించిన అతికొద్ది మందిలో కృష్ణారెడ్డి గారు కూడ ఒకరు అన్నారు. ప్రేక్షకుల మాదిరిగానే నేను కూడా ఈచిత్రం కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఈచిత్రంతో ఎస్వీకృష్ణారెడ్డి గారు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్‌చేసినట్టే అన్నారు. ఈచిత్రం కచ్చితంగా హిట్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్ర మంలో చిత్ర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, చిత్ర దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు.

# విజువల్ వండర్ రిలీజ్ డేట్ ఫిక్స్

శకుంతలగా బ్యూటిఫుల్ హీరోయిన్ సమంత.. దుష్యంత మహరాజుగా దేవ్ మోహన్ నటిస్తున్న పౌరాణిక ప్రేమకథా చిత్రం శాకుంతలం.. ప్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈఎపిక్ లవ్‌స్టోరీ ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14న రిలీజ్ కానుంది.. సినిమా అనేది లార్జర్ దేవ్ లైఫ్‌గా ఉండాలంటూ ప్రతి ఫ్రేమ్‌ను అద్భుతంగా తెరకెక్కించే డైరెక్టర్ గుణ శేఖర్ కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా శాకుంతలంను రూపొందిస్తున్నారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, దిల్‌రాజు సమర్పణలో గుణటీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా త్రీడీ టెక్నాలజీతో తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో శాకుంతలం సినిమా విడుదల కానుంది.. ఈమూవీ ప్రమోషన్స్ పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే రిలీజైన ట్రైలర్, మల్లికా మల్లికా.. సాంగ్ సోషల్‌మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది.. సాయిమాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తున్నారు. డాక్టర్ ఎం.మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, మధుబాల, గౌతమి, ఆదితి బాలన్, అనన్య నాగళ్ల, తదితరులు నటిస్తున్నారు.



# 'సిఎస్ఐ సనాతన్' ట్రైలర్



హీరో ఆది సాయికుమార్ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సిఎస్ఐ సనా తన్ ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. సిఎస్ఐ ఆఫీసర్‌గా ఆది కన్పించనున్నారు. మిషా నారంగ్ హీరోయిన్‌గా నటిం చింది. మర్డర్ మిస్టరీగా శివశంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్నారు. చాగంటి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మార్చి 10న ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నా రు. ట్రైలర్ మొదలవ్వగానే విక్రమ్ చక్రవర్తి అనే కార్పొరేట్ లీడర్ ప్రసంగిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను ఎత్తున నిలబెట్ట టమే తన లక్ష్యం అని చెబుతుంటాడు. ఆ వెంటనే అతను చని పోయి కన్పిస్తాడు.. సనాతన్ ఈ మిస్టరీ మర్డర్‌ను ఇన్వెస్టిగేట్ చేస్తూ అయిదుగురు నింది తులను అరెస్టు చేసి తన శైలిలో విచారణ జరుపు తాడు.. ఒక మహిళ అతను చాలా మంచివాడని చెప్పటం, ఇంకొకరు అతను ఆడవాళ్లతో అసభ్యంగా ప్రవర్తిసా డని చెప్పటం ఇలా చిత్ర విచిత్ర మైన సన్నివేశాల మధ్య ఇన్వెస్టి గేషన్ జరుగుతుంది.. నిజాన్ని అస్సలు ఊహించలేమని హీరో అంటుండగా ఒక ప్రాణానికి ఇంకో ప్రాణం లాంటి పదాలతో ఉత్కంఠ భరితంగా ట్రైలర్ సాగుతుంది.. మార్చి 10న థియే టర్లలో ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రం విజయంపై నిర్మాతలు చాలా నమ్మకంగా ఉన్నారు.

# సిజు విల్సన్ హీరోగా 'పులి'

సిజు విల్సన్ ప్రధానపాత్రలో కాయాదు లోహర్ హీరోయిన్‌గా తెరకెక్కిన మలయాళ యాక్షన్ పీరియడ్ డ్రామా 'పాథోన్‌పదం నూట్టండు' వినయన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం మలయాళంలో బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. ఆల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ సీనియర్ నిర్మాత సిహెచ్ సుధాకర్‌బాబు ఈచిత్రాన్ని పులి అనే టైటిల్‌తో తెలుగులో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కుమంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం



విడుదల తేదీని మేకర్స్ప్రకటించారు. ఫిబ్రవరి 24న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఎస్‌కె రామచంద్రనాయక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో అనూప్ మీనన్, పూనమ్ బజ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.జయచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# విజె సన్నీ హీరోగా నూతన చిత్రం

వినోద ప్రధానమైన చిత్రాలు అందించాలన్న సంకల్పంతో, అభిరుచితో టెక్సాస్‌కు చెందిన ఫుల్ మూన్ ప్రొడక్షన్స్ అనే నూతన సంస్థ చలనచిత్ర ప్రపంచంలో సరికొత్త సంచలనాలు సృష్టించ టానికి సిద్ధమైంది.. అందులో భాగంగా ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై తొలిప్రయ



త్నంగా బిగ్‌బాస్ ఫేం ఏటిఎం వెబ్‌సిరీస్‌తో నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న విజె సన్నీ హీరోగా ఓ చిత్రాన్ని ఫిబ్రవరి 9న గ్రాండ్‌గా షూటింగ్ ప్రారం భించారు. శివన్నారా యణ,శైలజ ప్రియ, సప్తగిరి లేఖ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. రైటర్ సంజయ్ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. వైవిధ్యమైన కథలను చిత్రీకరించటంలో పేరున్న వి.జయ శంకర్ దర్శకత్వ పర్యవేక్షణలో ఒక అద్భుతమైన వినోదాత్మక చిత్రంగా రూపొందనుంది.. ఈసంద ర్భంగా మేకర్స్ మాట్లాడారు.. విజె సన్నీ హీరోగా ఇవాళ మా చిత్రాన్ని ప్రారంభించటం సంతో షంగా ఉందన్నారు. కంటిన్యూ షెడ్యూల్ ఉంటుందన్నారు. సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను, కంప్లీట్ చేయటానికి ప్లాన్ చేశామని అన్నారు. త్వరలో మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. సహనిర్మాతగా వివేక్ కూచిభొట్ల వ్యవహరిస్తున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న ఈచిత్రానికి అతికొద్ది కాలంలోనే రచ యితగా, దర్శకుడిగా, తనదైన ముద్ర వేసుకున్న శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తు న్నారు.. నాగశౌర్య, మాళవిక నాయర్ ఈచిత్రంలో హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. నాగశౌర్య , శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న మూడో సినిమా ఇది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు.. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నాగశౌర్య, మాళవిక నాయర్, దర్శకుడు అవస



రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హీరో నాగశౌర్య మాట్లాడుతూ, 2013లో అవసరాల గారిని కలిశానని, ఆయనకిది మూడో సినిమా అన్నారు. ఆయనతో నాకిది మూడో సినిమా కానీ, నాకు మాత్రం ఇది 23వ చిత్రంగా చెప్పారు. చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన ద్వారానే ప్రేక్షకులకు దగ్గరయ్యానని అననఆనరు. ఇలాంటి సినిమాను మళ్లీ నా జీవితంలో చేయలేనని అన్నారు. ఇది నేను మనస్ఫూర్తిగా చెబుతున్న మాట అని అన్నారు. మేకర్స్‌కు ధన్య వాదాలు అని అన్నారు. కళ్యాణి మాలిక్ మాట్లాడుతూ, శ్రీనివాస్ గారి సినిమా నాదాకా రావటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శ్రీనివాస్‌గారి సినిమాల్లో పాటలు ఏదో తెలియని మ్యాజిక్ చేస్తాయన్నారు. చిత్ర నిర్మాతలు విశ్వప్రసాద్ తనయులు ప్రణవ్ విశ్వప్రసాద్, క్రీతి విశ్వప్రసాద్, మరో నిర్మాత పద్మజ దాసరి తనయులు దాసరి శ్రీనివాస్, దాసరి శ్రీయాస్ యూనిట్‌కు శుభా కాంక్షలు తెలిపారు. పాటల రచయిత భాస్కరభట్ల, లక్ష్మీభూపాల, డిఓపి సునీల్‌కుమార్ నామ తదితరులు పాల్గొన్నారు.

# 'రైటర్ పద్మభూషణ్' టీంకు కన్నడస్టార్ హీరో శివరాజ్‌కుమార్ అభినందన

రైటర్ పద్మభూషణ్ చిత్రం యూనిట్‌ను ప్రముఖ కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ అభినందించారు. సుహాస్ హీరోగా నటించిన హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రైటర్ పద్మభూషణ్.. షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్



బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించారు.. ఫిబ్రవరి 3న ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. తాజాగా కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ ఈచిత్రం యూనిట్‌తోపాటు సుహాస్, దర్శకుడు, నిర్మాతలను అభినందించారు. ఈసినిమాకు చాలా గొప్ప స్పందన వస్తోందన్నారు. ఇంత చక్కని సెన్సిబుల్ సినిమాకు ప్రేక్షకుల నుంచి అంత గొప్ప స్పందన రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. అతి త్వరలోనే సినిమాను చూస్తానని అన్నారు.

# 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'

ప్రేమకథా చిత్రాలు ఎపుడూ సక్సెస్‌ఫుల్ ఫార్ములానే, ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీలను ఆడియెన్స్ ఎపుడూ ఆదరిస్తుంటారు. ఇక కొత్త వాళ్లతో ప్రయోగాలు చేసే సమయంలో అందరూ ప్రేమ కథలనే ఎంచుకుంటారు. ఇపుడు ఇలాంటి ఓ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీతోనే కొత్త హీరోయిన్‌ను పరిచయం చేస్తూ కృష్ణగాడు అంటే ఒక రేంజ్ అనే సినిమాను శ్రీతేజస్ ప్రొడక్షన్స్ ప్రై.లి బ్యానర్‌పై పెట్లా



కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎస్‌కే శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఎన్నో చిత్రాలకు దర్శకత్వం శాఖలో పనిచేసిన రాజేష్ దొండపాటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. రిషినంవ తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరోహీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఈమూవీకి సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాలను యూనిట్ ప్రారంభించింది. ఈక్రమంలో సినిమా ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను డైనమిక్ డైరెక్టర్ వివి వినాయక్ రిలీజ్ చేశారు.. అనంతరం ఆయన యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. సాబు వర్గీస్ సంగీతం అందిస్తున్నారు. రఘు, స్వాతి పొలిచర్ల, సుజాత, వినయ్, మహదేవ్ తదితరులు నటిస్తున్నారు.

## చురుగ్గా కల్వర్టు పనులు



గార, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని బూరవల్లి వద్ద గార చింతాడరోడ్డులో ఆర్అండ్బికి సంబంధించిన రహదారిలో కల్వర్టు మలుపులో ఇరుకుగా ఉండడంతో ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టు మలుపులో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలకు గురౌతున్నారు. అందుకోసం ఈ కల్వర్టును వెడల్పు చేస్తున్నట్లు ఎఇ హరనాధ్ తెలిపారు. శుక్రవారం పనులు పరిశీలించి పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్కు తెలిపారు.

## ఆదిత్య కళాశాలలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్



మందస, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మందస మండలంలో హరిపురం బాలిగాం జంక్షన్లో గల ఆదిత్య కళాశాలలో సచివాలయం సిబ్బందితో ఆధార్ ప్రత్యేక డ్రైవ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి తిరుమలరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల జూనియర్ మరియు డిగ్రీ విద్యార్థులు తమ ఆధార్ కార్డులోని తప్పులను సరిదిద్దుకున్నారు. విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది కల్ప, శ్రావణ్కుమార్, చంద్రశేఖర్తో పాటు జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ ప్రవీణ్, ప్రసాదరావు పాల్గొన్నారు.

## డిటిగా నూతన బాధ్యతలు చేపట్టిన బాణం వెంకటరమణ

కొత్తూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



కొత్తూరు రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహశీల్దార్గా బాణం వెంకటరమణ గురువారం నూతన బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా బాణం వెంకటరమణ గ్రూప్-2లో డిప్యూటీ తహశీల్దార్గా ఎంపిక కావడంతో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఉత్తర్వుల మేరకు మొదటిసారిగా కొత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో ఉప తహశీల్దార్గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ మొదటిసారి డిటిగా బాధ్యతలు చేపట్టిన తనకు ఉన్నతాధికారులు, ప్రజలు, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరుతూ విధి నిర్వహణలో తన వంతు బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఇదివరకు తహశీల్దార్ కార్యాలయంలో డిటిగా పని చేసిన కొప్పల బాలకృష్ణ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం ఎంఎల్ఎస్ గొడౌన్ ఇన్చార్జ్గా బదిలీపై వెళ్లారు.

## కాన్కాస్ట్ బాధితులను ఆదుకునేందుకు సిఎం హామీ



ఆమదాలవలస, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

సిఎం జగన్మోహన్రెడ్డి దూసి కాన్కాస్ట్ కార్మికుల బకాయిలు, అలివెన్సులు, చెల్లింపులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ తెలిపారు. శుక్రవారం వైకాపా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమ మూసివేయడంతో సుమారు 700 మంది కార్మిక కుటుంబాలు పరోక్షంగా వందల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. కార్మికులంతా కలిసి సమస్యలు తన దృష్టికి తెచ్చారని, ఈ విషయంపై గత ఏడాది సెప్టెంబర్లో సిఎం జగన్మోహన్రెడ్డిని కలిసి కార్మికుల దుస్థితిని తెలియజేసి పరిశ్రమను తెరిపించాలని వినతిపత్రాన్ని అందజేశామన్నారు. పరిశ్రమను మూసివేయడానికి ముందు ఆరు నెలలు బకాయిలు, అలవెన్సులు కలిసి సుమారు రూ.10కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. కొద్ది రోజుల్లో కార్మికుల బకాయిలు చెల్లించేందుకు కార్మికశాఖ అధికారులు ఇటీవల తన నివాసంలో చర్చలు జరిపారని వివరించారు. కాన్కాస్ట్ కార్మికులంతా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రుణపడి ఉంటారని అన్నారు. సిఎం జగన్కు కార్మికుల తరపున సువ్వారి గాంధీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేడాడ వైకుంఠరావు, చింతాడ శివకుమార్, పైడి విజయరమణారావు, గురుగుబెల్లి రాజశేఖర్, పి.ఆదినారాయణ, బొడ్డేపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకమండలి సభ్యులుగా లుకులాపు



జలుమూరు/నరసన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలం నడగాం గ్రామానికి చెందిన లుకులాపు గోవింద రావుకు అరసవిల్లి సూర్యనారాయణస్వామి పాలక మండలి సభ్యులుగా నియమించబడినందుకు రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ లుకులాపు రంజిత్కుమార్ శుభాకాంక్షలు తెలి పారు. రాష్ట్రంలో ప్రసిద్ధి ఆలయాల రూపురేఖలు మార్చేం దుకు నిర్ణయించిన క్రమంలో సూర్యనారా యణస్వామి ఆలయానికి మరోసారి పాలక మండలిని నియమించారు. లుకులాపు గోవిందరావు మాట్లాడుతూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు రాష్ట్ర రవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావుకు రుణ పడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తూర్పు కాపు కార్యదర్శి మామిడి విష్ణు, నరసన్నపేట మండల కాపు అధ్యక్ష, కార్యదర్శి కోరుకొండ శాంతారావు, ఎన్ని శ్రీధర్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## మాతలలో ఘనంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి సాగర్ జన్మదిన వేడుకలు



కొత్తూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలోని మాతల గ్రామంలో పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి తనయుడు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ తెదేపా శ్రేణుల నడుమ ఘనంగా జరిగాయి. ఈ మేరకు కలమట సాగర్ కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు టీడీపీ నేతలు శ్రేణులు, అభిమానులు కార్యకర్తలు మాట్లాడుతూ కలమట సాగర్బాబు తన తాత కలమట మోహనరావు తండ్రి వెంకటరమణమూర్తిల వలే రాజకీయాల్లో మంచి పేరుప్రఖ్యాలతు సంపాదించడమే కాకుండా ఉన్నత స్థానానికి ఎదగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అంత కంటే ముందు తండ్రి కలమట వెంకటరమణ తనయుడు సాగర్బాబుకు తన ఆశీర్వాదములు అందించారు. అలాగే ప్రతి ఒక్కరూ సాగర్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ తినిపించడం విశేషం. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి నియోజకవర్గ తెదేపా శ్రేణులు పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

బూర్జ , ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని తుడ్డలి గ్రామంలో ఓ దళిత నిరుపేద కుటుంబానికి చెందిన కె.వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. పాలకొండకు చెందిన కొండబాబు, కనపాక సోదరనాయుడు, మోహన్, రవితో పాటుమరికొంత మంది దాతలు ఉదార స్వభావంతో మృతుని కుటుంబానికి 50వేల రూపాయలు, వస్త్రాలను ఆర్థిక సాయంగా శుక్రవారం అందించారు. ఇంటి యజమాని అకాల మరణంతో ఆ కుటుంబం రోడ్డున పడకుండా దాతలు స్పందించి ఆదుకోవాలని వారు కోరారు. ఆదుకున్న దాతలకు సర్పంచ్ ప్రతినిధి ఎంపిలి గణపతి, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ సహాయకుల ఖాళీల భర్తీకి ధరఖాస్తులు స్వీకరణ

కొత్తూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఐసిడిఎస్ ప్రాజెక్టు కొత్తూరు పరిధిలోని కొత్తూరు, హిరమండలం మండలాల్లోని కుద్దిగాం, కొండరాగోలు అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకుల (ఆయా) పోస్టుల భర్తీకి ఈ నెల 11 తేదీ నుంచ 18వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కొత్తూరు ప్రాజెక్టు శిశు అభివృద్ధి పథక అధికారిణి తులాల విమలారాణి శుక్రవారం స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ మేరకు పైన తెలిపిన గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకుల పోస్టుల కోసం ఆసక్తి మరియు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 18వ తేదీలోగా ధరఖాస్తులు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులు గల అభ్యర్థులు పూర్తి చేసిన ధరఖాస్తులను నేరుగా శిశు అభివృద్ధి పథక అధికారిణి కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఇదిలా ఉండగా కుద్దిగాం (ఓసి), కొండరాగోలు (ఓసి)లుగా కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 21-35 (1-7-2022 నాటికి) నిండి ఉండాలన్నారు. అలాగే నియామకానికి స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలి. విద్యార్హతలుగా కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని సిడిపిఓ విమలారాణి తెలిపారు.

## నౌపడలో పారిశుధ్యం పనులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామంలో శుక్రవారం పారిశుధ్య కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. మురిక కాలువల్లో పారిశుధ్య కార్మికులు పూడికలు తొలగించారు. పంచాయతీ సర్పంచ్ పిలక రవికుమార్రెడ్డి ఆధ్వర్యంలో వీధులను శుభ్రం చేసి కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. ప్రస్తుతం మండలంలో పలు పంచాయతీల్లో ప్రత్యేక పారి శుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో నౌపడలో పారిశుధ్యం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నీలాపు శ్రీనివాస్రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బచ్చల అనంత్కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చుక్కల దుప్పిని వేటాడిన కేసులో ముగ్గురు అరెస్ట్

పాతపట్నం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



పాతపట్నం మండలం పరిధిలో అంతరాబ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద కందకం గట్టు వద్ద నీరు తాగడానికి వచ్చిన చుక్కల దుప్పిని ఉచ్చు వేసిన ఘటనలో ఫారెస్ట్ సిబ్బంది ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వేటాడిన ముగ్గురు వేటగాళ్లు జోగారావు అచ్చుతాపురం, సాద రమేష్ అచ్చుతాపురం, అందాల వెంకటరమణ అంతరాబ గ్రామాలకు చెందిన వారు. ఈ ముగ్గురు 9వ తేదీ రాత్రి సుమారు 9 గంటలకు రాత్రిపూట గస్తీలో ఉన్న పాతపట్నం సెక్షన్ సిబ్బంది, స్ట్రాకింగ్ ఫోర్స్, వెళ్తుండగా చుక్కల దుప్పి ఉచ్చు బిగించిపోయి మరణించినట్టుగా గుర్తించారు. సంఘటన స్థలంలో ఇద్దరు పట్టుబడి ఒకరు పరారైనట్లుగా అటవీశాఖ అధికారులు తెలిపారు. దర్యాప్తులో పట్టుబడినట్టుగా తెలిపారు. ఈ ముగ్గురు నిందితులపై ఫారెస్ట్ రేంజర్ రౌతు రాజశేఖర్ కేసు నమోదు చేసి టెక్కలి కోర్టుకు తరలించారు.

## కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని శ్రీజగన్నాధపురం పంచాయతీ పరిధి పొడుగుపాడు గ్రామంలో వేంచేసియున్న కోదండరామ స్వామి వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహి స్తున్నారు. మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లికృపారాణి దంప తులు శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు వారిచే ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఈమెతో పాటు సర్పంచ్ ప్రతినిధి మరియు వైసీపీ మండలశాఖ కన్వీనర్ నూక సత్యరాజు, సోమేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## శుభ్రపర్చిన మురికి కాలువలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని ప్రకాష్నగర్ కాలనీలో పలు ప్రాంతాల్లో మురికి కాలువలు శుభ్రపర్చాలని కాలనీవాసులు సర్పంచ్ కాళ్ల సంజీవరావుకు పంచాయతీ ఈఓ రఘుపాత్రుని యోగేశ్వరరావుల దృష్టికి తీసుకు వచ్చారు. తక్షణమే స్పందించిన వారిరువురు పారిశుధ్య కార్మికులతో మురికిని తీయించారు. అందుకు కాలనీవాసులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## వినియోగదారులు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



వినియోగదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ కోరారు. శుక్రవారం మండలంలోని నిమ్మాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో శ్రీకాకుళం రీజనల్ మేనేజర్, ఎంపీటీసీ కింజరాపు లలితకుమారి, సర్పంచ్ కింజరాపు సురేష్బాబు, బ్యాంకు సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా పేద బడుగులకు ఒక వరం



పాతపట్నం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాది తోఫా బడుగు, బలహీన వర్గాలకు ఒక వరం వంటిదని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. 2022 సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు వివాహం చేసుకున్న అర్హులైన 4536 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా కింద 38.18 కోట్లు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఆమె ఈ సందర్భంగా పాతపట్నం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వైసిపి శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, కోదూరు సర్పంచ్ పణుకు మోహనరావు, పెద్దపద్మాపురం ఎంపీటీసీ రుషి, లింగాల సంజీవరావు, బెజ్జపల్లి శ్రీధర్, కోరాడ షన్ముఖరావు, ఏనుగుతల సూర్యం, గోకవలస రాము, టీ.సుధాకర్,కనకల రామయ్య, కనకల బైరాగి, కనకల నీలకంఠతో పాటు ప్రదీప్, యువసేన సభ్యులు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## కూలీగా వెళ్లి బిల్డర్గా తిరిగొచ్చిన మక్క మురళీమోహన్కు ఘన స్వాగతం



మందస, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

కృషితో నాస్తి దుర్భిక్షం అంటారు... కష్టపడి పని చేస్తే పేదరికాన్ని రూపుమాపచ్చు అన్నది నిజం చేసి చూపించారు. ఎల్.ఎన్.పేట మండలం ముంగినపాడు గ్రామానికి చెందినమక్క మురళీమోహన్. కుటుంబ బాధ్యతలు నెరవేర్చేందుకు వలస కూలీగా 2002లో తెలంగాణకు వెళ్లిపోయిన మురళీమోహన్. అనతి కాలంలోనే అంచెలంచెలుగా ఎదిగి బిల్డర్గా ఉన్నత స్థానానికి చేరుకున్నారు. 2023 జనవరి 24న మంచిర్యాల జిల్లా తెలంగాణ బిల్డర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లాలో నివాసం ఉంటూ బిల్డర్గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుంచి మన్ననలు అందుకుంటున్నారు. పేదలకు అన్నదానం, పేద విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందించడం, ఆలయాల నిర్మాణానికి విరాళాలు అందిస్తున్నారు. అయితే తాను ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ తాను పుట్టిన గ్రామంపై మాత్రం ప్రేమ మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. కరోనా సమయంలో ఈ వ్యాధి బారిన వారికి ఆయుర్వేదిక్ మందులను అందజేస్తూ తన వారి కోసం ఆరాట పడేవారు. గ్రామంలో ఎవరికైనా అవసరం వస్తే తన వంతు అండగా నిలిచేవారు. అటు వంటి సేవా గుణం ఉన్న మురళీమోహన్కు ఆయన తమ్ముళ్లు నేవీ ఆఫీసర్ శ్రీను, ప్రైవేటు ఉపాధ్యాయుడు రామకృష్ణ గ్రామానికి స్వాగతం పలికారు. మంచిర్యాల జిల్లా తెలంగాణ బిల్డర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా తన స్వగ్రామానికి గురువారం చేరుకున్నారు. మురళీమోహన్ గ్రామానికి చేరుకోగానే పూలమాలలు వేసి మేళతాళాలతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు, గ్రామపెద్దలు, యువత, ఎంజీఆర్ యువసేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్ ఘనస్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ గ్రామస్తులు చూపిస్తున్న ఆదరాభిమానులు మర్చిపోలేనని చెప్పారు. తాను తెలంగాణాలో స్థిరపడినప్పటికీ తాను పుట్టిన గ్రామానికి ఏదో చేయాలన్న తపన ఉండేదన్నారు. తన పట్ల అందరూ చూపిస్తున్న ప్రేమ, అభిమానానికి రుణపడి ఉంటానని మురళీమోహన్ చెప్పారు

## బమ్మిడిలో తెదేపా ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



కొత్తూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టే కార్యక్రమం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి గురించి పాఠకులకు తెల్సిందే. ఇందులో భాగంగా పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం బమ్మిడి గ్రామ పంచాయతీ పరిధిలో మాజీ ఎమ్మెల్యే తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు ఆయన బమ్మిడి పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రభుత్వ అసమర్ధ పాలన, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అనుభవ రాహిత్య పాలన వలన రాష్ట్రం అధోగతి పాలైన తీరును ప్రజలకు రచ్చబండ కార్యక్రమంలో వివరించారు. రానున్న 2024 ఎన్నికల్లో వైకాపా పాలనకు చరమగీతం పాడి ముందుచూపున్న నేత నారా చంద్రబాబునాయుడుకు మద్ధతుగా ప్రతో ఒక్కరూ ఉండాలని ప్రజలను కలమట కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు చింతాడ కోటి, సూర్యనారాయణ, సన్యాసిరావులతో పాటు మండల తెదేపా కార్యకర్తలు, గ్రామస్తులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి

బూర్జ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



విద్యార్థుల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఓ.వి.పేట మినీ అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, బాలింతలు, గర్భిణీలతో ఆయన మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రం నుంచి గుడ్లు, పౌష్టికాహార పదార్థాల పంపిణీపై ఆరా తీశారు. అంగన్వాడీ సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, యరగడ పాపయ్య, అన్నెపు రమణమూర్తి తదితరులున్నారు.

## ఆటో కార్మికుని కుటుంబానికి చేయూత

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి రత్తకన్నకు చెందిన లెంక మధుసూదన రెడ్డి అనే ఆటోడ్రైవర్ ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంబానికి భగవతి స్వేచ్ఛావతి ఆటోయూనియన్ 50వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేసింది. తోటి ఆటో కార్మికుడు మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ తల్లిదండ్రులు లెంక రామయ్య, లెంక గంగమ్మలకు 50వేల రూపాయల మొత్తాన్ని అందజేశారు.

## ఒరిస్సా నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం సీజ్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఇటీవల పలు కేసుల్లో ఒరిస్సా నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు సీజ్ చేశారు. 24 టిన్బీరు బాటిళ్లు, నిబ్ బాటిళ్లు ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా మందసకు చెందిన సాయికుమార్ బెహరా, పలాస సున్నాడకు చెందిన కుమారి కామరాజులను అరెస్ట్ చేసి సీజ్ చేసినట్లు చెప్పారు. పాత టోల్గేటు వద్ద తనీఖీలు నిర్వహిస్తుండగా కవిటి కొజ్జిరియా గ్రామానికి చెందిన దుంగి వెంకటరమణ, ఇచ్ఛాపురంనకు చెందిన బడియా వెంకటరమణలు చీకటి బలరాంపురం నుంచి ఐదు బీరు బాక్స్లు ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీటి విలువ 20వేల 160 రూపాయలుగా చెప్పారు. బూర్జపాడుకు చెందిన శివంగి మాధవరావు నాటుసారాతో పట్టుబడినట్లు చెప్పారు. మొత్తం 3 కేసుల్లో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి మూడు బైక్లు స్వాధీనం చేసుకుని 42 నాటుసారా ప్యాకెట్లు 30వేల రూపాయల విలువగలవి మద్యాన్ని స్వాధీన పర్చుకున్నట్లు చెప్పారు.

## 12 నుంచి ఓంశాంతి శివరాత్రి వేడుకలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఈ నెల 12 నుంచి 18 వరకు మహాశివరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఓంశాంతి సభ్యులు తెలిపారు. సురంగిరాజా మైదానంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జ్యోతిర్లింగాలు ప్రజల దర్శనం కోసం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అదే రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.



## టెస్టుక్రికెట్‌లోకి అతడిని ఎందుకు తెచ్చారు?

### ఎస్కేవై ఎంట్రీపై మండిపడుతున్న ఫ్యాన్స్

**ముంబయి:** టీమిండియా సూపర్‌స్టార్ సూర్య కుమార్‌యాదవ్‌పై ఆతని ఫ్యాన్స్ ఇపుడు మండి పడుతున్నారు. అసలు టెస్టు క్రికెట్‌లోకి ఆతడిని ఎందుకు తీసుకున్నారంటూ పోస్టులు పెడుతున్నారు ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో అరంగేట్రం చేసిన సూర్య భారత బ్యాటింగ్‌లో ఆకట్టుకోలేదు. కేవలం ఎనిమిది పరుగులుమాత్రమేచేసి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. టి20ల్లో నంబర్‌వన్ బ్యాటర్‌గాఉన్న ఎస్కేవై అదేఫామ్‌ను మిగతా ఫార్మాట్లలో కొనసాగించలేకపోయాడు. వన్డేల్లోనూ ఆతడు రాణించలేదు. దీనితో ఆతనిపై తెగ విమర్శలువచ్చాయి. కేవలం టి20ల్లో మాత్రమే సూర్య రాణిస్తాడని, మిగతా ఫార్మాట్లలో ఇన్నింగ్స్ నిర్మించడం కూడా ఆతడికి రాదని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేసారు.

## రోహిత్‌కు కోహ్లీ క్షమాపణలు

**నాగ్‌పూర్:** భారత్‌కెప్టెన్ రోహిత్‌శర్మకి స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ క్షమాపణలు చెప్పాడు. నాగ్‌పూర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో రెండోరోజు రోహిత్‌శర్మతో కలిసి కాసేపు కోహ్లీ బ్యాటింగ్‌చేసాడు. ఈక్రమంలో ఒసారి పరుగుకి పిలిచిన కోహ్లీవెంటనే తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. దాంతోఅప్పుడు సెంచరీకి చేరువలో ఉన్న రోహిత్‌శర్మ రనౌట్‌నుంచి తప్పించుకోడానికి ప్రమాదకర డైవ్‌చేయాల్సి వచ్చింది. మ్యాచ్‌లో 48వ ఓవర్‌వేసిన నాథన్ లయన్ బౌలింగ్‌లో బంతిని మిడ్ వికెట్‌దిశగా ఆపుష్‌చేసిన కోహ్లీ రెండు అడుగులుముందుకువసి సింగిల్‌కోసం నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని రోహిత్‌ను పిలిచాడు. దాంతో వేగంగా పరుగు అందుకున్న రోహిత్ పిచ్‌మధ్యలోకి వెళ్లాడు. కానీ సడెన్‌గా కోహ్లీనిర్ణయం మార్చాడు. బంతినేరుగా ఫీల్డర్‌వద్దకివెళ్లడంతో నో అంటూ కీపర్ ఎండ్‌వైపు క్రీజులోకి మళ్లీ వెళ్లిపోయాడు. కోహ్లీనో చెప్పేటైమ్‌కి పిచ్‌మధ్యలోకి వచ్చిన రోహిత్ మళ్లీ వేగంగా వెనక్కి రావాలని చూసాడు. కానీ అప్పటికే ఫీల్డర్‌బంతిని అందుకుని బౌలర్ నాథన్ లయన్‌కి త్రోచేయడంతోరోహిత్ క్రీజులోచేరేందుకు ఫుల్‌లెంగ్త్ డైవ్‌చేసాడు. దాంతో రనౌట్ ప్రమాదం తప్పింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు విరాట్‌కోహ్లీగ్రౌండ్‌లోనే క్షమాపణలు చెపుతూ కనిపించాడు.

# రెండోరోజూ టీమిండియాదే పైచేయి

## 321/7 స్కోరుతో ఆసీస్‌పై పట్టుసాధించిన భారత్



**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న తొలిటెస్టులో రెండోరోజు ఆటముగిసింది. శుక్రవారం ఓవర్‌నైట్‌స్కోరు 77/1తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియా ఆటముగిసేసమయానికి 321/7 స్కోరుతో తిరుగులేనిస్థితిలో కొనసాగింది. ప్రస్తుతం క్రీజులో ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా 66 పరుగులతో బ్యాటింగ్‌చేసాడు. 170 బంతుల్లో తొమ్మిది ఫోర్లుసాధించాడు. అక్షర్‌పటేల్ 52పరుగులతో ఇప్పటికీ బ్యాటింగ్‌లోనే ఉన్నాడు. 102 బంతుల్లో ఎనిమిది ఫోర్లు బాదాడు. గురువారం తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 177 పరుగులకే ఆలౌట్ కాగా భారత్ ప్రస్తుతం 144 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంలో ఉంది. ఈరోజు మ్యాచ్‌లో నలుగురి ఆట హైలైట్‌గా నిలిచింది. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 120 పరుగులుచేసాడు. 212 బంతుల్లో 15ఫోర్లు, రెండు సిక్సులుబాదిసెంచరీ నమోదుచేయగా రవీంద్ర జడేజా, అక్షర్‌పటేల్ అర్ధసెంచరీలునమోదుచేయడంతోపాటు ఎనిమిదవ వికెట్‌కి అజేయంగా 81 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ఈ ఇద్దరిజోరుతోనే భారత్‌జట్టు మెరుగైన ఆధిక్యాన్ని అందుకునే దిశగా అడుగులువేస్తోంది. ఆస్ట్రేలియా బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తున్న ఈ జంట బంతి ఏమాత్రం గతి తప్పినా నిర్ధాక్షిణ్యంగా బౌండరీకి తరలించేస్తోంది. మ్యాచ్‌ముగుస్తున్న దశలో రవీంద్రజడేజా ఇచ్చిన సులువైన క్యాచ్‌ని స్లిప్‌లో స్టీవ్‌స్మిత్‌నేలపాలుచేసాడు.

అంతకుముందు రోహిత్‌శర్మ క్యాచ్‌ని కూడా స్మిత్ వదిలేయడం గమనార్హం. ఆస్ట్రేలియా కొత్త స్పిన్నర్ టాడ్ మర్ఫీ అరంగేట్రం మ్యాచ్‌లోనే ఐదు వికెట్లు తీసి అందరినీ విస్తుపోయేలాచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకూ 36 ఓవర్లు బౌలింగ్‌చేసిన మర్ఫీ 82 పరుగులిచ్చాడు. అలాగే కెఎల్‌రాహుల్ 20, విరాట్‌కోహ్లీ 12, ఛతేశ్వర్‌పుజారా ఏడు, తెలుగు క్రికెటర్ కెస్‌భరత్ ఎనిమిది, అశ్విన్ 20 వికెట్లని మర్ఫీ పడగొట్టాడు. గత సెషన్‌లో జడేజా అక్షర్‌ని కూడా తన బౌలింగ్‌తో ఇబ్బందిపెట్టాడు. ఇప్పటివరకూ 114 ఓవర్లుభారత్ బ్యాటింగ్ చేసింది. శనివారం కనీసం ఒక సెషన్‌పూర్తిగా బ్యాటింగ్‌చేసినా మ్యాచ్‌పై మరింత పట్టుచిక్కే అవకాశం ఉంది.

# అరంగేట్రంలోనే ఐదు వికెట్లు తీసిన మర్ఫీ



**నాగ్‌పూర్:** భారత్‌తోజరుగుతున్న మొదటి టెస్ట్‌లో ఆసీస్ యువ స్పిన్నర్ టాడ్ మర్ఫీ తన అరంగేట్రం టెస్టులోనే సంచలనం సృష్టించాడు. టెస్టుమ్యాచ్‌తో ఐదురోజుల ఫార్మాట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ యువ స్పిన్నర్ తొలి ఇన్నింగ్స్‌లోనే ఐదు వికెట్లు పడగొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆస్ట్రేలియా సీనియర్ స్పిన్నర్ నాథన్ లయన్ తడబడుతున్నవేళ కనీసం పది ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడిన అనుభవంకూడా లేని మర్ఫీ తన మ్యాజిక్‌చూపించాడు. నాగ్‌పూర్ పిచ్ స్పిన్‌కు సహకరిస్తోంది. దాంతో బంతిని గింగిరాలు తిప్పుతున్న మర్ఫీ ముందురోజు చివరిసెషన్‌లో రాహుల్‌ను 20 పరుగులవద్ద ఔట్‌చేసాడు.

శుక్రవారం ఛతేశ్వర్‌పుజారాను ఏడోపరుగువద్ద, కెఎస్ భరత్‌ను ఎనిమిదోపరుగువద్ద, అశ్విన్ 20వ పరుగుల్లోను ఔట్‌చేసాడు. అంతేకాకుండా విరాట్‌కోహ్లీని 12పరుగులవద్ద ఔట్‌చేసి అందరినీ విస్తుపోయేలా చేసాడు. బ్యాటర్ పాదాల కదలికల ఆధారంగా బంతిని ల్యాండ్‌చేస్తున్న మర్ఫీ మ్యాచ్‌లో సెంచరీ బాదిన రోహిత్‌శర్మనికూడా తన లెంగ్త్‌తో ఇబ్బందిపెట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో శుక్రవారానికి ఆతడు 36 ఓవర్లు బౌలింగ్ చేయగా తొమ్మిది మెయిడిన్ అయ్యాయి. అలాగే 82 పరుగులు ఇచ్చాడు. అరంగేట్రం టెస్టులోనే ఐదు వికెట్ల మార్కు అందుకున్న ఆసీస్‌జాబితాలో స్కాట్ బొలాండ్, జోష్ హజ్లిల్‌వుడ్, పాట్‌కమిన్స్ నాథన్ లయన్ తదితరులున్నారు. ఇపుడు మర్ఫీ కూడా ఈ జాబితాలో చేరాడు. అరంగేట్రం మ్యాచ్‌లో ఐదువికెట్లు తీసిన 35వ బౌలర్‌గా ఆసీస్‌జట్టులో నిలిచాడు. నాగ్‌పూర్‌టెస్టులోనే మర్ఫీ మరో రికార్డుబ్రేక్‌చేసాడు. 1882 తర్వాత 23 ఏళ్లలోపు ఐదు వికెట్ల మార్కు అందుకున్న తొలి ఆస్ట్రేలియా స్పిన్నర్‌గా ఘనత సాధించాడు. ఈమ్యాచ్‌కుముందు కేవలం ఏడు ఫస్టక్లాస్‌మ్యాచ్‌లు మాత్రమే ఆడిన అనుభవం మర్ఫీకి ఉంది.

ఆట



## రోహిత్ శర్మ అరుదైన రికార్డు

**నాగ్‌పూర్:** భారత క్రికెట్‌జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ అదరుదైన ఘనత సాధించాడు. ఆస్ట్రేలియాతో నాగ్‌పూర్ వేదికగా జరుగుతున్న తొలిటెస్టులో శతకం బాదిన రోహిత్‌శర్మ కెప్టెన్‌గా మూడు ఫార్మాట్లలోనూ సెంచరీసాధించిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు. ఈ రోజు మ్యాచ్‌లో టీబ్రేక్‌సమయానికి హిట్‌మ్యాన్ 207 బంతుల్లో 15 ఫోర్లు, రెండు సిక్స్‌లసాయంతో 118 పరుగులుచేయగా ఆతనికి జోడీగా ఉన్న రవీంద్ర జడేజా కూడా 82 బంతుల్లో ఆరుఫోర్లసాయంతో 34 పరుగులుచేసి క్రీజులో నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా టీమ్ 177 పరుగులకే ఆలౌట్‌కాగా టీ బ్రేక్‌కు 226/5తో నిలిచినభారత్ 49 పరుగుల ఆధిక్యంతో ఉంది. ముందురోజు 80 స్ట్రైక్‌రేట్‌తో 69 బంతుల్లోనే 56 పరుగులుచేసిన రోహిత్‌శర్మ ఈరోజుమాత్రం తొలిరెండు సెషన్లలో చాలా జాగ్రత్తగా బ్యాటింగ్‌చేసాడు. విరాట్‌కోహ్లీ 12, ఛతేశ్వర్‌పుజారా ఏడు, సూర్యకుమార్ యాదవ్ ఎనిమిది తక్కువ స్కోరుకే ఔట్ అయిపోవడంతో స్కోరుబోర్డుని నడిపించేబాధ్యత తీసుకుని హిట్‌మ్యాన్ నెమ్మదిగా ఆడి 171 బంతుల్లో 100 పరుగుల మైలురాయిని చేరాడు. టెస్టుకెరీర్‌లో రోహిత్‌శర్మకు ఇది తొమ్మిదవ సెంచరీ కాగా రెండున్నరేళ్లుగా టెస్టుల్లో శతకంకోసం రోహిత్‌నిరీక్షిస్తున్న సంగతి తెలిసిందే. క్రికెట్ కెప్టెన్‌గా వన్డే, టి20, టెస్టుల్లో సెంచరీలు సాధించిన ఆటగాళ్ల జాబితానుచూస్తే శ్రీలంక మాజీ క్రికెటర్ తిలకరత్నే దిల్షాన్ టాప్‌లో ఉన్నాడు. తర్వాత దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డుప్లెసిస్, పాకిస్థాన్‌ప్రస్తుత కెప్టెన్ బాబర్ అజామ్ మాత్రమే ఈజాబితాలో ఉన్నారు. ఈరోజు సెంచరీతో రోహిత్‌శర్మకూడా చేరాడు. భారత మాజీకెప్టెన్‌లు ఎంఎస్‌ధోనీ, విరాట్‌కోహ్లీలకు ఈ ఘనత సాధ్యంకాలేదు.

## ఆసీస్‌తో వన్డే సిరీస్‌కూ బుమ్రా అనుమానమే



**న్యూఢిల్లీ:** ఆసీస్ సిరీస్‌లో అదిరే ఆరంభం పొందిన టీమిండియాకు గట్టిషాక్ తగిలింది. వెన్నునొప్పినుంచి కోలుకుంటూ టీమిండియాకు దూరంగాఉంటున్న జస్‌ప్రీత్ బుమ్రా మరికొంత కాలంపాటు జట్టులోచేరడం అసాధ్యమని తెలుస్తోంది. ఆసీస్‌తో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆతడు చాలా కీలకం అవుతాడని అంచనావేసారు. గాయంనుంచి పూర్తిగా కోలుకోలేదు. దీంతో తొలిరెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో ఆతడు లేడు. చివరి రెండు టెస్టులతోపాటు తర్వాత జరిగే వన్డేసిరీస్‌లోకూడా బుమ్రా ఉంటాడని కొందరుచెప్పారు. బుమ్రా పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరికొంత సమయం పడుతుంది. దీనితో ఆసీస్‌తో జరిగే చివరి రెండు టెస్టులకు కూడా బుమ్రా దూరం కానున్నట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి. కొద్దిరోజులుగా ఎన్‌సిఎలో ఫుల్ టిల్ట్‌బౌలింగ్ సెషన్స్‌లో బుమ్రా పాల్గొంటున్నాడు. ఈక్రమంలో ఆతనికి వెన్నులో ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదని అదే ప్రస్తుతం మంచి పరిణామమని ఎన్‌సిఎ అధికారులు చెపుతున్నారు. ఆసీస్‌తో వచ్చేనెల జరిగే వన్డేసిరీస్‌కు అయినా వస్తాడా రాడా అన్నది ఇప్పటికీ సందేహంగానే ఉంది.

# పరుగులుపెడుతున్న దేశ ఆర్థికవ్యవస్థ: ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** లోక్‌సభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమాధానమిచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ దేశం అభివృద్ధి పథంలో స్థిరంగా ముందుకు పోతోందని తెలిపారు. 2023-24 లోనూ ఇదే ఒరవడి కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థకు కొత్తరెక్కలు తొడిగేందుకు మూలధన వ్యయం పెంపు మార్గాన్ని కేంద్రం ఎంచుకుందని వివరించారు. చైనాలో కరోనా సంక్షోభం వల్ల అంతర్జాతీయంగా వస్తు ధరలు పెరిగాయని, ఓవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోందని, ఇలాంటి పరిస్థితులు, అంతర్జాతీయ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లమధ్య, సంక్షోభం నుంచి కోలుకుంటూ ప్రవేశపెట్టిన బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ వివరించారు. భారత్‌లోనే కాకుండా, అనేక దేశాల్లో వాతావరణ వైపరీత్యాల పరిస్థితి ఆహార ద్రవ్యోల్బణానికి దారితీసిందని తెలిపారు. ఇక నూతన ఆదాయ పన్ను వ్యవస్థలో ఎలాంటి షరతులు లేని రిబేట్ పెంపుదల నిర్ణయం తీసుకున్నామని నిర్మల సభకు వివరించారు. తమ తప్పనిసరి అవసరాలకు అత్యధిక మొత్తంలో ఖర్చు చేసే తక్కువ ఆదాయవర్గాల వారికి ఇది ఎంతగానో ప్రయోజకరంగా ఉండే విధానం అని అభివర్ణించారు. రూ.9 లక్షల వేతనం ఉండే వ్యక్తి అందులో రూ.4.5 లక్షలకు మినహాయింపు కలగి ఉండడం, అదే సమయంలో కుటుంబం కోసం ఖర్చు చేసేందుకు తగినంత డబ్బును కలిగిఉండడం అనేది ఎల్లప్పుడూ సాధ్యపడకపోవచ్చని వివరించారు. మొత్తమ్మీద భారత దేశ ఆర్థిక అవసరాలను సమతుల్యం చేసే బడ్జెట్ ఇదని నిర్మలా సీతారామన్ తాజా బడ్జెట్‌ను నిర్వచించారు. ఇక ఆహార సబ్సిడీల్లో కోత విధించారన్న విపక్షాల ఆరోపణల పట్ల కూడా ఆమె స్పందించారు. విపక్షాల వాదనల్లో పస లేదని, తాము ఆహార సబ్సిడీలను రూ.1.97 లక్షల కోట్లతో రెట్టింపు చేశామని స్పష్టం చేశారు.



## హిండెన్‌బెర్గ్ కట్టడికి అదానీ దూకుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** జనవరి 24న హిండెన్‌బెర్గ్ భారత వ్యాపార దిగ్గజం అయిన అదానీ గ్రూప్‌ను టార్గెట్ చేసింది. కంపెనీ అనేక ఆర్థిక అక్రమాలకు పాల్పడిందంటూ తన నివేదికలో ఆరోపించింది. పైగా కంపెనీకి ఉన్న అప్పులపై కూడా కామెంట్స్ చేసింది. దీనిపై తీవ్రంగా స్పందించిన అదానీ గ్రూప్ హిండెన్‌బెర్గ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని ప్రకటించింది. అమెరికా రీసెర్చ్ సంస్థపై ఎలా చర్యలు తీసుకోవాలనే విషయంపై గౌతమ్ అదానీ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో తాజాగా అమెరికాకు చెందిన వాచ్‌టెల్ న్యాయ సంస్థను నియమించుకున్నారు. వాల్ స్ట్రీట్‌లో వాచ్‌టెల్, భయంకరమైన రక్షణ న్యాయ సంస్థల్లో ఒకటిగా పేరుగాంచింది. ఈ చర్యల ద్వారా ఇన్వెస్టర్లలో కంపెనీ ఆర్థిక ఆరోగ్యంపై ధైర్యాన్ని నింపే ప్రయత్నంలో భాగంగా అమెరికా కంపెనీని న్యాయపోరాటానికి నియమించుకుంది. అదానీ గ్రూప్ రక్షణకు నాయకత్వం వహిస్తున్న సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్ సంస్థ కార్యాలయంలో సమ్మేళనం ద్వారా వాచ్‌టెల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్‌కు సిరిల్ ష్రాఫ్ నాయకత్వం వహిస్తున్నారు.



మంగళదాస్ కుమార్తె గౌతమ్ అదానీ కుమారుడిని వివాహం చేసుకుంది. దీంతో న్యాయపరంగా హిండెన్‌బెర్గ్‌ను ఎదుర్కొనేందుకు, వాచ్‌టెల్ అదానీ గ్రూప్‌కు సలహాదారుగా నిలవనుంది. హిండెన్‌బర్గ్ నివేదిక విడుదలైనప్పటి నుంచి అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 123.52 పాయింట్లు క్షీణించి 60,682.70 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.95 పాయింట్లు నష్టపోయి 17,856.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, రిలయన్స్, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగి సాయి. పేటిఎం నుంచి అలీబాబా గ్రూప్ మిగిలిన 3.4 శాతం వాటాను కూడా ఉపసంహరించుకున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో పేటిఎం షేరు శుక్రవారం 7.82శాతం నష్ట పోయి 650.75 రూపాయల వద్ద నిలిచింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లకు శుక్రవారం కొనుగోళ్ల మద్దతు లభించింది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు అత్యధికంగా 5.20శాతం పెరిగింది. తర్వాత సెంట్రల్ బ్యాంకు 2.39 శాతం, యూకో బ్యాంకు 1.81 శాతం, యూనియన్ బ్యాంకు 1.52 శాతం పెరిగాయి.




# వాణిజ్యం

## ఎయిర్‌బస్‌తో ఎయిరిండియా భారీ డీల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** టాటా ఆధీనంలో ఉన్న ఎయిరిండియా, అమెరికాకు చెందిన విమానాల తయారీసంస్థ ఎయిర్‌బస్‌తో భారీ డీల్ కుదుర్చుకున్నట్లు సమాచారం. వచ్చే వారం ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదురుతుందని ఎయిరిండియా వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందానికి సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించలేదు. ఈ ఒప్పందంపై స్పందించేందుకు ఎయిరిండియా సుముఖత చూపలేదు. ఇప్పటికే మరో విమానాల తయారు దారు సంస్థ బోయింగ్‌తోనూ సుమారు 200 విమానాల కొనుగోలు ఒప్పందంపై ఎయిరిండియా ఒప్పందం కుదుర్చుకుందని సమాచారం. టాటా ఆధీనంలోని ఎయిరిండియా తన విమానాల సర్వీసులను మరింతగా విస్తరించాలని భావిస్తున్నది. ఈ మధ్యే ఎయిరిండియా చీఫ్ క్యాప్‌బెల్ విల్సన్ మాట్లాడారు. కొత్త విమానాల కోసం తమ సంస్థ ఆర్డర్లను ఖరారు చేసినట్లు చెప్పారు. చివరిసారిగా ఎయిరిండియా 16యేళ్ల క్రితం కొత్త విమానాలను కొనుగోలు చేసింది. అప్పటి నుంచి 2005 వరకు ఒక్క విమానం కూడా కొనుగోలు చేయలేదు. చివరిసారిగా 111 విమానాల కోసం బోయింగ్‌తో 68, ఎయిర్ బస్‌తో 43 విమానాల కోసం 10.8 బిలియన్ డాలర్ల భారీ డీల్‌ను కుదుర్చుకుంది. కాగా ఇప్పుడు ఎయిర్ బస్ 250 విమానాల డీల్‌లో భాగంగా ఎ350 విమానాలు 40 ఉండే ఛాన్స్ ఉంది. ఈ విమానాలను నిర్వహించే మొదటి భారతీయ విమానయాన సంస్థగా ఎయిరిండియా చరిత్రలో నిలిచిపోనుంది. గతంలో ఎయిరిండియా ఎ330 విమానాలను నడిపింది. ఏవియేషన్ కన్సల్టెన్సీ సిఎపిఎ ప్రకారం 2024 నాటికి భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు 17 వందల విమానాల కోసం ఆర్డర్లు చేసే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. దీంతో 5 వందల విమానాలను ఎయిర్ ఇండియానే కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ ఒక్కటే 260కిపైగా విమానాలు నడుపుతోంది ఇండిగో కూడా ఈ మధ్యే భారత్ టర్కీ లీజ్‌పై బి777 విమాన సర్వీసును ప్రారంభించిన విషయం విదితమే.



## కోటక్ మహీంద్రా బ్యాంకు ఎఫ్‌డి వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ఆర్‌బిఐ రెపో రేట్లను 25 బేసిస్ పాయింట్లు పెంచిన తర్వాత కోటక్ మహీంద్రా బ్యాంకు ఎంపిక చేసిన కాలపరిమితి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. 180 నుంచి 363 రోజుల సాధారణ డిపాజిట్లపై 6శాతం, 364 రోజుల డిపాజిట్‌పై 6.25శాతం, 365 రోజుల నుంచి 389 రోజులఎఫ్‌డిపై 6.90 శాతం, 390 రోజుల నుంచి 2 సంవత్సరాలలోపు ఎఫ్‌డిలపై 7.10 శాతం వడ్డీ పొందవచ్చు. ఈ డిపాజిట్లన్నింటిలోనూ సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50శాతం వడ్డీరేటును పొంద వచ్చు. అంటే సీనియర్ సిటిజన్లు ఈ బ్యాంకులో గరిష్టంగా 7.60 శాతం వడ్డీరేటు వరకు పొందుతారు. ఈ కొత్త రేట్లు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చాయి. సవరించిన వడ్డీరేట్లు దేశీయ,ఎన్ఆర్ఓ, ఎన్ఆర్ఇ రూ.2 కోట్లలోపు డిపాజిట్లకు వర్తిస్తాయి.




## రూ.75వేల కోట్ల రిలయన్స్ పెట్టుబడులు

**ముంబై, ఫిబ్రవరి 10:** భారత వ్యాపార దిగ్గజం, బిలియనీర్ రిలయన్స్ గ్రూప్ అధినేత ముకేష్ అంబానీ భారీ ప్రకటన చేశారు. రిలయన్స్ రానున్న నాలుగేళ్లలో భారీగా పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ముఖేష్ అంబానీ టెలికం సేవలు, రిటైల్, న్యూ ఎనర్జీ రంగాల్లో రూ.75 వేల కోట్లను ఇన్వెస్ట్ చేస్తుందని తెలిపారు. ఈ మొత్తాన్ని గ్రూప్ రానున్న నాలుగేళ్లలో పెట్టుబడుల రూపంలో పెడుతుందని యూపి ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో వెల్లడించారు. ఈ మెగా పెట్టుబడుల నిర్ణయం ద్వారా రానున్న కాలంలో ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయని తెలుస్తోంది. సమావేశంలో మాట్లాడిన రిలయన్స్ గ్రూప్ అధినేత డిసెంబర్ 2023 చివరి నాటికి యుపి వ్యాప్తంగా తమ 5జి సేవలను జియో అందుబాటులోకి తెస్తుందని వెల్లడించారు. ఆయిల్ నుంచి టెలికం వరకు వ్యాపారాల్లో విస్తరించిన తమగ్రూప్ రానున్న కాలంలో 10 గిగావాట్ల సామర్థ్యం కలిగిన రెన్యూవల్ బయో ఎనర్జీ వ్యాపారాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తుందని తెలిపారు. ఈ యేడాది కేంద్ర బడ్జెట్లో గ్రీన్ ఎనర్జీ రంగానికి ప్రాధాన్యతను పెంచడం భారత అభివృద్ధికి పునాది వేసిందని అన్నారు. ఉత్తరప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 ఫిబ్రవరి 10-12 వరకు జరుగుతుంది. దీనిని శుక్రవారం లక్నోలో ఉత్తరప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఇందులో కంపెనీ ప్రకటించిన పెట్టుబడుల ద్వారా రానున్న కాలంలో లక్ష ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంబానీ తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.